సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 222
సోమవారం 3-11-2025
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

మన చరణి బంగారం..

ఆంధ్రప్రదేశ్ అమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి ప్రపంచకప్ సమరంలో పదునైన బౌలింగ్‌తో సత్తా చాటింది. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల చరణి లెఫ్టార్మ్ స్పిన్‌తో ప్రత్యర్థులను కట్టి పడేసింది. ఈ టోర్నీలో 9 మ్యాచ్‌లలో 27.64 సగటుతో ఆమె 14 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున రెండో అత్యుత్తమ బౌలర్‌గా నిలిచింది.

భారత నారీ.. జయభేరి

'కప్' కలలుగన్న కళ్లు...
ఏళ్ల తరబడి ఎదురుచూపులు...
మహిళా క్రికెటర్ల ఆశలు...
అభిమానుల ఆకాంక్షలు...
మువ్వన్నెల జెండా రెపరెపలు...

అన్నీ ఒక్క 'ప్రపంచ'ంతో సాకారమయ్యాయి. ఇరవై ఏళ్ల క్రితం(2005) సఫారీ గడ్డపై తొలిసారి ఫైనల్ చేరినా.. ఆస్ట్రేలియా ధాటికి చెదిరిన భారత్ అమ్మాయిల కల.. ఎనిమిదేళ్ల క్రితం (2017) ఇంగ్లండ్ గడ్డపై ఇంగ్లండ్ దెబ్బకు చేజారిన ద్వితీయ ప్రయత్నం ఎట్టకేలకు మూడోసారి సాకారమైంది. సొంతగడ్డపై సొంత ప్రేక్షకుల మధ్య ఫైనల్ చేరిన భారత మహిళల జట్టును ముంబై మురిపించింది. ప్రపంచకప్‌ను సగర్వంగా చేతికందించింది.

ఆదివారం జరిగిన టైటిల్ పోరులో హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. షఫాలీ వర్మ (87 పరుగులు; 2 వికెట్లు), దీప్తిశర్మ (58 పరుగులు; 5 వికెట్లు) ఆల్‌రౌండ్ షో భారత్‌ను జగజ్జేతను చేసింది. స్మృతి మంధానతో కలిసి భారత ఇన్నింగ్స్‌కు శుభారంభం అందించిన షఫాలీ తర్వాత స్పిన్ బౌలింగ్‌తో విలువైన వికెట్లను తీసి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. టోర్నీ ఆసాంతం భారత్ కప్ గెలిచేదాకా పోరాడిన దీప్తిశర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు లభించింది. ముందుగా భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీస్కోరు చేసింది. తర్వాత దక్షిణాఫ్రికాను 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌట్ చేసింది.

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ విజేత భారత్ | **ఫైనల్లో 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం**

- వివరాలు 12, 13 పేజీల్లో ▶

నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళుతున్న ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్

సీఎంఎస్-03 సక్సెస్

కక్ష్యలోకి చేరిన భారీ ఉపగ్రహం
- శ్రీహరికోట షార్ నుంచి ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం
- ఇంటర్నెట్ కనెక్టివిటీ, డీటీహెచ్ ప్రసారాల్లో మెరుగైన సేవలు
- ఈ విజయం ఇస్రోకు గర్వకారణం: చైర్మన్ కె.నారాయణన్

6 లో

ఏమార్చే తంత్రం.. పక్కా కుతంత్రం

ప్రభుత్వ వైఫల్యంతోనే కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిది మంది భక్తుల దుర్మరణం

దీన్నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే తాజాగా డైవర్షన్ డ్రామా.. జోగి రమేష్ అక్రమ అరెస్టు

- తుపాను బాధిత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం
- దెబ్బతిన్న పంటలు కొనేందుకు, ఇన్‌పుట్ సబ్సిడీకి మెలిక.. పరిహారంపై ఆంక్షల కొరడా
- కూటమి ప్రభుత్వంపై భగ్గుమంటున్న భక్తులు, రైతులు... అయినా సరే రాష్ట్రాన్ని గాలికొదిలేసిన పెదబాబు, చినబాబు
- ప్రజల్ని మభ్య పెట్టే బాధ్యతను 'సిట్'కు అప్పగింత
- ఇందులో భాగంగానే జోగి రమేష్ సోదరుల అరెస్ట్
- 2024 జూన్ నుంచి ఇదే డైవర్షన్ పన్నాగం మళ్లీ మళ్లీ అమలు

3 లో

చంద్రబాబు ప్రభుత్వ తీరుపై ప్రజల్లో విస్తృతంగా చర్చ

విజయవాడ ప్రభుత్వాస్పత్రి వద్ద జోగి రమేష్‌ను పట్టుకొని రోదిస్తున్న ఆయన సతీమణి శకుంతలమ్మ

జోగి రమేష్ అక్రమ అరెస్ట్

- తెల్లవారుజామున 4.30 గంటలకే ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసనల మధ్య ఉదయం 8 గంటలకు అదుపులోకి..
- విజయవాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- జోగి రమేష్ సోదరుడు జోగి రాము, వ్యక్తిగత కార్యదర్శి ఆరేపల్లి రాము కూడా అరెస్టు

2 లో

పచ్చ మాఫియా దందా.. అందుకే 'సిట్' అండ!

- నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించే పన్నాగం
- ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల దోపిడీకి కూటమి పెద్దల కుట్ర
- ప్రధాన పాత్రధారి టీడీపీ నేత జయచంద్రారెడ్డి
- కీలక పాత్రధారులు సురేంద్ర నాయుడు, జనార్దనరావు
- పంపిణీదారులు టీడీపీ సీనియర్ నేతల కుటుంబ సభ్యులే
- వారిని విచారించని సిట్.. ముఖ్యనేత డైరెక్షన్‌లో డైవర్షన్ కుట్ర

2 లో

జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమే

నకిలీ మద్యం తయారీ, సరఫరా, అమ్మేది అంతా మీ వారే
బురదజల్లేది.. అరెస్టు చేసేది మాత్రం మా వాళ్లనా?

చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ అంటూ వైఎస్ జగన్ మండిపాటు

- నకిలీ మద్యం అంశంపై సీబీఐ విచారణ చేయించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే అరెస్టు చేస్తారా?
- ఈ వ్యవహారంలో మీ ప్రమేయం లేకపోతే సీబీఐ విచారణకు భయమెందుకు?
- కాశీబుగ్గ ఆలయం తొక్కిసలాటలో మీ వైఫల్యం, తుపాను వల్ల నష్టపోయిన రైతుల గోడును పక్కదోవ పట్టించడానికి ఈ అరెస్టు

2 లో

బీసీల ఎదుగుదల ఓర్చుకోలేకే..

- జోగి రమేష్ సతీమణి శకుంతలమ్మ ఆవేదన

'బీసీ సామాజికవర్గానికి చెందిన వాళ్లం కాబట్టి మా రాజకీయ ఎదుగుదలను చూసి తట్టుకోలేక చంద్రబాబు, లోకేశ్ మాపై కక్షగట్టారు. తాను నిర్దోషి అని నా భర్త కనకదుర్గమ్మ దగ్గర ప్రమాణం చేశారు. నా భర్తపై ఎవరైతే అసత్య ఆరోపణలు చేస్తున్నారో వారంతా.. ఆయన తప్పు చేశాడని ప్రమాణం చేసి చిత్తశుద్ధి చాటుకోవాలి' అని జోగి రమేష్ సతీమణి శకుంతలమ్మ అన్నారు.

2లో

ఒక్క ఆధారం ఉంటే ఒట్టు!

- రిమాండ్ రిపోర్టులో జనార్దనరావు కట్టుకథనే వల్లెవేసిన సిట్

జోగి రమేష్‌కు వ్యతిరేకంగా సిట్ అధికారులు ఒక్క ఆధారాన్ని కూడా రిమాండ్ రిపోర్టులో చూపించలేకపోయారు. వారు బెదిరించి జనార్దనరావుతో నమోదు చేయించిన అబద్ధపు వాంగ్మూలంతో కోర్టును తప్పుదోవ పట్టించేందుకు యత్నించారు. టీడీపీతో బంధమున్న జయచంద్రారెడ్డి, జనార్దనరావులే ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేశారు. జయచంద్రారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది టీడీపీనే. అలాంటి వీరు.. జోగి రమేష్ చెబితే నకిలీ మద్యం తయారు చేశారంటూ సిట్ పేర్కొనడం విస్తుగొలుపుతోంది.

2లో

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹78
ఫారం దగ్గర బైట్ బర్డ్ 121 కిలో
డ్రెస్సిడ్ స్కిన్‌తో 215 కిలో
రిటైల్ బైట్ బర్డ్ 148 కిలో
స్కిన్ లెస్ 244 కిలో
Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీ చేయదమైనది

ఇంకుంచుమాట్

అలా చేస్తే మరి ఇలా ఎండనకా, వాననకా తిరగడం ఎందుకు సార్! ఇంట్లో కూర్చుంటే పోలా!?

ప్రైవేటు పేరుతో పలాయనం

భక్తుల భద్రతపై బట్టబయలైన ప్రభుత్వ వైఫల్యం

- ఆలయాల్లో భద్రతపై అడుగడుగునా నిర్లక్ష్యం
- 'ప్రైవేటు'పై నెపం నెట్టడానికి శతవిధాలా ప్రయత్నం
- ఇందుకు పూర్తి భిన్నంగా జగన్ ప్రభుత్వ పాలన
- దేవదాయశాఖ పరిధిలో లేని గుళ్లకూ భద్రతా చర్యలు
- అప్పట్లో దేవదాయ శాఖ ద్వారా ఆయా గుళ్లను నిర్వహించే వారికి నోటీసులు
- తప్పనిసరిగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆదేశాలు.. జగన్ ప్రభుత్వ చర్యలకు కూటమి సర్కార్ తూట్లు

10 లో

తొక్కిసలాటలో గాయపడిన బాధితురాలిని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున సాయం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీ ప్రకటన

వివరాలు 10లో

అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

- కాశీబుగ్గ తొక్కిసలాటపై న్యాయ విచారణ జరిపించాలి
- రెడ్‌బుక్‌పై ఉన్న శ్రద్ధ రూల్‌బుక్‌పై లేదు.. ఇదేనా సనాతన ధర్మ పరిరక్షణ?
- వైఎస్సార్‌సీపీ నేతలు బొత్స, కన్నబాబు, కృష్ణదాసు, తమ్మినేని, సీదిరి

10 లో

కర్షకుడిపై బాబు సర్కారు కర్కశం

తుపానుతో కకావికలమైనా కనికరం చూపని కూటమి ప్రభుత్వం

కష్టకాలంలో అన్నదాతలను గాలికి వదిలి సీఎం చంద్రబాబు లండన్ టూర్

క్రికెట్ మ్యాచ్ వీక్షణ కోసం తనయుడు లోకేశ్ ముంబైకు..

- కనీస బాధ్యత లేకుండా అన్నదాతలను నట్టేట ముంచిన ఏలికలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంతో పాటు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు
- ఆఖరికి తడిచిన, రంగుమారిన ధాన్యాన్నీ గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి న్యాయం చేసిన వైఎస్ జగన్
- ఇప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా, ధాన్యం కొనుగోలు చేయకుండా చంద్రబాబు డ్రామాలు

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

కృష్ణా జిల్లా ఏటూరు వద్ద ముంపులో వరి పొలం

- ఉచిత పంటల బీమాకు ఎగనామం పెట్టి రైతులకు తీవ్ర అన్యాయం
- పెట్టుబడి సాయంగా ప్రతీ రైతుకు రూ.40 వేలు చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూ.ఐదువేలే విదిల్చిన వైనం

5 లో

జోగి రమేష్ అక్రమ అరెస్ట్

తెల్లవారుజామున 4.30 గంటలకే ఇంటి వద్దకు చేరుకున్న పోలీసులు

- మూడున్నర గంటలపాటు హైడ్రామా..
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిరసనల మధ్య ఉదయం 8 గంటలకు అదుపులోకి..
- విజయవాడ తూర్పు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు తరలింపు
- అక్కడికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన నేతలు, కార్యకర్తలు
- ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ బైఠాయింపు
- కూటమి ప్రభుత్వ విధానాలు నశించాలి.. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- జోగి రమేష్ సోదరుడు జోగి రాము, వ్యక్తిగత కార్యదర్శి ఆరేపల్లి రాము కూడా అరెస్టు
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే అక్రమ అరెస్ట్ అని సర్వత్రా చర్చ

ఇబ్రహీంపట్నంలోని ఇంటి వద్ద జోగి రమేష్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: నకిలీ మద్యం కేసులో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం అక్రమంగా అరెస్టు చేసింది. నకిలీ మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు అన్నీ అధికార టీడీపీ నేతల కనుసన్నల్లోనే సాగినట్లు బట్టబయలైనా, డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా అద్దేపల్లె జనార్దనరావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా జోగి రమేష్‌ను ఈ కేసులో అక్రమంగా ఇరికించారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాము నివాసాల వద్దకు ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటలకు సిట్, ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు చేరుకున్నారు. జోగి రమేష్ ఇంట్లో ఉండటంతో తలుపులు తోసుకొని లోపలికి ప్రవేశించే యత్నం చేశారు. మూడున్నర గంటలపాటు హడావుడి చేశారు. ఉదయం 8గంటలకు జోగి రమేష్ బయటకు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను పోలీస్ వ్యాన్‌లో బలవంతంగా ఎక్కించి, విజయవాడ గురునానక్ కాలనీలో ఉన్న తూర్పు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జోగి రమేష్ సోదరుడు రాము, జోగి రమేష్ వ్యక్తిగత కార్యదర్శి ఆరేపల్లి రామును కూడా అరెస్టు చేసి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

రమేష్‌ను అరెస్ట్ చేయొద్దని ఆందోళన

జోగి రమేష్ ఇంటికి పోలీసులు వచ్చిన విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేస్తుండటాన్ని నిరసిస్తూ ప్రధాన గేటు ముందు బైఠాయించారు. సీఎం చంద్రబాబు డౌన్ డౌన్.. నారా వారి సారా రాజ్యం నశించాలి.. అంటూ నినాదాలు చేశారు. ఈ దశలో పోలీసులు, నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన

జోగి రమేష్‌ను అరెస్ట్ చేసి విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలియడంతో పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అక్కడికి చేరుకున్నాయి. ఆయన అక్రమ ఆరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పేర్ని నాని, దేవినేని అవినాష్, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రుహుల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్, ఉప్పాల రాము, తన్నీరు నాగేశ్వరరావు, దేవభక్తుని చక్రవర్తి, పార్టీ నేతలు నాగార్జున, తిరుపతిరావు, రవిచంద్ర, అవుతు శ్రీనివాసరెడ్డి, పోతిన మహేష్, జెడ్పీ వైస్ చైర్మన్ జి.శ్రీదేవి, కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ జి.శ్రీనివాస్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. కాగా, రాత్రి జోగి రమేష్‌ను వైద్య పరీక్షల నిమిత్తం ఎక్సైజ్ పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. రాత్రి పొద్దుపోయే వరకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఎక్సైజ్ కార్యాలయం వద్దే ఉన్నారు.

చంద్రబాబు పిచ్చికి పరాకాష్ట

– జోగి రమేష్, మాజీ మంత్రి

చంద్రబాబునాయుడు నా మీద కక్ష కట్టాడని 20 రోజులుగా చెబుతున్నాను. అందులో భాగమే ఈ అక్రమ అరెస్టు. ఇది దుర్మార్గమైన చర్య. నా భార్య, బిడ్డల సాక్షిగా ప్రమాణం చేసి చెప్పాను.. కనకదుర్గమ్మ వారి దగ్గరకు తీసుకువెళ్లాను.. ప్రమాణం చేసి చెప్పాను. అయినా చంద్రబాబునాయుడు రాక్షస ఆనందం తీరలేదు. చంద్రబాబు దుర్మార్గానికి, పిచ్చికి ఇది పరాకాష్ట. కాశీబుగ్గలో తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది మృతి చెందిన సంఘటనను డైవర్షన్ చేసేందుకు కుట్ర పన్నారు. నన్ను అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబునాయుడు, లోకేశ్.. ఖబడ్దార్.. మీకు భార్య, పిల్లలు ఉన్నారు. మీకు కుటుంబం ఉంది. నన్ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు.

జోగి సోదరుల ఇళ్లల్లో క్లూస్ టీమ్ తనిఖీ

జోగి రమేష్, జోగి రాముల అరెస్ట్ అనంతరం వారి నివాసాల్లో సిట్ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సిట్, ఎక్సైజ్, పోలీస్, క్లూస్ టీమ్ బృందాల్లోని సభ్యులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. సీసీ టీవీ ఫుటేజీలు, హార్డ్ డిస్క్‌లు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు పరిశీలించారు. పలు ఎలక్ట్రానిక్స్ వస్తువులను రెండు బాక్సుల్లో ప్యాక్ చేసి వారితోపాటు తీసుకెళ్లారు.

జోగి రమేష్ నివాసంలో సోదాలు చేస్తున్న క్లూస్ టీమ్ సభ్యులు

బీసీల ఎదుగుదల ఓర్చుకోలేకే అక్రమ అరెస్టు

- జోగి రమేష్ సతీమణి శకుంతలమ్మ ఆవేదన

సాక్షి ప్రతినిధి, విజయవాడ: 'బీసీ సామాజికవర్గానికి చెందిన వాళ్లం కాబట్టి మా రాజకీయ ఎదుగుదలను చూసి తట్టుకోలేక చంద్రబాబునాయుడు, లోకేశ్ మాపై కక్షగట్టారు. ఒక బీసీ నాయకుడు నా ఇంటి దగ్గరకు రావడమేంటని కక్ష పెంచుకొని నా భర్త జోగి రమేష్‌ను అణిచివేయాలని చూస్తున్నారు' అని ఆయన సతీమణి జోగి శకుంతలమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ అరెస్టు అనంతరం ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో తన కొడుకు జోగి రాజీవ్‌ను, ఇప్పుడు తన భర్త జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై అయ్యన్నపాత్రుడు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పించేందుకే తన భర్త.. చంద్రబాబు ఇంటి దగ్గరకు వెళ్లారన్నారు. ఆ సమయంలో టీడీపీ నాయకులే తన భర్త కారుపై దాడి చేశారని గుర్తు చేశారు. కానీ ఆ సంఘటనను చంద్రబాబు ఇంటి మీద దాడిగా చిత్రీకరించారని ఆమె వాపోయారు. అది మనసులో పెట్టుకొని చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లు పరిపాలన గాలికొదిలేసి తమ కుటుంబం మీద కక్ష సాధింపు చర్యలకు దిగారన్నారు. చంద్రబాబు నాయుడుకు మనస్సాక్షి అనేది ఉంటే కొంచెం అయినా ఆలోచించాలని హితవు పలికారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే తన భర్తను అణిచివేసేందుకు పూనుకున్నారని ఆమె మండిపడ్డారు.

హక్కులను కాలరాస్తూ...

రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ పోలీసులు తమ ఇంటి వద్ద ప్రవర్తించిన తీరు భయాందోళన కలిగించిందని జోగి శకుంతలమ్మ చెప్పారు. నిద్రపోతున్న సమయంలో ఇంటి మీదకు వచ్చి.. డోర్లు కొట్టి.. భయానక వాతావరణాన్ని సృష్టించారని ఆందోళన వ్యక్తంచేశారు. డోర్లు తెరవకపోతే పగలకొడతాం అని వాచ్‌మెన్‌ను బెదిరించారన్నారు. తాను నిర్దోషి అని తన భర్త కనకదుర్గమ్మ అమ్మవారి దగ్గర కుటుంబ సభ్యులందరి సమక్షంలో ప్రమాణం చేశారని గుర్తు చేశారు. తన భర్త మీద ఎవరైతే నకిలీ మద్యం కేసులో అసత్య ఆరోపణలు చేస్తున్నారో వారంతా ఆయన తప్పు చేశాడని ప్రమాణం చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని ఆమె సవాల్ విసిరారు. తప్పు చేసి ఉంటే ఎటువంటి శిక్షకైనా సిద్ధంగా ఉంటామన్నారు. కానీ, ఏ తప్పు చేయకుండా తమ కుటుంబ సభ్యులను ఈ రకంగా హింస పెట్టడాన్ని చంద్రబాబు విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. దేవుడు అన్నీ చూస్తున్నాడని, తన భర్త జోగి రమేష్, మరిది జోగి రాము కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆమె ధీమా వ్యక్తంచేశారు.

జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమే

నకిలీ మద్యం తయారీ, సరఫరా, అమ్మేది అంతా మీ వారే బురదజల్లేది.. అరెస్టు చేసేది మాత్రం మా వాళ్లనా?

- సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ అంటూ వైఎస్ జగన్ మండిపాటు
- నకిలీ మద్యం అంశంపై సీబీఐ విచారణ చేయించాలని హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే అరెస్టు చేస్తారా?
- ఈ వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ విచారణకు భయమెందుకు?
- మీ మాఫియా వ్యవహారాలపై మీ 'సిట్'తో మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా?
- కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో మీ వైఫల్యం, మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతుల గోడును పక్కదోవ పట్టించడానికే ఈ అరెస్టు

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి.. దాని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ తమ పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారంటూ సీఎం చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగి రమేష్ అరెస్టు ముమ్మాటికీ అక్రమమేనని స్పష్టం చేశారు. బాబు డైవర్షన్ పాలిటిక్స్ హ్యాష్ ట్యాగ్‌తో ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

- 'చంద్రబాబు గారూ.. మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను.
- గత 18 నెలలుగా ప్రభుత్వం మీది.. పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డ వారిలో మీ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు.. మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నవారే.
- మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అమ్మేది మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లో.. మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టు షాపులు, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీ వారు, అమ్మేదీ మీ వారే.. కానీ బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని.
- నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతుల గోడును పక్కదోవ పట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే అరెస్టుకు దిగారంటే మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది చంద్రబాబు గారూ.. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం!?.

ఒక్క ఆధారం ఉంటే ఒట్టు!

జనార్దనరావు కట్టుకథనే వల్లెవేసిన సిట్

సాక్షి, అమరావతి : జోగి రమేష్‌కు వ్యతిరేకంగా సిట్ అధికారులు ఒక్కటంటే ఒక్క ఆధారాన్ని కూడా రిమాండ్ నివేదికలో చూపించలేక పోయారు. వారు బెదిరించి జనార్దనరావుతో నమోదు చేయించిన అబద్ధపు వాగ్మూలం ఆధారంగానే న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారు. జోగి రమేష్, జనార్దనరావు మధ్య.. జోగి రమేష్, జయచంద్రారెడ్డిల మధ్య వ్యాపార లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఒక్క ఆధారం కూడా చూపలేదు. అదే సమయంలో జయచంద్రారెడ్డి, జనార్దనరావు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. జయచంద్రారెడ్డికి టీడీపీ అధిష్టానానికి మధ్య రాజకీయ బంధం, అనుబంధం ఉందని సిట్ అధికారులు పేర్కొన్నారు. మరి నకిలీ మద్యం మాఫియాలో పాత్రధారి అయిన జయచంద్రారెడ్డి వెనక సూత్రధారులుగా ఉన్న టీడీపీ పెద్దలపై విచారణ ఎందుకు చేపట్టలేదో సిట్ అధికారులకే తెలియాలి. ఈ రిమాండ్ నివేదికలో జోగి రమేష్ వాగ్మూలం ఇచ్చినట్టు, ఆయన సంతకం చేసినట్టు సిట్ ప్రస్తావించక పోవడం గమనార్హం. అంటే సిట్ అధికారుల నిరాధార ప్రశ్నలతో కూడిన కుట్రను విచారణ సందర్భంగా ఆయన తిప్పికొట్టినట్టు స్పష్టమవుతుంది. అంతా కట్టుకథ అని తెలుస్తోంది. కాగా, జోగి రమేష్ ఏ–18, జోగి రాము ఏ–19గా చూపించారు. ఈ కేసులో మరో నలుగురిని ఏ–20గా మనోజ్ కొఠారి, ఏ–21గా సుదర్శన్, ఏ–22గా సింథిల్, ఏ–23గా ప్రసాద్‌ను తాజాగా చేర్చారు. తద్వారా ఇప్పటి వరకు మొత్తం 23 మందిపై కేసు నమోదైంది. టీడీపీ పెద్దలే కర్త, కర్మ, క్రియగా సాగిన నకిలీ మద్యం మాఫియా కేసును పక్కదారి పట్టిస్తూ సిట్ అధికారులు రిమాండ్ రిపోర్టును రూపొందించడం విస్మయ పరుస్తోంది. ఆదివారం అర్ధరాత్రి విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో జోగి రమేష్‌ను హాజరు పరిచిన నేపథ్యంలో సమర్పించిన రిమాండ్ నివేదిక ప్రభుత్వ కుట్రను స్పష్టం చేసింది.

- జయచంద్రారెడ్డి 2024 ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి. ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది టీడీపీయే. ఆయనకు మద్యం దుకాణాలు మంజూరైంది టీడీపీ ప్రభుత్వ హయాంలోనే. ఆఫ్రికా మోడల్ నకిలీ మద్యం తయారుచేసి విక్రయించిందీ ఆ మద్యం దుకాణాల ద్వారానే. అంటే ఆయన రాజకీయ జీవితం, వ్యాపార వ్యవహారాలన్నీ టీడీపీతోనే ముడిపడ్డాయి. ఈ విషయాలన్నింటినీ సిట్ రిమాండ్ నివేదిలో పేర్కొంది. కానీ టీడీపీ నేత జయచంద్రారెడ్డి, ఆయన సన్నిహితుడు అద్దేపల్లి జనార్దనరావు ఈ నకిలీ మద్యం దందా అంతా వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ చెబితే చేశారట! వినడానికి ఆశ్చర్యకరంగా ఉన్నా న్యాయస్థానాన్ని బురిడీ కొట్టించేందుకు ప్రభుత్వం ఇలా బరితెగించి సిట్‌తో కుతంత్రాలు చేయించింది.
- ఈ కేసులో ఏ1గా అద్దేపల్లి జనార్దనరావును కేంద్రబిందువుగా చేసుకుని సిట్.. జోగి రమేష్‌కు వ్యతిరేకంగా కుట్ర పన్నిందని స్పష్టమవుతోంది. టీడీపీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి, జనార్దనరావు వ్యాపార భాగస్వాములు, సన్నిహితులని సిట్ చెబుతోంది. కానీ జనార్దనరావు.. జోగి రమేష్‌కు సన్నిహితుడని నమ్మించేందుకు సిట్ కట్టుకథలు అల్లింది.
- జోగి రమేష్ పిలిచి చెబితేనే జనార్దనరావు నకిలీ మద్యం తయారీకి సిద్ధపడ్డారని సిట్ చెప్పడం విడ్డూరంగా ఉంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ చెబితే ఆయన ఎందుకు చేస్తారనే కనీస అవగాహన ఉన్న ఎవరికైనా అర్థమవుతుంది. వారిద్దరూ (జనార్దనరావు, జయచంద్రారెడ్డి) ఎన్నో ఏళ్లుగా ఆఫ్రికాలో ఇదే తరహా నకిలీ మద్యం వ్యాపారం నిర్వహించారని అదే నివేదికలో సిట్ పేర్కొంది. అటువంటి చరిత్ర ఉన్న జయచంద్రారెడ్డికి టీడీపీ ఎందుకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందన్న విషయాన్ని సిట్ అధికారులు ఉద్దేశ పూర్వకంగానే పట్టించుకోలేదు. ఎందుకంటే రాష్ట్రంలో నకిలీ మద్యం దందాకు పాల్పడాలనే కుట్రతోనే ఆయనకు టీడీపీ అధిష్టానం టికెట్ ఇచ్చింది. అందుకే ఆ అంశాన్ని సిట్ అధికారులు రిమాండ్ రిపోర్ట్‌లో పొందుపర్చలేదు.

నేను ఏ తప్పూ చేయలేదు

న్యాయమూర్తి ఎదుట జోగి రమేష్

తాను ఏ తప్పు చేయలేదని, నకిలీ మద్యం వ్యవహారంతో తనకు ఏమాత్రం సంబంధం లేదని జోగి రమేష్ న్యాయమూర్తి ఎదుట స్పష్టం చేశారు. పాత విషయాలను దృష్టిలో పెట్టుకుని తనపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని వాపోయారు. సీఎం చంద్రబాబు తనను ఈ కేసులో అక్రమంగా ఇరికించారని ఆవేదన వ్యక్తంచేశారు. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు చనిపోవడం, తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వం వైఫల్యం చెందడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనను అరెస్టు చేశారని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలు గమనిస్తున్నారని, పైన దేవుడు కూడా చూస్తున్నాడన్నారు.

పచ్చ మాఫియా దందా.. అందుకే 'సిట్' అండ!

నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించే పన్నాగం

అయిదేళ్లలో రూ.45 వేల కోట్ల దోపిడీకి కూటమి పెద్దల కుట్ర

2024 ఎన్నికల్లో చంద్రబాబు నుంచి తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థిగా బి.ఫారం అందుకుంటున్న జయచంద్రారెడ్డితో నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు (ఫైల్)

నారా లోకేశ్‌తో కట్టా సురేంద్రనాయుడు(ఫైల్)

సాక్షి, అమరావతి: టీడీపీ పెద్దలే సూత్రధారులు, పాత్రధారులుగా సాగుతున్న నకిలీ మద్యం మాఫియాకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఐదేళ్లలో రూ.45 వేల కోట్లు కొల్లగొట్టే పన్నాగానికి పాల్పడిన ఈ కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు కుతంత్రం పన్నింది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలన్న డిమాండ్‌ను బేఖాతరు చేస్తూ టీడీపీ వీర విధేయ అధికారులతో కూడిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను రంగంలోకి దించింది. డైవర్షన్ డ్రామాలో భాగంగానే వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్, ఆయన సోదరుడు రాములను ఆదివారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసింది. ప్రజల్ని, న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం బరితెగించి కుట్రకు పాల్పడింది. రాష్ట్రంలో బట్టబయలైన నకిలీ మద్యం మాఫియా వెనుక అసలు సూత్రధారులు టీడీపీ కూటమి ప్రభుత్వ పెద్దలే అన్నది ఆధారాలతో సహా బట్టబయలైంది. కుటీర పరిశ్రమ తరహాలో ఆఫ్రికా మోడల్ నకిలీ మద్యం తయారీ యూనిట్లు నెలకొల్పడం, దర్జాగా సరఫరా, విక్రయాల వెనుక ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నాయి. ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల దోపిడీకి 2024 ఎన్నికలకు ముందే పక్కా పన్నాగం పన్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యేలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శంకర్ యాదవ్‌లను కాదని 2024 ఎన్నికల్లో తంబళ్లపల్లె టీడీపీ టికెట్‌ను జయచంద్రారెడ్డికి ఇచ్చారు. నకిలీ మద్యం మాఫియాలో ఆయనే కీలక పాత్రధారి కావడం గమనార్హం. ఇక జంట హత్యల కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న టీడీపీ నేత సురేంద్ర నాయుడుకు గతంలో 2014లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్షమాభిక్ష ప్రసాదించింది. ఆయన ద్వారానే జయచంద్రారెడ్డికి టీడీపీ టికెట్ లభించిందన్నది బహిరంగ రహస్యం.

ఆ ముగ్గురూ టీడీపీ ముఖ్యులకు సన్నిహితులు

నకిలీ మద్యం కేసులో ఏ1గా ఉన్న ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన అద్దేపల్లి జనార్దనరావు ఈ మాఫియాలో క్రియాశీల పాత్రధారి. జయచంద్రారెడ్డి టీడీపీలో చేరినప్పుడు, పార్టీ బీ.ఫారం ఇచ్చినప్పుడు ఆయన కూడా ఉన్నారు. బీ.ఫారం స్వీకరించేటప్పుడు సాధారణంగా అత్యంత సన్నిహిత కుటుంబ సభ్యులు మాత్రమే ఉంటారు. కాగా జయచంద్రారెడ్డికి టీడీపీ బీఫాం ఇస్తున్నప్పుడు జనార్దనరావు పక్కనే ఉండటం చూస్తుంటే ఆయన వారికి ఎంతటి సన్నిహితుడన్నది స్పష్టమవుతోంది. నకిలీ మద్యం మాఫియాలో ప్రధాన పాత్రధారులైన జయచంద్రారెడ్డి, సురేంద్రనాయుడు, జనార్దన రావులు టీడీపీ అధిష్టానానికి అత్యంత సన్నిహితులన్నది ఫొటో, వీడియో ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయట పడిన నకిలీ మద్యం మాఫియా వేర్లు రాష్ట్రం అంతటా విస్తరించాయి. టీడీపీ సీనియర్ నేతలు ప్రాంతాల వారీగా నకిలీ మద్యం పంపిణీ బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. టీడీపీ మద్యం సిండికేట్ ద్వారానే నకిలీ మద్యాన్ని దర్జాగా మద్యం దుకాణాలు, పర్మిట్ రూమ్‌లు, బెల్ట్ దుకాణాలు, బార్లలో విక్రయిస్తున్నారని వెల్లడవ్వడంతో ప్రభుత్వ పెద్దల బండారం బట్టబయలైంది. దాంతో బెంబేలెత్తిన ముఖ్య నేత తనకు అలవాటైన రీతిలో ఈ కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ కుట్రకు పాల్పడ్డారు.

ఏ1 జనార్దన్‌రావుతో డైవర్షన్ వీడియో

ముఖ్యనేత పొలిటికల్ ఫాంటసీ కథతో డైవర్షన్ డ్రామాకు తెరతీశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దనరావుతో కుట్ర కథ నడిపించారు. ముఖ్యనేత అభయం ఇవ్వడంతోనే విదేశాల్లో ఉన్న ఆయన దర్జాగా గన్నవరం విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ చెబితేనే తాను నకిలీ మద్యం దందాకు పాల్పడినట్టు అవాస్తవాలు, అభూత కల్పనలు మేళవించి కట్టు కథ వినిపించారు. ఆ వీడియో ఎల్లో మీడియాలో మొదట ప్రసారం కావడం గమనార్హం. జోగి రమేష్ పేరు చెప్పాలని కెమెరా వెనుక నుంచి ఓ అధికారి ఆయనకు ఆదేశిస్తున్న మాటలు కూడా ఆ వీడియో రికార్డింగ్‌లో వినిపించడంతో ప్రభుత్వ కుట్ర బయట పడింది. అసలు అప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ ఖైదీగా జైలుకు తరలించిన నిందితుడు మీడియాతో ఎలా మాట్లాడారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇక ఆ వీడియోలో జనార్దనరావు నకిలీ మద్యం దందాలో ప్రధాన పాత్రధారిగా ఉన్న టీడీపీ నేత జయచంద్రారెడ్డి గురించి గానీ, అప్పటికే అరెస్టు అయిన సురేంద్రనాయుడు గురించి గానీ చెప్పనే లేదు. తద్వారా ప్రభుత్వ పెద్దల కుట్రకు పోలీసులు సహకరించినట్టు స్పష్టమవుతోంది.

టీడీపీ పెద్దల దందాకు సిట్ రక్షా కవచం

- కీలక పాత్రధారి జయచంద్రారెడ్డి ఎక్కడ?
- డిస్టిలరీల ప్రతినిధులను ఎందుకు ప్రశ్నించరు?

ముఖ్య నేత ఆదేశాలతోనే సిట్ ఈ కేసు దర్యాప్తును పక్కదారి పట్టిస్తోంది. నకిలీ మద్యం మాఫియాకు సూత్రధారులు, పాత్రధారులుగా ఉన్న టీడీపీ నేతలను కనీసం ప్రశ్నించేందుకు కూడా సిట్ అధికారులు యత్నించక పోవడమే అందుకు నిదర్శనం. ములకలచెరువులో బయట పడిన నకిలీ మద్యం దందా వెనుక ప్రధాన పాత్రధారి టీడీపీ నేత జయచంద్రారెడ్డి విదేశాల్లో ఉన్నారు. ఆయన్ను దేశానికి రప్పించేందుకు సిట్ ప్రయత్నించడమే లేదు. ఆయనకు వ్యతిరేకంగా రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేయలేదు. ఇక నకిలీ మద్యం దందాకు నిధులు ఎవరు సమకూర్చారన్నది ఆరా తీయడమే లేదు. ప్రధానంగా నకిలీ మద్యం తయారీ కోసం స్పిరిట్‌ను అక్రమంగా ఎలా కొనుగోలు చేస్తున్నారనే విషయంపై దృష్టి పెట్టనే లేదు. ఎందుకంటే టీడీపీ కీలక నేతల కుటుంబాలు నిర్వహిస్తున్న మద్యం డిస్టిలరీల ముసుగులోనే స్పిరిట్‌ను కొనుగోలు చేస్తున్నందునేనని స్పష్టమవుతోంది. అందుకే ఆ మద్యం డిస్టిలరీల ప్రతినిధులను విచారించేందుకు సిట్ ససేమిరా అంటోంది. మద్యం డిస్టిలరీలలో సోదాలు నిర్వహించనే లేదు. ప్రాంతాల వారీగా నకిలీ మద్యం పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీపీ కీలక నేతల కుటుంబ సభ్యులను కూడా సిట్ ప్రశ్నించనే లేదు. అంటే నకిలీ మద్యం మాఫియా నిర్వహిస్తున్న టీడీపీ పెద్దలకు 'సిట్' రక్షా కవచంగా నిలుస్తోందన్నది సుస్పష్టం. ఇందులో భాగంగానే నకిలీ మద్యం కేసు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేసింది. నకిలీ మద్యం తయారీకి అక్రమంగా స్పిరిట్ సరఫరా చేస్తున్న టీడీపీ నేతల డిస్టిలరీలలో సోదాలు చేయని సిట్ అధికారులు.. జోగి రమేష్ నివాసంలో మాత్రం సోదాలు చేయడం గమనార్హం. నకిలీ మద్యం పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీపీ నేతల కుటుంబ సభ్యులను నిందితులుగా చేర్చని సిట్ అధికారులు.. జోగి రమేష్ సోదరుడు జోగి రామును కూడా అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ కుట్రకు తార్కాణం.

సీబీఐ వద్దు.. పచ్చ సిట్టే ముద్దు

నకిలీ మద్యం కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని వైఎస్సార్‌సీపీ నేతలు, నిపుణుల డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సీబీఐ దర్యాప్తునకు అప్పగించాలని జోగి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతోపాటు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కానీ ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తు కోసం టీడీపీ వీర విధేయ పోలీసు అధికారులతో సిట్‌ను నియమించడం గమనార్హం. సీబీఐ దర్యాప్తు చేస్తే నకిలీ మద్యం దందా సూత్రధారులుగా ఉన్న తమ బండారం బయటపడుతుందన్నదే ప్రభుత్వ పెద్దల ఆందోళన అన్నది సుస్పష్టం.

ఏమార్చే తంత్రం.. పక్కా కుతంత్రం

ప్రభుత్వ వైఫల్యంతోనే కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిది మంది భక్తుల దుర్మరణం

దీన్నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే తాజాగా డైవర్షన్ డ్రామా.. జోగి రమేష్ అక్రమ అరెస్టు

సాక్షి, అమరావతి: పంచ పాండవులు ఎంత మంది అని అడిగితే... మంచం కోళ్లలా ముగ్గురు ఉంటారని రెండు వేళ్లు చూపించాడట వెనకటికి ఒకరు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వ తీరు కూడా అంత అధ్వానంగా, అస్తవ్యస్తంగా తయారైంది. ఎన్నికల మేనిఫెస్టో ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు నిలదీస్తుంటే.. ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలు ప్రశ్నిస్తుంటే వాటికి సమాధానం దాటవేసేందుకు ఎప్పటికప్పుడు డైవర్షన్ కుతంత్రాలు పన్నుతోంది. ఇందులో భాగంగానే తాజాగా వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్ అని స్పష్టమవుతోంది. ఏమాత్రం సంబంధం లేని విషయాలను సృష్టించి, ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందనేందుకు నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌ను ఇరికించడమే నిదర్శనం. 2024లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే తరహాలో కుయుక్తి పాచికలను మళ్లీ మళ్లీ విసురుతోంది. తాను ఏం చెప్పినా భుజానికెత్తుకునే ఎల్లో మీడియా ఉండటంతో చంద్రబాబు తన కుట్రలకు మరింత పదును పెడుతున్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు దుర్మరణం చెందడంతో ప్రభుత్వంపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. మొంథా తుపానుతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో రైతులు తీవ్ర స్థాయిలో ఆందోళనకు ఉద్యుక్తులవుతున్నారు. తమ చేతగానితనం మరోసారి బట్టబయలు కాగానే చంద్రబాబులోని డైవర్షన్ చంద్రముఖి వెంటనే నిద్ర లేచింది. ఫలితంగా కరకట్ట ప్యాలెస్ డైరెక్షన్‌లో టీడీపీ వీర విధేయ పోలీసులతో కూడిన సిట్ తక్షణం రంగంలోకి దిగింది. జోగి రమేష్ అరెస్ట్.. ఎల్లో మీడియాలో భారీగా కవరేజీ.. ప్రజల దృష్టి అటువైపు మళ్లించే పన్నాగం కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది.

ప్రభుత్వ వైఫల్యంతోనే భక్తుల దుర్మరణం

టీడీపీ కూటమి ప్రభుత్వ పెద్దలే సూత్రధారులు, టీడీపీ నేతలే పాత్రధారులుగా సాగుతున్న నకిలీ మద్యం దందా కేసును ఉద్దేశ పూర్వకంగా పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం బరితెగించింది. అందుకు ఎంచుకున్న సమయం కూడా ప్రభుత్వ కుట్రను బట్టబయలు చేస్తోంది. ప్రభుత్వ వైఫల్యం కారణంగా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొమ్మిది మంది భక్తుల దుర్మరణం రాష్ట్రాన్నే కాదు యావద్ దేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఎంతో ప్రాశస్త్యమైన కార్తీక ఏకాదశి అదీ శనివారం రోజున వచ్చినందున కనీస స్పృహ కూడా ప్రభుత్వానికి లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఉత్తరాంధ్రలో చిన్న తిరుపతిగా గుర్తింపు పొందిన కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వేలాదిగా భక్తులు తరలి వస్తారన్నది అందరికీ తెలిసినా సరే ప్రభుత్వం ఏమాత్రం పట్టనట్టు వ్యవహరించింది. ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయక పోవడం వల్లే ఆలయంలో శనివారం తీవ్ర తొక్కిసలాట సంభవించి భక్తులు మృత్యువాత పడ్డారు.

హృదయ విదారకంగా ఉన్న ఆ దృశ్యాలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వ వైఫల్యం బట్టబయలైంది. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెట్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తుల దుర్మరణం.. సింహాచలంలో చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు బలి.. తాజాగా కాశీబుగ్గ దుర్ఘటనలు ప్రభుత్వ చేతగానితనాన్ని ఎత్తిచూపాయి. హిందూ పండుగలకు కనీస స్థాయిలో ఏర్పాట్లు చేయలేకపోతున్న చంద్రబాబు ప్రభుత్వ అసమర్థ, నిర్లక్ష్య వైఖరిపై యావత్ భక్తకోటి మండిపడుతోంది. భక్తుల ప్రశ్నలకు ప్రభుత్వం శనివారం రాత్రి వరకు సరైన సమాధానం చెప్పలేకపోయింది. ఫలితంగానే డైవర్షన్ పాలిటిక్స్.

తుపాను బాధిత రైతులను పట్టించుకోని ప్రభుత్వం

మొంథా తుపాను దెబ్బకు రాష్ట్రంలో రైతులు కుదేలయ్యారు. 15 లక్షల ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నా, ప్రభుత్వ పెద్దలకు చీమ కుట్టినట్టు కూడా లేదు. క్షేత్ర స్థాయిలో రైతులను పట్టించుకున్న నాథుడే లేకుండా పోయారు. ఓ వైపు భక్తుల దుర్మరణం.. మరోవైపు తుపానుతో తీవ్రంగా నష్టపోయిన రైతుల ఆవేదన యావత్ రాష్ట్రాన్ని తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నా చంద్రబాబు, లోకేశ్ మాత్రం ఏవీ పట్టించుకోవడం లేదు. చంద్రబాబు లండన్ పర్యటనకు వెళ్లిపోయారు.ఇక లోకేశ్ ముంబయిలో క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు వెళ్లిపోయారు. దుర్ఘటనలో చనిపోయిన భక్తుల కుటుంబాలను ఆదరించనూలేని, తీవ్రంగా నష్టపోయిన రైతుల బాధను గాని తండ్రీ కొడుకులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్కడ ఉన్నారన్నది పత్తా లేదు. అది రాష్ట్రంలో ప్రభుత్వ ప్రస్తుత పరిస్థితి.

అందుకే డైవర్షన్ డ్రామా.. జోగి అక్రమ అరెస్టు

కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత వెల్లువెత్తుతుండటంతో చంద్రబాబు బెంబేలెత్తారు. వెంటనే తనదైన శైలిలో డైవర్షన్ డ్రామాకు తెరతీశారు. శనివారం రాత్రి కూటమి ప్రభుత్వ పెద్దలు తమ పన్నాగానికి పదును పెట్టారు. నకిలీ మద్యం కేసులో వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేశ్‌ను అక్రమ అరెస్టు చేయాలని సిట్ అధికారులను ఆదేశించారు. దాంతో మీడియా, ప్రజల దృష్టి అంతా ఆ వ్యవహారం వైపు మళ్లించాలన్నది ఎత్తుగడ. ప్రభుత్వ పెద్దల కుట్రకు టీడీపీ వీర విధేయ పోలీసులు వత్తాసు పలికారు. ఆదివారం తెల్లవారుజామునే విజయవాడ శివారులోని ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆయన్ని బలవంతంగా అరెస్టు చేశారు. నకిలీ మద్యం వ్యవహారంతో తనకేం సంబంధమని ఆయన అడిగిన ప్రశ్నలకు పోలీసులు కనీస సమాధానం కూడా చెప్పలేకపోవడం గమనార్హం. కేవలం కాశీబుగ్గ ఆలయ దుర్ఘటనలో ప్రభుత్వ వైఫల్యం నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ హైడ్రామా నడిపించారన్నది సుస్పష్టం.

మళ్లీ మళ్లీ అదే డైవర్షన్ కుతంత్రం

2024లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు ప్రభుత్వం ఇదే తరహాలో డైవర్షన్ డ్రామాలతోనే ప్రజల్ని మభ్యపెడుతోంది. ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని ఎవరు డిమాండ్ చేసినా.. పరిపాలనలో ప్రభుత్వ వైఫల్యం ఎప్పుడు బయటపడినా.. రెడ్‌బుక్ అరాచకాలపై ప్రజాగ్రహం వెల్లువెత్తిన ప్రతిసారి.. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ చేతగానితనం బయటపడగానే.. ఇలా కూటమి ప్రభుత్వ ప్రతి వైఫల్యంలోనూ వెంటనే ప్రజల దృష్టి మళ్లించేందుకు కూటమి ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరతీస్తునే ఉంది. అందుకు తార్కాణాలు ఇలా ఉన్నాయి.

2024 జూన్

రెడ్‌బుక్ టెర్రర్.. రుషికొండ భవనాలపై దుష్ప్రచారం

2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెడ్‌బుక్ రాజ్యాంగ కక్ష సాధింపు చర్యలతో బరి తెగించింది. టీడీపీ, జనసేన నేతలు, రౌడీ మూకలు గ్రామాలు, పట్టణాలపై పడి బీభత్సం సృష్టించాయి. వేలాది మందిపై దాడులు, దౌర్జన్యాలకు తెగబడ్డాయి. వైఎస్సార్ విగ్రహాల కూల్చి వేతలు, పల్నాడు జిల్లాలో బాంబుపేలుళ్లు ఇలా అడ్డూ అదుపూ లేకుండా అరాచకం తాండవించింది. ఏపీలో సాగుతున్న హింసాత్మక ఘటనలపై జాతీయ స్థాయిలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. దాంతో చంద్రబాబు ప్రభుత్వం డైవర్షన్ డ్రామాకు తొలిసారి తెరతీసింది. వైఎస్సార్‌సీపీ హయాంలో విశాఖలోని రుషికొండపై నిర్మించిన పర్యాటక శాఖ భవనాలపై దుష్ప్రచారాన్ని వైరల్ చేసింది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎల్లో మీడియాను వెంటబెట్టుకుని రుషికొండ భవనాల వద్దకు వెళ్లి డైవర్షన్ డ్రామా నడిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ భద్రత ఏర్పాట్లపై అవాస్తవ కథనాలు ప్రచారంలోకి తెచ్చారు. వెంటనే ఎల్లో మీడియా అదే దుష్ప్రచారాన్ని ప్రధానాంశంగా చేసుకుని అవాస్తవ కథనాలు వండివార్చింది.

2024 జూలై

వైఎస్ జగన్ ఢిల్లీలో ధర్నా.. మదనపల్లె, ధవళేశ్వరం ఫైల్స్ డ్రామా

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వ అరచకాలు, దౌర్జన్యాలను నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతీయ స్థాయిలో ఆందోళన చేపట్టారు. హత్యలు, అత్యాచారాలు, ఇసుక కుంభకోణం, వలంటీర్ల వ్యవస్థ తొలగింపు, ఐపీఎస్ అధికారులపై వేధింపులు, తదితర ప్రభుత్వ కక్ష సాధింపు, అవినీతి వ్యవహారాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. అదే సమయంలో స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు ప్రమేయం గురించి ఈడీ ట్వీట్ చేసింది. అమరావతిపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంతో రాజధాని నిర్మాణంలో ప్రభుత్వ అవినీతి బండారం బయటపడింది. దాంతో కూటమి ప్రభుత్వం వెంటనే డైవర్షన్ డ్రామాకు తెరతీసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దహనం పేరిట కొత్త డ్రామాకు పాల్పడింది. ధవళేశ్వరంలోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో ఫైళ్లు మాయమయ్యాయని గగ్గోలు పెట్టింది. టీడీపీ వీర విధేయ పోలీసు అధికారులతో అక్రమ కేసులు నమోదు చేయించి ప్రజల దృష్టి మళ్లించేందుకు యత్నించింది.

2024 ఆగస్టు

పాలన చేతగాక.. కాదంబరి జత్వానీ అక్రమ కేసుతో రాద్ధాంతం

40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు పరిపాలనలో మాత్రం పూర్తిగా చేతులెత్తేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, ట్రిపుల్ ఐటీలు, ప్రభుత్వ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ కేసులతో యావత్ రాష్ట్రం హడలెత్తిపోయింది. విశాఖలో ఎసైన్షియా కంపెనీలో ప్రమాదం సంభవించి 17 మంది దుర్మరణం చెందారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినుల బాత్‌రూమ్‌లలో సీసీ కెమెరాలు పెట్టిన వ్యవహారం బయటపడింది. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసిన చంద్రబాబు ప్రభుత్వం అవినీతికి తలుపులు బార్లా తెరిచింది. పోలవరం డయాఫ్రం వాల్ తప్పిదం బాబు ప్రభుత్వ నిర్వాకమేనని నిపుణుల కమిటీ నిగ్గు తేల్చింది. ఇలా పరిపాలనలో బాబు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు మండిపడసాగారు. దాంతో కూటమి ప్రభుత్వ పెద్దలు డైవర్షన్ డ్రామాలోకి కాదంబరి జత్వానీ అనే ముంబయి మోడల్‌ను ప్రవేశపెట్టారు. వలపు వల విసిరి బడాబాబులను బురిడీ కొట్టించే నేర చరిత్ర ఉన్న ఆమెతో ఐపీఎస్‌లపై తప్పుడు ఫిర్యాదు చేయించి డీజీ స్థాయి అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు, ఐజీ టి.కాంతిరాణా, డీఐజీ విశాల్ గున్నీలపై అక్రమ కేసు బనాయించారు. వారిని సస్పెండ్ చేసి ప్రజల దృష్టి మళ్లించేందుకు పన్నాగం పన్నింది.

2024 సెప్టెంబర్

వరద సహాయక చర్యల్లో వైఫల్యం.. ప్రకాశం బ్యారేజీ బోట్ల డ్రామా

విజయవాడను వరదలు ముంచెత్తిన సమయంలో ప్రభుత్వ మొద్దు నిద్రలో జోగింది. బుడమేరుకు భారీ వరద వస్తుందనే వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదు. బుడమేరుకు భారీ వరద రావడంతో విజయవాడలో లక్షలాది మంది వరదల్లో చిక్కుకుపోయారు. 50 మంది మృతి చెందారు. సహాయ, పునరావాస చర్యల్లో కూడా ప్రభుత్వం విఫలమైంది. దాంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. దాంతో తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు ప్రభుత్వం కనీవినీ ఎరుగని కట్టుకథను ప్రచారంలోకి తెచ్చింది. దుర్గాఘాట్ వద్ద ఉన్న 4 బోట్లు వరదలకు కొట్టుకువచ్చి ప్రకాశం బ్యారేజీ వద్ద నిలిచిపోయాయి. ఆ బోట్లతో ఉద్దేశ పూర్వకంగానే ఢీ కొట్టించి ప్రకాశం బ్యారేజీని కూల్చేందుకు కుట్ర పన్నారని వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసు నమోదు చేసింది. బోట్లతో బ్యారేజీని కూల్చడం ఏమిటన్నది ప్రభుత్వ పెద్దలకే తెలియాలని నిపుణులు మండిపడ్డారు. తమ ఎత్తుగడ బెడిసి కొట్టడంతో ప్రభుత్వ పెద్దలు మరో డైవర్షన్ డ్రామాకు తెరతీశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారని దుష్ప్రచారం చేశారు.

2024 అక్టోబర్

టీడీపీ మద్యం దందా షురూ..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వం మద్యం దుకాణాల విధానాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. టీడీపీ సిండికేట్ దోపిడీకి రాచబాట పరుస్తూ ప్రైవేటు మద్యం దుకాణాల వ్యవస్థను మళ్లీ తీసుకువచ్చింది. బాబు అవినీతిపై సీఐడీ నమోదు చేసిన కేసులను నీరుగార్చేందుకు పక్కా పన్నాగాన్ని అమలు చేసింది. పోలవరంలో నీటి నిల్వ ఎత్తు తగ్గించేందుకు నిర్ణయించింది. ఈ వ్యవహారాలతో బాబు ప్రభుత్వ అవినీతి, అసమర్థత బట్టబయలైంది.

2024 నవంబర్

సోషల్ మీడియా కార్యకర్తలకు వేధింపులు.. సెకీ ఒప్పందంపై రాద్ధాంతం

తమ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలపై ప్రభుత్వ పెద్దలు అక్రమ కేసులతో విరుచుకుపడ్డారు. అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీతో వేధింపులపై న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. పోలీస్ స్టేషన్లలో సీసీ టీవీ ఫుటేజీలు సమర్పించాలని ఆదేశించింది. ఇక కూటమి ప్రభుత్వం ప్రజలపై ఏకంగా రూ.9,412 కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపడంతో ప్రజావ్యతిరేకత భగ్గుమంది. దాన్ని గుర్తించిన ప్రభుత్వ పెద్దలు మరో డైవర్షన్ తంత్రం పన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.14 లక్షల కోట్ల అప్పు చేశారని దుష్ప్రచారం చేశారు. కేవలం రూ.2.49కే యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే సెకీ ఒప్పందంపై తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మభ్య పెట్టేందుకు యత్నించారు.

2024 డిసెంబర్

రైతుల మండిపాటు.. పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ హైడ్రామా

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యంతో రైతులు ఆగ్రహంతో రోడ్లపైకి వచ్చారు. విశాఖలో ఎన్నికల ముందు పట్టుబడిన విదేశీ షిప్‌లో భారీగా డ్రగ్స్ ఉన్నాయన్న టీడీపీ ప్రచారం అవాస్తవమని సీబీఐ తేల్చి చెప్పింది. దాంతో ఎన్నికల అక్రమాల కోసం కూటమి పన్నిన కుతంత్రాలు బట్టబయలవడంతో డైవర్షన్ డ్రామా కోసం చంద్రబాబు పవన్ కల్యాణ్‌ను ప్రవేశపెట్టారు. ఆయన కాకినాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా.. సీజ్ ద షిప్.. అని డ్రామాకు తెరతీశారు. అసలు అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించిన షిప్‌ను సీజ్ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తెలిసినా సరే ఆయన మీడియా ముందు హడావుడి చేశారు.

2025 జనవరి

తిరుపతిలో తొక్కిసలాట.. అధికారుల సస్పెన్షన్‌తో కనికట్టు

బాబు ప్రభుత్వ వైఫల్యంతో తిరుపతిలో తొలిసారి తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారు. మరోవైపు చంద్రబాబు దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ కావడంతో ప్రభుత్వం ముఖం చూపించలేకపోయింది. దాంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు తొక్కిసలాటతో సంబంధంలేని అధికారులను సస్పెండ్ చేశారు. తొక్కసలాటకు బాధ్యులైన ఎస్పీ సుబ్బారాయుడు, ఏఈవో వెంకయ్య చౌదరిలపై చర్యల్లేవు.

2025 ఫిబ్రవరి

మిర్చి రైతుల ఆగ్రహం... వల్లభనేని వంశీ, పోసాని అక్రమ అరెస్టులు

మిర్చి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డును సందర్శించారు. ప్రభుత్వ నిర్వాకంపై రైతులు ఆయన వద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించడంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని మండలిలో నిలదీశారు. ఈ పరిణామాలతో ఇరకాటంలో పడిన ప్రభుత్వం కొత్త కుతంత్రానికి తెరతీసింది. వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, పోసాని కృష్ణ మురళికృష్ణలను అక్రమంగా అరెస్టు చేసింది.

2025 మార్చి

సాక్షి పత్రికపై అక్రమ కేసులతో హల్‌చల్

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాలు ఆందోళనబాట పట్టాయి. మిర్చి రైతులు, డ్వాక్రా మహిళలు, ధర్నాలతో హోరెత్తించారు. కాశీనాయన క్షేత్రంలో సత్రాలను ప్రభుత్వం కూల్చివేయడం భక్తుల మనోభావాలను దెబ్బ తీసింది. దాంతో ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రభుత్వం యత్నించింది. సాక్షి పత్రికపై అక్రమ కేసు నమోదు చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంపై అక్రమ కేసు నమోదు చేసి ఎల్లో మీడియా ద్వారా దుష్ప్రచారంతో రాద్ధాంతం చేసింది.

2025 ఏప్రిల్

విశాఖలో టీడీపీ పెద్దల భూదందా.. పీఎస్ఆర్ అరెస్టు.. ఎంపీ మిథున్‌పై అక్రమ కేసు

విశాఖపట్నం కేంద్రంగా ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలు బట్టబయలయ్యాయి. లులూ గ్రూప్‌నకు విశాఖపట్నంలో 13.43 ఎకరాల భూమిని ధరాదత్తం చేశారు. లోకేశ్ బినామీ కంపెనీ ఉర్సాకు రూ.3 వేల కోట్ల భూమిని కట్టబెట్టారు. సింహాచలంలో చందనోత్సవం ఏర్పాట్లలో వైఫల్యంతో గోడ కూడి ఏడుగురు భక్తులు దుర్మరణం చెందారు. ఈ పరిణామాలతో చంద్రబాబు ప్రభుత్వంపై వ్యతిరేకత భగ్గుమంది. దాంతో వెంటనే ప్రభుత్వ పెద్దలు కొత్త డైవర్షన్ డ్రామాకు పాల్పడ్డారు. వక్ఫ్ సవరణ బిల్లును వైఎస్సార్‌సీపీ ఎంపీలు పార్లమెంటులో వ్యతిరేకిస్తే.. మద్దతు ఇచ్చినట్టు ఎల్లో మీడియా దుష్ప్రచారం చేసింది. వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేశారు. సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులను అక్రమంగా అరెస్టు చేశారు. సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేశారు.

2025 మే

విద్యుత్ చార్జీల బాదుడు.. రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అక్రమ అరెస్టు

రాష్ట్ర ప్రజలపై 25 ఏళ్లపాటు ఆర్థిక భారం మోపుతూ యాక్సిస్ కంపెనీతో ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందంపై విమర్శలు వెల్లువెత్తాయి. తెనాలిలో దళిత, ముస్లిం యువకులను పోలీసులు నడిరోడ్డుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కలకలం రేపింది. ఈ వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కూటమి ప్రభుత్వం గతంలో జంగారెడ్డిగూడెంలో సహజ మరణాలను వక్రీకరిస్తూ కట్టుకథలు వినిపించింది. మద్యం అక్రమ కేసు అంటూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేసి ఎల్లో మీడియా ద్వారా దుష్ప్రచారానికి పాల్పడింది.

2025 జూన్

ఏడాది పాలన వైఫల్యాలు.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి అక్రమ అరెస్టు



చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యంపై ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ఎండీఎస్ రేషన్ వాహనాలను రద్దు చేయడంపై ప్రజలు అవస్థలు పడ్డారు. అనంతపురం జిల్లాలో దళిత బాలికను టీడీపీ వర్గీయులు సామూహిక అత్యాచారం చేయడం దిగ్భ్రాంతికి గురి చేసింది. వాటి నుంచి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సాక్షి టీవీ న్యూస్ ప్రజెంటర్, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావులను అక్రమంగా అరెస్టు చేసింది.

2025 జూలై

మామిడి రైతుల గోడు.. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు

మాజీ సీఎం వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళెంలో పర్యటించి మామిడి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించారు. ఢిల్లీలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ సీఎంలతో నిర్వహించిన సమావేశం అజెండాలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తప్పించడం రాష్ట్రానికి నష్టదాయకంగా మారింది. కృష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ గూండాల దాడి ప్రభుత్వ దౌర్జన్యాలకు పరాకాష్టగా నిలిచింది. ఆ వెంటనే ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో టీడీపీ గూండాలు వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. మద్యం అక్రమ కేసు దర్యాప్తుతో హైదరాబాద్‌లో రూ.11 కోట్లు నగదు జప్తు చేసినట్టు హైడ్రామాకు తెరతీశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారు.

2025 ఆగస్టు

పులివెందుల, ఒంటిమిట్టలలో టీడీపీ అరాచకం.. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిపై అక్రమ కేసు

వైఎస్సార్ జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ గూండాల అరాచకంపై జాతీయ స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు కలకలం రేపాయి. టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ సిబ్బందిపై దాడి విభ్రాంతికి గురి చేసింది. దాంతో డైవర్షన్ డ్రామాతో మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామికి నోటీసులు, ఆయన నివాసంలో సోదాలపేరుతో హల్‌చల్ చేసింది.

2025 సెప్టెంబర్

మెడికల్ కాలేజీలపై ప్రై'వేటు'.. వైఎస్ జగన్ దంపతులపై దుష్ప్రచారం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలన్న చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయంపై ప్రజాగ్రహం పెల్లుబికింది. యూరియా, ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గుంటూరులోని తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో వరుస మరణాలు ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేశాయి. దాంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వ పెద్దలు గతంలో తిరుమల పరకామణిలో రూ.వంద కోట్లు కొల్లగొట్టారంటూ దుష్ప్రచారానికి పాల్పడ్డారు. మద్యం అక్రమ కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి భారతి డైరెక్టర్‌గా ఉన్న కంపెనీలో సోదాలు అంటూ అవాస్తవ ప్రచారం చేశారు. అసలు ఆమె ఆ కంపెనీలో డైరెక్టర్‌గా ఏనాడూ లేనే లేరు. ఎమ్మార్ ప్రాపర్టీస్ కేసులో వైఎస్ జగన్ పేరు లేకపోయినా ఉన్నట్టుగా టీడీపీ అనుకూల మీడియా రాద్ధాంతం చేసింది.

తొక్కిసలాట నుంచి దృష్టి మళ్లించేందుకే..

జోగి రమేష్ అక్రమ అరెస్టు

నకిలీ మద్యం తయారు చేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోయారు

- పక్కా ఆధారాలున్నా కూడా వారిని కూటమి సర్కార్ అరెస్టు చేయట్లేదు
- ఆ బురదను వైఎస్సార్‌సీపీకి అంటించేందుకు కుట్ర
- వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం

పేర్ని నాని



అంబటి

కన్నబాబు

సాక్షి, అమరావతి: కాశీబుగ్గలో ప్రభుత్వ వైఫల్యం వల్ల జరిగిన తొక్కిసలాట నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్‌ను టీడీపీ కూటమి సర్కార్ అక్రమంగా అరెస్టు చేసిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు పేర్ని నాని, అంబటి రాంబాబు, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌ను కుట్రపూరితంగా ఇరికించారని వారు మండిపడ్డారు. ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదంటూ బెజవాడ కనకదుర్గమ్మ సాక్షిగా జోగి రమేష్ ప్రమాణం చేశారని.. చంద్రబాబు, లోకేశ్ కూడా ప్రమాణం చేస్తారా? అంటూ ఆయన విసిరిన సవాల్‌పై ఇప్పటి వరకు ప్రతిస్పందన రాలేదన్నారు. కాశీబుగ్గ ఘటన, తుపాను సహాయక కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యాల నుంచి డైవర్షన్ కోసమే జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. నకిలీ మద్యం కేసులో పక్కా ఆధారాలున్నా.. టీడీపీ నేతలను ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. నకిలీ మద్యం తయారు చేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో.. ఆ బురదను వైఎస్సార్‌సీపీకి అంటించేందుకు కుట్ర పన్నారని అన్నారు. జోగి రమేష్ కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. అందుకే రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు చేస్తూ.. అక్రమ అరెస్టులు చేస్తోందని ధ్వజమెత్తారు.

భరత్

కోర్టులో కేసు ఉండగా అరెస్టులా?

నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలు బయటపడిన వ్యవహారంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాశీబుగ్గ ఘటన ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం కారణంగానే జరిగింది. మొంథా తుపాను కారణంగా లక్షలాది రైతులు పంటకోల్పోయి తీవ్ర ఆవేదనతో ఉన్నారు. వారికిచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది. దీనిపై రైతులు ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉండగా చంద్రబాబు లండన్‌లో వ్యక్తిగత పర్యటన చేస్తున్నారు. వీటిగురించి ప్రజలు చర్చించుకోకుండా వారి దృష్టి మళ్లించాలనే జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ కేసులో జోగి రమేష్ సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు, అది విచారణకు రాకముందే అక్రమంగా అరెస్టు చేయడం దారుణం.

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ

పాలన చేతకాకే..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల గురించి ప్రతిపక్షం ప్రశ్నించిన ప్రతిసారీ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతుంది. పాలన చేతకాకే బాబు ఇలాంటి గిమ్మిక్కులకు పాల్పడుతున్నారు. బీసీలు ఎదుగుతుంటే చూసి సహించలేని చంద్రబాబు సంబంధం లేని కేసులో జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేయించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలు నిందితులుగా ఉంటే వాళ్లను వదిలేసి వైఎస్సార్‌సీపీ నేతలను అరెస్ట్ చేయడం ఏమిటి? చంద్రబాబు అబద్ధపు హామీల వల్ల మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారు.అందుకే చంద్రబాబుకి భయం పుట్టి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు.

- వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

ప్రభుత్వానిది ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యే

ఘోర వైఫల్యాలపై సమాధానం చెప్పకోలేకే అక్రమ అరెస్టులు

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు ఆగ్రహం

సాక్షి,అమరావతి: వరుస వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ''ఇబ్రహీంపట్నంలో నకిలీ లిక్కర్ డంప్‌ను జోగి రమేశ్ బయటపెట్టారు. జగన్ సీఎంగా ఉండగా ఆయనను టీడీపీ నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే కలత చెంది దీనిపై చంద్రబాబుతో మాట్లాడేందుకు ఆయన ఇంటికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీనిని జీర్ణించుకోలేక ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడింది. దీనితోపాటు మొంథాతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇంకోవైపు కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో 9 మంది భక్తులు ప్రాణాలొదిలారు. ఈ రెండు అంశాల్లోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. వీటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే జోగి రమేశ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు.

టీడీపీ నుంచి సస్పెండ్ చేశారంటే అర్థమేంటి?

తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డికి ములకలచెరువు నకిలీ మద్యం తయారీ యూనిట్‌తో సంబంధం ఉందనే కదా ఆయనను టీడీపీ నుంచి సస్పెండ్ చేశారు. అలాంటప్పుడు అతడిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? అసలు కారకుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు మభ్య పెట్టారే కానీ ఆయన మీద చట్టపరంగా చర్యలు ఎందుకు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల పాలనలో చంద్రబాబు ఘోరంగా విఫలమైన ప్రతిసారీ ప్రజల దృష్టిని మరల్చేందుకు వైఎస్సార్‌సీపీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసి వేధించడమే పనిగా పెట్టుకున్నారు'' అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో కూడా భక్తులకు రక్షణ లేకుండా పోయిందని టీజేఆర్ సుధాకర్ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

సమయం చాలా విలువైనది, సమయం బయట అమ్మే వస్తువు వంటిది కాదు. మూడు లోకాల సంపదను ఇచ్చినా, గడిచిన క్షణాన్ని తిరిగి తీసుకురాలేం!

– ఎస్.ఎన్. గోయెంకా

సాక్షి

సోమవారం, 3 నవంబర్ 2025

కూసింత కళాపోషణ

కళలు మానవానుభూతుల అభివ్యక్తి సాధనాలు. కళలు మానవ నాగరిక ప్రస్థానానికి సాక్షీభూతాలు. కళలు మానవుల సౌందర్య పిపాసకు నిదర్శనాలు. కళలు మానవుల సృజన సామర్థ్యానికి తార్కాణాలు. కళలు సామాజిక సంస్కృతికి ప్రతిబింబాలు. కళలకు చోటు లేని సమాజం మరుభూమితో సమానం.

ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటే కళలు అభివృద్ధి చెందుతూ వచ్చాయి. రాజ్యాలు ఏర్పడ్డాక కళలకు ప్రోత్సాహం పెరిగింది. రాజాదరణ పొందిన కవులు, కళాకారులు లోటు లేని భద్రజీవితాలను గడు పుతూ, కళాసృజన చేసేవారు. కళల పట్ల అభిరుచి గల రాజులు కవులకు, కళాకారులకు కనకాభిషేకాలు సహా ఘన సత్కారాలు చేసేవారు. రాజులే కాక సమాజంలోని సంపన్న కులీనులు కూడా కళాకారులను ఆదరించేవారు. కళాపోషణ సమాజంలో ఒక హోదా చిహ్నంగా ఉండేది.

తెలుగునాట కళాపోషణకు అనేక ఉదాహరణలు మన చరిత్రలో కనిపిస్తాయి. కవి సార్వభౌముడు శ్రీనాథుడు రాజాస్థానాలలో అనేక ఘనసత్కారాలను పొందాడు. 'దీనార టంకాల తీర్థమాడించితి/ దక్షినాధీశు ముత్యాల శాల' అని శ్రీనాథుడు స్వయంగా చెప్పుకున్నాడు. శ్రీనాథుడికి దీనార టంకాలతో కనకాభిషేకం చేసిన రాజు ప్రౌఢదేవరాయలు. శ్రీనాథుడి తర్వాత కనకాభిషేకం పొందిన మరో కవి అడిదం సూరకవి. శ్రీనాథుడికి శతాబ్దాల తర్వాతి వాడు అడిదం సూరకవి.

విజయనగరం ఆస్థానానికి వెళ్లిన అడిదం సూరకవి ఆ రాజ్యానికి రాజైన పూసపాటి విజయరామరాజును పొగుడుతూ, 'రాజు కళంకమూర్తి రతిరాజు శరీరవిహీను డంబికా/ రాజు దిగంబరుడు మృగరాజు గుహాంతర సీమవర్తి వి/ భ్రాజిత పూసపాడ్విజయ రామ నృపాలుడు రాజు కాక ఈ/ రాజులు రాజులా పెను తరాజులు కాక ధరాతలంబునన్' అని పద్యం చెప్పాడు. విజయరామరాజు సూరకవి పొగడ్తకు మురిసి ముక్కలై, కనకాభిషేకం జరిపాడు. అయితే, ఈ కవిరాజుది మరీ విడ్డూరమైన కథ. 'స్నానము చేసిన ఉదకమును పానము చేయలేను' అని చెప్పి, కనకాభిషేకంలో వాడిన బంగారు నాణేలను తీసుకోవడానికి నిరాకరించాడు. అడిదం కవి ఆత్మాతిశయానికి మెచ్చిన విజయరామ రాజు తగురీతిలో ఘనసత్కారం జరిపి, ఆయనను సాగనంపాడట! తెలుగునాట కనకాభిషేకాల కాలం బహుశా అడిదం కవితోనే అంతరించింది.

ఎందరో రాజులు రాజ్యాలను ఏలారు. వారిలో చాలామంది చరిత్రలో కలిసిపోయారు. ఆ రాజులలో కొద్దిమంది మాత్రమే ఇంకా జనాలకు గుర్తున్నారు. కారణం ఒక్కటే! వారి ఏలుబడిలో జరిగిన కళాపోషణ. కళాపోషణ బాగా ఉన్న రాజ్యాలలో ప్రశాంతత ఉండేది. నిత్యం అంతర్బహిర్ కలహాలతో అట్టుడికిపోయే రాజ్యాలలో కళలు ఉన్నా; వాటి ఆదరణకు, పోషణకు ఆస్కారం అతి తక్కువ. రాచరికాల కాలంలో కూడా రాజాదరణ పొందిన కళాకారులే సుభిక్షంగా జీవించగలిగేవారు. అయితే, రాజాశ్రయం పొందడం అంత తేలికగా ఉండేది కాదు. అప్పట్లోనూ అనేక రాజకీయాలు ఉండేవి.

కృష్ణదేవరాయల ఆస్థానంలో చోటు పొందడానికి తెనాలి రామకృష్ణుడు అష్టకష్టాలు పడిన కథలు ఇంకా ప్రచారంలో ఉన్నాయి. యోగ్యులైన కవులు, కళాకారులకు ఇవ్వాలనే ఉద్దేశం రాజుకు ఉన్నా, అతడి ఈవిని సాగనివ్వని వారు చుట్టూ ఉండేవారు. వారు తమకు పోటీ రాగల ఇతరులను రానివ్వకుండా నిరోధించేవారు. ఇలాంటి వారి గురించే 'ఇయ్యగ నిప్పించగల/ యయ్యలకే గాని మీసమందఱికేలా?/ రొయ్యకు లేదా బారెడు...' అని చౌడప్ప నిరసించాడు.

కళాపోషణ అంటే చాలామందికి 'ముత్యాలముగ్గు' సినిమాలోని రావు గోపాలరావు డైలాగు గుర్తుకొస్తుంది. ఆ మాదిరిగా కానీ ఖర్చులేని కళాపోషణ ఎవరైనా చేయగలరు గాని, ఖర్చుకు వెనుకాడకుండా కళాపోషణ చేయాలంటేనే కళాహృదయం ఉండాలి. వర్తమాన కాలంలో ఐర్లండ్ ప్రభుత్వానికి అలాంటి కళాహృదయమే ఉంది. అందుకే కవులు, రచయితలు, కళాకారుల ఆర్థిక సుస్థిరత కోసం నెలకు 1500 యూరోలు చెల్లించే పథకాన్ని ఇటీవల ప్రవేశపెట్టింది. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తి అయిన మన దేశంలో ఇలాంటి పథకాన్ని కనీసం కలలోనైనా ఊహించగలమా!

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు కార్తిక మాసం, **తిథి:** శు.త్రయోదశి రా.11.35 వరకు, తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** ఉత్తరాభాద్ర ప.12.59 వరకు, తదుపరి రేవతి, **వర్జ్యం:** రా.12.21 నుండి 1.52 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.06 నుండి 12.51 వరకు, తదుపరి ప.2.21 నుండి 3.06 వరకు, **అమృత ఘడియలు:** ఉ.8.21 నుండి 9.57 వరకు.

సూర్యోదయం : 6.03
సూర్యాస్తమయం: 5.26
రాహుకాలం : ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం : ఉ.10.30 నుండి 12.00 వరకు

పేదరికాన్ని జయించిన 'దేవభూమి'

సందర్భం



డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

కేరళ రాష్ట్రానికి 'దేవభూమి' అనే పేరుంది. కేరళీయులు తమ రాష్ట్రాన్ని దేవుడి సొంతిల్లు (గాడ్స్ ఓన్ కంట్రీ) అని సగర్వంగా చెప్పుకొంటారు. ఇప్పుడు వాళ్లు సగర్వంగా చెప్పుకొనే మరో ఘనత కూడా వారి సొంతమైంది. నవంబర్ 1 నుంచి తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ప్రకటించుకుని కేరళ చరిత్ర సృష్టించింది. కటిక పేదరికం తుడిచి పెట్టుకుపోవడం అన్నది ఓ స్ఫూర్తిదాయక విజయం. ఎందుకంటే, దేశంలో అనేక రాష్ట్రాల్లో పేదరికం తీవ్రంగా ఉంది. బిహార్, ఉత్తరప్రదేశ్‌లలో ఇది ఏకంగా 37%.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన 1956 నవంబర్ 1న కేరళ ఏర్పడింది. అప్పటి నుంచి ప్రస్తుతం అధికారంలో ఉన్న పినరయి విజయన్ ప్రభుత్వం వరకు వామపక్ష పార్టీల కూటములు దాదాపు 40 ఏళ్లు అధికారంలో ఉంటే, మిగతా కాలం కాంగ్రెస్ కూటములు పాలన సాగించాయి. 1973–74 నాటికి కేరళలో పేదరికం 59.8%. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం సంక్షేమ రాజ్య స్థాపన కావాలని భారత రాజ్యాంగం నిర్దేశించింది. దేశంలో ఏ ఒక్క వ్యక్తీ ఆకలితో పస్తు పడుకోని విధంగా పాలన సాగించాలని గాంధీజీ చెప్పేవారు. అధికారంలో ఉన్నవారు 'పేదరికం లేని సమాజం' తమ లక్ష్యం అని ఘనంగా చాటుకొంటుంటారు. అయితే, దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో ఆ అడుగులు ఎంత వేగంగా పడ్డాయన్నదే ప్రశ్న!

అన్ని సూచికల్లో మిన్న

నిజానికి కేరళలో మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలతో పోల్చిచూసినపుడు భారీ పరిశ్రమల్లాంటివి కనిపించవు. అయినప్పటికీ, మానవాభివృద్ధి, సుస్థిరాభివృద్ధి సూచికలలో అగ్రగామిగా నిలుస్తోంది. 'పేదరిక నిర్మూలన'లో 2021లో నీతి ఆయోగ్ విడుదల చేసిన అధ్యయన పత్రం ప్రకారం, అన్ని రాష్ట్రాలకంటే కనిష్ఠంగా 0.71%గా ఉన్నట్లు తేలింది. 2026 మార్చ్ నాటికి 0.002 శాతానికి చేరనుందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు తెల్పాయి. ఈ ఏడాది మార్చ్ నుంచి రాష్ట్రావతరణ దినోత్సవమైన నవంబర్ 1 నాటికి రాష్ట్రాన్ని 'నో పావర్టీ స్టేట్' (పేదరిక రహిత రాష్ట్రం)గా చేయాలని సంకల్పించి, ఆ లక్ష్యానికి అనుగుణంగానే 'జీరో హంగర్' (సున్నా ఆకలి) రాష్ట్రంగా తీర్చిదిద్దడం విశేషం. పినరయి విజయన్ ప్రాతినిధ్యం వహిస్తున్న 'ధర్మదాం' నియోజక వర్గం ఇప్పటికే దేశంలో పేదరిక రహిత నియోజకవర్గంగా ప్రకటించ బడింది.

◆ 1973–74 నాటికి కేరళలో పేదరికం 59.8%. అలాంటిది మొన్న నవంబర్ 1 నుంచి తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ప్రకటించుకొని కేరళ చరిత్ర సృష్టించింది.

ఎలా సాధ్యమైంది?

కేరళలో తొలి నుంచి ప్రజాచైతన్యం ఎక్కువ. 19వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో జరిగిన సాంస్కృతిక, సంస్కరణోద్యమాలు ప్రజలలో సామాజిక అంశాలపై అవగాహన కల్పించాయి. అక్కడ మొదట్నుంచీ స్థానిక ప్రభుత్వాలు బలంగా పని చేస్తున్నాయి. స్థానిక సంస్థలకు ఉన్న 29 అధికారాలు మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి బదిలీ చేయడం అన్నది దేశంలో ఒక్క కేరళలోనే జరిగింది.

ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాలలో స్థానిక ప్రభుత్వాల కృషి సత్ఫలితాలను ఇస్తోంది. 2025 నాటికి కేరళలో అక్షరాస్యత 96 శాతం. ఇక, రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 5,415 ఉన్నాయి. 'స్త్రీ క్లినిక్స్' పేరుతో వీటిని నిర్వహిస్తున్నారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఎంతో జవాబుదారీతనంతో పేషంట్లను చూస్తారన్న పేరు తెచ్చుకొన్నారు. మహిళల ప్రసూతి సమయంలో శిశువుల మరణాల సంఖ్య ప్రతి వెయ్యి కాన్పులకు 5 మాత్రమే! జాతీయ సగటు ప్రతి వెయ్యికి 28గా ఉంది. రాష్ట్రంలో సగటు జీవిత వయస్సు 77.28 ఏళ్లుగా ఉంటే, జాతీయ సగటు 70.77. రక్షిత నీటిని అందించడం, పర్యావరణానికి అధిక ప్రాధాన్యం కల్పించడం, వైరస్‌లు, అంటువ్యాధులు వంటి వాటిని ఆదిలోనే సమర్థంగా ఎదుర్కోవడం వంటి చర్యల సామాన్య ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తోంది.

పేదరికంపై యుద్ధం

పలు రంగాలలో అభివృద్ధి సాధనకు కేరళ అనుసరిస్తున్న విధానాన్ని 'కేరళ మోడల్'గా పిలుస్తారు. దీన్ని దేశంలోని మెజారిటీ రాష్ట్రాలు వివిధ రంగాలలో అనుసరిస్తున్నాయడంలో అతిశయోక్తి లేదు. పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను గుర్తించడానికి 2021లో కేరళ ప్రభుత్వం క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి, రాష్ట్రంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న కుటుంబాల సంఖ్య 64,006 అని గుర్తించింది. పేదరికం లెక్కింపునకు కుటుంబ ఆదాయం, వారు తింటున్న తిండి, ఆరోగ్య ప్రమాణాలు, సొంత ఇంట్లో ఉంటున్నారా లేక అద్దె ఇల్లా, సదరు ఇల్లు ఏ విధంగా ఉంది... ఇత్యాది అంశాలను ప్రామాణికంగా తీసుకొన్నారు. ఈ కుటుంబాలలో చాలామటుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు వంటివి లేవు. దీంతో, వారికి వెనువెంటనే కల్పించే సదుపాయాలతోపాటు దీర్ఘకాలంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళికలు రూపొందించారు. 21,263 కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి, వారికి రేషన్ అందేలా చేశారు. 4,000 కుటుంబాలకు ఇండ్లు కట్టించి ఇచ్చారు. మరో 1,500 కుటుంబాలకు సాగుభూమి అందించారు. శిథిలావస్థకు చేరుకొన్న వాటిల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఇళ్ల మర మ్మత్తు కోసం రూ. 2 లక్షల సహాయం అందించారు.

కేరళ ప్రతి ఏటా 11 శాతం ఆర్థికాభివృద్ధి సాధిస్తోంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దాదాపు మూడున్నర కోట్ల జనాభా గలిగిన కేరళ బడ్జెట్ ఏటా 12 శాతం వృద్ధితో సగటున 2 లక్షల కోట్లు దాటుతోంది. రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తున్న రుణాలు కేంద్రం విధించిన పరిమితి అయిన స్థూల ఉత్పత్తిలో 3 శాతం మించకుండా ఉంది. క్లుప్తంగా చెప్పాలంటే, ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా ఉంది కనుకనే, నేలవిడిచి సాము చేయకుండా ఏర్పరుచుకొనే నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయగలుగుతోంది.

అలాగని, పినరయి విజయన్ పాలనలో వైఫల్యాలు లేవా అంటే... ప్రతిపక్ష పార్టీలు చేసే ఆరోపణల్ని పరిగణనలోకి తీసుకొంటే చాలానే కనబడతాయి. వ్యక్తిగతంగా ఆయనపై అనేక ఆరోపణలున్నాయి. అయితే, కేరళ సాధించిన విజయాలను చూసినప్పుడు ప్రభుత్వ నిర్మాణాత్మక చర్యలను అభినందించాల్సిందే. పేదరికంపై విజయం సాధించడం చిన్న విషయమేమీ కాదు. ఈ ఘన విజయాన్ని భారతీయులందూ ఆస్వాదించాలి, స్ఫూర్తి పొందాలి.

వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, ఏపీ శాసన మండలి సభ్యులు

పుస్తక ప్రపంచం

గొప్ప శాస్త్రవేత్త... చక్కటి వ్యవహర్త



ఎం.ఎస్. స్వామినాథన్: ద మ్యాన్ హూ ఫెడ్ ఇండియా (జీవిత చరిత్ర)

రచన: ప్రియంవద జయకుమార్

ఉన్నత విద్యావంతులున్న ఉమ్మడి కుటుంబంలో మాన్‌కోంబు సాంబశివన్ స్వామి నాథన్ జన్మించారు (1925). తండ్రి బాటలో మెడిసిన్ చదివి కుంభకోణంలోని వాళ్ల హాస్పిటల్‌ను నడిపే అవకాశం; ఐపీఎస్‌కు ఎంపికైనందున అటు వైపుగానూ కెరీర్ మలుచుకునే వీలు ఆయనకు ఉండినాయి. కానీ లక్షల మంది చావులకు కారణమైన బెంగాల్ క్షామం(1943) వేసిన ముద్ర ఆయన్ని వ్యవసాయం వైపు నడిపించింది. వ్యవసాయ శాస్త్రవేత్తగా, జన్యుశాస్త్ర నిపుణుడిగా ఆయన కృషిని చెప్పే పుస్తకం 'ద మ్యాన్ హూ ఫెడ్ ఇండియా'. ఆయన మేనకోడలు రాసిన జీవిత కథ.

స్వాతంత్ర్యానంతర భారతదేశం ఎదుర్కొన్న అతిపెద్ద సమస్య... తిండి గింజల కరువు. 'ఏదైనా ఆగుతుంది కానీ వ్యవసాయం ఆగదు' అన్నారు నెహ్రూ. సోమవారాలు పస్తులుండమని పిలుపు నిచ్చారు లాల్ బహదూర్ శాస్త్రి. 'బ్లడీ అమెరికన్ల' ముందు చేయి చాచకుండా ఉండే మార్గాల కోసం వెతికారు ఇందిరా గాంధీ. ఒక దశలో 'పీఎల్ 480' పథకం కింద అమెరికా పంపే గోధుమలే దిక్కు. ఓడలు దిగితేగానీ నోళ్లు ఆడని పరిస్థితి. ఈ దిగుమతులకు చెల్లించాల్సిన మూల్యం విదేశాంగ విధానంలో స్వతంత్రంగా నిలబడలేకపోవడం. అలాంటి స్థితిలో స్వామినాథన్ దేశంలో హరిత విప్లవానికి బాటలు పరిచారు. 'చరిత్ర ఆయనకు అవకాశం ఇచ్చింది, దాన్ని ఆయన రెండు చేతులా అందుకున్నారు' అంటారు రచయిత్రి.

గాలికి పడిపోకుండా నిలబడే పొట్టి రకం గోధుమల మీద గామా కిరణాలతో 'ఇండియన్ అగ్రికల్చర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్'లో స్వామినాథన్ ప్రయోగాలు చేశారు. దానికోసం 'ఆటమిక్ ఎనర్జీ కమిషన్' సాయంతో 'గామా గార్డెన్' ఏర్పాటుచేశారు. వ్యవసాయం కోసం అన్ని రంగాలూ సహకరించుకోవాలంటారాయన. ఈ దశలోనే పొట్టి రకం హైబ్రిడ్ గోధుమలను మెక్సికోలో నార్మన్ బోర్లాగ్ విజయవంతంగా పరీక్షించారని తెలిసి, స్వామినాథన్ ఆయనకు ఉత్తరం రాశారు(1963). దానివల్ల పదేళ్ల కాలం కలిసొస్తుందనేది ఆయన ఆలోచన. ఇక వంద కేజీల చొప్పున వచ్చిన ఆ నాలుగు రకాల విత్తనాలను ఇక్కడి నేలలకు అనుగుణంగా కల్యాణ్ సోనా, సోనాలిక లాంటి విత్తనాలుగా మార్చి, వ్యవస్థలోని అన్ని అడ్డంకులను అధిగమించి, రైతుల అనుమానాలను తీర్చి, దిగుబడుల 'చమత్కారాన్ని' చూపించి, ఇండియా వచ్చిన నార్మన్ బోర్లాగ్‌నే ఆశ్చర్యపరిచేలా చేశారు స్వామినాథన్. నాలుగు హెక్టార్లతో మొదలైన ప్రయోగం, 1968 నాటికి పది లక్షల హెక్టార్లకు విస్తరించింది. ఈ మధ్యలోనే విక్రమ్ సారాభాయి సహకారంతో రైతుల కోసం దూరదర్శన్‌లో 'కృషి దర్శన్' మొదలైంది (1967). సైన్సు శక్తి, విధాన నిర్ణయం, రైతుల ఉత్సాహం – కలగలిసి 'యూఎస్ ఎయిడ్'కు చెందిన విలియమ్ గాడ్ నోటి నుంచి తొలిసారిగా వెలువడిన మాట 'గ్రీన్ రివల్యూషన్' అనేది విజయవంతమైంది.

బోర్లాగ్‌తో స్వామినాథన్

1981లో ఫిలిప్పైన్స్‌లోని 'ఇంటర్నేషనల్ రైస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' డైరెక్టర్ జనరల్ పదవి ఆయన్ని వరించింది. ఆ స్థానంలోకి వెళ్లిన మొదటి ఆసియన్ ఆయన. ఐఆర్64 లాంటి పాపులర్ వరి రకం ఈ కాలంలోనే వచ్చింది. ప్రణాళికా సంఘం, వ్యవసాయ మంత్రిత్వ శాఖల్లోనూ పనిచేసిన స్వామినాథన్ పాత్ర ఇండియాకే పరిమితం కాలేదు. చైనా, పాకిస్తాన్, ఇండోనేషియా, మయన్మార్, టాంజానియా, ఇథియోపియా లాంటి ఎన్నో దేశాల్లో వరి పరిశోధనా కేంద్రాలు ఏర్పాటయ్యేలా సహకరించారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన అత్యంత ప్రభావశీల ఆసియన్ల జాబితాలోని ముగ్గురు భారతీయుల్లో స్వామినాథన్ ఒకరు (మిగిలిన ఇద్దరు: గాంధీజీ, టాగూర్). 'పది జీవితాల్లో కూడా సాధించలేనిది ఆయన ఒక్క జీవితంలో సాధించారు' అంటారు రచయిత్రి. ముగ్గురు కూతుళ్ల తండ్రిగా, స్వతంత్ర భావాలున్న భార్య మీనా భర్తగా ఆయన కుటుంబ విశేషాలు మేళవిస్తూ పది అధ్యాయాలుగా రాసిన పుస్తకమిది. ఫిలిప్పైన్స్ వదిలివచ్చేటప్పుడు టగలాంగ్‌లో వీడ్కోలు ఉపన్యాసం చేసి ఆశ్చర్యపరిచారు మీనా. రైతుల కోసం నియమించిన జాతీయ కమిషన్‌తో సహా పదుల కమిటీలకు చైర్మన్‌గా వ్యవహరించి; రామన్ మెగసెసే, వరల్డ్ ఫుడ్ ప్రైజ్, భారతరత్న లాంటి గౌరవాలు పొందిన ఎంఎస్ తన జీవితంతోనే ఆశ్చర్యపరిచారు.

❑ ఎడిటోరియల్ టీమ్

సోషల్ టాక్

ఇన్ని ఉన్నాయి!

నిజంగా భద్రతను ఇవ్వటం అంటే... మానవ హక్కులను పరిరక్షించటం, అసమానతలను పరిష్కరించటం, విద్యను ప్రోత్సహించటం, సామాజిక న్యాయాన్ని పెంపొందించటం! అలాగే మనం కోరుకునే భవిష్యత్తును నిర్మించుకోవటానికి మహిళలకు సాధికారత కల్పించటం!!

– అమర్త్య సేన్, ఆర్థికవేత్త

రోజుకో ముడి

వివాహబంధం అనేది ఒక్క రోజుతో ముడివడేది కాదు. ప్రతిరోజూ ఆ బంధానికి ముడులు వేసుకుంటూనే ఉండాలి. ఎన్నేళ్లకైనా, ప్రతిరోజూ కూడా! అయితే ఇదేమంత కష్టం కాదు. భార్యాభర్తల మధ్య దాపరికాలు లేకుండా ఉంటే చాలు.

– ఎమిలీ బ్లంట్, బ్రిటిష్ నటి

పవిత్ర కర్తవ్యం

ప్రాణత్యాగం చేసిన సైనికుల పేర్లు, వారి జ్ఞాపకాలు కాల గమనంలో మసకబారకుండా చూసుకోవటం మన పవిత్ర కర్తవ్యం. మన జెండాలు, గాలి కదిలించటం వల్ల ఎగరవు. దేశ గౌరవ ప్రతిష్ఠలను కాపాడే ప్రయత్నంలో అమరులైన సైనికుల చివరి శ్వాసతో అవి ఎగురుతాయి.

– అడ్మిరల్ కరంబీర్ సింగ్, నేవీ మాజీ చీఫ్

పోటీ ఎందుకు?



దేశభక్తి అంటే బయటి వ్యక్తితో పోటీ పడటం కాదు. మనలో ఉండే భావన. మన దేశభక్తి కేవలం భారత్–పాక్ మ్యాచ్ రోజు, లేదా కార్గిల్ యుద్ధం వరకే ఎందుకు పరిమితం అవుతోంది? భక్తి అన్నది మనఃక్షేత్రంలో లేకుండా యుద్ధ క్షేత్రాలో ఉండి ఏం ప్రయోజనం?

– ఆశుతోష్ గోవారికర్, చిత్ర దర్శకుడు

పాడు చేస్తాయి!

నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, దానికి సంబంధించిన ఇతర విషయాలు నాకు నచ్చవు. సెలబ్రిటీలా ఉండటం, ప్రెస్ కాన్ఫరెన్సులు, ఇంటర్నెట్‌లో నా గురించి జనం ఏమనుకుంటున్నారో సెర్చ్ చెయ్యటం... ఇలాంటి వాటి పట్ల నాకు ఆసక్తి ఉండదు. అవి కెరీర్‌ను పాడు చేస్తాయి.

– నికోల్ కిడ్‌మన్, హాలీవుడ్ నటి

మన నిర్ణయమే!



వ్యాపారంలో మనం హాయిగా నిద్రపోవచ్చు, లేదా, నిద్రలేని రాత్రులు గడపవచ్చు. తీవ్రంగా ఆలోచిస్తూ ఉండవచ్చు, లేదా, విరామం తీసుకొని కొత్త ఉత్సాహంతో పనిని ప్రారంభించవచ్చు. ఏదైనా మనం తీసుకునే నిర్ణయాన్ని బట్టే ఉంటుంది.

– కరణ్ పాల్, బిజినెస్‌మేన్

క్యాంపస్ నుంచి అసెంబ్లీకి?

ఇన్ బాక్స్

బిహార్ రాష్ట్రంలోని దిఘా (పాట్నా) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ (ఎంఎల్) లిబరేషన్‌కి చెందిన కామ్రేడ్ దివ్యా గౌతమ్ మహాకూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆమె బాలీవుడ్ దివంగత సినీ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ బంధువు. దిఘా నుంచి 2015, 2020లలో బీజేపీకి చెందిన సంజీవ్ చౌరసియా ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా ఆయనే బరిలో ఉన్నారు.

గత 15 ఏళ్లుగా సీపీఐ (ఎంఎల్) పార్టీతో ఆమెది ప్రత్యేక అనుబంధం. విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఉద్యమించారు. ఉపాధ్యాయుల కొరతపై గళమెత్తారు. వృత్తి విద్యా కోర్సుల ఫీజుల పెంపుపై పోరాటాలు చేశారు. పట్నా మహిళా కళాశాలలో 2012లో జరిగిన స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఐసా) నాయకురాలిగా పోటీ చేసి, ఏబీవీపీకి చెందిన ఆశిష్ సిన్హాపై స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. పట్నా మహిళా కళాశాల విద్యార్థినులలో బాగా ప్రాచుర్యం పొందిన దివ్య... జర్నలిజం మాస్ కమ్యూనికేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ చేశారు. అలాగే హైదరాబాద్ టీఐఎస్ఎస్ నుంచి ఎంఏ పట్టా తీసుకున్నారు.

దివ్యా గౌతమ్

ప్రభుత్వ 'అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్' ఉద్యోగాన్ని విడిచిపెట్టి పట్నా విశ్వ విద్యాలయంలో బోధనా వృత్తి చేపట్టారామె. సామాజిక రాజకీయ నిబద్ధత కలిగిన దివ్యా గౌతమ్ రంగస్థల కళాకారిణి కూడా! సాహిత్యంలోనూ తన ప్రత్యేక ఒరవడిని చాటారు.

2020 అసెంబ్లీ ఎన్నికల్లో దిఘా నియోజవర్గం నుంచి లిబరేషన్ అభ్యర్థిగా ట్రేడ్ యూనియన్ నాయకురాలు కామ్రేడ్ శశి యాదవ్ పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆమె ప్రస్తుతం శాసనమండలి సభ్యురాలు. దీంతో ఈ నియోజకవర్గం నుంచి లిబరేషన్ పార్టీ 34 ఏళ్ల దివ్యా గౌతమ్‌ను వ్యూహాత్మకంగా బరిలో దించింది. ఈ ఎన్నికల్లో ఆమె పోటీ చేయడం ఓ సంచలన నిర్ణయంగా స్థానిక ప్రజలు చూస్తున్నారు. కేవలం క్యాంపస్‌కే ఆమె పోరాటం పరిమితం కాలేదు, క్యాంపస్ నుంచి ప్రతి ఊరుకూ, వాడకూ పోరాటం చేరినట్లయింది. బీజేపీ పాలనలో ప్రాథమిక, పౌర సమస్యలు పరిష్కారం కాలేదనీ, దీర్ఘకాలిక సమస్యలూ అలాగే ఉన్నాయనీ అమె అంటున్నారు. ఆమె గెలుపు ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి తొలి అడుగని భావించడం అతిశయోక్తి కాదు.

– మామిండ్ల రమేశ్ రాజా, సీపీఐ ఎంఎల్ (లిబరేషన్) తెలంగాణ కార్యదర్శి

డేటా పాయింట్



నమ్మితేనే... ఫలితం!

దేవత, మంత్రం, గురువు, వైద్యుడు, పుణ్య తీర్థాలు – వీటి పట్ల ఎవరికి ఎటువంటి నిష్ఠ ఉంటుందో వారికి అటువంటి ఫలితమే లభిస్తుంది అనేది భారతీయుల విశ్వాసం. పూర్వం గురువు తన శిష్యులను అనేక కఠిన పరీక్షలకు గురి చేసి వారి శ్రద్ధ, నమ్మకం స్థిరమైనవని గుర్తించాకే ఫలితం ఇచ్చేవారు. అత్రి మహర్షి పుత్రుడు, పరమ గురువైన దత్తాత్రేయుడు... 'శ్రీపాద వల్లభుడు', 'నృసింహ సరస్వతి స్వామి' అనే పేర్లతో అవతరించి తమ శిష్యుల ను ఎందరినో ఉద్ధరించారు. గురుసేవ ప్రాధాన్యాన్ని లోకానికి చాటారు. అందుకు ఉదాహరణగా ఈ కథను పేర్కొంటారు:

నరహరి శర్మ కుష్ఠు వ్యాధితో బాధపడుతూ నృసింహ సరస్వతి స్వామి వద్దకు వచ్చి, తనను ఈ వ్యాధి నుంచి విముక్తుణ్ణి చేయమని ప్రార్థిస్తాడు. గురువు, ఒక ఎండిపోయిన మేడి చెట్టు కొమ్మను ఇచ్చి, దానిని సంగమేశ్వరాలయం దగ్గర నది ఒడ్డున నాటి, రోజూ మూడు పూటలా రెండు కుండలతో స్వయంగా నీరు పోయమని చెబుతారు. ఆ ఎండు కట్టె ఎప్పుడు చిగురిస్తుందో అప్పుడు అతని వ్యాధి నయ మవుతుందని అంటారు.

నరహరి అచంచల విశ్వాసంతో గురువు చెప్పినట్లే రోజూ ఎండు కట్టెకు నీళ్లు పోస్తూ ఉంటాడు. అది చూస్తున్న వాళ్ళంతా 'నీకు ఈ వ్యాధి తగ్గే యోగ్యత లేదని చెప్పలేక గురువుగారు ఇలా చెప్పారు. ఎందుకీ అనవసర ప్రయాస?' అని నిరుత్సాహ పరిచేవారు. నరహరి 'గురువు గారు చెప్పినట్లు చేయటమే నా కర్తవ్యం. వారి మాట వృథా కాదు' అని నిష్ఠతో అలాగే చేశాడు. కొన్ని రోజుల తర్వాత అతని గురుభక్తి స్థిరమైనదని భావించి గురువు గారు తన కమండలంలోని నీటిని ఎండు మేడికట్టె మీద చల్లగా, అక్కడ ఉన్న వారంతా ఆశ్చర్యపడే విధంగా, తక్షణమే ఎండు కట్టె చిగురించింది. నరహరి వ్యాధి అదృశ్యమై శరీరం బంగారు ఛాయతో ప్రకాశించింది. నరహరి ఆ సమయంలో చేసిన గురు స్తోత్రం ఎంతో ప్రసిద్ధి చెంది, గురు ప్రశంసనూ పొందింది.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

క్లుప్తంగా...

4న కృష్ణా జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన

సాక్షి ప్రతినిధి, విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 4వ తేదీన కృష్ణా జిల్లాలోని పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారని తెలిపారు. రైతులను పరామర్శించి, వారితో మాట్లాడతారని చెప్పారు.

ఒకటో తేదీన వేతనాలు ఉత్త ముచ్చటే!

సాక్షి, అమరావతి: ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతీ నెల 1వ తేదీనే వేతనాలు, పెన్షన్లు ఇస్తామంటూ టీడీపీ కూటమి ఇచ్చిన ఎన్నికల హామీ ఒక నెల ముచ్చటగానే మిగిలిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెల మాత్రమే ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు జమ చేసింది. ఆ తర్వాత నుంచి ప్రతి నెలా జీతాలు, పెన్షన్ల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ఈ నెల కూడా ఉద్యోగులు, పెన్షనర్లదీ అదే పరిస్థితి. రాష్ట్ర సచివాలయం తప్ప ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి కూడా ఇంకా జీతాలు పడలేదు. తక్కువ జీతాలతో పనిచేసే హోంగార్డులు, వీఆర్‌ఏలకు సైతం ఒకటో తేదీన జీతాలు ఇవ్వట్లేదని ఉద్యోగ వర్గాలు తెలిపాయి. తమదీ అదే దుస్థితి అని.. ప్రతి నెలా పదో తేదీ అయినా సరిగ్గా పెన్షన్ అందడం లేదని పెన్షనర్లు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం చేసిన రూ.3,000 కోట్ల అప్పుకు సంబంధించిన సొమ్ము.. ప్రభుత్వ ఖజానాకు చేరిన తర్వాత ఇస్తారేమో అంటూ ఉద్యోగులు, పెన్షనర్లు నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు.

90 శాతం పంట నష్టం సర్వే పూర్తి చేశాం

వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. మనజీర్ జిలానీ

సాక్షి, అమరావతి: మోంథా తుపాను వల్ల జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు చేపట్టిన ఎన్యూమరేషన్ సర్వే 90 శాతం పూర్తయిందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ వెల్లడించారు. 19 జిల్లాల పరిధిలో ప్రాథమిక అంచనా నివేదిక ఆధారంగా ఇప్పటికే 3.11 లక్షల ఎకరాల్లో పంట నష్టం వివరాలను నమోదు చేశామన్నారు. కోనసీమ, కాకినాడ, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో నష్టం అంచనా కొంతమేర పెరిగిందన్నారు. మిగిలిన జిల్లాల్లో కాస్త తగ్గిందని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక తనిఖీ, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కారం, జాబితా వాస్తవికతపై ఉన్నతాధికారుల సూపర్ చెక్, పునఃపరిశీలన సమాంతరంగా జరుగుతున్నాయన్నారు. తుది జాబితాలను గ్రామ సభల ఆమోదంతో ప్రభుత్వానికి నివేదించాలని జిల్లా అధికారులను ఆదేశించినట్టు చెప్పారు.

సబ్సిడీలను నూరు శాతం చెల్లించాలి: సీపీఐ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని దళిత, గిరిజన ఎంఎస్‌ఎంఈ పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీలను నూరు శాతం వెంటనే చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 7,675 దళిత ఎంఎస్‌ఎంఈ యూనిట్లు, మరో 1,320 గిరిజన ఎంఎస్‌ఎంఈ యూనిట్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1,200 కోట్ల పారిశ్రామిక రాయితీలను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాయితీలను సకాలంలో చెల్లించకపోవడంతో దళిత, గిరిజన పారిశ్రామిక వేత్తలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖలో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని టీసీఎస్‌కు కారుచౌకగా కూటమి ప్రభుత్వం కేటాయించిందని గుర్తుచేశారు. అలాగే, అదానీ డేటా సెంటర్ కోసం 400 ఎకరాలు, గూగుల్ డేటా సెంటర్ కోసం 25 ఎకరాలను కేటాయిస్తోందని కానీ దళిత, గిరిజన ఎంఎస్‌ఎంఈలకు మాత్రం సబ్సిడీ బకాయిలు విడుదలకు కూటమి ప్రభుత్వానికి మనసు రావడం లేదని మండిపడ్డారు.

బాబు చేతిలో రైతులు దగా

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన ఉచిత పంటల బీమా స్థానంలో సమగ్ర పంటల బీమా పథకం తెస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు రైతులను నమ్మించి దగా చేశారని, అధికారంలోకి వచ్చాక ఉచిత పంటల బీమాను కూడా ఎత్తేసిన టీడీపీ కూటమి ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మండిపడ్డారు. విజయవాడలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మోంథా తుపాను బాగా దెబ్బతీసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వస్తే పంటల బీమా పథకం రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి విపత్తులకు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ఆటోమెటిక్‌గా పరిహారం అందేలా ప్రభుత్వమే ఉచిత పంటల బీమా పథకాన్ని అమలుచేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

కర్షకుడిపై బాబు సర్కారు కర్కశం

తుపానుతో కకావికలమైనా కనికరం చూపని కూటమి ప్రభుత్వం

సర్కారు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర రైతాంగం

ఏ పల్లెకెళ్లినా ఒకటే దృశ్యాలు.. ఏ రైతును కదిలించినా ఒకటే వేదన. వరి మొదలుకొని పత్తి వరకు..అరటి మొదలు బొప్పాయి వరకు ఏ పంట చూసినా మొలలోతు ముంపులో నానుతున్నాయి. వరికంకులు నేలనంటి కుళ్లిపోతున్నాయి. వరిచేలు జీవం లేని పచ్చిక బయళ్లు మాదిరిగా తయారయ్యాయి. పత్తి, మొక్కజొన్న, లంక గ్రామాల్లో సాగుచేసిన అరటి, బొప్పాయి, పసుపు తోటలు నేలకూలి రైతుల ఆశలను చిదిమేశాయి. రైతులు ఇంత కష్టంలో ఉంటే ఆదుకోవాల్సిన కూటమి సర్కారు వారిపై కనికరం, కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తోంది. కర్కశంగా వారిని గాలికొదిలేసింది. పంట నష్టన మోదు మొక్కుబడిగా చేస్తోంది. ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరును అటకెక్కించింది. ధాన్యం కొనుగోలుపై డ్రామాలు ఆడుతోంది. ఇప్పటికే ఉచిత పంటల బీమాకు ఎగనామం పెట్టిన చంద్రబాబు ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని ప్రతి రైతుకూ రూ.40వేలు చొప్పన ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.ఐదువేలు ఇచ్చి చేతులు దులుపుకుంది. తుపాను మిగిల్చిన తీరని నష్టంతో రైతులు తీవ్ర వేదనతో ఉంటే సీఎం చంద్రబాబు సతీమణితో కలిసి లండన్ టూర్‌కు వెళ్లడం, ఆయన తనయుడు నారా లోకేశ్ సతీమణితో కలిసి క్రికెట్ మ్యాచ్‌కంటూ ముంబై వెళ్లడంపై రాష్ట్ర రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కనీస కనికరం, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న కూటమి దుష్టపాలనపై ధ్వజమెత్తుతోంది.

కంకిపాడు మండలం ఈడుపుగల్లులో నేలవాలిన వరిపంటను చూపుతున్న రైతులు

ఏలూరు జిల్లా ఉంగుటూరులో నేలరాలిన వరిపంట

ఈయన పేరు వల్లం మురళీకృష్ణ. ఊరు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కాగుపూడి. ఈయనకు సొంతంగా రెండెకరాలుండగా, కౌలుకు మరో 8 ఎకరాలు తీసుకొని ఖరీఫ్‌లో స్వర్ణ రకం వరి సాగు చేశారు. ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టారు. కౌలుతో కలుపుకుంటే ఎకరాకు రూ.60వేలకుపైగా ఖర్చయింది. ఆరుగాలం కంటిపాపలా సాకిన పంట ఏపుగా పెరిగింది. ఎకరాకు 40 బస్తాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ మోంథా తుపాను అతని ఆశలను అంతమొందించింది. పంటను పూర్తిగా దెబ్బతీసింది. ఇప్పుడు రెల్లుపురుగు పంటను తినేస్తుంది. ఎకరాకు 25 బస్తాలకు మించి వచ్చే పరిస్థితి లేదు. దీనిని కోయడానికి ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి పెట్టాలి. వచ్చినదంతా కౌలుకే పోతోంది. పెట్టుబడి కూడా రాకపోగా ఇంకా ఎకరాకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు నష్టం మిగులుతుందని మురళీ కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పంట నష్టం అంచనా వేసినా పరిహారం వస్తుందో రాదో అనే అయోమయం నెలకొందని, బీమా కూడా చేయించుకోలేదని, పది ఎకరాలకు కలిపి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కన్నీటిపర్యంతం అవుతున్నారు.

ఈయన పేరు యార్లపాటి సత్తిపండు.. ఏలూరు జిల్లా ఉంగుటూరుకు చెందిన ఈ రైతు ఆరెకరాల 75 సెంట్లు కౌలుకు తీసుకొని పీఎల్ రకం వరి సాగు చేశారు. ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, ధాన్యం షావుకారుల నుంచి నూటికి రూ.2, రూ.3 వడ్డీకి అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. సర్కారు కౌలు కార్డు ఇవ్వలేదు.. పెట్టుబడి సాయం రాలేదు. తుపాను వల్ల కురిసిన వర్షం వల్ల ధాన్యం గింజలు పొల్లు కింద రాలి పోతున్నాయి. ఊకైపోతున్నాయి. 25 బస్తాలు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎకరాకు 16 బస్తాలు కౌలుకు ఇవ్వాలి. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్టు లేదు. దీంతో సత్తిపాండు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

(పంపాన వరప్రసాదరావు) ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి సాక్షి ప్రతినిధి

ఇప్పటికే ఏడాదిన్నరగా వరుస విపత్తులతో అల్లాడుతున్న రైతులపై ఇప్పుడు మోంథా తుపాను విరుచుకుపడి పంటలను పూర్తిగా తుడిచిపెట్టేసింది. వరి రైతుకు తీరని నష్టం మిగిల్చింది. ఎకరాకు 25 బస్తాలూ రాని దుస్థితి నెలకొంది. ఇప్పటికే భారీగా పెట్టిన పెట్టుబడులూ రాకపోగా, ఇప్పుడు తడిచిన పంట కోతకు మరింత చేతి చమురు వదిలించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. దాదాపు అన్ని పంటలదీ ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో ఫలసాయంపై రైతులు ఆశలు వదిలేసుకున్నారు. ప్రభుత్వ సాయమైనా వస్తుందేమోనని ఎదురు చూస్తున్నా.. ఆ దాఖలాలు కానరావడం లేదు. సర్కారు వారిపై కనీస కనికరం చూపడం లేదు. బాధ్యత లేకుండా కర్కశంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా ప్రకృతి ప్రకోపానికి బలైన రైతులు తమ ఇబ్బందులను ఏకరువు పెడుతూ కన్నీటి పర్యంతమవుతున్నారు. కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు, ఉభయ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ ఏ జిల్లాకు వెళ్లినా క్షేత్రస్థాయిలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. కర్షకుల కన్నీటి గాథలు గుండెలను పిండేస్తున్నాయి. అన్నదాతల దీనస్థితిని కళ్లకు కట్టే ప్రయత్నమే ఈ సాక్షి గ్రౌండ్ రిపోర్ట్..

కృష్ణాజిల్లా దోకిపర్రులో మునిగిన వరి పైరు

కౌలురైతులకు కోలుకోలేని దెబ్బ

గోదావరి, కృష్ణా డెల్టాలో వ్యవసాయం చేసే రైతుల్లో కౌలురైతులే అధికం. వరితో సహా ప్రధాన పంటలు సాగు చేసే రైతుల్లో నూటికి 70–80 శాతం మంది వారే. మోంథా తుపాను ప్రభావానికి వారికి అపార నష్టం వాటిల్లింది. కళ్లెదుటే పంట కుళ్లిపోతుంటే వారంతా కన్నీరు మున్నీరవుతున్నారు. గడిచిన ఏడాదిగా కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన కౌలు రైతులు తాజాగా తుపాను ప్రభావంతో కోలుకోలేని విధంగా నష్టపోయారు. వరి కౌలు రైతులు ఎకరాకు 17–20 బస్తాలు, భూ యజమానికి ఇచ్చు కోవాల్సిందే. ఇతర వాణిజ్య పంటలకైతే ఎకరాకు ఏడాదికి రూ.40వేలు కిస్తీ కట్టాల్సిందే. ఏడాదిన్నరగా కౌలు కార్డుల్లేక.. పెట్టుబడి సాయం అందక, బ్యాంకుల నుంచి పంట రుణాలకు నోచుకోక అప్పుల సాగు చేస్తున్న వీరంతా వరుస విపత్తులతో కకావికలమవుతున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, ధాన్యం షావుకారుల వద్ద రూ.2, రూ.3 వడ్డీలకు అప్పులు చేసి కష్టాల ఊబిలో కూరుకుపోయారు. ప్రతి కౌలు రైతుకూ రూ.3లక్షల నుంచి రూ.ఐదు లక్షల వరకు అప్పులు ఉన్నట్టు చెబుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎకరాకు 40 బస్తాలకు పైగా దిగుబడి వస్తుందని ఆశపడ్డారు. ఇప్పటికే ఎకరాకు సగటున రూ.35–40వేల వరకు పెట్టుబడి పెట్టేశారు. ఇప్పుడు అదంతా బూడిదలో పోసిన పన్నీరైందని కుమిలిపోతున్నారు.

కిస్తీకి కూడా సరిపోయే పరిస్థితి లేదు..

వరిని యంత్రాలతో కోస్తే కానీ ఉన్న కొద్దిపాటి పంట చేతికొచ్చే పరిస్థితిలేదు. అయితే యంత్రాలతో ఎకరా కోతకు నాలుగైదు గంటలు పడుతుందని, గంటకు రూ.3 వేల నుంచి రూ.4వేలు రైతులు డిమాండ్ చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. దీనికి ఎంత చూసుకున్నా.. ఎకరాకు రూ.15వేలు అదనంగా ఖర్చయ్యేలా ఉందని ఆవేదన చెందుతున్నారు. ఇంతాకష్టపడి తీరా కోసి ఆరబెట్టినా 20–25 బస్తాలకు మించి వచ్చే పరిస్థితి లేదు. దాంట్లో 17 బస్తాలు కౌలుగా భూ యజమానికే ఇవ్వాలి. ఇక మాకు మిగిలేది ఏమిటంటూ కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటంతా తడిసి ముద్దవడంతో అధిక తేమశాతంతోపాటు రంగుమారే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల వరి గింజలకు మొలకలొచ్చేశాయి. మరొక వైపు రెల్ల పురుగు నేలనంటిన దుబ్బులను కొరికేస్తున్నాయి. వడ్లు నేల రాలిపోయి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ఇన్ని కష్టాలు పడి ఒబ్బిడి చేసినా మద్దతు ధర మాట దేవుడెరుగు కొనేవారుండరన్న ఆందోళన రైతుల్లో సర్వత్రా నెలకొంది. అరటి, బొప్పాయి, మొక్కజొన్న, పసుపు రైతులైతే తమకు పెట్టుబడి కాదు కదా.. కనీసం భూ యజమానికి కిస్తీకిచ్చేందుకు కూడా మిగలదని లబోదిబోమంటున్నారు.

అన్నదాతల్లో కట్టలు తెంచుకుంటున్న ఆగ్రహం

తుపాను వేళ ప్రభుత్వం ఇంతలా నిర్లక్ష్యం ప్రదర్శించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందెన్నడూ ఇలాంటి దుస్థితి చూడలేదని, కనీసం పంట నష్టం అంచనాల కోసం తమ పొలాల వైపునకు అధికారులు రావడం లేదని, ఆర్బీకేలకు వెళ్తే రాస్తాంలే అంటూ సమాధానాలు చెబుతున్నారని దువ్వకు చెందిన అప్పారావు అనే కౌలు రైతు సాక్షి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను దెబ్బకు తాము పెట్టుబడిని సైతం కోల్పోతున్నామని వరి రైతులు, తాము లక్ష నుంచి లక్షన్నర వరకు నష్టపోతున్నామని అరటి తదితర వాణిజ్య పంటల రైతులు చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే తమకు అధోగతే అని, వ్యవసాయం మానుకోవడం తప్ప తమకు వేరే గత్యంతరం లేదని స్పష్టం చేస్తున్నారు.

వైఎస్ జగన్ హయాంలో నాడు అడుగడుగునా అండగా..

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తు సంభవిస్తే ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలిచింది. 2023 డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాను సమయంలో ఇదేరీతిలో పంటలు ముంపునకు గురైన వేళ రైతు భరోసా కేంద్రాల(ఆర్బీకే) సిబ్బంది రైతులతో కలిసి పంట చేలల్లోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టడంతోపాటు నష్ట పరిహార నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టారు. ముంపునకు గురైన పంటలను ఎలా రక్షించుకోవాలో సూచనలు, సలహాలు అందించారు. అప్పటి వైఎస్ జగన్ సర్కారు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ వేగంగా చెల్లించడంతోపాటు ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసింది. ఆఖరికి తడిచిన, రంగు మారిన ధాన్యాన్నీ గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేసింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మచ్చుకైనా కనిపించడం లేదు. అధికారులెవరూ పొలాలవైపు కన్నెత్తి చూడడం లేదు. కిందిస్థాయి సిబ్బంది తూతూమంత్రంగా పంటనష్ట అంచనాలను ప్రాథమికంగా నమోదు చేస్తున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ మంగళం పాడేందుకు సర్కారు కుటిలయత్నం చేస్తోంది. ధాన్యం కొనుగోలుకూ డ్రామాలు ఆడుతోంది.

పెదబాబు లండన్‌కు.. చినబాబు ముంబైకి..

తుపాను నిండా ముంచిన వేళ.. రైతులు పీకల్లోతు కష్టాల్లో మునిగిపోతే తమకేమీ పట్టనట్టు సీఎం చంద్రబాబు సతీమణితో కలిసి లండన్ టూర్‌కి వెళ్లారు. ఆయన తనయుడు మంత్రి నారాలోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూసేందుకు సతీమణితో ముంబై వెళ్లారు. దీనిపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.



ఇంకా నీటి ముంపులోనే లక్షలాది ఎకరాలు

తుపాను తీరం దాటి నాలుగు రోజులు గడిచినా లక్షలాది ఎకరాలు ఇంకా ముంపునీటిలోనే ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు, గుమ్మడిదుర్రు, అనిగండ్ల పాడు, మాగొల్లు, విజయవాడ రూరల్, ఎన్టీఆర్ జిల్లా ఏటూరు, తోటరావుల పాడు, చింతలపాడు, ఏలూరు జిల్లా ఉంగుటూరు, పశ్చిమగోదావరి జిల్లా దువ్వ, జగన్నాధపురం, మిలట్రీ మాధవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పెనికేరు,, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి, అంబాజీపేట మండలం గంగలకుర్రు, కాకినాడ జిల్లా కరప, వేళంగి తదితర గ్రామాల్లో పంట చేలు నేటికీ ముంపునీటిలోనే ఉన్నాయి. రావులపాలెం మండలం ఈతకోట, పి. గన్నవరం, మామిడి కుదురు మండలాల్లో పలు గ్రామాల్లో నేలకొరిగిన అరటితోటలు సైతం ముంపునీటిలో ఉన్నాయి.

పెనుగంచిప్రోలు మండలం గుమ్మడిదుర్రులో నీటిలో ఉన్న వరి

రైతాంగ కష్టాలు వదిలి షికార్లు దుర్మార్గం

మోంథా తుపాను వల్ల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉచిత పంటల బీమా ఎత్తేయడంతో కర్షకులు తీవ్రంగా దెబ్బతిన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ సర్కారు ఇవ్వాల్సి ఉన్నా.. ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. రైతులు ఇంత కష్టంలో ఉంటే ఇప్పుడు సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు ఇతర ప్రాంతాలకు షికార్లకు వెళ్లడం దుర్మార్గం.

– వి.కృష్ణయ్య, అధ్యక్షుడు, ఏపీ రైతు సంఘం

ఇదేనా పాలకుల చిత్తశుద్ధి?

మోంథా తుపాను దెబ్బకు లక్షలాది ఎకరాల్లో పంటలకు అపార నష్టం వాటిల్లింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అన్నదాతలకు అండగా నిలవాల్సింది పోయి కూటమి నేతలు రాష్ట్రాన్ని వదిలి షికార్లు చేస్తుండడం ఎంతవరకు సమంజసం. ఇదేనా పాలకుల చిత్తశుద్ధి?

– ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శి ఏపీ కౌలురైతుల సంఘం

రైతులు పుట్టెడు కష్టాల్లో ఉంటే పాలకుల టూర్లు

తుపాను బారిన పడి తీవ్రంగా నష్టపోయి రైతులు పుట్టెడు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకోవాల్సింది పోయి సీఎం టూర్లు చేయడం ఏమిటి? తుపాను నష్టాన్ని తక్కువగా చూపేందుకు సర్కారు యత్నిస్తోంది. వైఎస్సార్ కడప జిల్లా సి. కె. దిన్నె మండలం కోలుములపల్లి తదితర గ్రామాలలో తుపాను, దానికంటే ముందు కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న చామంతి పూల తోటలను ఏ అధికారీ పరిశీలించలేదు. ఇదే జిల్లాలో పోరుమామిళ్ల, బద్వేలు రూరల్, కాజీపేట, మైదుకూరు, బి. మఠం మండలాలలో జరిగిన పంట నష్టం గురించి అధికారులు చూసిన పాపాన పోలేదు. ఇంతకంటే ఉదాహరణ అవసరం లేదు.

– జీఎస్ ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి ఏపీ రైతు సంఘం

ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించాలి

రైతులను కూటమి ప్రభుత్వ పెద్దలు గాలికొదిలారు. రాష్ట్రంలో ఈ–పంట నమోదు పూర్తిస్థాయిలో జరగలేదు. పంటనష్ట నమోదు మొక్కుబడిగా సాగుతోంది. ఇన్‌పుట్ సబ్సిడీ అందని ద్రాక్షగా ఉంది. దెబ్బతిన్న పంటలను గిట్టుబాటు ధరకు సర్కారే కొనాలి. గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించాలి.

– పి.జమలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ, కౌలురైతుల సంఘం

25 బస్తాలు కూడా వచ్చేటట్టు లేదు

మాకు కాగుపాడు ఆయకట్టులో రెండున్నర ఎకరాల పొలం ఉంది. సొంతంగానే సాగు చేస్తున్నాం., మరో 15 రోజుల్లో కోతకోసే వాళ్లం. ఇంతలోనే మోంథా తుపాను ముంచేసింది. వంద బస్తాలు అవ్వాల్సింది. ఎకరాకు 25 బస్తాలకు మించి పంట దిగుబడి వచ్చేటట్టు లేదు.

– గండికోట నాగయ్య, కాగుపాడు, ఏలూరు జిల్లా

పెట్టుబడి కూడా రాని దుస్థితి

పెట్టుబడి వస్తాదో రాదో అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఎకరన్నరలో స్వర్ణ సాగు చేశా. మంచి దిగుబడి వస్తుందని ఆశగా ఎదురు చూశాం. మోంథా తుపాను మా ఆశలను నాశనం చేసింది. ఎకరాకు 20 బస్తాల దిగుబడి కూడా వచ్చేటట్టు లేదు. కనీసం పెట్టుబడి కూడా మిగలదు. ఏం చేయాలో పాలుపోవడం లేదు.

– దొడ్డి మోహనరావు, కౌలురైతు, యర్రమళ్ల, ఏలూరు జిల్లా

కూటమి నేతల వేధింపులు భరించలేక చచ్చిపోతున్నా

- వైఎస్సార్‌సీపీ వాళ్లు కేక్ ఇస్తే తినడం తప్పా?
- అంతమాత్రానికే తీవ్రంగా వేధిస్తారా?
- చిత్తూరు జిల్లాలో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- సెల్ఫీ వీడియోలో తన ఆవేదన వెల్లడి

శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: 'నేను తెలుగుదేశం పార్టీకి ఓటేశా.. వైఎస్సార్‌సీపీ నాయకుల జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ ఇస్తే తిన్నా... అదేమన్నా తప్పా..? ఇంతమాత్రానికే నాపై అధికార కూటమి నేతలు కక్ష సాధింపులకు పాల్పడతారా? అయ్యా... ఇక నేను భరించలేను. చచ్చిపోతున్నా...' అంటూ చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలంలోని పాతపేటకు చెందిన శ్రీనివాసులు(42) సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వివరిస్తూ పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్థానికుల కథనం మేరకు... పాతపేట గ్రామానికి చెందిన శ్రీనివాసులుకు, అతని సోదరుడికి మధ్య రెండు రోజుల క్రితం ఘర్షణ జరిగింది. అయితే శ్రీనివాసులును పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చిత్రహింసలకు గురిచేస్తున్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ నేతల జన్మదిన వేడుకల్లో పాల్గొనడం వల్లే కూటమి నేతలు కక్ష కట్టి పోలీస్‌స్టేషన్‌కు పిలిపిస్తున్నారని గ్రామస్తులు శ్రీనివాసులుకు చెప్పారు. దీంతో మనస్తాపం చెందిన శ్రీనివాసులు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లి సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను తెలియజేస్తూ పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కొందరు కూటమి నేతల వల్లే తాను చనిపోతున్నానని వెల్లడించాడు. ఆ వీడియోను గ్రామస్తులకు షేర్ చేయడంతో అటవీ ప్రాంతానికి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివాసులును తొలుత బైరెడ్డిపల్లె పీహెచ్‌సీకి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సాంకేతిక సమస్యలకు టీచర్లను బాధ్యులు చేయొద్దు

వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయుల ముఖ హాజరు నమోదులో ఏర్పడే సాంకేతిక కారణాలకు టీచర్లనే బాధ్యులను చేయడం తగదని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి.రెడ్డి శేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాంకేతిక లోపం ఎందుకు ఏర్పడిందో పరిశీలించకుండా సంజాయిషీ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు ఉదయం 9.30 గంటల లోపు హాజరు వేయాల్సి ఉంటుందని, అయితే ఇంటర్నెట్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం, సర్వర్ బిజీ కారణంగా కొంతమందికి లీప్ యాప్‌లో హాజరు ఆలస్యం అవుతోందన్నారు. ఒకే యాప్‌లో అనేక రకాల మాడ్యూల్స్ పెట్టడంతో సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుండా, సర్వర్ల సామర్థ్యం పెంచకుండా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేసి సంజాయిషీ కోరడం కక్షపూరిత వైఖరికి నిదర్శనమని ఆక్షేపించారు. సంజాయిషీ అడుగుతున్న అధికారులు రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లోని సిబ్బంది ముఖ హాజరును కూడా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతాల్లో సరైన ఇంటర్నెట్ సిగ్నల్స్ లేకపోవడంతో ఉపాధ్యాయుల ముఖ హాజరు జాప్యం జరుగుతున్న వాస్తవాన్ని అధికారులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి: ఏపీటీఎఫ్ అమరావతి

పాఠశాలల్లో క్రమం తప్పకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆరోగ్య చిట్కాలపై అవగాహన కల్పిస్తే మేలు జరుగుతుందన్నారు.

నింగిలోకి దూసుకెళ్తున్న రాకెట్

సీఎంఎస్‌-03 సక్సెస్‌

కక్ష్యలోకి చేరిన 4,410 కిలోల భారీ ఉపగ్రహం

- శ్రీహరికోట షార్‌ నుంచి ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్‌ ప్రయోగం
- ఇక ఇంటర్నెట్‌ కనెక్టివిటీ, డీటీహెచ్‌ ప్రసారాల్లో మరింతమెరుగైన సేవలు
- ఈ విజయం చరిత్రాత్మకమని, ఇస్రోకు గర్వకారణమని చైర్మన్‌ కె.నారాయణన్‌ వెల్లడి

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో అరుదైన ఘనత సాధించింది. 4,410 కిలోల బరువైన సమాచార శాటిలైట్‌ సీఎంఎస్‌–03ని నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ ధావన్‌ స్పేస్‌ సెంటర్‌–షార్‌లో రెండో ప్రయోగ వేదిక నుంచి లాంచ్‌ వెహికల్‌ మార్క్‌3(ఎల్‌వీఎం3–ఎం5) బాహుబలి రాకెట్‌ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. శనివారం సాయంత్రం 5.26 గంటలకు కౌంట్‌డౌన్‌ ప్రారంభం కాగా, సరిగ్గా 24 గంటల తర్వాత ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు రాకెట్‌ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన సమాచార ఉపగ్రహాల్లో అత్యంత బరువైన ఉపగ్రహంగా సీఎంఎస్‌–03 రికార్డుకెక్కింది. భూమికి దూరంగా(అపోజీ) 29,970 కిలోమీటర్లు, భూమికి దగ్గరగా(పెరిజీ) 170 కిలోమీటర్ల ఎత్తులోని దీర్ఘ వృత్తాకార జియో సింక్రనస్‌ ట్రాన్స్‌ఫర్‌ ఆర్బిట్‌(భూ బదిలీ కక్ష్య)లోకి శాటిలైట్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టారు. సీఎంఎస్‌–03 ఉపగ్రహం కక్ష్యలోకి చేరుకుందని, సోలార్‌ ప్యానెల్స్‌ విచ్చుకున్నట్లు బెంగళూరు సమీపంలోని హసన్‌లో ఉన్న ఉపగ్రహాల నియంత్రణా కేంద్రానికి సంకేతాలు అందినట్లు ఇస్రో ప్రకటించింది. ఉపగ్రహాల నియంత్రణా కేంద్రం శాస్త్రవేత్తలు సీఎంఎస్‌–03 శాటిలైట్‌లోని ఇంధనాన్ని నాలుగైదు దశల్లో మండించి జియో ట్రాన్స్‌ఫర్‌ ఆర్బిట్‌ నుంచి భూమికి 36 వేల కిలోమీటర్ల ఎత్తులోని జియో ఆర్బిట్‌(భూస్థిర కక్ష్య)లోకి ప్రవేశపెడతారు. అక్కడి నుంచి ఉపగ్రహం సేవలు అందుబాటులోకి వస్తాయి. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్‌వీఎం3 వరుసగా ఎనిమిదోసారి కూడా విజయవంతం కావడం పట్ల ఇస్రో సైంటిస్టులు హర్షం వ్యక్తంచేశారు. ఎల్‌వీఎం3 రాకెట్‌ ఇస్రో ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసింది. ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్‌ మూడు దశల లాంచ్‌ వెహికల్‌. ఇందులో రెండు సాలిడ్‌ మోటార్‌ స్ట్రాపాన్లు(ఎస్‌200), లిక్విడ్‌ ప్రొపలెంట్‌ కోర్‌ స్టేజ్‌(ఎల్‌110), క్రయోజెనిక్‌ స్టేజ్‌(సీ25) ఉన్నాయి. ఇది స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రాకెట్‌ కావడం విశేషం.

ఇస్రో ప్రయోగించిన కమ్యూనికేషన్‌ ఉపగ్రహాల్లో సీఎంఎస్‌–03 విశిష్టమైనది. ఇది జీశాట్‌ సిరీస్‌లో భాగమే కావడం విశేషం. 2013లో ప్రయోగించిన జీశాట్‌–7 ఉపగ్రహం కాలపరిమితి పూర్తి కావడంతో దానిస్థానంలో ప్రవేశపెట్టబోతున్న జీశాట్‌–7ఆర్‌ ఉపగ్రహమే సీఎంఎస్‌–03. కమ్యూనికేషన్‌ ఉపగ్రహాల్లోనే ఇది అత్యంత బరువైనది. 4,410 కిలోల బరువు కలిగిన సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇస్రో చరిత్రలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

బహుళ బ్యాండ్‌ కమ్యూనికేషన్‌ ఉపగ్రహం

సాధారణంగా కమ్యూనికేషన్‌ ఉపగ్రహాలు 2,000 కిలోల నుంచి 3,500 కిలోలలోపే ఉంటాయి. సీఎంఎస్‌–03లో బహుళ–బ్యాండ్‌ ట్రాన్స్‌పాండర్లను పేలోడ్స్‌గా అమర్చి పంపించారు. ఇది భారత భూభాగంతో సహా విస్తృత సముద్ర ప్రాంతంలో అన్ని వేళల్లో సేవలందిస్తుంది. ఇది పౌర వ్యూహాత్మక, సముద్ర వినియోగదారులకు పదునైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రస్తుతం మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సీఎంఎస్‌–03ని రూపొందించారు. ముఖ్యంగా ఇంటర్నెట్‌ కనెక్టివిటీ, డీటీహెచ్‌ ప్రసారాల్లో మెరుగైన సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది. సముద్ర వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలవుతుంది. భారత నౌకాదళం కోసం సీఎంఎస్‌–03ని రూపొందించారు. కనీసం 15 ఏళ్లపాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు.

ఎల్‌వీఎం3–ఎం5 ప్రయోగం విజయం సాధించిన అనంతరం మిషన్‌ కంట్రోల్‌ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్‌ కె.నారాయణన్‌ మాట్లాడారు. రాకెట్‌లోని అన్ని

ప్రపంచంలో ఇస్రో స్థాయి పెరిగింది: కె.నారాయణన్‌

దశలూ అద్భుతంగా పనిచేశాయని చెప్పారు. ఈ విజయంతో ప్రపంచంలో ఇస్రో కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని అన్నారు. ఎల్‌వీఎం3–ఎం5 విజయం చరిత్రాత్మకమని, ఇస్రోకు గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఆత్మనిర్భర్‌ భారత్‌కు ఇదొక ప్రతీక అని ఉద్ఘాటించారు. ఈ ఏడాది రెండు పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల ప్రయోగంతోపాటు ఎల్‌వీఎం3–ఎం6 రాకెట్‌ ద్వారా అమెరికాకు చెందిన బ్లూబర్డ్‌ ఉపగ్రహాన్ని ప్రయోగించబోతున్నామని తెలిపారు.

రోడ్లపై ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్లకు జరిమానా

- తొలి ఏడాది రూ.25 లక్షలు
- మరుసటి ఏడాది రూ.50 లక్షలు
- కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ: దేశం ప్రధాన రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు జరిగితే, మరణాలు సంభవిస్తే ఆ రోడ్డును నిర్మించిన కాంట్రాక్టర్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా హైవేలపై ప్రమాదాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. నిర్మించు, నిర్వహించు, బదలాయించు(బీవోటీ) విధానంలో నిర్మించిన జాతీయ రహదారులపై నిర్దేశిత మార్గంలో ఒక ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే, సదరు కాంట్రాక్టర్లను బాధ్యులను చేసి, జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించాయి. బీవోటీ డాక్యుమెంట్‌ను సవరించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్‌ చెప్పారు. ఒక ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే.. అవి పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్లు క్రాష్‌ మేనేజ్‌మెంట్‌ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. 500 మీటర్ల పరిధిలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్లు రూ.25 లక్షల జరిమానా చెల్లించాలన్నారు. మరుసటి ఏడాది కూడా ప్రమాదాలు జరిగితే ఈ జరిమానా రూ.50 లక్షలకు పెరుగుతుందని స్పష్టంచేశారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 3,500 ప్రాంతాలను గుర్తించినట్లు వి.ఉమాశంకర్‌ తెలిపారు.

నగదు రహిత చికిత్స పథకం

జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధానంగా మూడు విధానాల్లో నిర్మిస్తున్నారు. అవి బీవోటీ, హైబ్రిడ్‌ యాన్యూటీ మోడల్‌(హామ్‌), ఇంజనీరింగ్‌ ప్రొక్యూర్‌మెంట్‌ అండ్‌ కన్‌స్ట్రక్షన్‌(ఈపీసీ). బీవోటీ విధానంలో రోడ్డు నిర్మాణం, నిర్వహణ గడువు 15 నుంచి 20 ఏళ్ల దాకా ఉంటుంది. హామ్‌ విధానంలో గడువు 15 ఏళ్లు. గడువు పూర్తయ్యేలోగా మరమ్మతుల బాధ్యత కాంట్రాక్టర్‌దే. దేశంలో రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు వి.ఉమాశంకర్‌ వెల్లడించారు. బాధితులు మొదటి ఏడు రోజులపాటు రూ.1.5 లక్షల విలువైన నగదు రహిత చికిత్సను పొందవచ్చని కేంద్రం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలియజేసింది. ఇలాంటి చికిత్సలను తొలుత 2024 మార్చి 14న చండీగఢ్‌లో పైలట్‌ ప్రాజెక్టుగా ప్రారంభించారు.

థ్రస్ట్‌ చాంబర్‌ మళ్లీ మండించారు

సూళ్లూరుపేట: ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్‌కు సంబంధించి దేశీయంగా అభివృద్ధి చేసిన సీ25 క్రయోజెనిక్‌ దశలో తొలిసారిగా కొత్త ప్రయోగం చేశారు. రాకెట్‌ నుంచి ఉపగ్రహం వేరుపడి కక్ష్యలోకి చేరిన తర్వాత రాకెట్‌లోని క్రయోజెనిక్‌ దశ థ్రస్ట్‌ చాంబర్‌ను మళ్లీ మండించినట్లు (రీఇగ్నైటెడ్‌) ఎల్‌వీఎం3 మిషన్‌ డైరెక్టర్‌ టి.విక్టర్‌ జోసెఫ్‌ చెప్పారు. ఇదొక కీలకమైన ప్రయోగమని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరుగబోయే రాకెట్‌ ప్రయోగాల్లో బహుళ ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యల్లోకి ప్రవేశపెట్టేందుకు దోహదపడుతుందని వివరించారు. క్రయోజెనిక్‌ ఇంజన్‌ను మళ్లీ మండించే ప్రక్రియను ఇస్రో సైంటిస్టులు విజయవంతంగా నిర్వహించారని విక్టర్‌ జోసెఫ్‌ పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో 50 రాకెట్‌ ప్రయోగాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఇస్రో చైర్మన్‌ డాక్టర్‌ వి.నారాయణన్‌ ఆదివారం తెలిపారు. మరో ఏడాది కాలంలో శ్రీహరికోటలో ఒక ప్రయోగ వేదిక, తమిళనాడులోని కులశేఖరపట్నంలో మరో ప్రయోగ వేదిక ఏర్పాటు చేసి ఏడాదికి కనీసం 10 ప్రయోగాలు చేస్తామని ఆయన చెప్పారు. 2026 మార్చి నెలలోగా ఏడు ప్రయోగాలను నిర్వహించనున్నామని స్పష్టంచేశారు.

ప్రధాని అభినందనలు

సీఎంఎస్‌–03 శాటిలైట్‌ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌, ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఇస్రో సైంటిస్టులకు అభినందనలు తెలియజేశారు. మన అంతరిక్ష రంగం మనకు ఎంతో గర్వకారణమని మోదీ ‘ఎక్స్‌’లో పోస్టు చేశారు.

అదానీ, అంబానీ చేతిలో మోదీ కీలుబొమ్మ

బెగూసరాయి/ఖగారియా: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదానీ, అంబానీ చేతుల్లో కీలుబొమ్మగా మారారని కాంగ్రెస్‌ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌ ఫోన్‌ చేయగానే భయపడి పాకిస్తాన్‌తో యుద్ధాన్ని విరమించారని ఎద్దేవా చేశారు. బిహార్‌ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బెగూసరాయి, ఖగారియా జిల్లాల్లో నిర్వహించిన ఎన్నికల సభల్లో ప్రసంగించారు. ‘పెద్ద ఛాతీ ఉండగానే శక్తిమంతులు అయిపోరు. మహాత్మాగాంధీని చూడండి. చూడటానికి పీలగా ఉండే ఆయన నాడు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన బ్రిటిష్‌వారిని ఎదిరించి పోరాడారు. కానీ, 56 ఇంచుల ఛాతీ అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్రమోదీ.. ఆపరేషన్‌ సిందూర్‌ సమయంలో ట్రంప్‌ ఫోన్‌ చేయగానే వణికిపోయారు. పాకిస్తాన్‌పై చేపట్టిన సైనిక చర్యను రెండు రోజుల్లోనే విరమించారు. ట్రంప్‌ను చూసి భయపడటమే కాదు.. ఆయన అదానీ, అంబానీ చేతుల్లో కీలుబొమ్మగా కూడా మారిపోయారు. ట్రంప్‌ చెప్పగానే మోదీ ఆపరేషన్‌ సిందూర్‌ను నిలిపేశారు’అని విమర్శించారు.

బిహార్‌ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌ నేత రాహుల్‌

చేపలు పట్టిన రాహుల్‌గాంధీ

బిహార్‌ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ కొద్దిసేపు చెరువులో చేపలు పట్టారు. బెగూసరాయి జిల్లాలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కొద్దిదూరంలోని చెరువులో జాలర్లు చేపలు పట్టడాన్ని గమనించి వికాస్‌ శీల్‌ ఇన్‌సాన్‌ పార్టీ నేత, మాజీ మంత్రి ముఖేశ్‌ సాహ్నితో కలిసి ఆయన చిన్న పడవలో చెరువులోకి వెళ్లారు. జాలర్లతో మాట్లాడుతూనే.. పడవలో నుంచి ఛాతీవరకు నీళ్లున్న చెరువులోకి ఒక్కసారిగా దూకేశారు. ఇద్దరు నేతలు జాలర్లతో కలిసి కొద్దిసేపు చేపలు పట్టారు. రాహుల్‌ చేపలు పడుతున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

డ్యాన్స్‌ చేయమన్నా చేస్తారు..

ప్రధాని మోదీ తీసుకునే నిర్ణయాలన్నీ దేశంలోని పెద్ద వ్యాపారస్తుల ప్రయోజనాల కోసమేనని రాహుల్‌గాంధీ విమర్శించారు. మోదీ ఏది చేసినా ఓట్ల కోసమే చేస్తారు. ఓట్లకోసం వేదికలపై డ్యాన్సులు కూడా చేస్తారు. ఎన్నికలు ముగిసిన తర్వాత కార్పొరేట్ల కోసం మాత్రమే పనిచేస్తారు. బీజేపీ మీకు తక్కువ ధరకు ఇంటర్నెట్‌ ఇస్తుంది. దానితో మీరు రీల్స్‌ చూస్తారు.. చేస్తారని అన్నారు.

ఆపరేషన్‌ సిందూర్‌తో

రాజ కుటుంబానికి నిద్రలేని రాత్రులే

బిహార్‌ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ

పట్నా: ఆపరేషన్‌ సిందూర్‌తో పాకిస్తాన్‌ ఉగ్రవాదులకు చావుదెబ్బ తగలడం చూసి పాక్‌ ప్రభుత్వం, మన దేశంలోని కాంగ్రెస్‌ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. పాక్‌, కాంగ్రెస్‌ ఇప్పటికీ తేరుకోవడం లేదన్నారు. మన సైన్యం పాకిస్తాన్‌లో ఉగ్ర స్థావరాలపై దాడులు చేస్తే కాంగ్రెస్‌ రాజ కుటుంబానికి నిద్రలేని రాత్రులే మిగిలాయని పరోక్షంగా సోనియా గాంధీ కుటుంబాన్ని ఎద్దేవా చేశారు. ఆపరేషన్‌ సిందూర్‌తో పాక్‌ ఉగ్రవాదులకు వారి భూభాగంలోనే బుద్ధి చెప్పామని అన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చామని, అది నెరవేర్చామని స్పష్టం చేశారు. మన సైన్యం ధైర్య సాహసాలు చూసి ప్రతి భారతీయుడు గర్వంతో ఉప్పొంగిపోయాడని చెప్పారు. పాక్‌ ముష్కరులపై భారత సైన్యం విజయం సాధించడం పట్ల కాంగ్రెస్‌, ఆర్జేడీలు అసంతృప్తితో ఉన్నాయని విమర్శించారు. ఆదివారం బిహార్‌లోని భోజ్‌పూర్‌, నవాదా జిల్లాల్లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆర్టికల్‌ 370ని రద్దు చేస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. భారత రాజ్యాంగం ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లోనూ పూర్తిస్థాయిలో అమలవుతోందని హర్షం వ్యక్తంచేశారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే...

చొరబాటుదారుల కోసం యాత్రలా?

‘‘బిహార్‌ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మరోసారి విజయం సాధించడం తథ్యం. వికసిత్‌ భారత్‌ లక్ష్య సాధనలో భాగంగా అభివృద్ధి చెందిన బిహార్‌ను నిర్మిస్తాం. విపక్ష మహాగఠ్‌బంధన్‌ నుంచి ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్‌కు ఇష్టంలేదు. కానీ, కాంగ్రెస్‌ తలపై ఆర్జేడీ కట్టా(దేశవాళీ పిస్టోల్‌) గురిపెట్టడంతో విధిలేక అంగీకరించింది. ఆయుధాలతో బెదిరించే విద్యను జంగిల్‌రాజ్‌ పాఠశాలలో నేర్చుకున్నారు. అలాంటి వ్యక్తులు బిహార్‌కు మంచి చేస్తారంటే నమ్మాలా? ఇందిరా గాంధీ హత్య తర్వాత ఢిల్లీలో సిక్కులను ఊచకోత కోశారు. ఆ దారుణాలకు పాల్పడిన నాయకులకు కాంగ్రెస్‌ పార్టీ పదవులిచ్చి సత్కరించింది. సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్‌ ఇప్పటికీ క్షమాపణ చెప్పలేదు. చొరబాటుదారులను కాపాడేందుకు ప్రతిపక్షాలు ఆరాటపడుతున్నాయి. అక్రమంగా మనదేశంలోకి వచ్చినవారిని కచ్చితంగా బయటకు వెళ్లగొడతాం.

విపక్ష కూటమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట

బిహార్‌ ఎన్నికల్లో ఆర్జేడీ చిత్తుగా ఓడిపోవాలని కాంగ్రెస్‌ కోరుకుంటోంది. పోలింగ్‌ ముగిశాక ఆ రెండు పార్టీలు గొడవ పడడం మనం చూస్తాం. అవి పరస్పరం తలలు పగులగొట్టుకోవడం ఖాయం.

ఆరా పట్టణంలో ప్రసంగిస్తున్న మోదీ

ఎన్డీయే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు. మేనిఫెస్టో ఇప్పటికే విడుదల చేశాం. నిజాయతీగా హామీలిచ్చాం. వాటిని పూర్తిగా విశ్వసించవచ్చు. విపక్ష కూటమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట. బిహార్‌ ప్రజలకు సొంత రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం’’ అని ప్రధాని మోదీ సూచించారు.

పట్నాలో భారీ రోడ్‌షో

ప్రధాని మోదీ ఆదివారం సాయంత్రం బిహార్‌ రాజధాని పట్నాలో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ వెంట కేంద్ర మంత్రి రాజీవ్‌ రంజన్‌ సింగ్‌తోపాటు ఎన్డీయే నేతలు ఉన్నారు. రోడ్‌ షోకు జనం పోటెత్తారు. రహదారిపై ఇరువైపులా నిల్చున్న జనానికి మోదీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం పట్నా సాహిబ్‌ గురుద్వారాను దర్శించుకున్నారు.

జేడీయూ అభ్యర్థి అనంత్‌ సింగ్‌ అరెస్ట్‌

పట్నా: బిహార్‌లో జన్‌ సురాజ్‌ పార్టీ మద్దతు దారు దులార్‌ చంద్‌ యాదవ్‌ హత్య కేసులో అధికార జేడీయూకు చెందిన మొకామా అభ్యర్థి అనంత్‌ సింగ్‌, మరో ఇద్దరికి పట్నాలోని చీఫ్‌ జ్యుడీషియల్‌ మేజిస్ట్రేట్‌ కోర్టు ఆదివారం 14 రోజుల జ్యుడీషియల్‌ కస్టడీ విధించింది. మాజీ ఎమ్మెల్యే కూడా అయిన సింగ్‌తోపాటు అతడి సహాయకులు మణికంఠ్‌ ఠాకూర్‌, రంజీత్‌ రామ్‌లను పట్నాకు 200 కిలోమీటర్ల దూరంలోని బర్హ్‌లో ఉండగా ఆదివారం వేకువజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉదయం కోర్టులో హాజరుపర్చిన అనంతరం పట్నాలోని బ్యూర్‌ జైలుకు వారిని తరలించారు. గురువారం పట్నా జిల్లా మొకామాలో జన్‌ సురాజ్‌ పార్టీ అభ్యర్థి పీయూష్‌ ప్రియదర్శి తరఫున దులార్‌ చంద్‌ యాదవ్‌ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. అనంత్‌ సింగ్‌, దులార్‌ యాదవ్‌కు మధ్య ఎప్పట్నుంచో గొడవలున్నాయి. గొడవల నేపథ్యంలో అనంత్‌ సింగే అతడిని చంపించినట్లు అనుమానాలున్నాయి. అరెస్టయిన ముగ్గురూ ఘటనా స్థలిలోనే ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో కూడా వెల్లడైంది. దీంతో, పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. గ్యాంగ్‌స్టర్‌– రాజకీయ నాయకుడు అయిన దులార్‌ చంద్‌ యాదవ్‌పై గతంలో పలు క్రిమినల్‌ కేసులున్నాయి. ప్రధాన నిందితులైన ఐదుగురినీ అరెస్ట్‌ చేసి, మరణ శిక్ష విధించే వరకు చనిపోయిన వ్యక్తికి నిర్వహించే ‘బ్రహ్మభోజ్‌’కార్యక్రమం నిర్వహించేది లేదని దులార్‌ యాదవ్‌ మనవడు అంటున్నారు.

సేవ్‌మాష్‌ షిప్‌యార్డ్‌లో అణుజలాంతర్గామిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

రష్యా నుంచి అధునాతన అణుజలాంతర్గామి

- ఖబరోవ్‌స్క్‌ను ఆవిష్కరించిన రష్యా
- పోసెడియాన్‌ అణ్వస్త్ర డ్రోన్‌ను ప్రయోగించగల సామర్థ్యం

మాస్కో: ఇటీవల అణు ఇంధనంతో పనిచేసే బురేవేస్ట్‌నిక్‌ క్షిపణిని ప్రయోగించి ప్రపంచదేశాలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన రష్యా ఆదివారం మరో ఆధునిక అస్త్రంతో ముందుకొచ్చింది. తీర ప్రాంత దేశాలపై భీకరస్థాయిలో దాడులు చేయగల పోసెడాన్‌ అణ్వస్త్ర డ్రోన్‌ను ప్రయోగించే సామర్థ్యమున్న ‘ఖబరోవ్‌స్క్‌’ జలాంతర్గామిని రష్యా ప్రారంభించింది. అత్యంత వినాశనం సృష్టించగల డ్రోన్‌ కాబట్టే పోసెడాన్‌ డ్రోన్‌ను ప్రళయకాల(డూమ్స్‌డే) క్షిపణి అని కూడా పిలుస్తారు. రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌస్కి, నేవీ చీఫ్‌ అడ్మిరల్‌ అలెగ్జాండర్‌ మోసెయేవ్‌ సమక్షంలో ఈ కొత్త జలాంతర్గామిని సముద్రజలాల్లోకి ప్రవేశపెట్టారు. సెవెరోడ్విన్స్క్‌ నగరంలోని సేవ్‌మాష్‌ షిప్‌యార్డ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. భారీగా ఉండే ఖబరోవ్‌స్క్‌ జలాంతర్గామి జలాంతర ఆయుధాలు, రోబోటిక్‌ వ్యవస్థల మేలు కలయిగా చెప్పొచ్చు. శత్రుదేశాల నిఘా నుంచి సునాయసంగా తప్పించుకోగలదు. ఎంతో వేగంగా ప్రయాణించగలదు. జాడ తెలీకుండా మరింత లోతులకు వెళ్లి దాక్కోగలదు. శత్రువులపై వ్యూహాత్మకంగా దాడిచేస్తుంది.

బిహార్‌ రాజకీయాల్లో జార్ఖండ్‌ జోక్యం

తూర్పు బిహార్‌ నియోజకవర్గాలపై జార్ఖండ్‌ నేతల ప్రభావం ● అక్కడి ఐదు స్థానాల్లో ఓటర్లను ప్రభావితం చేస్తున్న వైనం

జార్ఖండ్‌ నేతల ప్రసన్నం కోసం ప్రధాన పక్షాల ఆసక్తి ● జేఎంఎంతో ఆచితూచి ఒప్పందం

వనం దుర్గా ప్రసాద్‌
(బిహార్‌ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

బిహార్‌లోని తూర్పు ప్రాంతంలో ఉన్న కొన్ని నియోజకవర్గాల్లో జార్ఖండ్‌ రాష్ట్ర ప్రభావం తీవ్రంగా కన్పిస్తోంది. జార్ఖండ్‌ రాష్ట్రానికి చెందిన నేతలను ప్రసన్నం చేసుకుంటే తప్ప గెలుపు సాధ్యం కాదని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. బిహార్‌, జార్ఖండ్‌ సరిహద్దుల వెంట రాజ్‌మహల్‌ కొండలు ఉన్నాయి. ఆ కొండల వెంట ఉండే కతియార్‌, భాగల్పూర్‌లోని కహల్‌గావ్‌, బంకా, జముయ్‌ జిల్లాల్లోని ఎక్కువ భాగం ప్రజలు సంస్కృతి, భాష పరంగా జార్ఖండ్‌తోనూ సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. దీంతో రాజకీయంగా తూర్పు బిహార్‌పై జార్ఖండ్‌ నేతల ప్రభావం ఉంటుందని స్వయంగా స్థానిక ఓటర్లే చెబుతున్నారు. ఈ ప్రాంతంలోని మొత్తం ఐదు నియోజకవర్గాల్లో జార్ఖండ్‌ రాష్ట్ర ప్రభావం స్పష్టంగా కనిప్తోంది. ఈ ప్రాంతంలోని గిరిజనుల ఓట్లే నేతల గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయి.

జార్ఖండ్‌ కేంద్రంగా వ్యూహ రచన

చకై, బంకాలోని బెల్హార్‌, కటోరియా కతిహార్‌లోని మణిపురి, భాగల్‌పూర్‌లోని కహల్‌గావ్‌ అసెంబ్లీ స్థానాల్లో గిరిజనులు ఎక్కువ. జార్ఖండ్‌ ముక్తి మోర్చా(జేఎంఎం) గతంలో చకయి స్థానం నుంచి పోటీ చేసి గెలిచింది. ఈ ప్రాంతవాసులు గత ఏడాది నవంబర్‌లో గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జముయి జిల్లా ఖైరా బ్లాక్‌లోని గిరిజన ఫ్రైడే వేడుకకు రెండు రాష్ట్రాల నేతలు హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే ఎన్‌డీఏ నేతలు ఈ నియోజకవర్గాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. విపక్షాల ‘ఇండియా’ కూటమి సైతం ఈ విషయాన్ని ముందే పసిగట్టింది. జార్ఖండ్‌ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు తెగ ప్రయత్నిస్తోంది. ఓట్లను రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తోంది. ప్రతీ నియోజకవర్గంలోనూ ఇరు కూటములు కుల సమీకరణలను బేరీజు వేసుకుంటున్నాయి.

కహల్గావ్‌ కహానీ

జార్ఖండ్‌లోని గొడ్డా ప్రాంతానికి అనుకుని ఉన్న కహల్గావ్‌ సీటు ఇక్కడ కీలకమైంది. ఈ స్థానం నుంచి తన కుమారుడిని అభ్యర్థిగా నిలపాలని జార్ఖండ్‌ మంత్రి సంజయ్‌ ప్రసాద్‌ యాదవ్‌ ప్రయత్నించారు. గొడ్డా ఎమ్మెల్యే సంజయ్‌ జార్ఖండ్‌లో ఆర్జేడీ కోటా నుంచి మంత్రిగా ఉన్నారు. జార్ఖండ్‌ మంత్రి, కాంగ్రెస్‌ నాయకురాలు దీపికా పాండేసింగ్‌ సైతం తన సన్నిహితురాలు ప్రవీణ్‌ కుష్వాహను ఈ స్థానం నుంచి పోటీకి నిలపాలని ప్రయత్నించారు. వీళ్లను ప్రసన్నం చేసుకుని తమ అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్‌ గతంలోనే ప్రయత్నించారు. కహల్గావ్‌లోని గోరాదిహ్‌లో ఇటీవల సమావేశం నిర్వహించారు. అయితే అందరినీ కలుపుకొనిపోవడం ఆయనకు తలనొప్పిగానే మారింది. ఎన్‌డీఏ ఇక్కడ సమీకరణలపై ముమ్మర కసరత్తు చేస్తోంది.

చకయి చేజిక్కాలంటే..

జముయి జిల్లాలోని చకయి అసెంబ్లీ నియోజకవర్గం జార్ఖండ్‌లోని దేవరి సరిహద్దులో ఉంటుంది. ఇక్కడ ఓటర్లలో 20.8 శాతం మంది యాదవులు, 11.5 శాతం మంది ముస్లింలు, 8.4 శాతం మంది గిరిజనులు ఉన్నారు. వీళ్లే అభ్యర్థి గెలుపోటములను నిర్ణయిస్తారు. జేఎంఎం, జేడీయూ ఎన్నికల చిహ్నాలు దాదాపు ఒకే ఆకృతిలో ఉండటం జేడీయూ బాగా కలిసొస్తుందని అంతా భావిస్తున్నారు. అందుకే ఓట్లు జేడీయూకు పడుతున్నాయనే ఫిర్యాదులు గతంలోనే వెల్లువెత్తాయి. 2010లో జేఎంఎం టికెట్‌పై సుమిత్‌ సింగ్‌ 188 ఓట్ల తేడా గెలిచారు. 2020లో అతనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆర్జేడీ అభ్యర్థిని 581 ఓట్లతో ఓడించారు. ప్రస్తుతం ఆయన మంత్రిగా కొనసాగుతున్నారు.

బెల్హార్‌ బలాబలాలు కీలకమే

జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌ సమీపంలోని బెల్హార్‌ సైతం జార్ఖండ్‌ మూలాలున్న నేతలతో ఇరు కూటములకు సవాల్‌గా మారింది. 2015 ఎన్నికల్లో కటోరియాకు చెందిన మాజీ ఎమ్మెల్యే రాజ్‌కిషోర్‌ ప్రసాద్‌ జేఎంఎం టికెట్‌పై పోటీ చేశారు. 2010 సురేంద్ర ప్రసాద్‌ గుప్తా జేఎంఎం నుంచి పోటీచేసి 11 వేల ఓట్లు సాధించారు. 2005 ఎన్నికల్లో జేఎంఎం అభ్యర్థి శైలేంద్ర కుమార్‌ 3 వేల ఓట్లు సాధించారు. మొదట్నుంచీ ఇక్కడ జార్ఖండ్‌ మూలాలున్న నేతలు తమ అదృష్టం పరీక్షించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీంతో ఎన్‌డీఏ, విపక్షాల ‘ఇండియా’ కూటమి జేఎంఎం నేతల ప్రసన్నం కోసం అనేక వ్యూహాలు అనుసరిస్తున్నాయి. 2020లో ఇక్కడ జేడీయూకు చెందిన మనోజ్‌ యాదవ్‌ సమీప అభ్యర్థి ఆర్జేడీ నాయకుడు రామ్‌దేవ్‌ యాదవ్‌పై కేవలం రెండు వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. ఈసారి ఆర్జేడీ హవా కొనసాగితే అధికార కూటమికి ఇక్కడ పరాభవం తప్పదు

కటోరియాను ఆకట్టుకునేదెలా?

కటోరియా స్థానంపై గత 35 సంవత్సరాలుగా జేఎంఎం పార్టీ కన్నేసింది. 2015, 2020లో జేఎంఎం బంకా జిల్లాలోని కటోరియా స్థానం నుంచి అంజలి హన్నాను నిలబెట్టింది. షెడ్యూల్డ్‌ కులాలకు కేటాయించిన రెండు సీట్లలో ఇది ముఖ్యమైనది. ఇక్కడ ఏ పార్టీ తరఫున పోటీచేసినా సరే ఆ అభ్యర్థికి జార్ఖండ్‌ నేతల ఆశీస్సులు కీలకం. ముఖ్యంగా జేఎంఎం మద్దతు అత్యంత ముఖ్యం. అనుకూలమైన అభ్యర్థులను రంగంలోకి దించిన పార్టీలు విజయావకాశాలకు పావులు కదుపుతున్నాయి.

‘మణి’హారం ఎవరిదో?

ఎస్టీలకు కేటాయించిన కతిహార్‌లోని మణిహరి సీటును కైవసం చేసుకుంటామని జేఎంఎం ప్రకటించింది. గిరిజన ఓటు తమకు అనుకూలమని చెబుతోంది. గత ఎన్నికల్లోనూ తమ అభ్యర్థులను బరిలోకి దించింది. దీంతో పార్టీల గెలుపు అంచనాలు తారుమారయ్యాయి. ఈసారి ఈ ఇబ్బంది రాకుండా పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. బీజేపీ అగ్రనేతలు జార్ఖండ్‌ నాయకులతో పలు దఫాలు చర్చలు జరిపారు. ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్‌ అగ్రనేతలు సంప్రదింపులు జరిపారు. చివరకు జేఎంఎం చించిన నేతలనే అన్ని పార్టీలూ బరిలోకి దించాయి. అయితే ఇక్కడ పడకేసిన అభివృద్ధి అనేదే ఓటింగ్‌ సరళిని ప్రభావితం చేసే వీలుంది.

సాక్షి
గుంటూరు
సోమవారం । 3 । నవంబర్ । 2025



లక్ష తులసి దళార్చన

రేపల్లె: రేపల్లె పట్టణంలోని రైలుపేటలో ఉన్న పట్టాభిరామ స్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల వారికి లక్ష తులసి దళాలతో విశేష అర్చన వైభవంగా చేశారు.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 78,689 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. దిగువకు 1,11,668 క్యూసెక్కులు వదులుతున్నారు.

లక్ష రుద్రాక్షల పూజ



నగరంపాలెం: మారుతీ నగర్‌లోని కంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో గౌరీ శంకర స్వామికి 11 మంది రుత్వికులతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. లక్ష రుద్రాక్షల పూజ సహస్ర నామాలతో చేపట్టారు.

న్యూస్‌రీల్

అమరేశ్వరాలయంలో భక్తుల సందడి

అమరావతి: కార్తిక మాసం రెండో ఆదివారం సందర్భంగా అమరావతి బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. వేకువజామున భక్తులు తొలుత పవిత్ర కృష్ణా నదిలో కార్తిక పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. అమరేశ్వరునికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఈఓ రేఖ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు అన్నదానం, ప్రసాదం అందజేశారు. భక్తులు, సందర్శకులు జిల్లా నలుమూలల వచ్చి అమరావతిని సందర్శించటంతో మ్యూజియం, ధ్యానబుద్ధ ప్రాజెక్టు, స్నానఘాట్‌లు, సాయి మందిరంలో సందడి నెలకొంది.

కొండవీడు ఘాట్ రోడ్డు మూసివేత

యడ్లపాడు: కొండవీడుకోట సందర్శనకు పర్యాటకులు రావద్దని పల్నాడు జిల్లా అటవీ అధికారి జి.కృష్ణప్రియ తెలిపారు. మోంథా తుఫాన్ నేపథ్యంలో కొండవీడు కోట సందర్శకులను అనుమతించని విషయం తెలిసిందే. తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు కొండపై నుంచి భారీ బండరాళ్లు జారి ఘాట్ రోడ్డుపై పడ్డాయి. వాటిని తొలగించే ప్రక్రియను అటవీశాఖ అధికారులు చేస్తున్నారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే కొండవీడుకోట సందర్శనకు రావద్దని ఇటీవల ప్రకటించారు. ఆదివారం ఘాట్ రోడ్డులో జరుగుతున్న తొలగింపు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొండలపై నుంచి ఊట నీటితోపాటు బండరాళ్లు జారే ప్రమాదం ఉందని తెలిపారు.

గుండ్లపల్లిలో మొసలి కలకలం

నకరికల్లు: పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో మొసలి సంచారం కలకలం రేపింది. నకరికల్లు–కారంపూడి రహదారికి ఆనుకొని గుండ్లపల్లి వద్ద చెరువు ఉంది. చెరువు నుంచి రహదారిపైకి శనివారం అర్ధరాత్రి దాటాక మొసలి వచ్చింది. రోడ్డుపై పాకుతూ వెళ్తున్న సమయంలో గ్రామస్తుల కంటపడింది. స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. కొందరు యువకులు ధైర్యం చేసి మొసలి ఇళ్లలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గుండ్లపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం.శ్యాం కుమార్ క్రొకోడైల్ క్యాచర్స్ సహాయంతో మొసలిని అదుపులోకి తీసుకున్నారు. ఆటోలో తరలించి కృష్ణానదిలో వదిలారు.

11 ఏళ్లకే 100 కూచిపూడి నాట్య ప్రదర్శనలు

భట్టిప్రోలు: పిట్ట కొంచెం కూత ఘనం అనే చందాన గుంటూరు జిల్లా తెనాలికి చెందిన 7వ తరగతి విద్యార్థిని బిట్రా సహిత 11 ఏళ్ల వయసులో 100 కూచిపూడి నాట్య ప్రదర్శనలు పూర్తిచేసింది. తాతయ్య, నాయనమ్మలు బిట్రా బాలాజీ – విజయలక్ష్మి ప్రోత్సాహంతో తల్లిదండ్రులు రఘు శిరీష దంపతులు చిన్నారిని ప్రోత్సహించారు. సహిత 2021 ఏప్రిల్ నుంచి 2024 సెప్టెంబర్ వరకు 100 కూచిపూడి నాట్య ప్రదర్శనలిచ్చింది. కార్తిక మాసం సందర్భంగా ప్రదర్శన ఇచ్చేందుకుగాను భట్టిప్రోలుకు వచ్చి రుక్మిణి ప్రవేశంలో వెంపాటి చిన సత్యం మాస్టార్ రచించిన తరుణి రుక్మిణి పాటకు నాట్య ప్రదర్శన ఇచ్చింది. ఏలూరులో నర్తన బాల బిరుదును, విజయవాడ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం వారిచే నటరాజ అవార్డు, తిరుపతిలో మూడు సార్లు జాతీయ స్థాయిలో హనుమ అవార్డును సహిత అందుకుంది.

నిధులు నాస్తి..
కమీషన్ల కక్కుర్తి

బడ్జెట్‌ను మించి పనులకు ఆమోదంతో జెడ్పీలో ఆర్థిక సంక్షోభం

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మూరెడు, కేటాయింపులు బారెడు ఉన్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ముందుగానే కేటాయింపులు చేశారు. నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలి. కానీ ప్రణాళికాలోపంతో పనుల మంజూరు చేయడంతో జెడ్పీ ఆర్థిక వ్యవస్థ దిగజారుతోంది. అధికార పార్టీ ఎమ్మెల్యేల నుంచి సిఫార్సులు తీసుకుని, నిధుల లభ్యత చూడకుండా కమీషన్ల కోసం ఇష్టారాజ్యంగా ఆమోదిస్తున్నారు. పచ్చ నేతలు, జెడ్పీ చైర్‌పర్సన్ తీరుపై విమర్శలు వస్తున్నాయి.

- జెడ్పీ బడ్జెట్‌కు మించి అడ్డగోలుగా పనుల కేటాయింపు
- పచ్చ పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఇబ్బడిముబ్బడిగా సిఫార్సులు
- అడిగిందే తడవుగా ఆమోదించేసి పంపుతున్న చైర్‌పర్సన్
- ప్రజా ప్రయోజనాల మాటున జేబులు నింపుకొనేందుకు యత్నాలు

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం

గుంటూరు ఎడ్యుకేషన్ : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌లో ప్రాధాన్యత క్రమంలో ఇప్పటికే కేటాయింపులు పూర్తయ్యాయి. అయినప్పటికీ వాటిని దృష్టిలో ఉంచుకోకుండా టీడీపీ ఎమ్మెల్యేలు అడిగిందే తడవుగా పనుల ప్రతిపాదనలను జెడ్పీ పాలకురాలు నిధులు లేకున్నా ఆమోదించేసి పంపుతున్నారు. దీంతో సంబంధిత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. నిధులు లేకుండా పనులు ఏ విధంగా చేపట్టాలంటూ వారు మల్లగుల్లాలు పడుతున్నారు. ఒత్తిడితో పనులకు అనుమతులు ఇచ్చేస్తే బిల్లుల చెల్లింపు ఏ విధంగా సాధ్యమని వాపోతున్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి జెడ్పీ బడ్జెట్‌లో వివిధ మార్గాల్లో రూ.71.11 కోట్లు రాబడి అంచనా వేశారు. వీటిలో రూ.69.10 కోట్లు ఖర్చుగా చూపారు. అయితే ఇందులో జెడ్పీకి వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయంతోపాటు కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘ నిధులే కీలకంగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరానికి రూ.22.61 కోట్లకుగాను రెండో విడత కింద రూ. 9 కోట్లు వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.24 కోట్లు ఇంకా రావాల్సి ఉంది.

ఆర్థిక సంఘ నిధులపై కేంద్ర నియంత్రణ

15వ ఆర్థిక సంఘ నిధులను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను ఆమోదిస్తుండగా, వాస్తవానికి ఆ నిధులపై కేంద్ర నియంత్రణ ఉంటుందని తెలిసీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికే జెడ్పీ సాధారణ నిధుల నుంచి రూ.20 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.30 కోట్ల పనులకు అనుమతులు పూర్తయ్యాయి. దీంతోపాటు కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘ నిధులు వస్తాయనే అంచనాలతోనే పనులను ఆమోదించడం మినహా, కచ్చితమైన సమాచారం లేదు. జెడ్పీ నిధులతో మంజూరు చేసిన పనులకు సంబంధించిన వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మంజూరు చేసిన పనులకు బిల్లుల చెల్లింపు సమయంలో ఈ నిధుల లభ్యత ప్రామాణికం కానుంది.

అడ్డగోలుగా పనులు మంజూరు

జెడ్పీ ఆర్థికంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో కొత్తగా పనులు మంజూరు చేయాలంటూ అధికారులపై ఒత్తిడి చేయడం వెనుక స్వప్రయోజనాలు మినహా ప్రజా ప్రయోజనాలు లేవని జెడ్పీటీసీ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ మండలాల్లో పనులు మంజూరు చేయాలని ఏళ్ల తరబడి అడుగుతున్న జెడ్పీటీసీ సభ్యులకు మొండిచెయ్యి చూపిస్తున్న పాలకురాలు... టీడీపీ ఎమ్మెల్యేలు కోరిందే తడవుగా రూ.కోట్లాది విలువైన పనులు మంజూరు చేయడంపై మండిపడుతున్నారు. మంజూరు చేసిన ప్రతి పనిలోనూ పర్సంటేజీలు దండుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పర్సంటేజీల విషయంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, చైర్ పర్సన్ కుమ్మక్కైనట్లు ఆరోపణలు ఉన్నాయి. జెడ్పీలో కొనసాగుతున్న పర్సంటేజీల వ్యవహారంపై ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు దృష్టి సారించడం లేదు. బడ్జెట్ కేటాయింపులకు మించి పనుల మంజూరు, ప్రతి పనిలోనూ పర్సంటేజీల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు జెడ్పీటీసీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

పాతమల్లాయపాలెంలో మాడిపోయిన పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ షేక్ సుగుణబేగం

సాక్షి ఎఫెక్ట్

ప్రత్తిపాడు: తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణ బేగం ఆదివారం పరిశీలించారు. మోంథా తుపాను ప్రభావంతో ప్రత్తిపాడు పరిసర ప్రాంతంలోని వంగిపురం, పాతమల్లాయపాలెం, తిమ్మాపురం గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయంటూ ఆదివారం ‘సాక్షి’లో ‘పంటలు మునిగి బురద మిగిలి..!’ శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన ఏవో సుగణబేగం సిబ్బందితో కలిసి పాతమల్లాయపాలెం, వంగిపురం గ్రామాల్లో పర్యటించారు. పాతమల్లాయపాలెంలో పూర్తిగా మాడిపోయిన పత్తి పంటతో పాటు వంగిపురంలో నీట మునిగిన పొలాలను పరిశీలించారు. దెబ్బతిన్న ఉద్యాన పంటలకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను ఏవో తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 33 శాతం కన్నా అధికంగా పంట దెబ్బతిన్న రైతులందరి వివరాలను నమోదు చేస్తున్నామని చెప్పారు. రెండు రోజులు సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయనున్నారని చెప్పారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసేసింది. కనీస వసతులు కూడా కల్పించడం లేదు. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా ఓ బడిని పేరుకే మోడల్ పాఠశాలగా మార్చారు. వాన చినుకు పడితే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నానా అవస్థలు తప్పడం లేదు. వర్షపు నీరు ఏకంగా తరగతి గదుల్లోకి వచ్చి నిల్వ ఉంటుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారు.

మో‘డల్’ బడి.. హడలే మరి!

తరగతి గదిలోకి చేరిన వర్షపు నీరు

- మొన్నరు వర్షాలకే భవనంలోకి చేరుతున్న నీరు
- వంగిపురం బీఎఫ్ఎస్ మోడల్ ప్రాథమిక పాఠశాల దుస్థితి
- గత్యంతరం లేక అంగన్‌వాడీ కేంద్రంలో తరగతుల నిర్వహణ
- ఇరుకు వరండాలో ఉక్కపోతతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి
- సమస్యలతో నిత్యం అల్లాడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రత్తిపాడు: మండలంలోని వంగిపురం బీఎఫ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుతున్నారు. మోడల్ స్కూల్‌గా దీనిని ఎంపిక చేశారు. వసతులు చూస్తే మాత్రం అత్యంత అధ్వానంగా ఉన్నాయి. మొన్నరు వర్షానికే జలమయమయ్యే తరగతి గదులు దర్శనమిస్తున్నాయి. మోటార్‌తో క్లాస్ రూముల్లో నిలిచిన నీటిని బయటకు పంపే ప్రధానోపాధ్యాయుడు, గత్యంతరం లేక అంగన్‌వాడీ కేంద్రంలోని ఇరుకు వరండాలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు.. నిత్యకృత్యం అయ్యాయి. వర్షపు నీటిలో తడిచి తుప్పు పడుతున్న బెంచీలు.. బీటలిస్తున్న భవనం, చెమ్మ చేరిన తరగతి గది గోడలు... ఇదీ కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న మోడల్ బడిలో దుస్థితి. మొత్తం 40 మంది విద్యార్థులు ఉండగా... వీరికి బోధించేందుకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలలో ఒక తరగతి గది (పాత భవనం) పూర్తిగా పల్లపు ప్రాంతంలో, మరొక తరగతి గది (కొత్త భవనం) మెరక ప్రాంతంలో ఉంది. పల్లంలో ఉన్న భవనంలో తరగతి గదుల్లోకి కొద్దిపాటి వర్షాలకే పెద్ద ఎత్తున నీరు చేరుతోంది. రోజుల తరబడి నిల్వ ఉంటోంది. ఉపాధ్యాయులే మోటార్‌తో నీటిని బయటకు పంపాల్సి వస్తోంది. తుపాను ముగిసి రోజులు గడుస్తున్నా నీరు బయటకు వెళ్లలేదు.

తరగతి గదిలోని నీటిని మోటార్ ద్వారా బయటకు పంపుతున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రం వరండాలో..

పాఠాలు బోధించే అవకాశం లేక పక్కనున్న అంగన్‌వాడీ కేంద్రం వరండాతోపాటు లోపల కొంత భాగం అడక్కుని మరీ పాఠశాల విద్యార్థులకు బోధించాల్సి వస్తోంది. ఇరుకైన వరండాలో పిల్లలను కూర్చోబెట్టడంతో గాలి, వెలుతురు సరిగా లేక ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుపాను సెలవుల తర్వాత అంగన్‌వాడీ కేంద్రం వరండాలో ఒకటవ తరగతి, లోపల రెండు, నాలుగు తరగతుల విద్యార్థులను కూర్చోబెట్టి పాఠాలు బోధించారు. పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తా



వారం క్రితం పాఠశాల తనిఖీకి వెళ్లిన సమయంలో సమస్యను స్వయంగా పరిశీలించా. అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తా. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రయత్నిస్తా.

– సీహెచ్ రమాదేవి, ఎంఈవో, ప్రత్తిపాడు

ప్రభుత్వ అసమర్థత వల్లే భక్తుల మరణం

- దేవాలయాల్లో క్రౌడ్ మేనేజ్‌మెంట్ చేయడంలో సర్కారు విఫలం
- కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు దురదృష్ట సంఘటనలు బాధాకరం
- వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టేలా పోలీసులతో విధులు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి, నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా
- మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ‘కొవ్వొత్తుల ర్యాలీ’

ర్యాలీలో అంబటి రాంబాబు, షేక్ నూరి ఫాతిమా, వనమా బాల వజ్రబాబు, పార్టీ నాయకులు

నెహ్రూనగర్: రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే దేవాలయాల్లో భక్తుల మరణాలు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మరణించిన నేపథ్యంలో వారి ఆత్మ శాంతి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తిరుపతిలో ఆరుగురు, సింహాచలంలో గోడ కూలి 8 మంది, శ్రీకాకుళంలో తొక్కిసలాటలో 9 మంది మరణించారని గుర్తుచేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై ఏ విధంగా కక్ష సాధింపు చర్యలు తీసుకోవాలనే దానిపైనే పోలీస్ వ్యవస్థ మొత్తం పనిచేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీపై బురద జల్లేందుకు పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదం కల్తీ జరిగిందని చంద్రబాబు పేర్కొనడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని అంబటి పేర్కొన్నారు.

నిర్లక్ష్యం కారణంగానే...

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి దారిద్ర్యం పట్టిందని పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తురకపాలెంలో మరణాలు, డయేరియా, ఇతర రోగాలతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని ఆరోపించారు. దేవాలయాల వద్ద భక్తులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. తగిన రక్షణ చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి సంఘటనలు జరిగేవి కాదని పేర్కొన్నారు. పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు), కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి ఆలయంలో కార్తిక సందడి

పెదకాకాని శివాలయంలో కార్తికదీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

పెదకాకాని శివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

- కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేసిన భక్తులు
- శివనామ స్మరణతో మార్మోగిన శివాలయం
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఒక్కరోజులో స్వామి వారి ఆదాయం రూ.6.50 లక్షలు

పెదకాకాని శివాలయంలో పూజలందుకుంటున్న శ్రీమల్లేశ్వరస్వామి వారి మూలవిరాట్

పెదకాకాని: దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పెదకాకానిలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో కళకళలాడింది. ఆలయ ప్రాంగణం కార్తిక దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగొందింది. కార్తికమాసం రెండో ఆదివారం పురస్కరించుకుని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తుల సందడి ప్రారంభమైంది. ఆలయ ప్రాంగణంలోని యజ్ఞాల బావి నీటితో స్నానాలు చేసిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేశారు. శివాలయంలో సుప్రభాతసేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తులు పొంగళ్లు పొంగించి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణం ఓం నమఃశివాయ నామంతో మార్మోగింది. భక్తులు భ్రమరాంబమల్లేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం త్వరగా జరిగేలా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్‌లలో దాతల సహకారంతో భక్తులకు ఉచితంగా పాలు, మజ్జిగ, తాగునీరు అందించారు. నిత్య అన్నప్రసాద భవనంలో అన్న సంతర్పణ జరిగింది. ప్రతి భక్తుడికి స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించి పూజలు చేశారు. వివిధ సేవా కార్యక్రమాలు, ప్రసాద విక్రయాల ద్వారా స్వామివారికి రూ.6,50,000 ఆదాయం సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.

తక్షణ చర్యలతో అరటికి రక్షణ

- నిల్వ ఉన్న నీటిని పూర్తిగా బయటకు తీయాలి
- సరైన ఎరువులు, మందులు వాడాలి
- తెనాలి ఉద్యానశాఖ అధికారి శ్రీనిత్య సూచనలు

దెబ్బతిన్న అరటి పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి శ్రీనిత్య

కొల్లిపర: మొంథా తుపాను ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు అరటి తోటలు భారీగా దెబ్బతిన్నాయి. ఎక్కువ శాతం మండలంలో అరటి గెలలు ఉన్న పంటపై అధికంగా ప్రభావం చూపింది. రైతులు తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటే మిగిలిన పంటను రక్షించుకునే అవకాశముందని తెనాలి ఉద్యానశాఖ అధికారిణి తోటకూర శ్రీనిత్య తెలిపారు.

- చిన్న మొక్క తోటల్లో మురుగు నీరు బయటకు పోయే విధంగా దారులు చేసి, నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పంట పది గంటలకు మించి ముంపునకు గురయితే అధిక శాతం మొక్కలు చనిపోయే అవకాశం ఉంది. అందువల్ల ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి.
- పంట తేరుకోవడానికి లీటరు నీటికి 5గ్రాముల పొటాషియం నైట్రేట్ కలపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో 3-4 సార్లు పిచికారీ చేయాలి. ఎకరానికి అదనంగా 20 కిలోల యూరియా, 15కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి.
- అరటి తోటలో అరుదల వచ్చేలా చూడాలి. ట్రైకోడేర్మా విరిడీ జీవ నియంత్రకాన్ని ఎకరానికి 2కిలోల చొప్పున 100 కిలోల పశువుల ఎరువుతో గానీ, వర్మి కంపోస్ట్‌తో గానీ కలిపి చల్లుకోవాలి.
- మూడు నెలలు కంటే చిన్న వయసు గల మొక్కలు 5-6 రోజులపాటు 2-3 అడుగుల లోతు నీటిలో మునిగినప్పుడు వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్లిపోయే ప్రమాదముంది. నీరు బయటకు పంపిన వెంటనే మొక్కలను తీసి వేయాలి. నేల ఆరిన తురువాత తేలికపాటి దుక్కి చేయాలి. 45-45-45 సెం.మీ. పొడవు, వెడల్పు, లోతు గల గుంతలు తీసి టిష్యూ కల్చర్ లేదా విత్తన శుద్ధి చేసిన తెగుళ్ల లేని సూది పలకలను మళ్లీ నాటుకోవాలి.
- ఐదారు నెలల వయసు ఉండి గెలలు వేసే దశలో ఉన్న మొక్కలు ఐదు రోజుల కంటే ఎక్కువగా, మూడు అడుగుల నీటి లోతులో ఉన్న మొక్కల వేరు వ్యవస్థ పూర్తిగా కుళ్లిపోతుంది. ఇటువంటి మొక్కలు నీరు ఆరిన తరువాత కూడా బతకడం కష్టం
- ఐదు రోజుల కంటే తక్కువగా నీటి ముంపునకు గురి అయినప్పుడు వేరు వ్యవస్థ పాక్షికంగా దెబ్బ తింటుంది.
- గాలిలో అధిక తేమ కారణంగా తెల్ల చక్కెర కేళి, గ్రాండ్‌నైన్, వామన కేళి వంటి రకాలలో సిగటోకా ఆకుమచ్చ తెగులు అధికంగా ఆశించడానికి అవకాశాలు ఉన్నాయి. నేలలో అధిక తేమ వలన బ్యాక్టీరియా దుంప కుళ్లు ఆశించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- అరటి రైతులు సాధ్యమైనంతగా ముంపు నీటిని మురుగునీటి కాల్వల ద్వారా బయటకు పంపే ప్రయత్నం చేయాలి. నేల ఆరిన తరువాత అంతర సేద్యం చేయాలి. మొక్క ఒక్కింటికి 100 గ్రాముల యూరియా, 80గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 20-25 రోజుల వ్యవధిలో 3నుంచి 4 దఫాలుగా వేయాలి.
- ఆకులు తడిసే విధంగా ఐదు గ్రాముల పొటాషియం నైట్రేట్ ఒక లీటరు నీటికి చొప్పున తగినంత జిగురు కలిపి వారం రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారీ చేయాలి. సిగటోకా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లీ. మందును లీటరు నీటికి కలపి జిగురుతో పాటు పిచికారీ చేయాలి.
- అరటి దుంపలు కుళ్లిపోకుండా నివారించడానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి లేదా బోర్డో మిశ్రమం ఒక శాతం దుంప చుట్టూ తడిసే విధంగా పోయాలి.
- దుంపకుళ్లు ఆశించిన మొక్కలను గమనించి, వాటి చుట్టూ 25గ్రాముల బ్లీచింగ్ పొడి ఒక లీటరు నీటిలో కలపి మొదలు తడిసేలా పోయాలి. అవసరాన్ని బట్టి 15-20 రోజుల మధ్యలో మళ్లీ పోయాలి. తర్వాత ఈ మొక్కల మొదళ్లలో 50 గ్రాముల సూడోమోనాస్. 250గ్రాముల వేపపిండితో కలపి వేయాలి.
- పూర్తిగా గెలలు విడిచిన, 75 శాతం లోపల గెల తయారీకి వచ్చిన దశలో ఉన్న తోటల్లో ముంపు నీరు వల్ల వేరు వ్యవస్థ పాక్షికంగా, పూర్తిగా దెబ్బ తింటుంది. గెల తయారీకి అవసరమైన నీరు, పోషక పదార్థాలు మొక్క తీసుకోలేదు. తద్వారా గెల పూర్తిగా తయారవ్వకుండా, పక్వానికి వచ్చి నష్టం కలుగుంది. వీలైనంత వరకు మంచి గెలలు పరిశీలించి, మార్కెట్‌కు తరలించటం మంచిది.
- ముంపు నీటిని సాధ్యమైనంత త్వరగా తోట నుంచి బయటకు పంపి భూమి ఆరే విధంగా చేయాలి. ఆకులు, గెలలు బాగా తడిసే విధంగా లీటరు నీటికి ఐదు గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (0-0-52), ఐదు గ్రాముల పొటాషియం నైట్రేట్(13-0-45) ఎరువులను వెంటనే మూడు రోజుల వ్యవధిలో మూడుసార్లు ఒక దాని తరువాత మరొకటి పిచికారీ చేసుకోవాలి.
- నేలకు వొరిగిన గెలలు పక్వానికి పది రోజుల్లో వస్తుంది అని బావిస్తే ఎండిన అరటి ఆకులతో కప్పి ఉంచి, 15 రోజుల్లో మార్కెట్ చేసుకోవాలి. మిగిలి వాటికి వెదురు కర్రతో ఊతమిచ్చి మొక్కలు పడిపోకుండా చేసుకోవాలి. నేలలో మొక్క చుట్టూ గాడిలో 100 గ్రాముల యూరియా, 80 గ్రాముల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి.

క్లుప్తంగా

తీరంలో సముద్ర స్నానాలు నిలిపివేత

రేపల్లె: మొంథా తుపాను ప్రభావంతో సముద్రం కోతకు గురైందని, తీరంలో సముద్ర స్నానాలను నిషేధించినట్లు రేపల్లె డీఎస్పీ ఆవుల సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్‌లోని నిజాంపట్నం, దిండి పరిశావారిపాలెం, నక్షత్రనగర్‌లలో బీచ్‌లను మూసి వేసినట్లు పేర్కొన్నారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఈ ప్రాంతాలకు సబ్ డివిజన్ ప్రాంతాలతో పాటు దూరప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారని తెలిపారు. అయితే, ఇప్పుడు రావద్దని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పులిచింతలకు 52,532 క్యూసెక్కులు విడుదల

సత్రశాల(రెంటచింతల): మండలంలోని సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్ ఆరు క్రస్ట్‌గేట్లు, ఒక యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 52,532 క్యూసెక్కులు పులిచింతలకు విడుదల చేసినట్లు ఏఈఈ వెంకటరమణ, ఈఈ సుబ్రమణ్యం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్‌గేట్లు రెండు మీటర్లు, మరో రెండు క్రస్ట్‌గేట్లు మీటర్ ఎత్తు ఎత్తి 48,244 క్యూసెక్కులు, ఒక యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 4,288 క్యూసెక్కులు మొత్తం 52,532 క్యూసెక్కులు దిగువనున్న పులిచింతల ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు నీటి మట్టం 75.50 మీటర్లకుగాను 75.09 మీటర్లకు చేరుకుందని తెలిపారు. రిజర్వాయర్‌లో గరిష్ట స్థాయిలో 7.080 టీఎంసీలకుగాను 6.799 టీఎంసీలు నిల్వ ఉందన్నారు. టీఆర్‌సీ లెవల్ 55.97 మీటర్లకు చేరుకుందన్నారు. ప్రస్తుతం ఎగువనున్న నాగార్జున సాగర్ నుంచి 65,118 క్యూసెక్కులు వస్తుందని ఎగువ నుంచి వచ్చే వరదను బట్టి దిగువనున్న పులిచింతలకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా సిమ్మింగ్ జట్ల ఎంపిక

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా స్విమ్మింగ్ జట్ల ఎంపిక పోటీలను ఆదివారం శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం నిర్వహించారు. వివిధ విభాగాలకు జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి 58 మంది స్విమ్మర్లు హాజరయ్యారు. వీరిలో 28 మంది జిల్లా జట్లుకు ఎంపికైనట్టు పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ విభాగానికి ఎంపికైన 10 మంది ఈనెల 16వ తేదీన విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఇంటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ విభాగానికి ఎంపికైన 15 మంది ఈనెల 22, 23 తేదీల్లో విశాఖలో జరగనున్న రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లోనూ, మాస్టర్స్ క్యాటగిరీకి ఎంపికైన ముగ్గురు నవంబర్ 9వ తేదీన విజయవాడలో జరగనున్న పోటీల్లో పల్నాడు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఎంపిక పోటీలను కోచ్ జి.సురేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. క్రీడాకారులను అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఏ.రామలింగారెడ్డి, కార్యదర్శి సుబ్బారెడ్డి తదితరులు అభినందించారు.

సహకార వ్యవస్థ బలోపేతంతోనే మానవాళి మనుగడ

సదస్సులో మాట్లాడుతున్న ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్

కొరిటిపాడు: సహకార వ్యవస్థ బలోపేతంతోనే మానవాళి మనుగడ సాధ్యమని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్స్ పి.వి.మల్లికార్జునరావు, సీహెచ్.రామారావు, విస్సం కోటేశ్వరరావులు పేర్కొన్నారు. గుంటూరులోని కొరిటిపాడులో గల ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం సహకార సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సహకార వ్యవస్థ ప్రాధాన్యతను విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందన్నారు. సహకార సూత్రాల కనుగుణంగా అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే సూత్రంతో సామాజిక ఆర్థిక సంస్థలను సహకార సంఘాలు నిర్వహించాలని ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్ అలయెన్స్ ఏడు సహకార సూత్రాలను ప్రతిపాదించిందన్నారు. విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ప్రజల కోసం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్య బీమా, ఉచిత ప్రమాద బీమా, విద్యా ప్రతిభా పురస్కారాలను బ్యాంకు సభ్యులకు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఈ.వి.శ్రయ్యారెడ్డి, మేనేజర్ బుల్లికుమార్, కమిటీ సభ్యులు కోట మాల్యాద్రి, డి.వెంకటరామయ్య, ఎస్.లక్ష్మీ సుజాత, చిన్న, బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

మురళీకృష్ణ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన ఎంపీటీసీ సభ్యుడు షేక్ బుజ్జి తదితరులు

పెదకాకాని: తెలుగుదేశం పార్టీ నుంచి 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామంలో ఆదివారం రాత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ హాజరయ్యారు. టీడీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు షేక్ బాషా ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి అంబటి మురళీకృష్ణ పార్టీ కండువాలు వేసిన సాదరంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి, అంబటి మురళీకృష్ణలపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు.

బ్రాహ్మణుల అభ్యున్నతిలో ఉద్యోగుల పాత్ర కీలకం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్

బుచ్చి రామ్‌ప్రసాద్, గంగాధర్‌లకు జ్ఞాపిక బహూకరణ

గుంటూరు ఎడ్యుకేషన్: బ్రాహ్మణ సమాజ అభ్యున్నతిలో బ్రాహ్మణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి కీలక పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా బ్రాహ్మణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఏటీ అగ్రహారంలోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో కార్తిక వన సమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బుచ్చి రామ్‌ప్రసాద్ మట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలను కార్పొరేషన్ అందిస్తుందని తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు నగరంలో విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సేవా సమితి అధ్యక్షుడు జంగాలపల్లి పార్థసారథి మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ఆర్థిక సహాయంతోపాటు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. బ్రాహ్మణ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి సమితి తరపున కృషి చేస్తున్నామని, సమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో సభ్యులు సహకరించాలని కోరారు. బ్రాహ్మణులు ఉద్యోగాలతో పాటు వ్యాపార రంగంలోనూ రాణిస్తున్నారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా రాణించాలని సూచించారు. బుచ్చి రామ్‌ప్రసాద్, గంగాధర్‌లకు జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, సమితి సభ్యులు టి.శివన్నారాయణ, మల్లికార్జునశర్మ, ఈవీ శ్రీనివాస్, జి.వేణుగోపాలరావు, అరుణ్‌కుమార్, గౌరీనాథ్, కమల్‌మోహన్, హరగోపాల్, ఏపీ ఎన్జీవో నాయకులు నరసింహమూర్తి, సీతారమేష్, కె.రాధాకృష్ణమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన కోసం న్యాయ పోరాటం

ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తా శ్రీనివాసరావు

ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘ జిల్లా నాయకులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తా శ్రీనివాసరావు, తిరుమలేష్

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ, పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన కోసం న్యాయ పోరాటానికి సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం బ్రాడీపేట రెండో లైనులోని సంఘ జిల్లా కార్యాలయంలో సంఘ జిల్లా అధ్యక్షుడు ఆవుల తిరుమలేష్ అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుత్తా శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన కోసం చేపడుతున్న న్యాయ పోరాటానికి ప్రధానోపాధ్యాయులు సమాయత్తం కావాలని, ఇందు కోసం ఆర్థికంగా సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పదో తరగతి నామినల్ రోల్స్ రూపకల్పనలో సాంకేతిక సమస్యల పరిష్కారం, అపార్ ఐడీలను క్రియేట్ చేసే విషయంలో విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘ వజ్రోత్సవ వేడుకలను రాజధాని పరిసర ప్రాంతాల్లో నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణను సన్మానిస్తున్న ఏపీటీజీ రాష్ట్ర, జిల్లా నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ హామీ ఇచ్చారు. ఆదివారం అరండల్‌పేటలోని సెయింట్ ఇగ్నేషియస్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ (ఏపీటీజీ) ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. టీచర్స్ గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖయ్యూం బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులు ప్రధాన డిమాండ్లలో ఒకటైన హెల్త్ కార్డు సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో ముందుకెళ్తానన్నారు. ఎయిడెడ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎయిడెడ్ విద్యాసంస్థల నుంచి ఇటీవల ఎంఈవోలుగా బాధ్యతలు చేపట్టిన బి. సత్యనారాయణ సింగ్ (చిలకలూరిపేట), ఎన్.ఉషాకుమారి (మంగళగిరి), ఏ.శ్రీనివాసరెడ్డి (పిడుగురాళ్ల)తో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన వై.సత్యవతి, సీహెచ్ శివశంకర్‌రెడ్డి, వెంకట సుబ్బారావులను సన్మానించారు.

జిల్లా అధ్యక్షుడిగా బాలశౌరిరెడ్డి

అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా ఈఎల్ బాలశౌరి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏస్.వెంకట్రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.వరప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకా సాయికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ యజధానీ బాషాను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు, నాయకులు పాల్గొని ఏఎస్ రామకృష్ణను సన్మానించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఫిరంగిపురం: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వేములూరిపాడు గ్రామానికి చెందిన షేక్ అసదుల్లా(52) కొండరాయి పని చేస్తుంటాడు. పని మీద ఫిరంగిపురం వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో పెట్రోలు బంకు సమీపంలో రోడ్డు పక్కన నడుస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో అసదుల్లా అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీఐ శివరామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భార్య షేక్ అస్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

శతాధిక వృద్ధుడు కోటిరెడ్డి మృతి



కోటిరెడ్డి (ఫైల్)

కారెంపూడి: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన అవుతు కోటిరెడ్డి(101) ఆదివారం మృతి చెందారు. కారెంపూడి మండలం లక్ష్మీపురాన్ని కోనసీమను తలపించే అందమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేశారు. కొల్లిపర మండలం మున్నంగి నుంచి వలస వచ్చిన కోటిరెడ్డి అన్నదమ్ములు మొదట గుడిసెలు వేసుకుని అంకురార్పణ చేశారు. సాగర్ కుడి కాల్వ రాకతో దాని బ్రాంచి కాలువ గ్రామం పక్కనే వారు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత దానిని గమనించిన ఆయన స్వగ్రామస్తులు ఉన్న ఊరిలో ఉన్న పొలం అమ్ముకుని ఇక్కడ కొనుక్కొని స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆ తర్వాత మరికొందరు ఈ ప్రాంతానికి వచ్చారు. ఇలా గృహసముదాయాలు ఏర్పాటు కావడంతో దానికి కోటిరెడ్డి లక్ష్మీపురం అనే నామకరణం కూడా చేశారు. దానికి ఉత్తరంలో కాలగర్భంలో కలసిపోయిన వీరలక్ష్మీపురం అగ్రహారం పేరు కలిసి వచ్చేలా ఆయన నామకరణం చేశారు. పల్నాట నూతన గ్రామం నెలకొల్పడంలో కీలక పాత్ర వహించిన వ్యక్తిగా కోటిరెడ్డికి పేరుంది. పైగా శతాధిక వృద్ధుడు. ఈ నేపథ్యంలో కోటిరెడ్డికి పలువురు నివాళులర్పిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

గురవయ్య మృతదేహం

కృష్ణలంక(విజయవాడ తూర్పు): ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యకి దుర్మరణం చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా, నరసరావుపేటకు చెందిన కట్టా గురవయ్య(55) ఓల్డేజ్ హోమ్ నడుపుతున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం ఉదయం గురవయ్య భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇబ్రహీపట్నంలో ఉంటున్న పెద్ద కుమార్తె వద్దకు వెళ్లారు. తిరిగి సాయంత్రం బయలుదేరి బీసెంట్‌రోడ్డుకు వెళ్లి షాపింగ్ చేశారు. అనంతరం ప్రకాశం బ్యారేజీ మీదుగా నరసరావుపేటకు వెళ్లే క్రమంలో వినాయకుని గుడి సమీపంలోని మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్‌కు వెళ్తున్న గవర్నర్‌పేటకు డిపోకు చెందిన సిటీ ఆర్డినరీ బస్సు ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు ఇద్దరూ కింద పడిపోయారు. గురవయ్య తీవ్రంగా గాయపడి రక్తస్రావమై అపస్మారక స్థితిలో వెళ్లాడు. వెంటనే చుట్టుపక్కల వాళ్లు అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తప్పిపోయిన బాలురు తల్లిదండ్రుల చెంతకు...

అద్దంకి: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు బాలురు కనిపించకపోవడంతో శనివారం కేసు నమోదైంది. 24 గంటల్లో పోలీసులు తప్పిపోయిన బాలురను వెతికి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాలు.. శనివారం ఉదయం ప్రభుత్వ సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహం-1కి చెందిన 10వ తరగతి విద్యార్థులు ధనుష్ (15), పొతురెడ్డి సుబ్బారెడ్డి (15) పాఠశాలకు వెళ్లి తిరిగి రాలేదని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లెపోగు వీరాస్వామి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో చీరాల డీఎస్పీ ఆధ్వర్యంలో, అద్దంకి సీఐ సుబ్బరాజు ఆరు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి, అద్దంకి, ఒంగోలు, చిలకలూరిపేట, మార్టూరు, మెదరమెట్ల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించడంతో పాటు, బస్ స్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద సమగ్ర విచారణ నిర్వహించారు. ఎట్టకేలకు మేదరమెట్ల బస్ స్టాండ్ వద్ద బాలురను సురక్షితంగా గుర్తించారు. తప్పిపోయిన బాలురను సమర్థవంతంగా వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులను అధికారులు ప్రశంసించారు.

దైనందిన జీవితంలో వ్యాయామం తప్పనిసరి

- లలితా హాస్పటల్స్ అధినేత కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవ శర్మ
- కొనసాగుతున్న రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీలు

60 కేజీల విభాగంలో శరీర సౌష్టవాన్ని ప్రదర్శిస్తున్న బాడీ బిల్డర్స్

గుంటూరు వెస్ట్ (క్రీడలు) ప్రతి మనిషి ఆరోగ్యంతోపాటు ఉత్సాహంగా ఉండాలంటే తమ కిష్టమైన వ్యాయామంలో సాధన చేయాలని లలితా హాస్పిటల్స్ అధినేత కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవ శర్మ తెలిపారు. జీడీఎఫ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 2వ ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్-2025 పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాఘవ శర్మ మాట్లాడుతూ ఎంతో సంపద, పేరు ప్రఖ్యాతులు ఉన్నా ఆరోగ్యం సరిగా లేకపోతే ఉపయోగం లేదని తెలిపారు. ఎముఖ్యంగా ప్రస్తుత సమాజంలో యువతతోపాటు చిన్నారులు కూడా విపరీతంగా మొబైల్‌కు అలవాటు పడి జీవన విధానంతోపాటు ఆరోగ్యం కూడా పాడుచేసుకోవడం ఆందోళన కరమని తెలిపారు. పోటీల నిర్వాహకుడు జావెద్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలు సేవించడం మాని వ్యాయామం వైపు దృష్టి సారిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బాడీబిల్డర్స్ ఈ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ బాడీ బిల్డింగ్‌లో పేరు తెచ్చిన వారికి సన్మానం కూడా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ పాల్గొన్నారు.

సినీ నటులపై చర్యలు కోరుతూ ఆందోళన

- మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ఎన్ఎస్‌యూఐ నాయకులు
- పెట్రోలు పోసుకుని నిప్పంటించుకునే యత్నం చేసిన కరీం
- అడ్డుకుని స్టేషన్‌కు తరలించిన లాలాపేట పోలీసులు

పెట్రోలు పోసుకునే యత్నంలో అడ్డుకుని కరీంను స్టేషన్‌కు తరలిస్తున్న లాలాపేట పోలీసులు

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూలాపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కొరియోగ్రాఫర్ శష్టి వర్మ, సినీ నటుడు శ్రీకాంత్ అయ్యంగార్, రాహుల్ రామకృష్ణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం డిమాండ్ చేశారు. గుంటూరు లాలాపేటలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆదివారం ఆయన నిరహార దీక్ష చేపట్టారు. పోలీసులు బలవంతంగా దీక్షను విరమింపజేసే ప్రయత్నం చేయగా, కరీం పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకునే యత్నం చేశారు. పోలీసులు తక్షణమే అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. కరీం మాట్లాడుతూ మహాత్ములను అవమానించిన సినీ నటులపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు కనీస చర్యలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా కేసు రిజిస్టర్ చేశారన్నారు. మహాత్ములను కించపర్చిన వారిపై చట్ట ప్రకారం శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని డిమాండ్ చేశారు. లాలాపేట పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nellore Dist. 9150011538, 9750497504

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్‌క్యాష్) సంప్ర॥ ✆ 8790741166

WANTED

■ వేదం ఓల్డ్ ఏజ్ హోమ్ తక్కెళ్ళపాడు వృద్ధులకు సేవ చేయుటకు అనుభవం కలిగిన వర్కర్ వంట మనిషి కావలెను. భార్య భర్తలు. 7780791297, 9642791297

■ Wanted Female Nurse for home patient. Exp: B.Sc Nursing & Food and Nutrition. Timings: Morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)

■ ప్రముఖ సంస్థ నందు వంట, శుభ్రం చేయుటకు 19,35సం॥ మధ్య వయస్సు గల స్త్రీలు కావలెను. వారి పిల్లలకు ఉచిత చదువు, భోజన వసతి కలదు. మాతృశ్రీ చిల్డ్రన్ హోమ్. 9390403143

■ 7Hills ఆఫీసు నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ లేడీ ఎంప్లాయిస్ కావలెను. మంచి జీతం, 35సం॥లోపు. గుంటూరు. సంప్ర॥ 7288877785

■ గుంటూరులో గల ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు సప్లయర్స్ కావలెను. రూమ్ + భోజనం ఫ్రీ. సంప్ర॥ 7075338338

■ గుంటూరు జిల్లా "వన్ లైఫ్ - వన్ కార్డ్" హెల్త్ కార్డు కంపెనీలో 1.డేటా ఎంట్రీ, టెలికాలింగ్, 2.హెల్త్ కార్డ్ ప్రమోషన్ కొరకు (కనోపిటెంట్/Canopy Tent), 3.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 4.ప్రొక్యూర్మెంట్ మేనేజర్లు, 5.బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేయుట కొరకు (స్త్రీలు/ పురుషులు) ఉద్యోగులు కావలెను. అర్హత : 10th/ ఇంటర్ / డిగ్రీ. సంప్రదించగలరు : 9030150481, 9989785427

■ రేపల్లె - సజ్జావారి పాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వయస్సు వారు కావలెను. మంచి జీతం + వసతి + పని నేర్పించబడును. 9246164672

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (వారం)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
7075167663
7075167541

గమనిక

మీ సంతకమే.. మీ పిల్లల భవిత

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం
- చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాలి
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డీవీఆర్

ఎస్సీ కాలనీలో మహిళల నుంచి సంతకాలు సేకరిస్తున్న డీవీఆర్, ఇతర నేతలు

మంగళగిరి టౌన్: మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) పిలుపునిచ్చారు. మంగళగిరి మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళగిరి మండల అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. డీవీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. మెడికల్ కాలేజీలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లు అవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రతి పేదవాడి మోములో చిరునవ్వు చూడాలన్నదే వైఎస్సార్‌సీపీ ఎజెండా అని, ఇందుకోసం ఎంతవరకైనా వెళ్దామని పిలుపునిచ్చారు. పేదలకు అన్యాయం చేయాలనుకునే వారు ఎవరైనా ఎదిరించి పేదల తరపున రాజీలేని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక గ్రామాల్లో ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ బూక్యా షాలిని, గ్రామ అధ్యక్షులు గుర్రం భరత్, మహిళా అధ్యక్షురాలు దార్ల కవిన్యా, మండల కార్యదర్శి షేక్ బాజీ, మండల ఎస్టీ విభాగ అధ్యక్షులు దుర్గా నాయక్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఇందిర, గ్రామ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు భాగ్యరాజు, ప్రధాన కార్యదర్శి శ్యామల నరసరెడ్డి, నాయకులు వంశీ, కళ్యాణ్, రాహుల్, సుదర్శన్, సుబ్బారావు, నాగుల్ మీరా, బాబావలి, సుభాని, బాలు, అక్బర్, రవి, డేవిడ్‌రాజు, అజయ్, విజయ్, కోటి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో..

మంగళగిరి మండల పరిధిలోని చినకాకాని గ్రామంలో ఆదివారం రాత్రి పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లవరపు కాంతారావు అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సీ కాలనీలోని పలు ప్రాంతాల్లో వీధివీధినా తిరిగి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో యువజన విభాగ రాష్ట్ర నాయకులు నూతక్కి జోష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రామనాగు, సెక్రటరీ దేశబోయిన చిన్న, యూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోపి, విద్యా కమిటి మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, యువజన గ్రామ అధ్యక్షులు నరేంద్ర, గ్రామ విద్యాకమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కమిటీ మెంబర్ రమేష్, సీనియర్ నాయకులు కాటంరాజు, రామమోహనరావు, ప్రసాద్, చిన్నోడు, సాంబశివరావు, నాగేశ్వరరావు, ఎం.యశ్వంత్, జి.యశ్వంత్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుంచి కంఠంరాజుకొండూరులో కోటి సంతకాల సేకరణ చేశారు. దుగ్గిరాల మండల అధ్యక్షుడు తాడిబోయిన శివగోపయ్య, మండల కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు దూళ్ళ వీరవసంతరావు, మండల ఉపాధ్యక్షులు నూతక్కి కోటేశ్వరరావు, షేక్ బడి, సుభాని షేక్, దూరు బుజ్జి, మల్లినేని వెంకటేశ్వరరావు, దావూద్, శ్రీకాంత్, అలీషా తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో సంతకాల సేకరణ

పేదలంటే చులకనా

తాడేపల్లి రూరల్: పేదలంటే కూటమి ప్రభుత్వానికి చులకన అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఇబ్బందులు తప్పడం లేదని, పేద ప్రజలకు అందాల్సిన వైద్యాన్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీగోరేబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు అన్నారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని 11,13 వార్డులు, 18వ వార్డుల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 11, 13, 18 వార్డు అధ్యక్షులు షేక్ మతీన్, షేక్ నజీర్, బిట్ర శశికుమార్ అధ్యక్షత కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎండి గోరేబాబు, ఈదులమూడి డేవిడ్ రాజులు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అవకముందు ఒక మాట, ముఖ్యమంత్రి అయిన తర్వాత మరో మాట మాట్లాడతారని, ఎన్నికల ప్రచారంలో పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆరోగ్యశ్రీని కూడా పక్కన పెట్టి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. 11వ వార్డులో షేక్ సుభాని, మృత్యుంజయ్, షేక్ మీరా, సిహెచ్ మల్లేశ్వరరావు, షేక్ అబ్దుల్లా, సైదులు, 13వ వార్డులో కె. రమేష్, ఎండి ఇర్ఫాన్, బి. సంజీవరావు, ఎండి షఫీ, ఎండి అబ్దుల్ అజీజ్, ఎండీ నయిముద్దీన్, పగడాల ప్రభుదాసు, సీహెచ్ శ్రీను, బి. బాలకోటయ్య, జయరాజు, షేక్ షంషాద్, 18వ వార్డులో గద్దె గోపి, ప్రవీణ్, కాకి బెనర్జి తదితరులు పాల్గొన్నారు.

కంఠంరాజు కొండూరులో..

18వ వార్డులో..

11వ వార్డులో సంతకాల సేకరణ కార్యక్రమంలో నేతలు

క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్ : ఈ నెల 7 తేదీన నిర్వహించనున్న అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని మేకా అంజిరెడ్డి భవన్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా పెట్టుబడిదారీ విధానం, భవిష్యత్తు అనే అంశంపై సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1990లో సోవియట్ యూనియన్‌లో సోషలిజం ఎదురు దెబ్బల తర్వాత, పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం లేదని పెద్ద ఎత్తున జరిగిన ప్రచారం నేడు పటాపంచలైందన్నారు. కార్యక్రమంలో నేతలు గాదె సుబ్బారెడ్డి, డి.వి. భాస్కర్ రెడ్డి, కోట బాబూరావు, విజయ్‌బాబు, కట్ట మేరి, వి. శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గౌతంరెడ్డి జయంతి వేడుకలు

మంగళగిరి టౌన్: ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార సాంకేతిక శాఖ మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళగిరిలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళగిరి నగర గపరిధిలోని ఆటోనగర్‌లో గౌతమ్‌రెడ్డి విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వ్యాపారవేత్తగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి గౌతమ్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాము, మంగళగిరి పట్టణ బీసీ విభాగం అధ్యక్షులు కుంచాల కృష్ణకిషోర్, నాయకులు వెంకటేష్, మహేష్, రాంబాబు, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన

తాడేపల్లి రూరల్: మంగళగిరి రూరల్ పరిధిలోని ఆత్మకూరులో ఉన్న ఇస్కాన్ అనుబంధ సంస్థ అక్షయ పాత్ర ప్రతినిధులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం తన నివాసంలోని క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయి పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న వారికి అక్షయపాత్ర హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ వంశీధర దాస ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడంతో వారిని అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు విలాస విగ్రహ దాస, పీఆర్వో రఘునందన దాస తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు పెనుమాక విద్యార్థులు

తాడేపల్లి రూరల్: స్కూల్‌గేమ్స్ స్విమ్మింగ్ పోటీలకు తాడేపల్లి రూరల్‌పరిధిలోని పెనుమాక విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అనంత శివ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో స్కూల్ గేమ్స్ అండర్ 17 బాలబాలికల స్విమ్మింగ్ ఆటల పోటీలు జరగనున్నాయని, తమ పాఠశాలకు చెందిన ఐ. కళ్యాణ్ నాయక్, కె. చరణ్, ఐ. చరణ్ ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌బాబు, జి.జితేంద్రకుమార్, కె.నాగరాజు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తెనాలి కోటేశ్వరరావు అభినందించారు.

కార్మికుల జీవితాలతో చెలగాటమొద్దు

తాడేపల్లిరూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని యూనియన్ నేత కూరపాటి స్టీవెన్ హెచ్చరించారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన నాయకులు వై.సాంబశివరావు, ఎం.సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరరావు, డి.నాగేశ్వరరావుతో కలసి ప్రారంభించారు. సింగ్, రహంతుల్లా, బాషా, సుబ్బారావు, నవనీతమ్మ, శారద, రమణమ్మ, అన్నమ్మ, రిబ్కా తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

మంగళగిరి టౌన్: మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. శిష్టి అన్నారు. మంగళగిరి నగరంలో ఆదివారం ఆవాజ్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శిష్టి మాట్లాడుతూ ఆవాజ్ లౌకికవాద పరిరక్షణకు పని చేస్తోందని, 23 ఏళ్లుగా మైనార్టీల అభివృద్ధి, భద్రతకు కృషి చేస్తోందన్నారు. కేంద్రంలో పూర్తి మెజార్టీ బీజేపీకి లేనప్పటికీ మతోన్మాద అజెండాను అమలు చేయడంలో ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదని విమర్శించారు. దేశంలో కార్పొరేట్ రాజ్యం నడుస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుకోవాలని లౌకిక శక్తులకు పిలుపునిచ్చారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, దుల్హాన్ పథకం, 10 శాతం రిజర్వేషన్, మౌజన్‌లు, ఇమామ్‌ల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న గుంటూరులో జరిగే ఆవాజ్ 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఏడుగురితో కూడిన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ జానీ బాషా, అధ్యక్షులుగా ఖాజా, కార్యదర్శిగా పఠాన్ అన్వర్ ఖాన్, సభ్యులు ఆయూబ్, బాబూలాల్, షఫీ, రబ్బానీ ఎన్నికయ్యారు. ఈ సభలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్కే బాషా, జిల్లా అధ్యక్షుడు సుభాని తదితరులు పాల్గొన్నారు.

చలపతి అధినేత వైవీ ఆంజనేయులుకు డాక్టరేట్

గుంటూరు రూరల్: విద్య, సామాజిక సేవ రంగాల్లో విశిష్ట సేవలను గుర్తించిన అమెరికాలోని వెర్మంట్‌కు చెందిన బర్లింగ్‌స్టన్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని చలపతి విద్యాసంస్థల అధినేత యలమంచిలి వీరాంజనేయులు తెలిపారు. శనివారం నగర శివారుల్లోని లాంలోని కళాశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా విద్యా రంగంలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా సామాజిక సేవా పరమావధిగా కేజీ నుంచి పీజీ వరకూ విద్యాసంస్థలను నడుపుతన్నందుకు డాక్టరేట్ ప్రదానం చేశారున్నారు. చలపతి విద్యాసంస్థలను ప్రారంభించిన నాటి నుంచి వేలాదిమంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థితికి చేరేందుకు కృషి చేసిన దార్శనికుడని కళాశాలల ప్రిన్సిపాల్స్ కొనియాడారు. యలమంచిలి ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఆధ్యాత్మికమే కాకుండా ఆపద, అత్యవసర సమయాల్లో పలు సామాజిక సంఘ సేవా కార్యక్రమాలు ఆయన చేపట్టారని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం చలపతి విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని వైవీ ఆంజనేయులు పేర్కొన్నారు. అనంతరం డాక్టరేట్ పొందిన వైవీ ఆంజనేయులును ఘనంగా సన్మానించారు.

ఓం పరంజ్యోతియే శరణం అయ్యప్ప

ప్రత్యేకంగా అలంకరించిన అయ్యప్ప స్వామి 18 మెట్ల మండపం


పూజా కార్యక్రమాల్లో దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ (కొత్తూరు)లో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని వీసా విఘ్నేశ్వర, సిద్ధి వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గురుస్వాములు చిరంజీవి, మేకా అంజిరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప దీక్షధారులకు, భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మాలధారులు, వీసా విఘ్నేశ్వర కమిటీ, సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజా మహోత్సవం

వెంకటలక్ష్మి సేవలు అభినందనీయం

వెంకటలక్ష్మి అభినందన సభలో మాట్లాడుతున్న విద్యాసాగర్

తాడేపల్లిరూరల్: సమాచార పౌర సంబంధాల శాఖలో అత్యంత సమర్థంగా సేవలందించిన జాస్తి వెంకటలక్ష్మి సేవలు అభినందనీయమని, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. తాడేపల్లిలోని కొండపావులూరి గార్డెన్స్‌లో ఇటీవల పదవీ విరమణ చేసిన జాస్తి వెంకటలక్ష్మి అభినందన సభను ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ఢిల్లీరావు, ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్‌లు వెంకటలక్ష్మి దంపతులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా వెంకటలక్ష్మి ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ తనదైన శైలిలో సేవలు అందించారని కొనియాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచే సమాచార శాఖ ఉద్యోగులు సమర్థంగా పని చేస్తేనే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. ఎన్జీఓ సంఘ నేతలు కె.జగదీశ్వరరావు, డీఎస్ఎన్. రెడ్డి, పి.రమేష్, సీవీఆర్ ప్రసాద్, నజీరుద్దీన్, రివర్ బ్రిడ్జి అపార్ట్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

క్వింటా పత్తి రూ.12 వేలకు కొనుగోలు చేయాలి

తాడికొండ: తుపానుతో దెబ్బతిన్న పత్తిని క్వింటాకు రూ.12 వేలకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ కోరారు. తుదెబ్బతిన్న పత్తి పంటను పొన్నెకల్లు గ్రామ పరిసర ప్రాంతాల్లో ఆదివారం రైతులతో కలిసి క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడారు. త్వరితగతిన తాడికొండ మార్కెట్ యార్డులో సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ తాడికొండ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, రైతులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, రాఘవరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా 'ద్వాదశి' పూజలు

ఫిరంగిపురం: మండలంలోని బేతపూడిలో ఆదివారం వైభవంగా మంగళ కైశిక ద్వాదశి పూజలు చేశారు. టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరిదాసుల కాలనీలోని సీతారామాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. దేవస్థానం చైర్మన్ చెవుల నాగరాజు మాట్లాడుతూ కార్తిక మాసంలో వచ్చే మంగళ కైశిక ద్వాదశి వ్రతం, హరిదాసు భక్తి చరిత్ర, శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద రాసినట్లు తెలిపారు. అనంతరం ఆలయం ముఖమండపం వద్ద అర్చకులు చెవుల ఏడుకొండలు, యండ్రవల్లి కోటేశ్వరరావులు హోమం నిర్వహించగా, హరిదాసులు తుంబర, మృదంగంతో కీర్తనలు ఆలపించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బత్తుల రాంబాబు, దారా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దల ఆత్మలకు శాంతి చేకూరాలి

ఫిరంగిపురం: పెద్దల ఆత్మకు శాంతి చేకూరాలని గుంటూరు మేత్రాసన గురువులు చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. కథోలిక క్రైస్తవ సమాధుల వద్ద ఆదివారం భక్తి ప్రపత్తులతో సకల ఆత్మల (మృతుల) పండుగను నిర్వహించారు. దివ్యపూజాబలి కార్యక్రమంలో గుంటూరు మేత్రాసన గురువులు చిన్నాబత్తిని భాగ్యయ్య వాక్యోపదేశం చేశారు. ప్రతి కుటుంబంలో మృతి చెందినవారి ఆత్మలకు శాంతి కలిగేలా వారిని స్మరించుకుని ప్రార్థన చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి సమాధులు శుభ్రం చేసి పూలతో అలంకరించి ప్రార్థనలు చేయడం అనాదిగా వస్తుందన్నారు. పూజాబలిలో బాల ఏసుదేవాలయ విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి, ఫాదర్ సాగర్ , మార్నింగ్‌స్టార్ కళాశాలకరస్పాండెంట్ ఫాదర్ మద్దు బాలస్వామి, సహాయ విచారణ గురువులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

దుగ్గిరాల శివాలయంలో కోటి దీపోత్సవం

దుగ్గిరాల: దుగ్గిరాల శివాలయంలో కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాతశివాలయంలో మహాశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తికమాసంలో పదేళ్లుగా కోటి దీపోత్సవం జరుపుతున్నారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు కొనసాగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

తాడేపల్లి రూరల్: విశాఖలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు జరిగే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ గుంటూరు ఇజిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రకాష్‌నగర్ సంఘ కార్యాలయంలో పట్టణ సీఐటీయూ మహాసభ కోట బాబూరావు, వేముల రేణుక అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీల్లో తాడేపల్లిలో జరిగే సంఘ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సంఘ జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు దుర్గారావు, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఐటీయూ తాడేపల్లి పట్టణ కన్వీనర్‌గా వేముల దుర్గారావు, కో కన్వీనర్లుగా కోట బాబూరావు, వేముల రేణుక, నారిన నాగేశ్వరరావు, కె. వెంగమ్మతో పాటు 16 మందితో నూతన కమిటీ ఏర్పాటుచేశారు.

పాలనను గాలికొదిలేసిన కూటమి

- ప్రశ్నిస్తే కక్ష సాధింపులతో బెదిరింపులు
- ప్రజలే ప్రశ్నించే రోజులు వచ్చాయి
- జోగి రమేష్‌ది అక్రమ అరెస్ట్
- ఖండించిన దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: కూటమి ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజల్ని వారి అసమర్థ పరిపాలనపై మాట్లాడకుండా ఉండేందుకు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) అన్నారు. ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీవీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి నాయకులు, ప్రభుత్వం ఎటువంటి తప్పులు చేసినా వాటిపై ప్రశ్నిస్తున్న వారిపై ఎలాగైనా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టే విధంగా చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన విమర్శించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై ఎన్నోసార్లు కోర్టులు మొట్టికాయలు వేసినా అధికారుల్లో మార్పు రావడం లేదన్నారు. ఇలాగే అధికారులు ప్రవర్తిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటి వరకు వైఎస్సార్ సీపీ నాయకులపై అనేక ప్రాంతాల్లో అక్రమ కేసులు బనాయించారు.

ప్రజలే తిరగబడతారు

ఈ కేసులతో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని, ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రులను, ఎమ్మెల్యేలను పార్టీ కార్యకర్తలే నడిరోడ్డుపై నిలదీస్తున్నారన్నారు. త్వరలోనే కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ప్రజలు తిరగబడతారని, ఆ రోజు అధికారులను సైతం ఎవరూ లెక్క చేయరని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలిగానీ ప్రభుత్వంలో ఉన్న రాజకీయ నాయకుల మాటలు విని తప్పుడు కేసులు పెడితే వాటి మూల్యం తప్పక చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నకిలీ మద్యం కేసులో పథకం ప్రకారం మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఇరికించారని తెలిపారు. నకిలీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విజయవాడ కనక దుర్గమ్మ సాక్షిగా జోగి రమేష్ ప్రమాణం చేశారని, మీరెందుకు సత్యప్రమాణం చేయడం లేదని ప్రశ్నించారు. కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటలో పలువురు దుర్మరణం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

కల్వర్టుల నిర్మాణం చేపట్టాలి

గండికొట్టిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నేత నేతాజీ తదితరులు

తాడేపల్లి రూరల్: ఎంటీఎంసీ పరిధిలోని పంట పొలాల రహదారులపై కల్వర్టులు నిర్మాణం చేపట్టాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గుండిమెడ సీపీఎం నాయకులతో కలసి పంటపొలాల్లో వ్యర్థ నీరు బయటకు పోయేందుకు రహదారిపై రైతులు గండి కొట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు. నేతాజీ మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ నుంచి గుండిమెడ వైపు, కుంచనపల్లి నుంచి ప్రాతూరు, గుండిమెడ గ్రామాల పంట పొలాల రహదారులపై కల్వర్టులు నిర్మాణం చేపట్టాలన్నారు. రెండు నెలలుగా అధిక, భారీ వర్షాలు కురవడంతో కుంచనపల్లి, గుండిమెడ, మెల్లెంపూడి, వడ్డేశ్వరం, చిర్రావూరు తదితర ప్రాంతాల్లో పంట పొలాల్లో నీరు నిలిచిపోయిందన్నారు. నిత్యం రైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్యులు ప్రయాణించే రోడ్డు వర్షం నీరు పోయేందుకు రైతులు గండికొట్టి 40 రోజులు దాటుతున్నా అధికారులు సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, గుండిమెడ సీపీఎం కార్యదర్శి నాగపోగు విజయరాజు, గుడివాడ సామ్యవాదం, బత్తుల సంసోను తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గం

మంగళగిరి టౌన్: ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని నగరపరిధిలోని ఎయిమ్స్ వైద్యశాల వద్ద ఉన్న ఎకో పార్కులో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవ్వారు కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా పుప్పాల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పూర్ణ, వెంకట దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా శంకరరెడ్డి, సహాయ కార్యదర్శులుగా నరేంద్ర, నాగేశ్వరరావు, కోశాధికారి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం రెండేళ్లు ఉంటుంది. అనంతరం నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ చేసింది.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

మృతుల కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ తరఫున రూ.రెండేసి లక్షల సాయం

పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రకటన

శ్రీకాకుళం రూరల్: కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటుచేసుకున్న దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ఆర్థిక సాయం ప్రకటించింది. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున సాయం అందజేస్తామని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు దేవుడి పేరు ఎత్తిన ప్రతిసారి ఏదో ఒకటి విషాదం జరుగుతోందన్నారు. ఆయనకు దేవుడిపై విశ్వాసం లేదన్నారు. లడ్డూ కల్తీ వంటి లేనిపోని మాటలాడి ఎదుటి వారిపై బురద జల్లితే అనర్థాలు జరుగుతాయన్నారు. ఇటీవల వచ్చిన మొంథా తుపానును సైతం తరిమేశామంటూ చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పరిపాలన చేతకాకపోతే అఖిలపక్షం నాయకుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

కాశీబుగ్గ ఆలయం తాత్కాలికంగా మూసివేత

ఆలయ ధర్మకర్త పండా ఇంటి వద్ద మోహరించిన పోలీసులు

టెక్కలి: తొక్కిసలాట నేపథ్యంలో కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఆలయంతో పాటు ధర్మకర్త హరిముకుంద పండా ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఆలయ ప్రధాన గేటు నుంచి తోటలో ధర్మకర్త ఇంటివరకు పోలీసులు మోహరించి పండాను బయటకు వెళ్లనీయకుండా ఆంక్షలు విధించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం పండా ప్రతిరోజూ ఆలయంలో దీపం పెట్టే ఆనవాయితీ ఉంది. పోలీసులు అడ్డుకోవడంతో ఆలయంలో ఆదివారం దీపం పెట్టే అవకాశం దక్కలేదు. పోలీసులు అతడి ఇంటిని అష్ట దిగ్బంధం చేయగా.. ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఘటనలో పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కనబడుతుంటే.. ఆలయ ధర్మకర్తపై కేసులు పెట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదంటూ ఇప్పటికే వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

10 కేసులు పెట్టుకోండి: పండా

'దేవుడికి గుడి కట్టాను. అందరూ రావాలి. పూజలు చేయాలని కోరుకున్నాను. ఇలా జరిగితే నేనేం చేస్తాను. కేసులు కడితే నా మీద ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి' అని ఆలయ ధర్మకర్త హరిముకుంద పండా సమాధానమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో తొక్కిసలాట జరిగి 9 మంది మృతి చెందగా, 20 మందికి పైగా గాయాలు పాలవడంపై పండా కన్నీళ్లు పెట్టుకున్నారు. చెడ్డపని చేస్తే అనుమతి కావాలి తప్ప.. మంచి పనికి కాదన్నారు. 'అమ్మ కోరికతో తాహతుకు మించి డబ్బులు పెట్టి గుడి కట్టాను. అంతా శ్రీనివాసుడే చూసుకుంటాడు. ఇక్కడ పోలీసులు ఎవరూ ఉండొద్దు. వారికి ఇక్కడ ఏం పని అందరూ వెళ్లిపోండి. నేను గుడి తలుపులు తీస్తాను' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

మృత్యువులోనూ వీడని స్నేహబంధం

మైపాడు బీచ్‌లో మునిగి ముగ్గురు ఇంటర్ విద్యార్థుల మృతి

మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

ఇందుకూరుపేట: సరదాగా సముద్రం ఒడ్డున ఆడుకుంటున్న ముగ్గురు స్నేహితులను రాకాసి అలలు కబళించాయి. ఈ విషాద ఘటన ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌లో జరిగింది. నెల్లూరు కోటమిట్టకు చెందిన మహ్మద్ తాజీమ్(18), ఉమాయత్(18), సమీద్(18) ముగ్గురు స్నేహితులు. అక్కడే సిటిజన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువుకున్నారు. మహ్మద్ తాజీమ్ కుటుంబం కొంతకాలం క్రితం నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేటకు మారింది. మహ్మద్ తాజీమ్, ఉమాయత్ నెల్లూరులోని నారాయణ కళాశాలలో, సమీద్ కృష్ణచైతన్య కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.

సెలవు రోజు సరదాగా వెళ్లి...

సెలవు కావడంతో తాజీమ్, ఉమాయత్, సమీద్ కలిసి బైక్‌పై మైపాడు బీచ్‌కు వచ్చారు. బీచ్‌లో కొంతదూరంగా వెళ్లి సముద్రంలో ఆడుకుంటుండగా రాకాసి అలల ధాటికి నీటిలో మునిగిపోయారు. ఒడ్డున ఉన్న మత్స్యకారులు బోటుపై సముద్రంలోకి వెళ్లారు. ఓ విద్యార్థి కనిపించడంతో ఒడ్డుకు చేర్చారు. అప్పటికే అతడు మృతిచెందాడు. మరో ఇద్దరి మృతదేహాలు కొద్దిసేపటికి ఒడ్డుకు చేరాయి. పోలీసులు మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

చిన వెంకన్నను దర్శించుకున్న జడ్జీలు

ద్వారకాతిరుమల చిన వెంకన్నను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్‌కి ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం న్యాయమూర్తులు శ్రీవారు, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు వారికి స్వామివారి శేష వస్త్రాలు కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి, అనువంశిక ధర్మకర్త ఎస్‌వీఎస్ఎన్ నివృతరావు చిన వెంకన్న చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. – ద్వారకాతిరుమల

సుబ్బారాయుడి సేవలో న్యాయమూర్తులు

కృష్ణాజిల్లా మోపిదేవిలోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.అనుపమ చక్రవర్తి కుటుంబ సమేతంగా, హైకోర్టు జడ్జి జస్టిస్ వై.లక్ష్మణరావు సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన వీరు నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూదనరావు స్వామి చిత్రపటం, లడ్డుప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. కాగా, జస్టిస్ జి.అనుపమ చక్రవర్తి చల్లపల్లి మండలంలోని శ్రీ పృథ్వీశ్వరస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు. – మోపిదేవి/చల్లపల్లి

ప్రైవేటు పేరుతో పలాయనం

- భక్తుల భద్రతపై బట్టబయలైన ప్రభుత్వ వైఫల్యం
- ఇందుకు పూర్తి భిన్నంగా జగన్ ప్రభుత్వ పాలన
- దేవదాయశాఖ పరిధిలో లేని గుళ్లకూ భద్రతా చర్యలు
- జగన్ ప్రభుత్వం పటిష్ట భద్రత చర్యలకు కూటమి సర్కార్ తూట్లు



MINUTES OF THE MEETING HELD BY SRI Y.S.JAGAN MOHAN REDDY Garu, HON'BLE CHIEF MINISTER, A.P ON 27.09.2021 AT 11:00AM IN HIS CAMP OFFICE AT TADEPALLI.

Present:

1. Sri Velampalli Srinivasa Rao, Hon'ble Minister for Endowments
2. Sri Neerab Kumar Prasad, I.A.S., Chief Commissioner of Land Administration
3. Dr.K.S.Jawahar Reddy, I.A.S., Executive Officer, T.T.D.
4. Sri Praveen Prakash, I.A.S., Principal Secretary to Hon'ble C.M.
5. Dr.G.Vani Mohan, I.A.S., Principal Secretary, Revenue (Endowments) Department & Commissioner, Endowments (FAC).
6. Sri.B. Suryanarayana, Joint Secretary to Govt. Rev(Endts) Dept.
7. S.S.Chandra Sekhar Azad, Joint Commissioner (Estates).
8. The Executive Officers of Srisailam, Sri Kalahasti, Kanipakam, Simhachalam, Annavaram, Dwaraka Tirumala and Kanaka Durga Temple, Vijayawada.

27. To give notices to all the management of private temples to protect temples by installing C.C. Cameras within three months, if any untoward incidents occurs in privately managed temples, action would be taken against the persons, who are managing the affairs of such Temples.

(ACTION: CED)

ప్రైవేట్ దేవాలయాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ 2021 సెప్టెంబరు 27న అప్పటి జగన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోతే కూటమి ప్రభుత్వం 'అది ప్రైవేట్ గుడి' అంటూ తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుంటే.. అలాంటి ప్రైవేట్ ఆలయాల్లో సైతం గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది. కేవలం పది నెలల వ్యవధిలో తిరుపతి.. సింహాచలం.. వరుస దుర్ఘటనల అనంతరం తాజాగా కాశీబుగ్గ విషాదం. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, భద్రతా చర్యల విషయంలో తన వైఫల్యాన్ని పూర్తిగా కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తుండడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.

చిన్న అధికారులపైకి తిరుపతి తొక్కిసలాట నెపం

ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరున్న తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది జనవరి 8న వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్ జారీ సందర్భంగా తిరుపతిలో క్యూలైన్ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. దుర్ఘటనకు కొందరు దిగువస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులను చేసిన ప్రభుత్వం, 'విచారణ నివేదిక' పేరుతో టీటీడీ ఈవో, జేఈవో సహా ఎవ్వరిపైనా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పైగా అప్పటో ఆ జిల్లా ఎస్పీగా పనిచేసిన ఐపీఎస్ అధికారిని తాత్కాలికంగా బదిలీ చేసి, కొద్ది రోజులకే తిరిగి మళ్లీ అదే జిల్లాలో నియమించింది.

సింహాచలం దుర్ఘటనపై 'సమగ్ర నివేదిక' ఊసేలేదు

సింహాచలం శ్రీవరహ లక్ష్మీనరసింహ ఆలయంలో చందనోత్సవం సందర్భంగా 2025 ఏప్రిల్ 30న మెట్ల మార్గంలో క్యూలైన్‌లో వెళుతున్న భక్తులపై గోడ కూలి ఏడుగురు మృతి చెందిన దుర్ఘటనకు సంబంధించి బాధ్యులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదన్న విమర్శలున్నాయి. తిరుపతి ఘటన తర్వాత కేవలం నాలుగు నెలల వ్యవధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు ప్రభుత్వం ఏ మాత్రం బాధ్యత తీసుకోలేదు. దుర్ఘటన జరిగిన రోజున ప్రభుత్వం ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించి, 72 గంటల్లో ప్రాథమిక నివేదిక, 30 రోజుల్లో తుది నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. 72 గంటల్లో కమిటీ అందజేసిన ప్రాథమిక నివేదిక మేరకు ప్రభుత్వం 'తూ తూ మంత్రం చర్యలతో' సరిపెట్టిందని విమర్శలు అప్పుడే వెల్లువెత్తాయి. ఇక ఇప్పటికి ఆరు నెలలు గడిచినప్పటికీ, దుర్ఘటనపై 30 రోజుల్లో సమర్పించాల్సిన సమగ్ర నివేదిక అంశం ఊసే లేకుండా పోయిందని దేవదాయ శాఖలో చర్చ జరుగుతోంది.

ముందు ఎక్కడాలేని హడావుడి.. ఆపై గప్‌చుప్!

సింహాచలం చందనోత్సవం కార్యక్రమాల పర్యవేక్షణ విషయంలో ప్రభుత్వం ముందస్తుగా చేసిన హడావుడి గురించి ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నలుగురు మంత్రుల కమిటీ రెండు నెలల పాటు వరుసగా సమీక్ష సమావేశాలు నిర్వహించి.. గతంలో ఎప్పుడూలేని తీరుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తామే ప్రతి పనిని క్షుణంగా పరిశీలించామని ప్రకటించింది. దుర్ఘటనకు 15 రోజుల ముందు ఏప్రిల్ 16వ తేదీన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోంమంత్రి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విశాఖ ఇన్‌చార్జి డోలా బాల వీరాంజనేయులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చందనోత్సవ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్టు ప్రకటించారు. ఏప్రిల్ 30న దుర్ఘటన జరిగిన తర్వాత మంత్రుల కమిటీ సభ్యులెవరూ బాధ్యత తీసుకోకపోవడం ఒక ఎత్తయితే, ప్రభుత్వ పెద్దలు సైతం తమ మంత్రివర్గ సహచరులను ఈ ఘటనలో బాధ్యులు చేయకపోవడంపై అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ సాగింది. విచారణ కమిటీ ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లుగా కమిటీ 72 గంటల్లో నివేదిక ఇవ్వడం, దాని ఆధారంగా చిరు ఉద్యోగుల మీద చర్యలు తీసుకోవడం.. అంతా స్క్రిప్ట్ ప్రకారమే జరిగిపోయాయన్న విమర్శలు వచ్చాయి.

ప్రైవేటు దేవాలయాలపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేవదాయ శాఖ అధికారులతో 2021 సెప్టెంబరు 27వ తేదీన నిర్వహించిన సమీక్ష సమావేశంలో దేవదాయ శాఖ వద్ద నమోదు కాకుండా కొంత మంది (ప్రైవేట్) ట్రస్టీల ఆధ్వర్యంలో నిర్వహించే ఆలయాల్లో భద్రతకు పలు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ప్రస్తుతం అధికార వర్గాలు చర్చించుకుంటున్నాయి. దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాలతో పాటే ప్రైవేట్ ట్రస్టీల ఆధ్వర్యంలో నడిచే గుళ్లలో భద్రతకు సంబంధించి ఆయా యాజమాన్యాలకు అప్పటి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. సంబంధిత ఆలయాల్లో కూడా దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల మాదిరే సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ప్రైవేట్ ట్రస్టీలకు దేవదాయశాఖ నోటీసులు జారీ చేయాలని అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి అప్పటి సీఎం అధ్యక్షతన జరిగిన దేవదాయ శాఖ సమీక్ష వివరాలను 2021 అక్టోబరు 8 మినిట్ రూపంలో అప్పటి దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీమోహన్ రాష్ట్ర స్థాయిలో హోం శాఖతో పాటు రెవెన్యూ, ఇతర శాఖాధిపతులకు సైతం మెమో ద్వారా తెలియజేశారు. అప్పటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దేవదాయ శాఖ పరిధిలో ఉన్న పలు ఆలయాలతోపాటు పలు ప్రైవేట్ ట్రస్టీల ఆధ్వర్యంలో నడిచే దాదాపు 9,500 ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు హోం, రెవెన్యూ శాఖలు చర్యలు ప్రారంభించినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జగన్ ప్రభుత్వం పటిష్ట భద్రత చర్యలను కూటమి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

ఘటనపై దర్యాప్తునకు ముగ్గురితో కమిటీ

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పలాస/మందస: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటనపై కలెక్టర్ ఆధ్వర్యంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆదివారం ఆలయాన్ని, ఘటనకు కారణమైన పరిస్థితులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం పలాస ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. దర్యాప్తు కమిటీ ఇచ్చిన నివేదిక తర్వాత ఆలయ ధర్మకర్తకు తగిన సలహాలు, సూచనలు ఇస్తామన్నారు. 4 నెలల క్రితం హరిముకుంద పండా అనే భక్తుడు తన సొంత స్థలంలో సొంత నిధులతో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని నిర్మించి, ప్రారంభించారని తెలిపారు. ఆలయం వద్దకు వెళ్లానని, అక్కడ తగిన సమాచారం ఇవ్వడానికి సరైన వేదపండితులు లేకపోవడం కనిపించిందన్నారు. ఆలయ నిర్మాణం తర్వాత ఆగమ శాస్త్రం ప్రకారం ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు ఎలా జరిగాయన్నది చెప్పడానికి కూడా ఎవరూ లేరన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, అందరినీ అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ ఆలయాన్ని సంప్రోక్షణ అనంతరం తెరవాల్సి ఉంటుందన్నారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆదివారం ఎక్స్‌గ్రేషియా అందించింది. మంత్రి ఆనం తదితరులు బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి ఒక్కొక్కరికి రూ.15 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

కాశీబుగ్గ ఆలయ ఘటనపై...

న్యాయ విచారణ జరిపించాలి

- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తేనే వాస్తవాలు బయటకొస్తాయి
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఇది మూడో దుర్ఘటన
- కాశీబుగ్గ ఆలయ మృతులకు సంతాపంగా వైఎస్సార్‌సీపీ క్యాండిల్ ర్యాలీలు

నరసరావుపేటలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న మాజీ మంత్రి విడదల రజిని, నాయకులు

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరసామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు చనిపోవడం దురదృష్టకరం. మృతిచెందిన వారికి వైఎస్సార్‌సీపీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం. అదే సమయంలలో ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. అప్పుడే వాస్తవాలు బయటకొస్తాయి' అని వైఎస్సార్‌సీపీ పేర్కొంది. కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో మరణించినవారికి సంతాపం తెలియజేస్తూ ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీలు నిర్వహించింది. 'ఏదైనా దుర్ఘటన జరిగిన తర్వాత సానుభూతి తెలియజేయడం, లేదంటే ఖండించడం చంద్రబాబు ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో ఇది మూడో దుర్ఘటన. తిరుపతి, సింహాచలం, ఇప్పుడు కాశీబుగ్గతో కలిసి మూడు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై పూర్తిస్థాయిలో విచారణ జరగాలి.' అని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు.

దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది?

'తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు, సింహాచలం ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది? అదే విషయాన్ని మేం ప్రశ్నిస్తే.. రాజకీయం చేస్తున్నామంటూ మా మీద బురదజల్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కాశీబుగ్గ దేవాలయం ఏప్రిల్‌లో ప్రారంభమైంది. అప్పటి నుంచి భక్తులు దర్శనానికి వస్తున్నారు. ప్రతి శనివారం 1,500 నుంచి 2,000 మంది భక్తులు వస్తున్నారు. కార్తీక ఏకాదశి కాబట్టి నిన్న(శనివారం) భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అంచనా వేయాల్సిన అవసరం ఉంది. కానీ, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఆలయ నిర్వాహకులు ముందస్తు సమాచారం ఇవ్వలేదని బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఆలయ నిర్వాహకుడు మాత్రం ముందురోజే పోలీసులకు సమాచారం ఇచ్చామని చెబుతున్నారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా స్పందించలేదు. ఈ రాష్ట్రంలో అసలు ప్రభుత్వం నడుస్తుందా? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలి. ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాల వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. కాశీబుగ్గ ఘటనకు ముఖ్యమంతి, మంత్రులు, అధికారులు... ఎవరు బాధ్యత వహిస్తారు' అని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు.

● కార్తీకమాసం నేపథ్యంలో భక్తుల రద్దీ పెరగడానికి అవకాశం ఉన్న ఆలయాలు గుర్తించాలని, అక్కడ భద్రత చర్యలు చేపట్టాలని పలు జిల్లాల కలెక్టర్లు ఆదివారం ఆదేశాలు జారీచేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే!

- కాశీబుగ్గ తొక్కిసలాటపై న్యాయ విచారణ జరిపించాలి
- రెడ్‌బుక్‌పై ఉన్న శ్రద్ధ రూల్‌బుక్‌పై లేదు
- ఇదేనా సనాతన ధర్మ పరిరక్షణ?
- మీడియాతో వైఎస్సార్‌సీపీ నేతలు బొత్స, కన్నబాబు, కృష్ణదాసు, తమ్మినేని, సీదిరి
- దుర్ఘటన జరిగిన ఆలయాన్ని పరిశీలించిన నాయకులు

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న బొత్స, కన్నబాబు, రవిబాబు, కృష్ణదాసు, తమ్మినేని తదితరులు

టెక్కలి: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వర ఆలయంలో ప్రభుత్వ వైఫల్యంతోనే భక్తుల తొక్కిసలాట జరిగి భక్తులు మరణించారని.. అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణతో పాటు వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబు, పార్లమెంట్ పరిశీలకుడు కుంభా రవిబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు, పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో సనాతన ధర్మ పరిరక్షణ చేస్తున్నామంటూ సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రచారాలకు.. రాష్ట్రంలో దేవాలయాల్లో వరుసగా జరుగుతున్న దుర్ఘటనలకు ఎలాంటి పొంతన కనిపించడంలేదని వారు ఆరోపించారు. భక్తుల తొక్కిసలాట సంఘటనపై ఆదివారం మాజీమంత్రి సీదిరి అప్పలరాజు నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ నాయకులంతా సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వీరితో పాటు జెడ్పీ చైర్మన్లు మజ్జి శ్రీనివాస్, పిరియా విజయ, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యేలు గొర్లె కిరణ్, కొర్ల భారతి, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కిల్లి సత్యనారాయణ, ఇతర అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ఏమన్నారంటే..

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి..

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన సంఘటనపై ఎవరు బాధ్యత వహిస్తారో స్పష్టంచేయాలి. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన చేస్తున్నారు. అందుకే దేవుడికి కోపం వస్తోంది. ప్రభుత్వ వైఫల్యంతో ఈ ఘోరం జరిగింది. ఘటనను పక్కదారి పట్టించేందుకు ప్రైవేట్ ఆలయం అంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పునైనా పరిహారం అందజేయాలి. కాశీబుగ్గ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఓ ప్రధాన పత్రికలో పోలీసుల వైఫల్యం అంటూ రాశారు. పెద్ద ఎత్తున భక్తులు వస్తారని ముందస్తుగా సమాచారం ఉన్నా ఎందుకు బందోబస్తును ఏర్పాటు చేయలేదు

– బొత్స సత్యనారాయణ, శాసనమండలి ప్రతిపక్ష నేత

రూల్‌బుక్‌పై శ్రద్ధ లేదా?

దేవాలయాల పరిరక్షణ గాలికొదిలేశారు. రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప రూల్‌బుక్‌పై టీడీపీ కూటమి ప్రభుత్వం దృష్టిసారించడంలేదు. నిర్లక్ష్యం, వైఫల్యాలతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యంతో జరిగిన సంఘటనలో ఆలయ ధర్మకర్తపై కేసులు పెట్టేందుకు ప్రయత్నించడం ప్రభుత్వ చేతకానితనం. చంద్రబాబు తుపాను కట్టడి చర్యలు ఏమయ్యాయి? సనాతన ధర్మ పరిరక్షణ చేతకాకపోతే తప్పుకోవాలి. కల్తీ మద్యం వ్యవహారంలో జయచంద్రారెడ్డి, జనార్ధన్‌ను ఎందుకు అరెస్టుచేయడంలేదు. వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్‌పై ఎలాగోలా కేసు కట్టాలనే తాపత్రయం కనిపిస్తోంది. కేవలం ఆలయం సంఘటనను డైవర్ట్ చేయడానికే అరెస్టులు చేస్తున్నారు.

– కురసాల కన్నబాబు, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్

భక్తులకు భద్రత కల్పించలేకపోతున్నారు..



కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంతో పాటు జంట పట్టణాల్లో పోలీసుల మోహరింపు, కట్టడి చర్యలు చూస్తుంటే ఇదే శ్రద్ధ ముందే తీసుకుని ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదనిపిస్తోంది. గతంలో తిరుపతి, సింహాచలంలో జరిగిన సంఘటనల్లో ఎంతమందిపై చర్యలు తీసుకున్నారో చెప్పాలి. ఇలాంటి విఫల ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు.

– ధర్మాన కృష్ణదాసు, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు

పాలన గాలికొదిలేశారు..

రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు, పాలన గాలి కొదిలేశారనడానికి కాశీబుగ్గ తొక్కిసలాటే ఉదాహరణ. తిరుపతి సంఘటనలో కూటమి ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదు. కనీసం సింహాచలం సంఘటనతో కూడా చలనం కలగలేదు. గతంలో చంద్రబాబు ఓవరాక్షన్‌తో పుష్కరాల్లో ఎంతోమంది చనిపోయారు. ఇప్పుడు కాశీబుగ్గలో ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వం యంత్రాంగం నిర్లక్ష్యం కనిపిస్తోంది.

– తమ్మినేని సీతారాం, వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త

ఎందరిపై కేసు కట్టారు?

కాశీబుగ్గలో జరిగిన సంఘటనలో ప్రభుత్వం తప్పించుకునే ధోరణి కనిపిస్తోంది. ఆలయ ధర్మకర్త పండాను అరెస్టుచేయాలని చూస్తున్నారు. అయితే, గతంలో తిరుపతి, సింహాచలంలో జరిగిన సంఘటనల్లో అక్కడ ధర్మకర్తల్లో ఎంతమందిని అరెస్టుచేశారో చెప్పాలి.

– సీదిరి అప్పలరాజు, మాజీమంత్రి

జీవితంలో బోలెడన్ని సంబంధాలు అక్కర్లేదు ... ఉన్న కొన్ని సంబంధాలలో జీవం ఉంటే చాలు ... జీవం లేని ఎన్ని బంధాలు ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే ....

కార్తీక పౌర్ణమి

దేవ దీపావళి... జ్వాలాతోరణం

కార్తీకమాసమంతా పర్వదినాల పరంపరే అయినప్పటికీ ఈ మాసంలో కొన్ని పర్వాలు కన్నుల పండువగా జరుగుతాయి. అలాంటి వాటిలో అత్యంత విశిష్టమైన అంశం జ్వాలాతోరణం. ఏ ఇతర మాసంలోనూ ఇలాంటి ఆచారం మనకు కనబడదు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణ విశిష్టత ఏమిటి, ఎలా నిర్వహిస్తారో తెలుసుకుందాం.

కార్తీక పౌర్ణమినాడు శివాలయాల ముందు రెండు కర్రలు నిలువుగా పాతి.. ఒక కర్రను వాటికి అడ్డంగా పెడతారు. అలా అడ్డంగా పెట్టిన కర్రకు కొత్త గడ్డిని తీసుకువచ్చి చుడతారు. దీనికి యమద్వారం అని పేరు. ఈ నిర్మాణంపై ఆవు నెయ్యి పోసి మంట పెడతారు. ఆ మంట కింద నుంచి పార్వతీ పరమేశ్వరులని పల్లకిలో అటూ ఇటూ మూడుసార్లు ఊరేగిస్తారు. అలా వారి ఊరేగింపు అనంతరం భక్తులు కూడా ఆ మంటల కింది నుంచి దూరి వెళ్తారు.

మన పూర్వీకులు ఈ ఆచారాన్ని ప్రవేశపెట్టడం వెనక ఒక కారణముంది. యమలోకంలోకి వెళ్లిన వారికి మొదట దర్శనమిచ్చేది అగ్నితోరణం, యమలోకానికి వెళ్లిన ప్రతి వ్యక్తీ ఈ తోరణం గుండానే లోపలికి వెళ్లాలి. వాస్తవానికి ఇది పాపులకు వేసే ప్రథమ శిక్ష. ఈ శిక్షను తప్పించుకోవాలంటే శ్రీమన్నారాయణుని ప్రార్థించటం ఒకటే మార్గం. అందుకే కార్తీక పౌర్ణమి రోజున ఎవరైతే యమద్వారం నుంచి మూడు సార్లు అటూ ఇటూ వెళ్లి వస్తారో వారికి సర్వదేవతా కటాక్షం లభిస్తుందనీ, వారికి యమద్వారాన్ని చూడాల్సిన అవసరం ఉండదనీ కార్తీక పురాణం చెబుతోంది. అందుకే భక్తులు తప్పనిసరిగా ఈ జ్వాలాతోరణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తారు.

దీనివెనక మరో తత్వకోణం కూడా ఉంది. జ్వాలాతోరణం కింద స్వామివారి పల్లకి పక్కనే నడుస్తూ... ''నేను ఇప్పటి దాకా చేసిన పాపాలన్నీ ఈ మంటల్లో కాలిపోవాలి. వచ్చే ఏడాది దాకా ఎటు వంటి తప్పు చేయకుండా సన్మార్గంలో నీ బాటలోనే నడుస్తా..'' అని సంకల్పం చెప్పుకోవాలి. అనంతరం ఆ మంటలలో కాలిపోగా మిగిలిన గడ్డిని తీసుకువచ్చి – ఇంటి చూరులోనో.. గడ్డివాములోనో.. ధాన్యాగారంలోనో పెడతారు. అది ఉన్న చోట భూతప్రేత ఉగ్రభూతాలు ఇంటి లోకి రావని.. ఈ గడ్డి ఎక్కడ ఉంటే అక్కడ సుఖశాంతులు కలుగుతాయని నమ్మకం...

లక్ష్మీనారాయణులను కూడా...

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి నాడు శివుడితో పాటుగా లక్ష్మీనారాయణులను కూడా ఆరాధిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు ప్రాతఃకాలమే సత్యనారాయణ వ్రత కథను వినాలి. సాయంకాలం ఆలయాల్లో లేదా రావిచెట్టు, తులసి చెట్టు ఈ మూడింట్లో ఎక్కడో ఒక చోట దీపం వెలిగించాలి.

కాశీలో దేవ దీపావళి

కాశీలో ఈ కార్తీక పున్నమినాడు దేవదీపావళీ రూపంలో వేడుకలు జరుగుతుంటాయి. ఆ రోజున కాశీలోని గంగా ఘాట్లలో లక్షలాది దీపాలు వెలిగిస్తారు. ఒకేసారి ఘాట్లలో దీపాల వరుసలు వెలిగినప్పుడు, మొత్తం నగరం దీపతోరణంలా కనిపిస్తుంది. ఈ కమనీయ దృశ్యాన్ని చూడటానికి దేశ విదేశాల నుంచి భక్తులు అసంఖ్యాకంగా వారణాసికి చేరుకుంటారు.

ఈ రోజున శివుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని వధించాడనీ, ఆ విజయాన్ని పురస్కరించుకుని దేవతలు కాశీలో దీపాలు వెలిగించి వేడుక చేసుకున్నారనీ, అప్పటి నుండి ఈ పండుగ దేవ దీపావళిగా ప్రసిద్ధి చెందిందని స్థలపురాణం చెబుతోంది. కార్తీక పౌర్ణమి రోజు సాయంత్రం గంగా హారతి చూడడం ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. ఈ దివ్య వీక్షణం కోసం గంటల తరబడి భక్తులు ఘాట్లలో ఓపిగ్గా ఎదురు చూస్తారు. కార్తీక పౌర్ణమిని సిక్కులు గురునానక్ జయంతిగా జరుపుకుంటారు.

– డి.వి.ఆర్.

ఆధ్యాత్మికథ

నిబద్ధత

నిబద్ధత వ్యక్తి జీవితాన్ని విజయపథంలో నడిపిస్తుందనడానికి మహాభాగవతం లోని ధ్రువ చరిత్ర మంచి ఉదాహరణ. ఉత్తానపాదుని కుమారుడు ధ్రువుడు ఒక రోజు తన తండ్రి ఒడిలో కూర్చొని వుండగా, సవతి తల్లి సురుచి అతన్ని వారించి, నీకా అర్హత లేదు. నువ్వు విష్ణుభగవానుని ప్రసన్నం చేసుకోగలిగితే, అప్పుడు మాత్రమే నీతండ్రి ఒడిలో కూర్చోవడానికి అర్హుడవౌతావు అని అనడంతో ధ్రువుడు అవమానంగా భావించి, యీ మాటలను సవాలుగా స్వీకరించాడు. అప్పుడు ధ్రువుని వయసు ఐదు సంవత్సరాలే. కాని సవతి తల్లి మాటలు ధ్రువునికి తీవ్ర మనస్తాపాన్ని కలుగజేసాయి. విష్ణుని ప్రసన్నం చేసుకోవాలనే బలమైన కోరిక ధ్రువుని మనసులో స్థిరపడింది. ధ్రువుడు రాజ్యాన్ని వదలి అడవికి పోయాడు. నారదుడు ధ్రువుని ఇంటికి రప్పించే ప్రయత్నం చేశాడు గాని

'నేను విష్ణువుని దర్శించే వరకు యింటికి రాను' అన్న ధ్రువుని సమాధానంతో నారదుడు 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న మంత్రాన్ని ధ్రువునికి ఉపదేశించాడు.

ధ్రువుడు అనేక సంవత్సరాలు ఆహారం, నిద్ర, చలనం లేకుండా ఘోర తపస్సు చేశాడు. కనీసం శ్వాస కూడా తీసుకోకుండా తపస్సు చేశాడు. అతని తపశ్శక్తి ముందు విశ్వశక్తి బలహీనపడింది. దేవతలంతా విష్ణువుని దర్శించి,'స్వామీ జగద్రక్షకా ఆ బాలుని తపోశక్తి ముందు విశ్వమే తలవంచవలసి వస్తుంది. కనుక అతనికి మీ దర్శనభాగ్యం కలిగించ''మని మొరపెట్టుకున్నారు. అప్పుడు విష్ణుమూర్తి ధ్రువునికి తన దర్శన భాగ్యం కలిగించాడు. ధ్రువుడు అమితానంద భరితుడై విష్ణువుని కీర్తించాలనుకున్నాడు కాని నోట మాటరాలేదు. అపుడు విష్ణుమూర్తి తన శంఖంతో ధ్రువుని నుదురు స్పృశించగానే దైవశక్తి ధ్రువునిలో ప్రవేశించింది. అప్పుడు ధ్రువుడు విష్ణుమూర్తిని కీర్తించగా, విష్ణుమూర్తి ''ధ్రువా! నీవు ఈ భూమండలాన్ని వేల సంవత్సరాలు పాలిస్తావు. అంతేగాకుండా నువ్వు అమరుడవై ధ్రువనక్షత్రంగా వెలుగుతావు, అందరికీ మార్గదర్శకమౌతావు'' అని ఆశీర్వదించాడు.

ధ్రువుడు సత్యాన్వేషణ లో బాధని అవకాశంగా మార్చుకోవడం వల్ల, కోరిక భవిష్యత్ దర్శిని గా మారింది. కష్టాలకోర్చి అడవిలో చేసిన తపస్సు, విజయానికి అంతః క్రమశిక్షణ అవసరమని నిరూపించింది. ధ్రువుడు లౌకిక విజయం (తండ్రి ఒడిలో కూర్చోవడం) కోసం ప్రయత్నిస్తే దైవానుగ్రహంతో అమరత్వాన్ని పొందాడు. గురువు (నారదుడు) చూపిన మార్గాన్ని విడిచిపెట్టక పోవడం విపత్తునెదుర్కొనే శక్తినిచ్చింది. విజయం నిబద్ధత తో కూడిన స్థిర చిత్తం నుంచి పుడుతుందని ధ్రువ చరిత్ర మానవాళికి సందేశం మిస్తుంది.

– డా. విశ్వేశ్వర వర్మ భూపతిరాజు

అమృత బిందువులు

- పరిపూర్ణమైన ప్రేమ భయాన్ని దూరం చేస్తుందని, దైవాన్ని అమితంగా ప్రేమిస్తే భయపడాల్సిన పని ఉండదని, ఆయనే తోడుగా నిలుస్తాడని పవిత్రగ్రంథాలు చెబుతున్నాయి. ఆ స్థాయి ధైర్యం కోసం పనిచేయడం చాలా ముఖ్యం.
- 'పరిస్థితులు ఎప్పుడూ తటస్థంగానే ఉంటాయి. మంచీ చెడు అనేవి అనుకూలమైనా, ప్రతికూలమైనా అవి మనోవైఖరిపైన ఆధారపడి ఉంటుంది'
- నువ్వు ఒకే నదిలో రెండోసారి కాలు పెట్టలేవు' అంటారు గ్రీకు తత్వవేత్త హెరాక్లిటస్.

జ్ఞానామృతం

జీవన సమరానికి గీతాఖడ్గం

ఇప్పటి సమాజంలో మానవ జీవనం చాలా సంక్లిష్టం. ఉద్యోగ భారం, కుటుంబ బాధ్యతలు, సామాజిక పోటీలు, భవిష్యత్తు భయాలు ఇవన్నీ మనసును అల్లకల్లోలంగా మార్చుతున్నాయి. మనసు ఒకవైపు ఆకాంక్షలతో పరుగెత్తుతుంటే, మరొకవైపు నిరాశలతో కుంగిపోతుంది. ఈ సందర్భంలో గీత బోధించే తాత్పర్యం మనసుకు శాంతి, బుద్ధికి స్పష్టత, ఆత్మకు దిశ చూపిస్తుంది. అర్జునుడు నైరాశ్యంలో ఉన్నప్పుడు కృష్ణుడు జ్ఞానాన్ని బోధించాడు. మనం కూడా నిరాశలో ఉన్న ప్రతి సందర్భంలో గీత మనలోని ఆత్మస్థైర్యాన్ని మేల్కొలుపుతుంది.



గీత బోధించే సమత్వం జీవన గర్భరహస్యం. సుఖదుఃఖాలు, లాభనష్టాలు, జయాపజయాలు ఇవన్నీ జీవనయాత్రలో సహజమైనవి. ఆ ప్రవాహంలో కొట్టుకుపోకుండా స్థిరంగా నిలబడగలగడమే గీత వలన మనం పొందే శిక్షణ. కర్తవ్యాన్ని ఫలాపేక్ష లేకుండా చేయడమే గీతాజ్ఞానం. గీతలోని వైరాగ్య భావం అత్యున్నత విముక్తి. తామరాకుమీద నీటిబిందువులా జీవనం కొనసాగిస్తూ లోకబంధనాలకు అతీతంగా ఉండగలగడం అనాసక్తి. ఇది త్యాగం కాదు, సంసారంలోనే ఉండి కర్తవ్యాన్ని సమర్పణతో నిర్వర్తించడం.

గీత అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగిస్తుంది. అయితే ఈ జ్ఞానం కేవలం మేధస్సుతో పొందేది కాదు. భక్తి, ధ్యానం ద్వారానే అది పరిపూర్ణమవుతుంది. విజయుడు అంటే బయటి శత్రువులను జయించినవాడు కాదు, తన అంతరంగ శత్రువులైన కోపం, భయం, మోహం, అసూయలను జయించిన వాడే అసలైన విజేత. మనిషి పతనం బయటి పరిస్థితుల వల్ల రాదు. అది అంతరంగ బలహీనతల ఫలితం. అలాగే ఉన్నతి ఎవ్వరూ ప్రసాదించలేరు. అది ఆత్మవిశ్వాసం, ఆత్మజయంతోనే సాధ్యమవుతుంది.

భగవద్గీత ఒక శాస్త్రగ్రంథం కాదు. కాలాతీత మానసిక శాస్త్రం, ఆత్మవికాస శస్త్రం. ఇది యుగాల మార్పులోనూ, నాగరికతల పరివర్తనలోనూ శాశ్వతంగా నిలిచి ఉంటుంది. నేడు శాస్త్రవేత్తలు విశ్వరహస్యాలను అన్వేషిస్తుంటే, గీత మనలోని ఆత్మరహస్యాన్ని వెలికితీస్తుంది. శరీరాన్ని సంరక్షించేది వైద్యం అయితే, ఆత్మను కాపాడేది గీత.

మనసును జయించడం ద్వారా మనిషి విశ్వాన్ని జయించగలడు. కోపాన్ని అధిగమించడం ద్వారా భయాన్ని జయించగలడు. అనాసక్తితో విముక్తిని పొందగలడు. కర్తవ్యాన్ని ఆరాధనగా భావించడం ద్వారా జీవితం పవిత్రమవుతుంది. జ్ఞానం వెలుగుతో ఆత్మజ్యోతి ప్రసరిస్తుంది. ఇదే గీతామాధుర్యం. ఇదే యుగయుగాలకీ తియ్యని జ్ఞానామృతం.

– సత్యశ్రీ

సాక్షి సినిమా

ఫిల్మ్‌నగర్ బాధలు తెలుసు - సుధీర్‌బాబు

● శిల్పా శిరోద్కర్, సుధీర్‌బాబు

''ఒక్క సినిమా చాలు అనుకున్న నేను 20 సినిమాలు చేశాను. వీటిలో హిట్ చిత్రాలకు కారణం నా కష్టమైతే ఫెయిల్యూర్స్‌కి కారణం కూడా నేనే. మహేశ్‌గారు హెల్ప్ చేయడానికి రెడీగా ఉన్నా, నేను అడగలేదు. నేను ఇరవై సినిమాలు చేయడానికి కారాణం ఒక్కటే. కృష్ణగారి అల్లుడు, మహేశ్‌గారి బావ... సుధీర్‌బాబు. అయితే నా యాక్షన్ వీడియోలు పట్టుకుని ప్రతి ఆఫీస్‌కి తిరిగాను. నాకు కృష్ణానగర్ కష్టాలు తెలియకపోవచ్చు కానీ ఫిల్మ్‌నగర్ బాధలు తెలుసు. అవకాశాల కోసం బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతీ కోసం చెప్పట్లేదు. మీరందరూ (వేడుకలో వీక్షకులను ఉద్దేశిస్తూ..) మహేశ్‌బాబుగారిపై ప్రేమతోనే వచ్చారు. థ్యాంక్యూ సో మచ్. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారని, నా కోసం చప్పట్లు కొట్టి ఉంటారని నా మనసుకు తెలుస్తోంది. నేను మరింత కష్టపడతాను'' అని హీరో సుధీర్‌బాబు అన్నారు. సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్‌లో, శిల్పా శిరోద్కర్ కీ రోల్‌లో నటించిన చిత్రం 'జటాధర'. ఈ ద్విభాషా (తెలుగు, హిందీ) చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 7న రిలీజ్ కానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుధీర్‌బాబు మాట్లాడుతూ– ''నేను చేసిన 20 సినిమాల్లో 'జటాధర' బెస్ట్ స్క్రిప్ట్. ఇందులో ఘోస్ట్ హంటర్ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కోసం శివ తాండవం చేయడం అద్భుతమైన అనుభూతి. ఇది ఆ శివుని దీవెనగా భావిస్తున్నాను'' అని తెలిపారు. ''ఈ సినిమా ఆడియన్స్‌కు నచ్చుతుంది'' అని పేర్కొన్నారు శివిన్, ప్రేరణ.

ఇట్స్ షో టైమ్

● షారుక్ ఖాన్

'పఠాన్' వంటి బ్లాక్ బస్టర్ సినిమా తర్వాత హీరో షారుక్ ఖాన్, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రానికి 'కింగ్' అనే టైటిల్ ఖరారైంది. ఆదివారం (నవంబరు 2) షారుక్ ఖాన్ బర్త్ డే సందర్భంగా ఈ టైటిల్ ప్రకటన వీడియోను రిలీజ్ చేశారు. 'ఎంత మందిని చంపానో గుర్తు లేదు', 'వాళ్లు మంచివారా? చెడ్డవారా అని నేను అడగలేదు', 'వాళ్ల కళ్లలో నాకు భయం కనిపిస్తే అదే వారి ఆఖరి శ్వాస అవుతుంది', 'ఇట్స్ షో టైమ్' అనే డైలాగ్స్ ఈ వీడియోలో ఉన్నాయి. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ హీరోయిన్‌గా, షారుక్ తనయ సుహానా కీలక పాత్ర చేస్తున్నారు.

ఫైట్ చేసేద్దాం

● చిరంజీవి

నువ్వా... నేనా తేల్చేసుకుందాం... ఫైట్ చేసేద్దాం అనే టైపులో విలన్లకు సవాల్ విసిరి, రంగంలోకి దిగాడు శంకరవరప్రసాద్. అందర్నీ రఫ్ఫాడించడం మొదలుపెట్టాడు. చిరంజీవి హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'కి సంబంధించిన షూటింగ్ అప్‌డేట్ ఇది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి టైటిల్ రోల్ చేస్తున్నారు. ఓ కీలక పాత్రలో హీరో వెంకటేశ్, హీరోయిన్‌గా నయనతార నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. చిరంజీవి, ఫైటర్స్ పాల్గొనగా ఫైట్ చిత్రీకరిస్తున్నారు. ''ఈ స్టైలిష్ క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్ విజువల్‌గా అద్భుతంగా ఉంటుంది. ఫైట్ మాస్టర్ వెంకట్ పర్యవేక్షణలో రూపొందిస్తున్నాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రం వచ్చే సంక్రాంతికి రిలీజ్ కానుంది.

సైన్స్ ఫిక్షన్ షురూ

● చాందిని

చాందినీ చౌదరి, సుశాంత్ యాష్కీ లీడ్ రోల్స్‌లో సైన్స్ ఫిక్షన్ డార్క్ కామెడీ జానర్‌లో ఓ సినిమా ఆరంభమైంది. వికాస్ దర్శకత్వంలో సృజన గోపాల్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ఈ వేడుకకు అతిథిగా హాజరైన నటుడు–దర్శకుడు తరుణ్ భాస్కర్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టి, ''ఈ సినిమా కాన్సెప్ట్ విన్నాను. కొత్తగా ఉంది'' అని తెలిపారు. సృజన గోపాల్ మాట్లాడుతూ– ''ఈ చిత్రంతో కొత్త కాన్సెప్ట్‌ని పరిచయం చేస్తున్నాం. సైన్స్ ఫిక్షన్ డార్క్ కామెడీ జానర్‌లో సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటుంది. ఒక సూపర్ నేచురల్ ఎలిమెంట్ కూడా ఉంది. ఎవరూ ఊహించని ఒక సూపర్ హీరోని పరిచయం చేయనున్నాం'' అని చెప్పారు.

గెలుపు తలుపు దొరికేవరకు...

● ఉపేంద్ర, రాజ్ బి. శెట్టి, శివరాజ్ కుమార్

'గెలుపు తలుపు దొరికే వరకు దిగులు పడుకురా...' అంటూ కన్నడ స్టార్స్ శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి. శెట్టి పాట అందుకున్నారు. ఈ కన్నడ స్టార్స్ లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న చిత్రం '45 ది మూవీ'. అర్జున్ జన్య దర్శకత్వంతో పాటు సంగీతదర్శకుడిగానూ వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఉమా రమేశ్ రెడ్డి, ఎం. రమేశ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని 'గెలుపు తలుపు దొరికే వరకు దిగులుపడుకురా' అంటూ సాగే పాట వీడియోను విడుదల చేశారు. తెలుగు పాటకు రోల్ రైడా సాహిత్యం అందించారు. రోల్ రైడా, వినాయక్ కలిసి ఆలపించిన ఈ పాటకు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ''ఈ పాటలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి. శెట్టి క్రేజీగా కనిపిస్తారు. వారితో పాటు ఆఫ్రికన్స్ వేసిన స్టెప్స్ అదిరిపోయేలా ఉంటాయి. ఈ పాట యూత్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రబృందం పేర్కొంది. డిసెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానుంది.

ఎంత కోపం వచ్చినా...

● సుమ, ఆనంది, ప్రియదర్శి

'మీకేం ఎక్స్‌పెక్టేషన్స్ లేవా?, మ్యారీడ్ లైఫ్ ఎక్స్‌పెక్టేషన్స్..' అనే డైలాగ్‌తో ప్రారంభమైంది 'ప్రేమంటే' సినిమా టీజర్. ప్రియదర్శి, ఆనంది హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీలో సుమ కనకాల ఓ కీలక పాత్ర చేశారు. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ పతాకంపై పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 21న విడుదల కానుంది. ఆదివారం ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. 'పెళ్లి తర్వాత లైఫ్ థ్రిల్లింగ్ ఉండాలంతే...', 'రోజంతా కొట్లాడుకున్నా... ఎంత కోపం వచ్చినా... కూర్చొని, చాయ్ తాగుతూ, మాట్లాడుకుని, సాల్వ్ చేసి, ప్రేమతోనే పడుకోవాలి... అట్లాంటి పెళ్లి కావాలి నాకు' అనే డైలాగ్స్‌తో పాటు 'అందమైన వైభవాల వేడుకే కదా ప్రేమంటే..' అనే పాట కూడా ఈ టీజర్‌లో వినిపిస్తుంది.

అవమానిస్తే ఊరుకోను

● రాజేశ్ ధ్రువ

'జెస్సీ మళ్లీ వచ్చింది...' అనే డైలాగ్‌తో మొదలైంది 'పీటర్' సినిమా టీజర్. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలో రాజేశ్ ధ్రువ ప్రధాన పాత్రలో నటించగా, జాన్వీ రాయల, రవిక్ష శెట్టి ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. సుకేష్ శెట్టి దర్శకత్వంలో రవి హిరేమత్, రాకేశ్ హెగ్డే నిర్మించిన ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఆదివారం ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. 'డేవిడ్‌ని ఇక్కడికి తీసుకురా..', 'చెండే వాయిద్యం అంటే మాకు దైవంతో సమానం... దాన్ని ఎవరైనా అవమానిస్తే ఊరుకోను', 'ఐ లవ్ యూ పీటర్... అంతే!' వంటి డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: రిత్విక్ మురళీధర్.

క్రైమ్... సస్పెన్స్

● అజయ్

అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది బ్రెయిన్'. బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయచంద్ర నాయుడు ఈ చిత్రంలోని ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో ఎండ్లూరి కళావతి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. దర్శకుడు అశ్విన్ మాట్లాడుతూ – ''క్రైమ్ అండ్ సస్పెన్స్ జానర్‌లో 'ది బ్రెయిన్' సినిమా ఉంటుంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ సినిమా తీస్తున్నాం. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: ఎంఎల్ రాజా.

ఓటీటీ ఇది చూడొచ్చు

ఇది ట్విస్ట్‌ల మిస్టరీ

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో మలయాళ చిత్రం మిరాజ్ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.

సినిమా పరంగా ఓ కథను ప్రేక్షకుడికి ఆకట్టుకునేలా చెప్పాలంటే బలమైన స్క్రీన్‌ప్లే ఎంతైనా అవసరం. రొటీన్ ఫార్ములాతో వచ్చే సినిమాలు నేటి ప్రేక్షకులకు అంతగా రుచించట్లేదు. చెప్పే కథను ఊహకందని ట్విస్టులతో చూపిస్తే ఆ సినిమా హిట్టే. అదే కోవకు చెందిన మలయాళ చిత్రం 'మిరాజ్'. తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా సోనీ లివ్‌లో లభ్యమవుతోంది. అపర్ణ రాసిన ఈ కథకు జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించారు. ఆసిఫ్ అలీ, అపర్ణా బాలమురళి ఈ సినిమాకు ప్రధాన తారాగణం. ఈ మధ్య కాలంలో ఆసాంతం సూపర్ ట్విస్టులతో సాగిపోయే సినిమా ఇదేనని చెప్పుకోవచ్చు. ఈ సినిమా చాలా నెమ్మదిగా ప్రారంభమైనా శుభం కార్డు వరకు ట్విస్టులతో ప్రేక్షకుల మతిని పోగొడుతుంది. అయితే ఈ సినిమాలో అక్కడక్కడా కొంచెం రీ– రికార్డింగ్ నిరాశపరచవచ్చు. కానీ సినిమా ట్విస్టుల పరంగా చూస్తే మాత్రం ఈ మధ్య కాలంలో ఇటువంటి సినిమా రాలేదనుకోవచ్చు. అంతలా ఏముందో ఈ సినిమాలో ఓసారి చూద్దాం. సినిమా ప్రారంభంలోనే ఓ ట్రైన్ యాక్సిడెంట్‌తో కథ మొదలవుతుంది. ఈ ట్రైన్‌లో కిరణ్ అనే పాత్ర పరిచయమవుతుంది. అభిరామి, కిరణ్ ఒకే ఆఫీసులో పని చేస్తూ ఉంటారు. అంతేకాదు... వాళ్ళిద్దరూ ప్రేమించుకుని, త్వరలో పెళ్ళి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇంతలో కిరణ్ ట్రైన్ యాక్సిడెంట్ గురించి అభిరామికి తెలిసి కుప్పకూలిపోతుంది. అభిరామిని ఓదార్చడానికి ఆమె స్నేహితురాలు రితిక వస్తుంది. ఆ తరువాత ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ అయిన అశ్విన్, పోలీస్ సూపరిండెంట్ ఆరుముగంతో పాటు ఆఫీసులో రాజకుమార్ మనిషి కూడా అభిరామి దగ్గరకు వస్తారు. వీళ్ళంతా అభిరామిని పరామర్శించడానికైతే కాదు... చనిపోయిన కిరణ్ దగ్గరున్న ఓ డేటా డ్రైవ్ కోసం వస్తారు. ఇంతకీ ఆ డేటా డ్రైవ్‌లో ఏముంది? ఆఖర్లో అది ఎవరికి దక్కుతుంది? అన్నది తెలుసుకోవాలంటే ఈ ట్విస్టుల మిస్టరీ 'మిరాజ్'ని చూడాల్సిందే. గమ్మత్తేమిటంటే... ఈ సినిమాలో కనిపించే ప్రతి పాత్ర ఓ ట్విస్ట్‌తోనే ఉంటుంది. అది కూడా ప్రేక్షకుడి ఊహలకు, అంచనాలు మించి ఉంటాయి ఈ ట్విస్టులు. మంచి థ్రిల్లింగ్ జోనర్ ఇష్టపడేవాళ్ళకి ఈ గ్రిప్పింగ్ థ్రిల్లర్ కనువిందనే చెప్పాలి. మస్ట్ వాచ్ దిస్ 'మిరాజ్'.

– హరికృష్ణ ఇంటూరు

4 మహిళల వన్డే వరల్డ్‌కప్ టైటిల్ నెగ్గిన నాలుగో జట్టుగా భారత్ నిలిచింది. ఆస్ట్రేలియా ఏడు సార్లు (1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022), ఇంగ్లండ్ నాలుగుసార్లు (1973, 1993, 2009, 2017), న్యూజిలాండ్ (2000), భారత్ (2025) ఒక్కోసారి విజేతగా నిలిచాయి.

4 ఆతిథ్య దేశం హోదాలో వన్డే వరల్డ్‌కప్ టైటిల్ గెలిచిన నాలుగో జట్టు భారత్. గతంలో ఇంగ్లండ్ (1973, 1993, 2017), ఆస్ట్రేలియా (1988), న్యూజిలాండ్ (2000) ఈ ఘనత సాధించాయి.

571 ఒకే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా దక్షిణాఫ్రికా కెప్టెన్ వోల్‌వార్ట్ నిలిచింది. ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ (2022లో 509 పరుగులు) పేరిట ఉన్న రికార్డును వోల్‌వార్ట్ బద్దలు కొట్టింది.

22 ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా దీప్తి శర్మ (9 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు) గుర్తింపు పొందింది. నీతూ డేవిడ్ (2005లో 20 వికెట్లు), శుభాంగి కులకర్ణి (1982లో 20 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును దీప్తి శర్మ సవరించింది.

434 ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా స్మృతి మంధాన (9 మ్యాచ్‌ల్లో 434 పరుగులు) గుర్తింపు పొందింది. మిథాలీ రాజ్ (2017లో 9 మ్యాచ్‌ల్లో 409 పరుగులు) పేరిట ఉన్న రికార్డును స్మృతి అధిగమించింది.

మన అమ్మాయిల మహాద్భుతం

మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత భారత్

తొలిసారి టైటిల్ సాధించిన టీమిండియా

ఫైనల్లో 52 పరుగులతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం ● సత్తా చాటిన షఫాలీ వర్మ, దీప్తి శర్మ

మన అతివల ఆట అంబరాన్ని తాకింది... ఆకాశమంత అంచనాలతో బరిలోకి దిగిన భారత బృందం వాటిని అందుకొని అందనంత ఎత్తులో నిలిచింది... గతంలో రెండుసార్లు అందినట్లుగా అంది చేజారిన వన్డే వరల్డ్ కప్‌ను ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో ముద్దాడింది... ఆఖరి సమరంలో అద్భుత ప్రదర్శనను కనబర్చిన మన అమ్మాయిలు విశ్వ విజేతలుగా శిఖరానికి చేరారు... ఒకరు కాదు, ఇద్దరు కాదు, ముగ్గురు కాదు... సమష్టిగా చెలరేగిన టీమిండియా ప్రపంచ కప్‌ను సగర్వంగా ఎత్తుకుంది. ఈ ప్రపంచకప్ గెలుపు సాధారణమైంది కాదు. మన మహిళల క్రికెట్‌ను మరింత పెద్ద స్థాయికి చేర్చే పునాదిరాయి. పురుషుల క్రికెట్‌లో 1983 వరల్డ్ కప్ గెలుపునకు సమానంగా మన అమ్మాయిల **జట్టు రాత మార్చే** అరుదైన ఘట్టం. **దాదాపు 40 వేల మంది** ప్రేక్షకులతో మైదానం నీలి సముద్రంగా మారిపోగా... **ఆసక్తిగా సాగిన ఫైనల్లో** బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ, దీప్తి శర్మ, స్మృతి మంధాన **భారీ స్కోరుకు బాటలు** వేసి ప్రత్యర్థికి **సవాల్ విసరగా... బౌలింగ్‌**లోనూ దీప్తి, షఫాలీ **సత్తా చాటి విజయా**నికి బాటలు పరిచారు. **అభిమానులు** అండగా నిలుస్తూ మైదానాన్ని హోరెత్తిస్తుండగా... **46వ ఓవర్ మూడో** బంతికి డిక్లెర్క్ **షాట్ కొట్టగా, కవర్స్‌లో** కెప్టెన్ హర్మన్‌ప్రీత్ **క్యాచ్ అందుకొని** విజయధ్వానం **చేయడం టోర్నీకి** లభించిన సరైన **ముగింపు.**

ముంబై: భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్‌ను గెలుచుకొని విశ్వ విజేతగా నిలిచింది. టీమిండియా ఈ టైటిల్ సాధించడం ఇదే మొదటిసారి. ఆదివారం డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. షఫాలీ వర్మ (78 బంతుల్లో 87; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58 బంతుల్లో 58; 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించగా...స్మృతి మంధాన (58 బంతుల్లో 45; 8 ఫోర్లు) రాణించింది. షఫాలీ, స్మృతి తొలి వికెట్‌కు 106 బంతుల్లో 104 పరుగులు జోడించారు. అనంతరం దక్షిణాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ లారా వోల్‌వార్ట్ (98 బంతుల్లో 101; 11 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే సెంచరీతో ఒంటరి పోరాటం చేసింది. దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో ప్రత్యర్థిని కుప్పకూల్చగా, షఫాలీ 2 వికెట్లతో కీలక పాత్ర పోషించింది. 'ప్లేయర్ ఆఫ్ ద ఫైనల్ మ్యాచ్' పురస్కారం షఫాలీ వర్మకు... 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ' అవార్డు దీప్తి శర్మకు లభించాయి.

భారీ ఓపెనింగ్ భాగస్వామ్యం...

టోర్నీలో గత మ్యాచ్‌లతో పోలిస్తే ఈసారి భారత్‌కు మరింత మెరుగైన ఆరంభం లభించింది. సెమీస్‌లో విఫలమైన షఫాలీ ధాటిగా మొదలు పెట్టగా, స్మృతి కూడా కొన్ని చక్కటి షాట్లు ఆడింది. కాప్ వేసిన మొదటి ఓవర్ మెయిడిన్‌గా ముగిసినా... తర్వాత భారత బ్యాటర్లిద్దరూ జోరు ప్రదర్శించారు. 10 ఓవర్లు ముగిసేసరికి ఇద్దరూ చెరో 5 ఫోర్లు బాదగా, స్కోరు 64 పరుగులకు చేరింది. ఈ ప్రపంచకప్‌లో భారత్‌కు ఇదే అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరు. 17.2 ఓవర్లలో స్కోరు 100కు చేరగా, ఆ తర్వాత ట్రయాన్ తొలి ఓవర్లోనే స్మృతిని అవుట్ చేయడంతో ఈ భాగస్వామ్యానికి తెర పడింది. 49 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న అనంతరం షఫాలీ మరింత వేగంగా ఆడే ప్రయత్నం చేసింది. అయితే సెంచరీకి చేరువవుతున్న దశలో అలసటతో ఇబ్బంది పడిన ఆమె వికెట్ సమర్పించుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 24; 1 ఫోర్), హర్మన్‌ప్రీత్ కౌర్ (29 బంతుల్లో 20; 2 ఫోర్లు) విఫలమయ్యారు. ముఖ్యంగా ఎంలాబా చక్కటి బంతితో హర్మన్‌ను బౌల్డ్ చేయడంతో సఫారీలకు పైచేయి సాధించే అవకాశం దక్కింది. దీప్తి భారీ షాట్లకంటే సింగిల్స్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టగా, అమన్‌జోత్ (14 బంతుల్లో 12; 1 ఫోర్) విఫలమైంది. అయితే రిచా ఘోష్ (24 బంతుల్లో 34; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు తనదైన శైలిలో దూకుడుగా ఆడటంతో జట్టు చెప్పుకోదగ్గ స్కోరు సాధించగలిగింది.

కెప్టెన్ మినహా...

ఛేదనను వోల్‌వార్ట్, బ్రిట్స్ (35 బంతుల్లో 23; 2 ఫోర్లు, 1 సిక్స్) ఎలాంటి సాహసాలకు పోకుండా జాగ్రత్తగా ప్రారంభించారు. పవర్‌ప్లే ముగిసేసరికి జట్టు 52 పరుగులు చేసింది. అయితే 10వ ఓవర్లో అనవసరపు సింగిల్‌కు ప్రయత్నించిన బ్రిట్స్‌ను అమన్‌జోత్ డైరెక్ట్ త్రోతో రనౌట్ చేయడంతో జట్టు వికెట్ల పతనం మొదలైంది. అనెక్ బాష్‌ను (0) తన తొలి ఓవర్లోనే అవుట్ చేసి శ్రీచరణి మళ్లీ దెబ్బ తీసింది. 21వ ఓవర్లో పార్ట్‌టైమర్ షఫాలీని బౌలింగ్‌కు దించడం భారత్‌కు కలిసొచ్చింది. 9 పరుగుల వ్యవధిలో లూస్ (31 బంతుల్లో 25; 4 ఫోర్లు), కాప్ (4)లను షఫాలీ అవుట్ చేసింది. ఒక వైపు వోల్‌వార్ట్ పోరాడుతున్నా...మరో ఎండ్‌లో వరుసగా వికెట్లు పడ్డాయి. డెర్క్‌సెన్ (37 బంతుల్లో 35; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కొద్ది సేపు సహకరించినా లాభం లేకపోయింది. 96 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న అనంతరం వోల్‌వార్ట్ వెనుదిరగడంతో సఫారీ ఓటమి లాంఛనమే అయింది.

వోల్‌వార్ట్

> వరుసగా మూడు ఓటముల తర్వాత కూడా ఏదైనా అద్భుతం చేయగలమని మేం నమ్మాం. పగలు, రాత్రి శ్రమించిన ఈ జట్టుకు విజేతగా నిలిచేందుకు అన్ని విధాలా అర్హత ఉంది. బ్యాటింగ్‌లో షఫాలీ చూపించిన ఆత్మవిశ్వాసాన్ని బట్టి ఆమెకు బౌలింగ్ కూడా ఇస్తుందని భావించా. అదే మలుపుగా మారింది. ఈ రోజు పిచ్ సెమీస్‌కంటే భిన్నమైంది. ఫైనల్లో ఉండే ఒత్తిడి వల్ల మేం చేసిన స్కోరు సరిపోతుందని తెలుసు. దక్షిణాఫ్రికా బాగానే ఆడినా చివర్లో ఒత్తిడి పెంచుకుంది. దానిని మేం సరైన విధంగా వాడుకున్నాం. ప్రతీ ప్రపంచ కప్ ముగిసిన తర్వాత మేం వచ్చే సారైనా ఎలా గెలవాలి అనే విషయం చర్చించుకునేవాళ్లం. గత రెండేళ్లలో కోచ్ అమోల్ మజుందార్ నేతృత్వంలో మా సన్నాహకాలు చాలా బాగా సాగాయి. తుది జట్టులో మేం పెద్దగా మార్పులు చేయకుండా ప్రతీ మ్యాచ్‌లో వారిపై నమ్మకం ఉంచాం. ఇది ఆరంభం మాత్రమే. ముున్ముందు ఇలాంటి విజయాలను అలవాటుగా మార్చుకోవాలనుకుంటున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద టోర్నీలో ఉన్నాయి. అక్కడా ఇదే జోరు కొనసాగాలి. మ్యాచ్ ఆసాంతం మైదానంలో అండగా నిలిచిన అభిమానులకు కృతజ్ఞతలు.
>
> **-హర్మన్‌ప్రీత్ కౌర్, భారత కెప్టెన్**

ప్రైజ్‌మనీ ఎవరికెంతంటే?

విజేతగా నిలిచిన భారత జట్టుకు 44 లక్షల 80 వేల డాలర్లు (రూ. 39 కోట్ల 80 లక్షలు)... రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు 22 లక్షల 40 వేల డాలర్లు (రూ. 19 కోట్ల 90 లక్షలు) లభించాయి. సెమీఫైనల్లో ఓడిపోయిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల ఖాతాలో 11 లక్షల 20 వేల డాలర్ల (రూ. 9 కోట్ల 94 లక్షలు) చొప్పున చేరాయి. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన శ్రీలంక, న్యూజిలాండ్ జట్లకు 7 లక్షల డాలర్ల (రూ. 6 కోట్ల 21 లక్షలు) చొప్పున... ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లకు 2 లక్షల 80 వేల డాలర్ల (రూ. 2 కోట్ల 48 లక్షలు) చొప్పున లభించాయి. అంతేకాకుండా ఈ మెగా ఈవెంట్‌లో ఆడిన ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీ కింద 2 లక్షల 50 వేల డాలర్ల (రూ. 2 కోట్ల 22 లక్షలు) చొప్పున దక్కాయి. లీగ్ దశలో సాధించిన ఒక్కో విజయానికి ఆయా జట్లకు 34 వేల 314 డాలర్ల (రూ. 30 లక్షల 47 వేలు) చొప్పున లభించాయి.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: స్మృతి (సి) జాఫ్తా (బి) ట్రయాన్ 45; షఫాలీ (సి) లూస్ (బి) ఖాకా 87; జెమీమా (సి) వోల్‌వార్ట్ (బి) ఖాకా 24; హర్మన్‌ప్రీత్ (బి) ఎంలాబా 20; దీప్తి శర్మ (రనౌట్) 58; అమన్‌జోత్ (సి అండ్ బి) డిక్లెర్క్ 12; రిచా (సి) డెర్క్‌సెన్ (బి) ఖాకా 34; రాధ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298. వికెట్ల పతనం:** 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298. **బౌలింగ్:** కాప్ 10-1-59-0, ఖాకా 9-0-58-3, ఎంలాబా 10-0-47-1, డిక్లెర్క్ 9-0-52-1, లూస్ 5-0-34-0, ట్రయాన్ 7-0-46-1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: వోల్‌వార్ట్ (సి) అమన్‌జోత్ (బి) దీప్తి 101; బ్రిట్స్ (రనౌట్) 23; బాష్ (ఎల్బీ) (బి) శ్రీచరణి 0; లూస్ (సి అండ్ బి) షఫాలీ 25; కాప్ (సి) రిచా (బి) 4; జాఫ్తా (సి) రాధ (బి) దీప్తి 16; డెర్క్‌సెన్ (బి) దీప్తి 35; ట్రయాన్ (ఎల్బీ) (బి) దీప్తి 9; డిక్లెర్క్ (సి) హర్మన్ (బి) దీప్తి 18; ఖాకా (రనౌట్) 1; ఎంలాబా (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (45.3 ఓవర్లలో ఆలౌట్) 246. వికెట్ల పతనం:** 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246. **బౌలింగ్:** రేణుక 8-0-28-0, క్రాంతి 3-0-16-0, అమన్‌జోత్ 4-0-34-0, దీప్తి 9.3-0-39-5, శ్రీచరణి 9-0-48-1, రాధ 5-0-45-0, షఫాలీ 7-0-36-2.

మన చరణి బంగారం...

ప్రపంచకప్‌కు ముందు 9 వన్డేలు ఆడి ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ అమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి ప్రపంచకప్‌లో చోటు దక్కించుకోగలిగింది. ప్రపంచకప్‌లో ప్రతీ మ్యాచ్‌లో సత్తా చాటింది. కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల చరణి తన లెఫ్టార్మ్ స్పిన్నర్‌తో ప్రత్యర్థులందరినీ కట్టి పడేసింది. తొలి సారి ఆడిన ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన జట్టులో సభ్యురాలిగా ఘనతను సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో 9 మ్యాచ్‌లలో 27.64 సగటుతో ఆమె 14 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున రెండో అత్యుత్తమ బౌలర్‌గా నిలిచింది. ఐదుకంటే తక్కువ ఎకానమీ (4.96)తో ఆమె పరుగులు ఇచ్చింది. హైదరాబాద్‌కే చెందిన అరుంధతి రెడ్డి కూడా భారత విశ్వవిజేత జట్టులో సభ్యురాలిగా ఉంది.

షఫాలీ సూపర్....

'నన్ను దేవుడు ఒక ప్రత్యేక పని కోసమే ఇక్కడికి పంపించినట్లున్నాడు'... ఫైనల్ తర్వాత షఫాలీ వర్మ వ్యాఖ్య ఇది. నిజంగానే అనుకోకుండా కలిసి వచ్చిన అదృష్టంతో జట్టులోకి వచ్చిన ఆమె తాను అరుదైన ఘనతను నమోదు చేసి చూపించింది. ప్రతీక రావల్‌తో హడావిడిగా షఫాలీని సెమీస్‌కు ముందు టీమ్‌లోకి చేర్చారు. సెమీస్‌లో విఫలమైనా... ఫైనల్లో చెలరేగి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచి షఫాలీ తానేమిటో ప్రపంచానికి చూపించింది. బ్యాటింగ్‌తో మాత్రమే కాకుండా బౌలింగ్‌లో కూడా 2 కీలక వికెట్లు ఆమె ఫైనల్ ఫలితాన్ని శాసించింది. గతంలో అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యురాలైన షఫాలీ ఇప్పుడు సీనియర్ ప్రపంచకప్‌లోనూ భాగమైంది. వికెట్ కీపర్ రిచా ఘోష్‌కు కూడా అండర్-19 తర్వాత ఇది రెండో ప్రపంచ కప్ విజయం కావడం విశేషం.

ఆ ముగ్గురు...

2017లో ఇంగ్లండ్ చేతిలో ఫైనల్లో అనూహ్య ఓటమి భారత ఆటగాళ్లకు వేదనను మిగిల్చింది. నాటి జట్టులో సభ్యులైన హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఇప్పుడు ఎట్టకేలకు విశ్వవిజేతలుగా నిలిచారు. ఈ ముగ్గురూ తమదైన ప్రత్యేకతలతో ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసుకున్నారు. హర్మన్ కెప్టెన్‌గా చరిత్రను సృష్టించగా...స్మృతి టాప్ స్కోరర్‌గా, దీప్తి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడం వారి ఆటకు ఘనమైన గుర్తింపు అనడంలో సందేహం లేదు.

ఓటముల నుంచి ఉవ్వెత్తున ఎగసి...

ఎనిమిదేళ్ల క్రితం... వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 229 పరుగుల లక్ష్య ఛేదనలో చివర్లో తడబడిన భారత మహిళలు 9 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. ఆఖరి 3 ఓవర్లలో 3 వికెట్లతో 14 పరుగుల చేయాల్సిన స్థితిలో అంత చేరువగా వచ్చి ఓడటం అందరినీ వేదనకు గురి చేసింది. అయితే 2017 వరల్డ్ కప్ ప్రదర్శన గతంతో పోలిస్తే మహిళల జట్టుకు ఎంతో మేలు చేసింది. అన్ని వైపుల ఆసక్తి కనిపించడంతో పాటు టీమ్ స్థాయి కూడా పెరిగింది. ప్రతీ దశలో బీసీసీఐ అన్ని రకాలుగా ప్రోత్సాహం ఇస్తూ టీమ్‌కు తగిన అవకాశాలు కల్పించింది. అయినా సరే, 2021 వరల్డ్ కప్ మరోసారి నిరాశను మిగిల్చింది. ఈ టోర్నీలో భారత్ సెమీస్‌కు కూడా చేరలేకపోయింది. దీని తర్వాత మళ్లీ కొత్తగా మొదలు పెట్టాల్సి వచ్చింది. సీనియర్ ప్లేయర్ మిథాలీ రాజ్ రిటైర్మెంట్ తర్వాత హర్మన్‌ప్రీత్ చేతుల్లోకి వన్డే టీమ్ సారథ్య బాధ్యతలు వచ్చాయి. సరిగ్గా రెండేళ్ల క్రితం అమోల్ మజుందార్‌ను హెడ్ కోచ్‌గా ఎంపిక చేసిన తర్వాత టీమ్‌లో అసలైన మార్పు మొదలైంది. ఆ సమయంలో వేరే ఆలోచన లేకుండా 2025 వరల్డ్ కప్ కోసమే పక్కా ప్రణాళికతో జట్టు సన్నద్ధమైంది. టోర్నీ వేదిక భారత్ కావడంతో దానికి అనుగుణంగా జట్టును తీర్చిదిద్దేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ ప్రయత్నించింది. 2023లో పూర్తి స్థాయిలో వచ్చిన ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్రభావం కూడా టీమ్‌పై కనిపించింది. ఈ లీగ్ మన ప్లేయర్లకు కూడా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దూకుడు నేర్పించింది. అప్పుడప్పుడు కొన్ని ఓటములు వచ్చినా ప్రత్యర్థులు తేలిగ్గా తీసుకునే పరిస్థితిలో మార్పు కూడా కనిపించింది. ప్రత్యేక శిబిరాలు, ఎక్కువ విరామం లేకుండా వరుసగా వేర్వేరు జట్లతో సిరీస్‌లు భారత్ ఆటను మరింత పదునుగా మార్చాయి. గత రెండేళ్లలో ఇది క్రమ పద్ధతిలో సాగింది. బలమైన ప్రత్యర్థులైన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలపై జట్టు చెప్పుకోదగ్గ విజయాలు సాధించింది. ఇటీవలే ఇంగ్లండ్‌ను వారి సొంతగడ్డపైనే ఓడించి సిరీస్ గెలవడం టీమ్‌లో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది. సరిగ్గా టోర్నీకి ముందు స్వదేశంలోనే జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియాతో ఓడినా... మన జట్టు కూడా బలమైన ప్రదర్శనే ఇచ్చింది. ముఖ్యంగా మూడో వన్డేలో 412 పరుగుల లక్ష్య ఛేదనలో ఏకంగా 369 పరుగులు చేయగలిగింది. ఇదే మ్యాచ్ సెమీస్‌లో ఆసీస్‌పై విజయానికి స్ఫూర్తినిచ్చిందనడంలో సందేహం లేదు.

జట్టులోని ప్రతీ ఒక్కరు విజయంలో తమవంతు పాత్ర పోషించారు. 434 పరుగులతో ఎప్పటిలాగే స్మృతి జట్టు నంబర్‌వన్ బ్యాటర్‌గా తన స్థాయిని ప్రదర్శించగా, గాయంతో 7 మ్యాచ్‌లకే పరిమితమైన ప్రతీక 308 పరుగులు సాధించింది. విజయం సాధించిన తర్వాత వీల్‌చైర్‌లో కూర్చొని ఆమె సంబరాల్లో పాల్గొనడం సగటు అభిమానులందరికీ సంతృప్తినిచ్చింది. జెమీమా 292 పరుగులే చేసినా, ఆసీస్‌పై సెమీఫైనల్లో ఆడిన ఇన్నింగ్స్‌ను ఆమెను చిరస్థాయిగా నిలబెట్టింది. రిచా ఘోష్ ఏకంగా 133.52 స్ట్రయిక్‌రేట్‌తో చేసిన 235 పరుగులు జట్టుకు ప్రతీసారి కావాల్సిన జోరును అందించాయి. 260 పరుగులు చేసిన హర్మన్ నాయకురాలిగా జట్టును సమర్థంగా నడిపించింది. సెమీస్ ఆడిన ఇన్నింగ్స్ కూడా ఆమె స్థాయిని చూపించింది. కెప్టెన్‌గా సాధించిన ఈ గెలుపుతో భారత క్రికెట్‌లో ఆమె దిగ్గజాల సరసన నిలిచింది. బౌలింగ్‌లో దీప్తి శర్మ 22 వికెట్లతో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా విజయంలో ప్రధాన భూమిక పోషించింది. ముఖ్యంగా ఫైనల్లో తీసిన ఐదు వికెట్లు ఎప్పటికీ మర్చిపోలేనివి. బ్యాటింగ్‌లో కూడా ఆమె 3 అర్ధసెంచరీలు సాధించింది. రేణుక, క్రాంతి, అమన్‌జోత్, రాధ అంకెలపరంగా పెద్ద గణాంకాలు నమోదు చేయకపోయినా... జట్టుకు అవసరమైన ప్రతీసారి కీలక సమయంలో తామున్నామంటూ ముందుకు వచ్చారు. ఇదే జట్టును నడిపించింది. లీగ్ దశలో వరుసగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లాంటి చేతుల్లో ఓడి ఒక్కసారిగా జట్టు నిరాశలో కూరుకుపోయింది. అన్నివైపుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఎన్ని సౌకర్యాలు కల్పించినా ఆట మాత్రం మారడం లేదని సూటిపోటు మాటలు వినిపించాయి. కానీ అక్కడినుంచి టీమ్ ఉవ్వెత్తున ఎగసింది. సెమీస్ స్థానం ఖాయం చేసుకోవడంతో పాటు సెమీస్, ఫైనల్ మ్యాచ్‌లలో అద్భుత విజయాలతో చాంపియన్‌గా నిలిచింది. ఈ అసాధారణ, అద్భుత ప్రదర్శనకు దేశం మొత్తం సలామ్ చేస్తోంది.

హ్యాట్సాఫ్ మజుందార్

దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఆటలో రికార్డు స్థాయిలో పరుగులు సాధించిన తర్వాత కూడా దేశానికి ప్రాతినిధ్యం వహించని దురదృష్టవంతుల్లో అమోల్ మజుందార్ పేరు ఉంటుంది. ముంబైకి చెందిన 51 ఏళ్ల మజుందార్ 171 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 30 సెంచరీలు సహా 11,167 పరుగులు సాధించాడు. అయితే ఏనాడూ భారత్‌కు ఆడే అవకాశం రాలేదు. ఈ దేశవాళీ దిగ్గజం కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్‌లో మర్చిపోలేని ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. రెండేళ్ల క్రితం మహిళల టీమ్‌కు కోచ్‌గా వచ్చిన తర్వాత ఆయన నేతృత్వంలో జట్టు ఎంతో రాటుదేలింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ బలంగా నిలబడిన మజుందార్ జట్టుకు మద్దతుగా నిలుస్తూ తన ప్లేయర్లపై నమ్మకం ఉంచాడు. ఆయన నమ్మిన ప్లేయర్లు ఇప్పుడు దానిని నిలబెట్టారు. చాంపియన్‌గా నిలిచి కోచ్‌కు కానుక అందించారు.



ఆదివారం రాత్రి నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ముందు కళ్లు విరుమిట్లు గొలిపేలా సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు

హర్మన్ గెలుపు పట్టు: చివరి క్యాచ్ పట్టిన క్షణాన..

కోచ్ మజుందార్‌కు పాదాభివందనం చేస్తున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్

ఫైనల్‌కు ముందు వేడుకలతో వేదికొక్కటే మెరిసింది. స్టేడియం వెలుగుజిలుగుల సవ్వడి చేసింది. పోరు మొదలయ్యాక భారత మహిళల హోరు కొనసాగింది. మ్యాచ్ గెలిచాక... ప్రపంచకప్ చేతికందాక... యావత్ భారతావని పండగ చేసుకుంది. నడిరాతిరంతా సంతోషాల జాతర చేసుకుంది. తెల్లవారే దాకా ఊరు వాడ తేడానే లేకుండా గల్లీ నుంచి ఢిల్లీ దాకా గెలుపు మురిపెంగా... మూడు రంగుల పతాకాలు, జయజయధ్వానాలే వినిపించాయి. కనిపించాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా అతిరథమహారథులంతా మహిళల విజయాన్ని వేనోళ్ల ప్రశంసలతో ముంచెత్తారు. హర్మన్ సేన పోరాటాన్ని ఆకాశానికెత్తారు.

ప్రపంచ కప్ ట్రోఫీని మైదానంలోకి తీసుకొస్తున్న క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్

ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటకు హైదరాబాద్‌లో సచివాలయం వద్ద అభిమానుల సందడి

మ్యాచ్ వీక్షిస్తున్న జైషా, సచిన్, రోహిత్‌శర్మ

ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ దీప్తిశర్మ

మెన్ ఇన్ బ్లూ
మధుర స్మృతులు


1983-కపిల్ సారథ్యంలో తొలి వరల్డ్‌కప్

2007-టి20 వరల్డ్‌కప్

2011- వన్డే వరల్డ్‌కప్

2024-టి20 వరల్డ్‌కప్

అర్ష్‌దీప్

సమష్టిగా సత్తా చాటి...

మూడో టి20లో 5 వికెట్లతో భారత్ గెలుపు

బ్యాట్‌తో మెరిపించి గెలిపించిన సుందర్

ఆసీస్ జోరును అడ్డుకున్న అర్ష్‌దీప్ ● 6న నాలుగో టి20

హోబర్ట్: టీమిండియా సమష్టి పోరాటంతో ఆస్ట్రేలియాతో జరుగుతున్న టి20 సిరీస్‌ను సమం చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అర్ష్‌దీప్ సింగ్ (3/35) ఆసీస్ ప్రధాన బలగాన్ని దెబ్బకొట్టగా, బ్యాటింగ్‌లో వాషింగ్టన్ సుందర్ (23 బంతుల్లో 49 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధనాధన్ మెరుపులతో భారత జట్టును గెలిపించాడు. దీంతో ఆదివారం ఇక్కడ జరిగిన మూడో టి20లో సూర్యకుమార్ బృందం 5 వికెట్ల తేడాతో ఆతిథ్య ఆస్ట్రేలియాను ఓడించింది. టి20ల్లో హోబర్ట్‌లో ఆస్ట్రేలియాకిదే తొలి ఓటమి కావడం విశేషం. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లు 1–1తో సమంగా ఉన్నాయి. తొలి మ్యాచ్ వర్షంతో రద్దయింది. నాలుగో టి20 గురువారం జరుగుతుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. భారీషాట్లతో విరుచుకుపడే హిట్టర్లు హెడ్ (6), ఇన్‌గ్లిస్ (1)లతో పాటు దంచేస్తున్న స్టొయినిస్ (39 బంతుల్లో 64; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు)ను అవుట్ చేసి అర్ష్‌దీప్ ఆసీస్ జోరుకు కళ్లెం వేశాడు. టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74; 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) చెలరేగాడు. 23 బంతుల్లోనే ఫిఫ్టీ చేశాడు. వరుణ్ చక్రవర్తికి 2 వికెట్లు దక్కాయి.

కలిసి... మెలిసి... లక్ష్యంవైపు పరుగేసి!

ఆస్ట్రేలియాలాంటి జట్టుపై ఆసీస్ గడ్డపై 187 పరుగుల లక్ష్యం ముమ్మాటికి కఠినమైంది. అయితే ఆరంభం నుంచే అభిషేక్ శర్మ (16 బంతుల్లో 25; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సూర్యకుమార్ (11 బంతుల్లో 24; 1 ఫోర్, 2 సిక్స్‌లు), తిలక్ వర్మ (26 బంతుల్లో 29; 1 ఫోర్, 1 సిక్స్), అక్షర్ పటేల్ (12 బంతుల్లో 17; 1 ఫోర్) ధాటిగా ఆడటంతో లక్ష్యం వైపు దీటుగానే కదిలింది. కానీ 111 స్కోరు వద్ద నాలుగో వికెట్ పడినపుడు... విజయానికి 53 బంతుల్లో 76 పరుగుల సమీకరణం కష్టంగానే అనిపించింది. ఈ దశలో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ సుందర్ భారీ సిక్సర్లతో కంగారూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జితేశ్ శర్మ (13 బంతుల్లో 22 నాటౌట్; 3 ఫోర్లు) కూడా వేగంగా పరుగులు చేయడంతో టీమిండియా 9 బంతులు మిగిలుండగానే విజయాన్నందుకుంది. ఇద్దరు కలిసి అబేధ్యమైన ఆరో వికెట్‌కు 25 బంతుల్లోనే 43 పరుగులు జోడించారు.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: హెడ్ (సి) సూర్య (బి) అర్ష్‌దీప్ 6; మార్ష్ (సి) తిలక్ వర్మ (బి) వరుణ్ 11; ఇన్‌గ్లిస్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 1; టిమ్ డేవిడ్ (సి) తిలక్ వర్మ (బి) దూబే 74; ఒవెన్ (బి) వరుణ్ 0; స్టొయినిస్ (సి) సబ్–రింకూ (బి) అర్ష్‌దీప్ 64; షార్ట్ (నాటౌట్) 26; బార్ట్‌లెట్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 1; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 186. వికెట్ల పతనం:** 1–6, 2–14, 3–73, 4–73, 5–118, 6–182. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–35–3, బుమ్రా 4–0–26–0, వరుణ్ చక్రవర్తి 4–0–33–2, అక్షర్ 4–0–35–0, శివమ్ దూబే 3–0–43–1, అభిషేక్ 1–0–13–0.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) ఇన్‌గ్లిస్ (బి) ఎలిస్ 25; గిల్ (ఎల్బీడబ్ల్యూ) (బి) ఎలిస్ 15; సూర్యకుమార్ (సి) ఎలిస్ (బి) స్టొయినిస్ 24; తిలక్ వర్మ (సి) ఇన్‌గ్లిస్ (బి) బార్ట్‌లెట్ 29; అక్షర్ (సి) బార్ట్‌లెట్ (బి) ఎలిస్ 17; సుందర్ (నాటౌట్) 49; జితేశ్ (నాటౌట్) 22; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (18.3 ఓవర్లలో 5 వికెట్లకు) 188. వికెట్ల పతనం:** 1–33, 2–61, 3–76, 4–111, 5–145. **బౌలింగ్:** బార్ట్‌లెట్ 4–0–30–1, అబాట్ 3.3–0–56–0, నాథన్ ఎలిస్ 4–0–36–3, కునెమన్ 4–0–31–0, స్టొయినిస్ 2–0–22–1, షార్ట్ 1–0–13–0.

సుందర్

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ఫ్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

ఇస్రో శాస్త్రవేత్తలకు వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: సీఎంఎస్3 ఉపగ్రహంతో కూడిన ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శాస్త్రవేత్తలకు మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశ అంతరిక్ష విజయాల్లో ఇదొక మైలురాయి అని కొనియాడారు. ఈ ప్రయోగం భారతదేశ అంతరిక్ష సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే రాబోయే దశాబ్దాలకు ఇంటర్‌నెట్ కనెక్టివిటీకి భరోసా కల్పిస్తుందని వైఎస్ జగన్ ఆదివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

నిన్ను చాలా మిస్ అవుతున్నాను గౌతమ్

మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ జగన్ నివాళి

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నివాళులర్పించారు. 'నా ప్రియ మిత్రుడు మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకుంటున్నాను. గౌతమ్.. నేను నిన్ను చాలా మిస్ అవుతున్నాను' అంటూ వైఎస్ జగన్ ఆదివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

సాగర్ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. దీంతో అధికారులు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 72,151 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడి నుంచి అంతేమొత్తంలో వదులుతున్నారు. అందులో కుడికాలువకు 7,033, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 32,886 క్యూసెక్కుల వరద చేరుతోంది. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 310.8498 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

నేత్రపర్వం.. సత్యదేవుని నదీవిహారం

క్షీరాబ్ది ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా అన్నవరంలో రత్నగిరిపై కొలువైన శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి నదీ విహారం ఆదివారం రాత్రి పంపా సరోవరంలో కన్నుల పండువగా జరిగింది. సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన హంస వాహనంపై సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారు మూడుసార్లు విహరించారు. వేలాదిగా వచ్చిన భక్తులు తెప్ప ఉత్సవాన్ని తిలకించి పులకించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. – అన్నవరం

ఇంద్ర పుష్కరిణిలో ఆదిత్యుని జలవిహారం

శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా ఆదివారం సాయంత్రం హంసనావికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉషాపద్మిని ఛాయా దేవేరులతో శ్రీసూర్యనారాయణ స్వామి సుమారు రెండు గంటలపాటు హంస వాహనంపై పవిత్ర ఇంద్రపుష్కరిణిలో జలవిహారం చేశారు.ఈ అద్భుత దృశ్యాన్ని చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. – అరసవల్లి

'జానమద్ది' గ్రంథాలయ యజ్ఞం మహోన్నతం

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కడప సెవెన్‌రోడ్స్: జానమద్ది హనుమచ్ఛాస్త్రి నిర్వహించిన గ్రంథాలయ యజ్ఞం మహోన్నతమైనదని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. జానమద్ది శతజయంతి సందర్భంగా ఆదివారం కడపలోని బ్రౌన్ గ్రంథాలయం ఎదుట జానమద్ది సాహితీపీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ సాహిత్య, గ్రంథాలయ సేవా పురస్కారాల ప్రదానోత్సవానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఊరిలో గ్రంథాలయం, దేవాలయం, సేవాలయం ఉండాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణలతోపాటు తాను కూడా మాతృభాషలోనే చదువుకొని ఎదిగామన్నారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు తెలుగుభాషలో ఉండాలన్నారు. స్వర్ణభారతి ట్రస్టు తరపున తన కుమార్తె బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ. 5 లక్షల విరాళాన్ని ఇవ్వనుందని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప మాట్లాడుతూ అమ్మభాష అయిన తెలుగును మరువరాదన్నారు. రాబోయే తరాలకు మన సంస్కృతి, వ్యవహారాలు, కట్టుబాట్లు అందించడానికి భాష తోడ్పడుతుందన్నారు. సీపీ బ్రౌన్ కూడా తెలుగుభాషా సాహిత్యాలకు విశేష కృషి చేసినందున నేటికీ ఆయన సేవలను గుర్తుంచుకుంటున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ డాక్టర్ గుమ్మడి గోపాలకృష్ణ, పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్, ప్రసారభారతి విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ రేవూరు అనంత పద్మనాభరావు, కర్ణాటకలో 20 లక్షల పుస్తకాలతో సొంతంగా గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న మరె అంకేగౌడలకు ఈ సందర్భంగా జానమద్ది స్మారక సాహిత్య, గ్రంథాలయ సేవా పురస్కారాలను ప్రదానం చేశారు.

హనుమచ్ఛాస్త్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయొద్దు

- వైద్యాన్ని వ్యాపారంగా మార్చొద్దు
- మెడికల్ కళాశాలలు ప్రభుత్వ నిర్వహణలోనే ఉండాలి
- ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పీవీ రమేష్

మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటుపరం చేయొద్దని, వైద్యాన్ని వ్యాపారంగా మార్చొద్దని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పీవీ రమేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమే మెడికల్ కళాశాలల్ని, ఆస్పత్రుల్ని నిర్వహించాలని కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం సీపీఐ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ రూ.3.29 లక్షల కోట్లు ఉండగా, అందులో కేవలం 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలల కోసం రూ.5 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలతోపాటు తెలంగాణతో పోలిస్తే మన రాష్ట్రంలో 33 శాతం బాలబాలికలు పౌష్టికాహార లోపంతో అనారోగ్యంతో ఉన్నారన్నారు. 10 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తే 20 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని, రిజర్వేషన్ల అమలు ద్వారా సామాజిక న్యాయం అమలవుతుందన్నారు. ఒక్కొక్క ప్రైవేటు మెడికల్ కాలేజీకి సగటున ఏడాదిలో రూ.100 నుంచి రూ.150 కోట్ల లాభాలు వస్తున్నాయని, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరంచేస్తే కార్పొరేట్ వైద్యశాలల వారికి ఏడాదికి దాదాపు రూ.1,500 కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రైవేటు వైద్యశాలలకు వెళితే రూ.లక్షలు ఖర్చవుతాయని, ప్రభుత్వమే నిర్వహిస్తే పేదలకు మంచి వైద్యం అందుతుందని అన్నారు. కో–కన్వీనరు వి.లక్ష్మణ్‌రెడ్డి, కె.వినయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. సదస్సు అనంతరం పర్యవేక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ పీవీ రమేష్, డాక్టర్ ఆళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోని బృందం రాయవరం వద్ద నిర్మిస్తున్న మెడికల్ కళాశాలను సందర్శించింది. గరల్స్ హాస్టల్ భవన నిర్మాణం 80 శాతం, బాయ్స్ హాస్టల్ నిర్మాణం 60 శాతం జరిగిందని, 50 శాతం మెడికల్ కాలేజీ నిర్మాణం జరిగిందని, 20 శాతం అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం జరిగినట్లు ప్రతినిధుల బృందం పేర్కొంది. కార్యక్రమంలో సమాజ్‌వాద్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు, కో–కన్వీనర్ డాక్టర్ కె.వసుంధర, హైకోర్టు న్యాయవాది శ్రీదేవీ, జేవీవీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేష్, సీపీఐ, సీపీఎం నాయకులు అందె నాసరయ్య, ఖాసిం, సోమయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీవీ రమేష్, పక్కన ఆలా వెంకటేశ్వరరావు

కంటి చూపు లేదన్నా కనికరించడం లేదు

పిఠాపురంలో ఓ దివ్యాంగురాలి ఆవేదన

పిఠాపురం: 'నాకు పుట్టుకతోనే కంటి చూపు లేదు. కొన్నేళ్లుగా దివ్యాంగ పెన్షన్ వస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చిందని నా పెన్షన్ ఆపేశారు. నేను జనసేన అభిమానిని. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు నా సమస్యను విన్నవించుకున్నా ఏడాదిన్నరగా నాకు పెన్షన్ రాలేదు. జనసేన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు, ఆ పార్టీ నేతలు నాగబాబు, మర్రెడ్డి శ్రీనివాస్‌కు.. ఇలా అందరు నేతల వద్దకు వెళ్లి ప్రాధేయపడ్డాను. ఎవ్వరూ కనికరించడం లేదు. కంటి చూపు లేని మాలాంటి వాళ్లకు పెన్షన్ డబ్బే ఆధారం. దానినే తీసేస్తే మేమెలా బతకాలి? ఇదేనా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే విలువ?' అని కాకినాడ జిల్లా పిఠాపురం జగ్గయ్య చెరువు కాలనీకి చెందిన మటం జ్యోతి వాపోయింది. పెన్షన్‌ని పునరుద్ధరించాలని ఏడాదిన్నరగా నేతలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

పవన్ కళ్యాణ్‌తో జ్యోతి (ఫైల్)

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి

తిరుపతి కల్చరల్: ప్రజలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలనే సంకల్పంతో తీసుకువచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి సర్కార్ పూనుకోవడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తులసి రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఉన్నతాశయంతో గతంలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయగా వీటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడం సిగ్గుచేటన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే మెడికల్ సీట్లు కోట్లకు అమ్ముకోవచ్చనే ఆలోచనలతో కూటమి సర్కార్ కాసులకు కక్కుర్తిపడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యార్థులకు వైద్య చదువులు దూరమవుతాయని, నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా పోతుందన్నారు. కళాశాలలను ప్రైవేట్‌పరం చేసే విధానాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

వజ్రపుకొత్తూరు రూరల్: కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటను రాజకీయ కోణంలో చూడకూడదని, దురదృష్ట సంఘటనగానే చూడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆలయాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేకత కలిగిన రోజుల్లో తగిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. తొక్కిసలాటలో గాయపడి పలాస ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని ఆదివారం ఆయన పరామర్శించారు. అనంతరం ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడుతూ కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై తప్పకుండా సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. తిరుపతి, సింహాచలంలో జరిగిన ఇలాంటి సంఘటనలకు కారణమైన వారిపై చర్యలు తీసుకున్నామని, కొందరిని విధుల నుంచి తొలిగించామని చెప్పారు ఆ ఘటనలపై ఇంకా విచారణ కొనసాగుతోందన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

డౌన్ పేమెంట్ @ ₹8 999$ నుండి ప్రారంభం

ఇన్‌స్టంట్ డిస్కౌంట్ ₹10 000$ వరకు HDFC BANK క్రెడిట్ కార్డ్ Powered by pine labs

కార్పొరేట్ ఆఫర్లు ₹2 200$ వరకు

SCAN TO KNOW MORE

INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply

Hero GoodLife Stand a chance to win 100% Cashback | 24 Carat Gold Coin and many more assured benefits*

Additional offers on Flipkart amazon.in

Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorized outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. ^Basis data available in public forum for products in 100cc Motorcycle segment. ^Offer amount and combination of offer may vary for model/variant and states and it is applicable on select models only, for a limited time period or till stock lasts. $Finance offer is at the sole discretion of the Financier, subject to its respective T&Cs. Available at select dealerships. *Limited period offer,T&C apply. ^As per cumulative sales numbers till August 2025. #Ex-showroom price of Passion Plus in Guntur.

TOLL FREE 1800 266 0018

AUTHORISED DEALERS: GUNTUR - Associated Hero, Ph: 9289922516. Annapurna Motors, Ph: 9289233814, NARASARAOPET - Lotus Motor World, Ph: 9289233907. Associate Dealer: TENALI: 07949293344. BAPATLA: 7273836666. PONNUR: 07949294496. SATTENAPALLI: 07949294498. CHERUKUPALLI: 07949293345. CHILAKURIPET: 91540919917. Also Available at: VINUKONDA: 07949294509. MANGALAGIRI: 07949294513. PIDUGURALLA: 9885988625. REPALLE: 9515320031. DACHEPALLI: 9666406417. SANTHAMAGULURU: 9573115012. KAREMPUDI: 9440103681. PHIRANGIPURAM: 9705070555 KROSUR: 8985621002. THULLUR: 9666245777. EPURU: 9133834060.

VML.5840.2025

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

పాల నురగల పరవళ్లు

మన్యంలో తారబు జలపాతం పాలధారను తలపించేలా పరవళ్లు తొక్కుతూ మంత్రముగ్ధులను చేస్తోంది. ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల సరిహద్దుల్లో ఉన్న ఈ జలసోయగం మంచు ముసుగులో పచ్చని కొండల మధ్య నుంచి జాలువారుతూ ప్రకృతి ప్రేమికుల మదిని దోచేస్తోంది. ఈ ప్రకృతి అందాలను తిలకించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.

- ముంచంగిపుట్టు

వేట మొదలైంది

మొంథా తుపాన్ కారణంగా వారం రోజులుగా వేట లేక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాన్ ప్రభావం తగ్గి సముద్రంలో ప్రశాంత వాతావరణం నెలకొనడంతో విశాఖ తీరంలో మత్స్యకారులు జెట్టీ నుంచి బోట్లను బయటకు తీసి ఇలా వేటకు బయల్దేరారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

కొయ్యూరు జెడ్పీటీసీ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ బాసట

వైఎస్సార్‌సీపీ తరఫున రూ.5 లక్షల చెక్కును నూకరాజు కుటుంబ సభ్యులకు అందజేస్తున్న పార్టీ నేతలు

కొయ్యూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): దీపావళి రోజున దారుణ హత్యకు గురైన కొయ్యూరు జెడ్పీటీసీ వారా నూకరాజు కుటుంబానికి వైఎస్సార్‌సీపీ తరఫున ఆదివారం రూ.5లక్షల చెక్కును మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, పాడేరు, అరకు ఎమ్మెల్యేలు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, రేగం మత్స్యలింగం, అరకు ఎంపీ తనూజరాణి అందజేశారు. ఆదివారం చిట్టింపాడులో నిర్వహించిన ఆయన సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ మాధవి పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉందని అమర్‌నాథ్ ఈ సందర్భంగా విమర్శించారు.

నేటి నుంచి కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశాలు

రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కుల, చేతివృత్తిదారులకు ఆదరణ 3.0తోపాటు స్వయం ఉపాధి పథకాల కింద అత్యాధునిక పరికరాలు అందించాలని ప్రభుత్వం యోచిస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదివారం తెలిపారు. బీసీ కులాలకు దీర్ఘకాలిక ఉపాధి అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు సోమవారం నుంచి 3 రోజులపాటు ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 34 కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో గొల్లపూడిలోని బీసీ భవన్‌లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థుల ఫీజు చెల్లింపు హామీ నెరవేర్చాలి

ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్య సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీ విద్యార్థుల ట్యూషన్ ఫీజు చెల్లింపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్య సంఘం ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. హామీ ప్రకారం పెండింగ్‌లో ఉన్న పాత ఫీజుల్లో ఒక విడత అక్టోబర్‌లోనే విడుదల చేయాల్సి ఉందని, ఫీజు విడుదలకు సంబంధించిన క్యాలెండర్ తేదీలను కూడా ప్రభుత్వం ప్రకటించాల్సి ఉందని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రమణాజీ, జి.రాజకుమార్ చౌదరి పేర్కొన్నారు. 2023–24, 2024–25 విద్యా సంవత్సరాలకు గానూ ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తంలో 6 విడతలు, 2025–26 విద్యా సంవత్సరంలో 2 విడతల ఫీజు ఇవ్వాల్సి ఉందన్నారు. వెంటనే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

సాక్షి, అమరావతి : జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. అన్ని మేనేజ్‌మెంట్ స్కూళ్లలోను నాన్–కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)పై ఈ అవగాహన కల్పించాలన్నారు. అనారోగ్యాన్ని తెచ్చే ఆహార అలవాట్లు, పొగాకు, మద్యం వినియోగంతో పాటు జీవనశైలిలో తీవ్రమైన మార్పుల కారణంగా గుండె సంబంధ వ్యాధులు, మధుమేహం వంటివి పెరుగుతున్న నేపథ్యంలో వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. రోజూ జరిగే పాఠశాల అసెంబ్లీలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, శారీరక శ్రమ, పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండడం, ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యంపై విద్యార్థులకు వివరించాలని అధికారులను డైరెక్టర్ ఆదేశించారు.

రెండో పంటకు నీరు లేనట్లే!

దెబ్బతిన్న గేట్లు

తుంగభద్ర డ్యాంను సుమారు ఏడు దశాబ్దాల క్రితం నిర్మించారు. డ్యాంలో మొత్తం 33 క్రస్టు గేట్లు ఉన్నాయి. నిర్మాణం సమయం నుంచి ఇప్పటి వరకు డ్యాం గేట్ల భద్రతపై దృష్టి సారించలేదు. దీంతో గేట్లన్నీ దెబ్బతిన్నాయి. గతేడాది ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరద నీటి ప్రవాహానికి డ్యాం 19వ క్రస్టు గేటు కొట్టుకుపోయింది. ఆ గేటు స్థానంలో నాడు తాత్కాలికంగా నిపుణుల పర్యవేక్షణలో స్టాప్‌లాక్ గేటును ఏర్పాటు చేశారు. ఏడాదికిపైగా స్టాప్‌లాక్ గేటుతోనే డ్యాం భద్రతను పర్యవేక్షిస్తున్నారు. సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఏకే బజాజ్, నేషనల్ డ్యాం సేఫ్టీ ఆథారిటీ ఆధ్వర్యంలో కమిటీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేశారు. వారు ఇచ్చిన సూచనల ఆధారంగా కేఎస్ఎన్‌డీటీ సర్వీసెస్ అనే సంస్థతో స్టడీ చేయించారు. ఆ సంస్థ సుమారుగా 15 రకాల పరీక్షలు నిర్వహించి నివేదిక ఇచ్చింది. అందులో డ్యాం 33 గేట్లు మార్చాలని, గేట్లలో అత్యధిక శాతం 40 నుంచి 50 శాతం తప్పుపట్టి దెబ్బతిన్నాయని, గడ్డర్లు, సపోర్టింగ్ ప్లేట్లు దెబ్బతిన్నాయని చెప్పారు. దీంతో అన్ని గేట్లు మార్చేందుకు రూ. 52 కోట్లతో అంచనాలు వేసి టెండర్లు పిలవ్వగా..గుజరాత్ కంపెనీ టెండర్ దక్కించుకుంది.

తుంగభద్ర డ్యాం 19 గేటు నుంచి బయటకు వస్తున్న నీరు (ఫైల్)

రబీ ఆశలపై నీళ్లు!

- గతేడాది ఆగస్టులో కొట్టుకుపోయిన టీబీ డ్యాం 19వ గేటు
- అలాగే గేట్ల మందం దెబ్బతిన్నట్లు నివేదికలు
- మొత్తం 33 గేట్ల మార్పునకు రూ.52 కోట్లతో అంచనాలు
- 16 శాతం లెస్‌కు టెండర్ దక్కించుకున్న గుజరాత్ సంస్థ
- ఇప్పటివరకు కేవలం 12 గేట్లు సిద్ధం
- ఈ నెల 15 నాటికి మరో 3 గేట్ల తయారీ
- గేట్ల ఏర్పాటు కాకపోవడంతో రబీకి నీటి కష్టాలు

కర్నూలు సిటీ: భారీ వర్షాలు కురిసి సమృద్ధిగా నీరు ఉన్నా రైతులు రెండో పంట పండించే వీలు లేకుండా పోయింది. గతేడాది ఆగస్టులో టీబీ డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ కింద రబీలో ఆయకట్టు సాగు కాలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితులు నెలకొన్నాయి. డ్యాంలో 80 టీఎంసీల నీరు ఉండడంతో ఆయకట్టు రైతులు రబీపై ఆశలు పెట్టుకున్నారు. డ్యాం గేట్ల మార్పుల పనులతో రెండో పంటకు నీరు అందుబాటులో ఉండే పరిస్థితులు అగుపించడం లేదని డ్యాం ఇంజనీర్లు చెబుతున్నారు.

> **రబీకి నీరు ఇవ్వలేం**
>
> తుంగభద్ర డ్యాం గేట్లు కొత్తవి ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయి. డ్యాంలో ఉండే 80 టీఎంసీల నీటితో రెండో పంటకు నీరు ఇవ్వడం సాధ్యం కాదు. ఖరీఫ్‌కు డిసెంబర్ వరకు నీరు ఇవ్వాల్సి ఉంది. రబీకి నెలకు 27 టీఎంసీల నీరు ఇవ్వాలి. డ్యాంలో నీరు లేదనందున రబీకి ఇవ్వడం సాధ్యం కాదు. – జ్ఞానేశ్వర్, టీబీ డ్యాం డీఈఈ

19వ గేటు ఏర్పాటుకు ఆటంకం!

టీబీ డ్యాం 19వ గేటు గతేడాది ఆగస్టులో కొట్టుకుపోయింది. దాని స్థానంలో కొత్త గేటు ఏర్పాటుకు నిపుణుల కమిటీ సలహా మేరకు రూ.1.98 కోట్లతో టెండర్ పిలిచారు. టెండర్‌ను దక్కించుకున్న గుజరాత్ కంపెనీ ఏప్రిల్ చివరి వారంలో డిజైన్స్ తయారు చేసింది. టీబి బోర్డు ద్వారా ఏపీ సెంట్రల్ డిజైన్ కమిటీకి పంపించారు. అయితే ఆ డిజైన్‌కు ఆమోదం నెల రోజులు ఆలస్యం కావడంతోనే సకాలంలో గేటు తయారు చేసి బిగించలేకపోవడంతో 105 టీఎంసీల నుంచి 80 టీఎంసీలకు సామర్థ్యాన్ని తగ్గించారు. ఏజెన్సీ గేటు తయారు చేసి బిగించేందుకు రెండు నెలల గడువు ఇచ్చారు. గేటును సిద్ధం చేసుకొని డ్యాం దగ్గరకు తీసుకొచ్చింది. అయితే డ్యాం ఎగువన భారీ వర్షాలు కురవడంతో గేటు బిగించేందుకు సాధ్యం కాకపోవడంతో జూన్ నెలలో వాయిదా వేశారు. ఈ గేటుతో పాటు మిగిలిన 32 గేట్ల తయారీ టెండర్ దక్కించుకున్న గుజరాత్ కంపెనీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 12 గేట్లను తయారు చేసింది. ఈ నెల 15వ తేదీలోపు మిగిలిన గేట్లను సిద్ధం చేయనున్నట్లు డ్యాం ఇంజినీర్లు చెబుతున్నారు.

3.5 లక్షల ఎకరాల్లో పంటలు లేనట్లే!

తుంగభద్ర జలాలపై రాయలసీమ జిల్లాల్లో ఎల్ఎల్‌సీ, హెచ్చెల్సీ, ఆలూరు బ్రాంచ్ కెనాల్, కేసీ కాలువల పరిధిలో 6.56 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో రబీ సీజన్‌లో 3.5 లక్షల ఎకరాల్లో పంటల సాగు కావాలి. అయితే డ్యాం గేట్ల మార్పుతో సామర్థ్యాన్ని 80 టీఎంసీలకు తగ్గించారు. రబీకి నీరు ఇవ్వమని ఖరీఫ్ సీజన్‌కు ముందే బోర్డు ప్రకటించింది. అయితే వర్షాలు కురుస్తుండడంతో డ్యాంలో నీటి సామర్థ్యం (80 టీఎంసీలకు)తగ్గిపోయింది. ఇన్‌ఫ్లో ఉండడంతో రబీ ఆయకట్టుకు కూడా నీరు ఇస్తారని ఆయకట్టు రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెలలోపు వర్షాలు నిలిచిపోయే అవకాశాలు ఉండడం, ఉన్న నీటితో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు డిసెంబర్ నెలాఖరు వరకు నీరు ఇవ్వాల్సి ఉండడంతో రెండో పంటలకు నీరు ఇవ్వడం సాధ్యం కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. రబీలో ఎల్ఎల్‌సీ, హెచ్చెల్సీ, కర్ణాటక సాగు నీటి కాలువకు రోజుకు 0.89 టీఎంసీలు, నెలకు సుమారు 27 టీఎంసీల ప్రకారం వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు వరకు నీరు ఇవ్వాలంటే కనీసం 110 టీఎంసీల నీరు అవసరం ఉంది. అంత నీటి లభ్యత లేదని, తాగు నీటి అవసరాలు, వేసవిని దృష్టిలో పెట్టుకొని రబీకి నీరు ఇవ్వలేమని ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ నిర్ణయాన్ని ప్రకటించేందుకు ఈ నెల 7న టీబీ బోర్డు సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ సమావేశానికి కేంద్ర ఆర్థిక శాఖ తరుపున సభ్యులుగా ఉండే వ్యక్తి ఆ రోజు వచ్చేందుకు అవకాశం లేకపోవడంతో ఈ నెల 21వ తేదీకి సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తుంది.

'సుంకేసుల'పై నిర్లక్ష్యం

ఓఅండ్ఎం నిధుల మంజూరులో జాప్యం
రూ.52 లక్షల బిల్లులు పెండింగ్

బ్యారేజీ గేట్లు రబ్బర్ సీల్సుపోయి గేట్ల నుంచి లీకేజీ అవుతున్న నీరు

ఉమ్మడి కర్నూలు, వైఎస్ఆర్ కడప జిల్లాలకు సాగు, తాగు నీటిని అందిండంలో కీలకమైనా సుంకేసుల బ్యారేజీ గేట్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో లీకేజీలు అవుతున్నాయి. బ్యారేజీకి స్పిల్‌వేకు 30 క్రస్టు గేట్లు ఉన్నాయి. ఓక్కో గేటు 18 మీటర్లు పొడవు, 7 మీటర్లు వెడల్పు ఉన్నాయి. ఈ గేట్ల నుంచి 5.25 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయవచ్చు. అదే విధంగా స్కవరింగ్ స్లూయిజ్‌కు నాలుగు వర్టికల్ గేట్లు ఉన్నాయి. కేసీ కాలువకు నీటి విడుదలకు నాలుగు వర్టికల్ గేట్లు ఉన్నాయి. మొత్తం 38 గేట్లను రూ.140 కోట్లతో రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి వరకు బ్యారేజీలో నీరు అడుగంటలేదు. 2014 తరువాత ఇప్పటి వరకు నాలుగు సార్లు పూర్తిగా ఎండిపోయింది. ఆ సమయంలో బ్యారేజీ గేట్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయలేదు.

తాగు నీటికి ఇక్కట్లే!

సుంకేసుల బ్యారేజీ 1.2 టీఎంసీల సామర్థ్యం. ఇందు లో పూర్తి స్థాయిలో నీరు ఉంటేనే కర్నూలు నగర ప్రజలకు తాగు నీటి అవసరాలు తీరేది. ఈ ఏడాది సీజన్ మొదలయ్యాక బ్యారేజీ నిర్వహణకు కొంత నిధులు మంజూరు చేశారు. ఈ ఏడాది ఎనిమిది గేట్లు రోప్స్ తుప్పుపట్టి ఇంజినీర్లను ఇబ్బంది పెట్టాయి. ఈ గేట్లకు రోప్స్ మార్చాలని రూ.24 లక్షలతో అంచనాలు వేసి పనులు చేపట్టారు. స్పిల్‌వే గేట్ల రబ్బర్ సీల్సు మార్చాల్సి ఉందని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. కేసీ కెనాల్ డివిజన్ కార్యాలయంలో అప్‌లోడ్ చేయకపోవడంతో ఏడాదిన్నరగా రూ.52 లక్షల బిల్లులు రాలేదు. రబ్బర్ సీల్సు టెఫ్లాన్ కోటింగ్ పోయి చాలా గేట్ల నుంచి నీరు లీకేజీ అవుతోంది. నీరంతా దిగువకుపోతే కర్నూలు నగరవాసులతో పాటు వందలాది గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.

సరకు హ్యాండ్లింగ్‌లో వైజాగ్ పోర్టు సరికొత్త రికార్డు

- కేవలం 213 రోజుల్లో 50 మిలియన్ టన్నుల హ్యాండ్లింగ్
- గతేడాది 224 రోజుల రికార్డుని తిరగరాసుకున్న పోర్టు

సాక్షి, విశాఖపట్నం: మేజర్ పోర్టులతో పోటీ పడుతూ సరకు రవాణాలో ఎప్పటికప్పుడు విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ) కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలోనూ సరకు హ్యాండ్లింగ్‌లో దూసుకుపోతోంది. కేవలం 213 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. 50 మిలియన్ మెట్రిక్ టన్నుల హ్యాండ్లింగ్‌కు 2023–24లో 228 రోజులు పట్టగా.. 2024–25లో 224 రోజుల్లో పూర్తి చేసింది. తాజాగా.. తన రికార్డుని తానే తిరిగరాసిందని పోర్టు ఇన్‌చార్జ్ చైర్మన్ డా.అంగముత్తు తెలిపారు.

నలుగురు కౌన్సిలర్లు, 25 మంది టీడీపీ నాయకులపై ఫిర్యాదు

తాడిపత్రి టౌన్: తాడిపత్రిలోని పాతకోట కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం చేపట్టిన కోటి సంతకాల సేకరణ సందర్భంగా పార్టీ శ్రేణులపై దాడికి పాల్పడిన నలుగురు టీడీపీ కౌన్సిలర్లతో పాటు 25 మంది టీడీపీ నాయకులపై వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి ఎరుకల రామాంజనేయులు పట్టణ సీఐ ఆరోహణరావుకు ఫిర్యాదు చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాలతో కాలనీలో ప్రశాంతంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తుండగా.. మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున, జింకా లక్ష్మీదేవి, హాజీవలి, షేక్షాతో పాటు టీడీపీ నాయకులు రఘు, శంకర్, పాతకోట బబ్లూ, డిష్‌రాజు, బూర్గల రాము, ఓట్ల ప్రసాద్, పాతకోట షబ్బీర్, పోరాట కాలనీ పెద్దయ్యతో పాటు మరికొందరు అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషిస్తూ రాళ్ల దాడికి తెగబడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జోగి రమేశ్ అరెస్టు బీసీల అణచివేతే..

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ గౌడ్

విజయపురిసౌత్/ మిర్యాలగూడ టౌన్: మాజీ మంత్రి, బీసీ కులానికి చెందిన జోగి రమేష్ అక్రమ అరెస్ట్ అమానుషమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన పల్నాడు జిల్లా మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో మీడియాతో మాట్లాడారు. కల్తీ మద్యం అక్రమకేసులో జోగి రమేష్‌ను దురుద్దేశపూర్వకంగానే ఇరికించారని, ఈ అరెస్ట్ కేవలం కక్ష సాధింపు చర్య అన్నారు. డైవర్షన్ రాజకీయాలలో భాగంగా జోగి రమేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. బీసీ కులంలో ఎదుగుతున్న రమేష్‌ను భయపెట్టాలని బీసీ కులాలు చూస్తూ ఊరుకోవని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకే మాజీ మంత్రి, బీసీ నేత జోగి రమేశ్‌ను... సీఎం చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆదివారం ఆరోపించారు. లేని లిక్కర్ కుంభకోణాలను సృష్టించి బీసీ నేతను అరెస్ట్ చేయించారని విమర్శించారు.

విశాఖలో యువ దంపతుల ఆత్మహత్య

మృతులు అనిత, వాసు

తాటిచెట్లపాలెం (విశాఖ) : నగరంలోని అక్కయ్యపాలెంలో యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భార్య అనిత, తల్లితో కలిసి సూరిశెట్టి వాసు అక్కయ్యపాలెం, దాలిరాజు సూపర్ మార్కెట్ సమీపంలో ఉంటున్నారు. ఏడాది క్రితం వీరికి పెళ్లయింది. ప్రస్తుతం అనిత ఏడో నెల గర్భిణి. ఏం జరిగిందో తెలీదుగానీ ఆదివారం వీరిద్దరూ విగతజీవులయ్యారు. వాసు ఫ్యాన్ హుక్‌కు ఉరేసుకుని చనిపోగా, అనిత మంచం మీద చనిపోయి ఉంది. ఉదయం వాసు తల్లి ఫంక్షన్ నిమిత్తం బయటకెళ్లి సాయంత్రం తిరిగొచ్చింది. తలుపు ఎంతసేపు కొట్టినా తీయకపోవడంతో అనుమానం వచ్చి, కిటికిలో నుంచి చూసి నిర్ఘాంతపోయింది. తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఇద్దరూ మరణించి కనిపించడంతో ఆమె స్పృహతప్పి పడిపోయింది. స్థానికంగా వాసు, అనితల ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. మరోవైపు.. అనిత గర్భంలో ఉన్న బిడ్డను బతికించేందకు పోలీసులు మృతురాలిని ఆస్పత్రికి తరలించారు. ఫోర్త్‌టౌన్ సీఐ ఉమాకాంత్ వివరాలు సేకరిస్తున్నారు.

సెలవులను హేతుబద్ధీకరించాలి

ప్రభుత్వానికి ఏపీ చాంబర్స్ విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వివిధ చట్టాల కింద ఇస్తోన్న సెలవులతో ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని, వీటన్నింటినీ హేతుబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ చాంబర్స్ విజ్ఞప్తి చేసింది. కార్మిక శాఖ (షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్), ఫ్యాక్టరీస్ చట్టం, సాధారణ పరిపాలన శాఖ (ప్రభుత్వ సెలవుల కోసం) బ్యాంకుల కోసం ఆర్బీఐ (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ యాక్ట్) కింద పలు విభాగాలకు విడివిడిగా సెలవులను జారీ చేస్తున్నారని, దీనివల్ల సెలవుల సంఖ్య, తేదీల్లో వ్యత్యాసాలు వస్తున్నాయని ఏపీ చాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి జాతీయ సెలవులు, ఉద్యోగుల వారి మత విశ్వాసాలకు అనుగుణంగా 23 రోజులు ఎంచుకునే విధంగా ఐచ్ఛిక సెలవులు, రంగాల వారీగా మే డే వంటి సెలవులను ప్రకటించాలని సీఎస్ విజయానంద్‌ను కోరారు.

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలి: యూటీఎఫ్

సాక్షి, అమరావతి: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను 'టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్' (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరించే విధానాలు పాటిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. టెట్ ప్రవేశ పెట్టకముందు నుంచే 2, 3 దశాబ్దాలుగా విజయవంతంగా సర్వీసునందిస్తున్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుని స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.

మండలి బీజేపీ పక్ష నేతగా సోము వీర్రాజు

సాక్షి, అమరావతి: శాసనమండలిలో బీజేపీ పక్ష నాయకుడిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు కొనసాగుతారని ఆ పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ సమక్షంలో ఎంపీ, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలు విజయవాడ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది.

సింగపూర్- మలేసియాలు ట్విన్ కంట్రీస్ కాదు... కానీ టూరిజం ప్రధానంగా కవలల్లాగ సరిపోలి ఉంటాయి. ఇండియా నుంచి టూర్ ప్యాకేజ్‌లు కలగలిసి ఉంటాయి. ఈ టూర్‌లో ఏమేమి చూడవచ్చు... అంటే లిస్ట్ పెద్దదే.

మలేసియాలో...

ఒక ఇండిపెండెన్స్ స్క్వేర్... మరో నేషనల్ మాన్యుమెంట్.
కింగ్స్ ప్యాలెస్ ఇస్తానా నెగారా...తళతళ మెరిసే ట్విన్ టవర్స్.
కుమారస్వామి కొలువైన బటూకేవ్స్...ప్రధాని కొలువైన పుత్రజయ.

సింగపూర్‌కి వస్తే...

దేశ చిహ్నం మెర్‌లయన్ పార్క్... సంతోషాల హరివిల్లు సెంటోసా.
హైబ్రీడ్ పూల ఆర్చిడ్ గార్డెన్... కోట్లాది వీక్షకుల యూనివర్సల్ స్టూడియోస్.
స్టార్ ఇమేజ్‌ల మేడమ్ టుస్సాడ్స్... పక్షుల నిలయం బర్డ్ ప్యారడైజ్.
ఒకసారి దుస్తులు సర్దుకుంటే... ఆరు రోజుల్లో రెండుదేశాలు తిరిగి రావచ్చు.

మలేసియా- సింగపూర్ ట్విన్ టూర్

1 రోజు

జీరో డే: సాయంత్రం 19.30 గంటలకు హైదరాబాద్ లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ లో టూర్ ఆపరేటర్‌లకు రిపోర్ట్ చేయాలి. పర్యాటకులకు స్వాగతం పలకడం, ఎయిర్‌పోర్ట్ ఫార్మాలిటీస్ పూర్తి చేయడం, విమానం ఎక్కడం. విమానం రాత్రి 11.10కి బయలుదేరుతుంది. తొలిరోజు ప్రయాణం సాగుతుంది. కానీ పర్యటన ఏమీ ఉండదు. కాబట్టి ఈ టూర్ ఐటెనరీలో తొలిరోజును జీరో డే గా గుర్తిస్తారు. రెండవ రోజును ఐటెనరీ తొలిరోజుగా గుర్తిస్తారు.

2 రోజు

ఫస్ట్ డే: ఉదయం 8.10 గంటలకు కౌలాలంపూర్ ఎయిర్‌పోర్టులో దిగడం. లగేజ్ తీసుకుని, ఎయిర్‌పోర్ట్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవాలి. ఎయిర్‌పోర్ట్ ఎగ్జిట్ గేట్ దగ్గర టూర్ ఆపరేటర్‌లు రిసీవ్ చేసుకుని హోటల్‌కు తీసుకెళ్తారు. గదిలో చెక్ ఇన్, రిఫ్రెష్‌మెంట్ తర్వాత విశ్రాంతి, మధ్యాహ్న భోజనం తర్వాత సైట్ సీయింగ్. ఫొటో స్టాప్ ఇండిపెండెన్స్ స్క్వేర్, కింగ్స్ ప్యాలెస్, నేషనల్ మాన్యుమెంట్, చాకొలేట్ హోల్‌సేల్ షాప్, పెట్రోనాస్ ట్విన్ టవర్స్. ఇండియన్ రెస్టారెంట్‌లో డిన్నర్ చేసి హోటల్‌కు చేరడం. రాత్రి బస కౌలాలంపూర్.

స్వాతంత్ర్యవేడుకల నేల

ఇండిపెండెన్స్ స్క్వేర్ అనేది మలేసియా దేశ గర్వకారణం. బ్రిటిష్ పాలన నుంచి మలేసియా విముక్తి పొందిన రోజు అంటే... 1957, ఆగస్టు 31వ తేదీన యునైటెడ్ కింగ్‌డమ్ పతాకాన్ని అవనతం చేసి అదే స్థానంలో మలేసియా పతాకాన్ని ఎగురవేశారు. అప్పటి నుంచి దీనికి ఇండిపెండెన్స్ స్క్వేర్ అనే పేరు వచ్చింది. ఏటా ఆ దేశ స్వాతంత్ర్యదినోత్సవరం రోజున ఇక్కడే జాతీయపతాకావిష్కరణ జరుగుతుంది.

రాజప్రాసాదం

కౌలాలంపూర్‌లో రాజప్రాసాదం పేరు ఇస్తానా నెగారా. ఈ కింగ్స్ ప్యాలెస్ ఉన్న ప్రదేశం జలన్ ఇస్తానా. 13 ఎకరాల్లో విస్తరించిన ప్యాలెస్ ఇది. రాజు నివసిస్తాడు. ఈ ప్యాలెస్‌ది పల్లడియన్ స్టైల్ ఆర్కిటెక్చర్. రాజురాణి ప్రజలకు దర్శనమిస్తే హాల్‌లో సింహాసనాలు రెండు ఉంటాయి. ఇక్కడి పదాలు భారతీయతకు దగ్గరగా ఉన్నట్లే అనిపిస్తాయి. సింహాసనాన్ని సింగాహ్సాన అంటారు. నేషనల్ మాన్యుమెంట్ దేశభక్తికి ప్రతీక. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిన సైనికుల గౌరవార్థం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహానికి ప్రపంచ రికార్డు ఉంది. వరల్డ్స్ టాలెస్ట్ బ్రాంజ్ ఫ్రీ స్టాండింగ్ స్కల్ప్చర్ ఇది.

నాటి రికార్డ్ టవర్స్

స్టీల్, గ్లాస్‌తో నిర్మించిన పెట్రోనాస్ ట్విన్ టవర్స్ తళతళలాడుతూ కౌలాలంపూర్ నలుమూలలకూ కనిపిస్తుంటాయి. 88 అంతస్థుల నిర్మాణం. 86వ అంతస్థులో అబ్జర్వేటరీ డెక్ ఉంది. ఇక్కడికి పర్యాటకులను అనుమతిస్తారు. మలేసియాలోని ప్రధాన వ్యాపార సంస్థల కార్యాలయాలు ఇందులోనే ఉన్నాయి. వీటిని 1998లో నిర్మించారు. నిర్మించినప్పటి నుంచి 2004 వరకు వరల్డ్ టాలెస్ట్ టవర్స్ అనే భుజకీర్తిని ధరించాయి. దీని నిర్మాణానికి మోడల్ స్ట్రక్చర్ మనదేశ రాజధాని ఢిల్లీలోని కుతుబ్ మినారే.

3 రోజు

సెకండ్ డే: బ్రేక్‌ఫాస్ట్ తర్వాత బటూ కేవ్స్‌కు ప్రయాణం. బటూ కేవ్స్ విహారం తర్వాత గెంటింగ్ హైలాండ్స్ సందర్శనం. తిరిగి కౌలాలంపూర్‌కి చేరి ఇండియన్ రెస్టారెంట్‌లో డిన్నర్ తర్వాత బస చేసిన హోటల్ దగ్గర డ్రాప్ చేస్తారు. రాత్రి బస అక్కడే.

మలేసియా కుమారస్వామి

మలేసియాలో బటూ కేవ్స్ పరిసరాల్లోకి వెళ్లగానే తమిళం వినిపిస్తుంది. మనదేశంలో తమిళనాడులో అడుగు పెట్టినట్లు ఉంటుంది. మురుగా అని తరచూ వినిపిస్తూంటుంది. ఇక్కడున్న మురుగన్ ఎత్తు 140 అడుగులు. బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఉంటాడు. మనం కుమారస్వామిగా పిలిచే దైవమే మురుగన్. కుమారస్వామిని గుండెల్లో పెట్టుకుని కొలిచే తమిళులు ఇక్కడ ఆకాశమంత రూపాన్నిచ్చారు. ఇరవై ఏళ్ల కిందట దాదాపు 20 కోట్లు ఖర్చయింది.

గాంబ్లింగ్ హైల్యాండ్స్

గెంటింగ్ హైల్యాండ్స్ అనేది మలేసియాలో ఉలుకాలి శిఖరం మీద ఉన్న పెద్ద థీమ్ పార్క్. గాంబ్లింగ్ అడ్డా. ఇక్కడ గాంబ్లింగ్‌కి అధికారికంగా అనుమతిస్తారు. పర్యాటకులు ఆ భారీ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను చూసి ఆనందించడానికి పరిమితం కావాలి. గెంటింగ్ హైల్యాండ్స్ సమీపంలో చిన్ స్వీ కేవ్స్ టెంపుల్ ఉంది. చైనా నిర్మాణాలను పోలి ఉంటుంది. అద్భుతమైన ఆర్కిటెక్చర్. ఆర్కిటెక్ట్‌లు, నిర్మాణ నిపుణులు, శిల్పకారులకు సలామ్ చేయాలనిపిస్తుంది.

4 రోజు

థర్డ్ డే: బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోటల్ గది చెక్ అవుట్ చేసి బయలుదేరాలి. పుత్రజయకు ప్రయాణం. లంచ్ తర్వాత రోడ్డు మార్గాన సింగపూర్‌కు ప్రయాణం. సింగపూర్‌లోని ఇండియన్ రెస్టారెంట్‌లో రాత్రి భోజనం తర్వాత హోటల్ దగ్గర డ్రాప్ చేస్తారు. హోటల్ గదిలో చెక్ ఇన్, రాత్రి బస సింగపూర్‌లో.

ప్రధాన నగరం

పుత్రజయ నగరం మలేసియాలో కొత్త నగరం. రాజధాని కౌలాలంపూర్ రద్దీ అయిన నేపథ్యంలో కట్టిన నగరం ఇది. దేశ ప్రధానమంత్రి కార్యాలయం, అధికారిక నివాస భవనం పుత్రజయలోనే ఉన్నాయి. ముస్లిం జనాభా 97 శాతం, హిందూ జనాభా ఒక శాతం ఉన్న దేశంలో కొత్తగా కట్టిన రాజధాని నగరానికి పుత్రజయ అనే పేరు పెట్టడం ఆశ్చర్యమే. మలేసియా దేశం సంస్కృత మూలాల మీద విలసిల్లిన జనావాసం కావడం కూడా ఇందుకు ఒక కారణమే. సాంస్కృతిక సమ్మేళనం ప్రభావం భాష, పేర్లలో వ్యక్తముతుంటుందనడానికి నిదర్శనం ఇది. ప్రస్తుతం ఇది మలేసియాలో రాజధాని నగరమంత ప్రధానమైన నగరం.

ఇండియా టూ సింగపూర్ వయా మలేసియా

సింగపూర్, మలేసియాలను కవర్ చేసే ఈ ఆరు రోజుల టూర్ పేరు 'మ్యాజికల్ మలేసియా వింత్ సింగపూర్ సెన్సేషన్ ఎక్స్ హైదరాబాద్'. టూర్ కోడ్ : ఎస్‌హెచ్‌ఓ1.

ప్రయాణం ఎప్పుడు?

డిసెంబర్ 11వ తేదీ మొదలవుతుంది. ఎస్‌క్యూ – 523/104 విమానం రాత్రి 23.10 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణం 17వ తేదీన. ఎస్‌క్యూ–522 విమానం సింగపూర్‌లో రాత్రి 20.00 గంటలకు బయలుదేరి 21.55 గంటలకు హైదరాబాద్‌కు చేరుతుంది.

టారిఫ్ ఇలాగ!

సింగిల్ షేరింగ్‌లో ఒకరికి 1,56,900 రూపాయలు, డబుల్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి 1,29,250 ట్రిపుల్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి 1,29,000 రూపాయలు.

ప్యాకేజ్‌లో ఏమేమి వర్తిస్తాయి?

విమానం టికెట్‌లు, త్రీ స్టార్ హోటల్ బస, 5 బ్రేక్‌ఫాస్ట్‌లు, 6 లంచ్‌లు, 7 డిన్నర్‌లు. ఐటెనరీలో ఉదహరించిన ప్రదేశాల పర్యటన, గైడ్ సౌకర్యం, ట్రావెల్ ఇన్సూరెన్స్ (80 ఏళ్ల లోపు వారికి) మలేసియా, సింగపూర్ వీసా చార్జ్‌లు

ఏమేమి వర్తించవు?

మెనూలో లేని భోజనాలు, డ్రింకులు ఆర్డర్ చేస్తే వాటికి ప్యాకేజ్‌తో సంబంధం లేకుండా టూరిస్టులు విడిగా డబ్బు చెల్లించాలి. గైడ్‌లు, డ్రైవర్‌లకు ఇచ్చే టిప్పులు.

ఏమేమి ఉండాలి?

పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ ఒరిజినల్స్ ఉండాలి. పాస్‌పోర్ట్ వాలిడిటీ రిటర్న్ జర్నీ నాటికి ఆరు నెలలకు తక్కువ కాకుండా ఉండాలి.

5 రోజు

ఫోర్త్ డే: బ్రేక్‌ఫాస్ట్ తర్వాత సింగపూర్ సిటీ టూర్. ఆర్చిడ్ గార్డెన్, మెర్‌లయన్ పార్క్, సింగపూర్ ఫ్లైయర్ రైడ్. లంచ్ తర్వాత కేబుల్ కార్‌లో సెంటోసా కు చేరాలి. మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం, ఐఓఎస్, వింగ్స్ ఆఫ్ టైమ్ ఫస్ట్ షో వీక్షణం. ఇండియన్‌రెస్టారెంట్‌లో డిన్నర్ తర్వాత హోటల్ దగ్గర డ్రాప్ చేస్తారు. రాత్రి బస సింగపూర్‌లోనే.

హైబ్రీడ్ గార్డెన్

సింగపూర్ ఆర్చిడ్ గార్డెన్ మామూలు పూలతోట కాదు. ఈ గార్డెన్‌కు ప్రత్యేకమైన హోదా ఉంది. దీని పూర్తి పేరు నేషనల్ ఆర్చిడ్ గార్డెన్. దేశంలో ఎత్తైన ప్రదేశంలో విస్తరించి ఉంది. కొండ మీద బొటానికల్ గార్డెన్‌కి గుండె వంటిది ఈ ఆర్చిడ్ గార్డెన్. బొటానికల్ గార్డెన్‌లోని కోర్ ఏరియా అని చెప్పవచ్చు. రంగుల కలలా అనిపిస్తుంది. గార్డెన్‌లో విహరించినంత సేపూ రంగుల పూలను విభ్రమగా చూస్తాం. కానీ గార్డెన్ విహారం తర్వాత ఒక చోట కూర్చుని గార్డెన్ మొత్తాన్ని లాంగ్ షాట్‌లో చూస్తూ సింహావలోకనం చేసుకుంటే ఏదో మిస్ అయినట్లు అనిపిస్తుంది. ఆలోచించగా ఆలోచించగా ఈ పూలకు వాసనలు లేవనే వాస్తవం స్ఫురిస్తుంది. పూలన్నీ హైబ్రీడ్ వంగడాలే. కనువిందు చేయడంలో ఏ కొరతా ఉండదు.

సింహంచేప

ఈ పదం ఎంత విచిత్రంగా ధ్వనిస్తుందో ఈ శిల్పం కూడా అలాగే ఉంటుంది. దిగువ భాగం చేప ఆకారం, పై భాగం సింహం ఆకారంతో మిళితమై ఉంటుంది. ఇది మెర్‌లయన్ పార్కులో ఉంది, ఈ శిల్పం సింగపూర్ పర్యాటక చిహ్నం. ఇక సింగపూర్ ఫ్లయర్ రైడ్ లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియెన్స్ అని చెప్పవచ్చు. ఇది కేవలం ఐదు వందల అడుగుల ఎత్తులో తిరిగే జెయింట్‌వీల్ మాత్రమే కాదు, ఏసీ జెయింట్ వీల్. ఇక్కడ పర్యటిస్తుంటే ఈ దేశ పర్యాటకరంగం దేశంలో ఏ ఒక్క అంశాన్నీ వదిలి పెట్టకుండా అభివృద్ధి చేసిందనపిస్తుంది.

సెంటోసా టుస్సాడ్స్

సెంటోసా ఐలాండ్ అంటే సింగపూర్‌లో రిలాక్సేషన్, రిక్రియేషన్ హబ్. మేడమ్ టుస్సాడ్స్ వ్యాక్స్ మ్యూజియం కూడా ఈ దీవిలోనే ఉంది. మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియాలు ప్రపంచంలో అనేక దేశాల్లో ఉన్నాయి. సింగపూర్‌లో ఉన్నది ఏడవ బ్రాంచ్. ఇంకా ఈ దీవిలో గోల్ఫ్ కోర్సులు, హోటళ్లు, రిసార్టులు, యూనివర్సల్ స్టూడియో. థీమ్ పార్కులు, మెరీనా బే సాండ్స్ విహారాలన్నీ కలిసి సింగపూర్ టూర్ అంటే నెక్స్ లెవెల్ అనే ఫీలింగ్‌నిస్తాయి. కేబుల్ కార్‌లో ప్రయాణిస్తూ ఐలాండ్‌లో వీటన్నింటినీ విహంగవీక్షణం చేయవచ్చు. మలేసియాలో ఉన్నట్లు సింగపూర్‌లో కూడా ప్రదేశాల పేర్లు సంస్కృత మూలాలతో ఉన్నాయి. సెంటోసా అనే పదానికి మూలం కూడా సంస్కృతమే. సంతోష అనే పదం నుంచి వచ్చింది. ఈ దీవిలో ఇప్పటి వరకు చూసినవన్నీ ఒక ఎత్తయితే... వింగ్స్ ఆఫ్ ఫైర్ పేరుతో జరిగే క్రాకర్స్ ఫెస్ట్ మరో ఎత్తు.

6 రోజు

ఫిఫ్త్ డే: బ్రేక్‌ఫాస్ట్ తర్వాత యూనివర్సల్ స్టూడియోస్‌కి ప్రయాణం. స్టూడియోస్ విజిట్ తర్వాత గార్డెన్స్ విహారం, సింగపూర్ బే, డోమ్స్ విజిట్. ఇండియన్ రెస్టారెంట్‌లో భోజనం తరవాత హోటల్ దగ్గర డ్రాపింగ్. రాత్రి బస సింగపూర్‌లోనే.

సంతోషాల దీవి

సెంటోసా ఐలాండ్ విహారం ఒక రోజులో పూర్తయ్యేది కాదు. యూనివర్సల్ స్టూడియోస్‌లో ఉన్న థీమ్ పార్క్‌ల కోసం కొన్ని గంటలు కేటాయించాలి. ఇందులో 24 రకాల రైడ్‌లుంటాయి. ఓ యాభై ఏళ్లు దాటిన వాళ్లకు ఏ రైడ్ అయినా ఒకటే అన్నట్లు ఉంటుంది, కానీ ఇరవై ఏళ్ల వాళ్లకు ప్రతి రైడ్‌నీ ఎంజాయ్ చేస్తే తప్ప టూర్ ఇచ్చే సంపూర్ణమైన సంతోషాన్ని ఫీలవ్వలేదు. ఆసియా ఖండం అంతటిలో ఇలాంటి థీమ్ పార్క్ స్టూడియో మరొకటి లేదు. ఆసియా వాసుల మాత్రమే కాదు, ప్రపంచ దేశాలన్నీ సింగపూర్‌ని మంచి టూరిస్ట్ డెస్టినేషన్‌గా చూస్తాయి. అందుకే ఏడాదికి నాలుగు కోట్ల మంది ఈ యూనివర్సల్ స్టూడియోస్‌కి వస్తారు. ఇక ఇక్కడ సముద్ర తీరాన బే గార్డెన్స్, డోమ్స్ పేరుతో చాలా ఉద్యానవనాలుంటాయి. ఉన్న కొద్దిపాటి నేలను పర్యాటకమే ప్రధానంగా అభివృద్ధి చేసుకుని చక్కటి రాబడిని చూస్తోందీ దేశం అనడంలో ఎటువంటి సందేహం లేదు.

7 రోజు

సిక్స్త్ డే: బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోటల్ గది చెక్ అవుట్ చేసి బర్డ్ ప్యారడైజ్‌కి ప్రయాణం. లంచ్, షాపింగ్ తర్వాత నిర్వాహకులు పర్యాటకులను సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేస్తారు. రాత్రి ఎనిమిది గంటలకు హైదరాబాద్ విమానం ఎస్‌క్యూ– 522 బయలుదేరుతుంది.

పక్షుల స్వర్గం

బర్డ్స్ ప్యారడైజ్... నలభై ఎకరాల్లో విస్తరించిన పక్షిధామం ఇది. పక్షుల స్వర్గధామం అనే పేరు అక్షరాలా నిజం. ప్రపంచంలోని అన్ని రకాల వాతావరణాల్లో జీవించే పక్షిజాతులన్నీ ఇక్కడ కనిపిస్తాయి. ఆ పక్షుల కోసం వాటికి అనువైన వాతావరణంతో గూళ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ పర్యటించేటప్పుడు చేయాల్సింది నేలను, నింగినీ చూసుకుంటూ నడవడం కాదు, చెట్ల కొమ్మల మీద కూర్చుని కువకువలాడుతున్న పక్షుల కోసం తలెత్తి కళ్లు విప్పార్చుకుని చూస్తూ సాగిపోవాలి. ఒక పక్షి ఉన్నట్లు మరో పక్షి ఉండదు. వాటి రెక్కలకు ప్రకృతి అద్దిన రంగులు గాఢంగా ఆకర్షణీయంగా ఉంటాయి.



- వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

వ్యాపారమన్నాక నష్టాలు తప్పవు. కానీ వాటితో నేర్చుకున్న పాఠాలు శాశ్వత లాభాలు.
- ఎలాన్ మస్క్, అమెరికన్ వ్యాపార దిగ్గజం

ఫలితాలు, ట్రేడ్ డీల్స్ కీలకం

- ఆర్థిక గణాంకాలకూ ప్రాధాన్యం
- మార్కెట్ల ట్రెండ్‌పై విశ్లేషకులు
- ఈ వారం ట్రేడింగ్ 4 రోజులే
- క్యూ2 జాబితాలో దిగ్గజాలు

ఇకపై వడ్డీ రేట్ల కోతకు చెక్ పెట్టనున్నట్లు యూఎస్ కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ సంకేతాలు ఇవ్వడంతో గత వారం చివర్లో మార్కెట్లు డీలా పడ్డాయి. అయితే గత నెలలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐలు) అమ్మకాలు వీడి కొనుగోళ్ల యూటర్న్ తీసుకోవడం సెంటిమెంటుకు బలాన్నిచ్చినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ వారం సైతం క్యూ2 ఫలితాలు మార్కెట్లపై ప్రభావం చూపనున్నట్లు అభిప్రాయపడ్డారు. వివరాలు చూద్దాం..
- సాక్షి బిజినెస్ డెస్క్

దేశీ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ఈ వారం నాలుగు రోజులకే పరిమితంకానుంది. గురునానక్ జయంతి సందర్భంగా బుధవారం (5న) మార్కెట్లు పనిచేయవు. ఇప్పటికే జోరందుకున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) రెండో త్రైమాసిక ఫలితాల సీజన్ ముగింపునకు రానుంది. ఈ వారం సైతం పలు దిగ్గజాలు జూలై–సెప్టెంబర్(క్యూ2) పనితీరు వెల్లడించనున్నాయి. జాబితాలో మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్, పీఎస్‌యూ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ, ఆటో దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రాసహా.. అదానీ పోర్ట్స్, టైటన్ కంపెనీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బజాజ్ ఆటో, హిందాల్కో తదితరాలు చేరాయి. దీంతో దిగ్గజాల క్యూ2 ఫలితాలపై ఇన్వెస్టర్లు దృష్టి పెట్టనున్నట్లు రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ ఎస్‌వీపీ అజిత్ మిశ్రా పేర్కొన్నారు.

పీఎంఐ గణాంకాలు

దేశీయంగా అక్టోబర్ నెలకు హెచ్‌ఎస్‌బీసీ తయారీ, సర్వీసులు తదితర పీఎంఐ గణాంకాలు ఈ వారం వెలువడనున్నాయి. మరోపక్క యూఎస్ వ్యవసాయేతర ఉపాధి, తయారీ పీఎంఐ, సర్వీసుల ఐఎస్ఎం గణాంకాలు సైతం వెల్లడికానున్నాయి. ఈ వారం మార్కెట్ల ట్రెండ్‌లో గణాంకాలు కీలకంగా నిలవనున్నట్లు ఆన్‌లైన్ ట్రేడింగ్, వెల్త్ టెక్ సంస్థ ఎన్‌రిచ్ మనీ సీఈవో ఆర్. పొన్ముడి తెలియజేశారు. ఈ గణాంకాలతోపాటు యూఎస్‌తో చైనా, భారత్ నిర్వహిస్తున్న వాణిజ్య టారిఫ్‌లపై చర్చలు సెంటిమెంటుపై ప్రభావం చూపనున్నట్లు జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ పేర్కొన్నారు.

ఇతర అంశాలు

దేశీ స్టాక్ మార్కెట్లపై **క్యూ2 ఫలితాలు, ఆర్థిక** గణాంకాలు, వాణిజ్య **చర్చలతోపాటు.. పలు** ఇతర అంశాలు సైతం **ప్రభావం చూపనున్నట్లు** విశ్లేషకులు వివరించారు. **రష్యా చమురుపై** యూఎస్ ఆంక్షలు, ఒపెక్ **ఉత్పత్తి ప్రణాళికలు** వంటి అంశాలు ముడి**చమురు ధరలను** ప్రభావితం చేస్తున్నట్లు **పేర్కొన్నారు.** మరోవైపు ఆరు ప్రధాన **కరెన్సీ**లతో మారకంలో **యూఎస్** డాలరు క్రమంగా **బలప**డుతున్న అంశాన్ని ప్రస్తా**విం**చారు. డాలరు ఇండె**క్స్** 99.72ను తాకడం ద్వా**రా** 100కు చేరువైనట్లు తెలియజేశారు. దీంతో దేశీ కరెన్సీ బలహీనపడు**తోంది. డాలరుతో మారకంలో 89 సమీపానికి నీరసించింది. చమురు ధరలు పుంజుకోవడానికి తోడు రూపాయి బలహీనపడితే దిగుమతుల బిల్లు** పెరిగి వాణిజ్య లోటు మరింత పెరిగేందుకు దారితీస్తుందని వివరించారు.

గత వారమిలా

పలు ఆటుపోట్ల మధ్య గత వారం దేశీ స్టాక్ మార్కెట్లు నికరంగా బలహీనపడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 273 పాయింట్లు(0.3 శాతం) క్షీణించి 83,939 వద్ద నిలిచింది. ఎన్ఎస్ఈ ఇండెక్స్ నిఫ్టీ సైతం 73 పాయింట్ల(0.3 శాతం) నష్టంతో 25,722 వద్ద స్థిరపడింది. అయితే చిన్న షేర్లకు డిమాండ్ కొనసాగడంతో బీఎస్ఈ మిడ్ క్యాప్ 1 శాతం బల**పడగా**.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7 **శాతం** పుంజుకుంది.

సాంకేతిక అంచనాలివీ

గత వారం కార్పొరేట్ ఫలితాలు, జీఎస్‌టీ సంస్కరణలు, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై **అంచ**నాలతో దేశీ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా **ప్రారంభ**మయ్యాయి. అయితే ఫెడ్ తదుపరి రేట్ల కోతకు చెక్ పెట్టనున్నట్లు తాజా పాలసీ సమీక్షలో సంకేతమివ్వడంతో సెంటిమెంటు బలహీనపడింది. వెరసి దేశీ స్టాక్ మార్కెట్లు నికరంగా స్వల్ప నష్టాలతో ముగిశాయి. అయితే పటిష్ట కార్పొరేట్ ఫలితాలు, ప్రోత్సాహకర గణాంకాలు వంటి అంశాలు మార్కెట్లకు బలాన్నివ్వనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. సాంకేతికంగా చూస్తే నిఫ్టీ ఇటీవల 26,100 పాయింట్ల వద్ద అవరోధాలు(రెసిస్టెన్స్) ఎదుర్కొంటోంది. వెరసి 26,000 పాయింట్లకు ఎగువన బలమైన కొనుగోళ్ల మద్దతు లభించడం లేదని విశ్లేషకులు పేర్కొన్నారు. ఫలితంగా మరోసారి ఈ స్థాయిలో బలహీనపడితే.. 25,600 దిగువకు చేరవచ్చని తెలియజేశారు. 25,400–350 పాయింట్ల స్థాయిలో మద్దతు లభించవచ్చని అంచనా వేశారు. ఇక సెన్సెక్స్ సైతం 85,100 పాయింట్ల నుంచి వెనకడుగు వేసింది. అయితే మరోసారి 85,000 స్థాయిని అధిగమించేందుకు వీలుంది. ఒకవేళ బలహీనపడితే సమీప భవిష్యత్‌లో 83,300–83,000 పాయింట్లకు చేరవచ్చు.

పెట్టుబడులవైపు ఎఫ్‌పీఐలు

అక్టోబర్‌లో రూ. 14,610 కోట్లు

గత మూడు నెలలుగా దేశీ స్టాక్స్‌లో విక్రయాలకే ప్రాధాన్యమిస్తున్న విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐలు) గత నెల(అక్టోబర్)లో నికర అమ్మకందారులుగా యూటర్న్ తీసుకున్నారు. వెరసి అక్టోబర్‌లో రూ. 14,610 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. యూఎస్ వడ్డీ రేట్ల కోత అంచనాలు, యూఎస్, భారత్ మధ్య వాణిజ్య చర్చలపై ఆశలు, దేశీ కార్పొరేట్ల పటిష్ట ఫలితాలు వంటి అంశాలు ఇందుకు దోహదపడినట్లు విశ్లేషకులు తెలియజేశారు. అంతకుముందు నెల(సెప్టెంబర్)లో ఎఫ్‌పీఐలు నికరంగా దేశీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ. 23,885 కోట్ల పెట్టుబడులు వెనక్కి తీసుకోగా.. డిపాజిటరీల గణాంకాల ప్రకారం ఆగస్ట్‌లో రూ. 35,000 కోట్లు, జూలైలో రూ. 17,700 కోట్లు చొప్పున విక్రయాలు చేపట్టారు. అయితే జీఎస్‌టీ సంస్కరణలు తదితర పలు సానుకూల పరిస్థితుల నేపథ్యంలో ఎఫ్‌పీఐలు గత వారం తిరిగి దేశీయంగా పెట్టుబడుల బాట పట్టినట్లు నిపుణులు తెలియజేశారు. **కాగా.. ఈ కేలండర్ ఏడాది(2025)లో ఇప్పటివరకూ చూస్తే ఎఫ్‌పీఐలు నికరంగా దేశీ స్టాక్స్‌లో రూ. 1.4 లక్షల కోట్ల విలువైన అమ్మకాలు చేపట్టడం గమనార్హం!**

బిజినెస్ రీల్

ఇన్వెంటరీ ఆధారిత ఈ-కామర్స్‌లోకి ఎఫ్‌డీఐ

ఎగుమతులకు అనుమతించే ప్రతిపాదన

న్యూఢిల్లీ: ఇన్వెంటరీ ఆధారిత ఈ–కామర్స్ ఎగుమతుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతించే ప్రతిపాదనను కేంద్ర వాణిజ్య శాఖ తీసుకొచ్చింది. దీనిపై పలు కేంద్ర ప్రభుత్వ విభాగాలను అభిప్రాయాలు తెలియజేయాలని కోరింది. దీనివల్ల ఈ–కామర్స్ ఎగుమతులను గణనీయంగా పెంచుకోవచ్చని, అదే సమయంలో దేశీయంగా చిన్న వర్తకుల ప్రయోజనాలను కాపాడుకోవచ్చన్నది కేంద్రం ఉద్దేశ్యంగా ఉంది. దేశంలో తయారైన వాటికి సంబంధించి దీన్ని అమలు చేయాలనుకుంటోంది. ప్రస్తుతం ఇన్వెంటరీ ఆధారిత ఈ–కామర్స్ రంగంలో ఎఫ్‌డీఐలకు అనుమతి లేదు. ఇన్వెంటరీ నమూనా అంటే.. విక్రేతల (సెల్లర్స్) స్థానంలో ఈ–కామర్స్ సంస్థలు ఉత్పత్తులను తమ పుస్తకాల్లో కలిగి ఉంటాయి. దీంతో ఈ–కామర్స్ సంస్థలు కేవలం ప్లాట్‌ఫామ్ మాదిరిగా కాకుండా విక్రతలుగానూ వ్యవహరించొచ్చు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు మార్కెట్‌ప్లేస్ (కొనుగోలుదారులు, విక్రయదారులకు మధ్యవర్తిత్వ వేదిక)గానే వ్యవహరిస్తున్నాయి. ఈ తరహా సంస్థల్లోకి 100 శాతం ఎఫ్‌డీఐకి ఆటోమేటిక్ మార్గంలో (అనుమతులు అవసరం లేని) అనుమతి ఉంది. ఈ–కామర్స్ సంస్థలు కేవలం ఎగుమతులకు సంబంధించిన ఇన్వెంటరీ కలిగి ఉంటే తమకు అభ్యంతరం లేదని కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్ గత నెలలో ప్రకటించడం గమనార్హం. ఈ–కామర్స్ ఎగుమతులు ప్రస్తుతం 2 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్నాయి. అదే చైనా నుంచి ఈ–కామర్స్ ఎగుమతులు 350 బిలియన్ డాలర్లుగా ఉండడం గమనార్హం. దీంతో కేంద్ర ప్రభుత్వం.. తాజా ప్రతిపాదన తీసుకురావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజీలో ఎస్‌బీఐ

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజీ ఐఎఫ్ఎస్‌సీలో స్పెషల్ కేటగిరీ క్లయింటుగా చేరినట్లు వెల్లడించింది. నిరాటంకమైన బులియన్ లావాదేవీల నిర్వహణకు, ఐబీఎక్స్ ద్వారా పసిడిని దిగుమతి చేసుకునే జ్యుయలర్లు, బులియన్ డీలర్లు మొదలైన వారికి తోడ్పాటు అందించేందుకు ఇది ఉపయోగపడనున్నట్లు పేర్కొంది. ఆర్థిక సేవల్లోనే కాకుండా బులియన్ దిగుమతులను కూడా తీర్చిదిద్దడంలో బ్యాంకు కీలకంగా వ్యవహరించేందుకు ఇది దోహదపడుతుందని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

3-11-2025

విశాఖ	570-00
చిత్తూరు	593-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	580-00
విజయవాడ	575-00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	570-00
వరంగల్	572-00
రిటైల్ ధర	6.30

సమతూకమైన పోర్ట్‌ఫోలియోకు
ఇన్‌కం–ఆర్బిట్రేజ్ ఫండ్స్

దేవాంగ్ షా, హెడ్ ఫిక్సిడ్ ఇన్‌కం, యాక్సిస్ మ్యుచువల్ ఫండ్

ధరల పెరుగుదల, మారిపోతున్న ఆర్థిక లక్ష్యాలు, అంతటా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఇటు స్థిరంగా ఉంటూ అటు సమర్థంగా పనిచేయగలిగే విధంగా సమతౌల్యతను పాటించే సాధనాల కోసం ఇన్వెస్టర్లు అన్వేషిస్తున్నారు. సాంప్రదాయ పెట్టుబడి సాధనాల్లో సాధారణంగా, – అయితే భద్రత, లేకపోతే వృద్ధి – ఇలా ఏదో ఒక దాన్నే ఎంచుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. కానీ ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్‌వోఎఫ్) హైబ్రిడ్ విధానాన్ని అందిస్తాయి. మార్కెట్ టైమింగ్‌పై లేదా డైనమిక్ మార్పులపైన ఆధారపడకుండా ఇటు డెట్ అటు ఆర్బిట్రేజ్ వ్యూహాల సామర్థ్యాల మేళవింపుగా ఇది ఉంటుంది. తక్కువ ఒడిదుడుకులతో మెరుగైన రాబడులు అందిస్తాయని వీటికి పేరుంది. కాబట్టే, మధ్యకాలిక వ్యవధికి లిక్విడిటీ, పన్ను ఆదా ప్రయోజనాలు, పెట్టుబడి సంరక్షణను కోరుకునే ఇన్వెస్టర్లకు ఇవి ఆసక్తికరంగా ఉండగలవు.

ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ఎఫ్‌వోఎఫ్‌లు

ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్‌వోఎఫ్) స్వరూపం ప్రత్యేకంగా ఉంటుంది. ఇవి ప్రధానంగా నిర్దిష్ట డెట్ ఆధారిత ఫండ్స్‌లో (65 శాతం వరకు), మిగతా మొత్తాన్ని ఆర్బిట్రేజ్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తాయి. డెట్ సాధనాల స్థిరత్వాన్ని, అలాగే ఈక్విటీ మార్కెట్లలో ధరల్లో స్వల్పకాలిక తేడాలను ఒడిసిపట్టుకుని, అధిక రాబడులు అందించగలిగే ఆర్బిట్రేజ్ వ్యూహాన్ని కలగలిపి మెరుగైన ఫలితాలను అందించడం ఈ వ్యూహం లక్ష్యం. ఫైనాన్స్ చట్టం 2024 (నం.2) కింద ఏదైనా ఎఫ్‌వోఎఫ్ తన పోర్ట్‌ఫోలియోలో 35 శాతం నుంచి 65 శాతం వరకు మొత్తాన్ని ఆర్బిట్రేజ్ స్కీములకు (పన్ను విధింపునకు సంబంధించి వీటిని ఈక్విటీగా పరిగణిస్తారు) కేటాయిస్తే, దాన్ని నాన్–స్పెసిఫైడ్ మ్యుచువల్ ఫండ్‌గా వ్యవహరిస్తారు. ఈ వర్గీకరణ వల్ల ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ఫండ్స్ ప్రత్యేకమైన పన్నుపరమైన ప్రయోజనాన్ని కూడా అందిస్తాయి. అదేమిటంటే, యూనిట్లను రెండేళ్లు లేదా అంతకు మించిన వ్యవధికి అట్టే పెట్టుకునే ఇన్వెస్టర్లకు ఇండెక్సేషన్ ప్రయోజనాలతో 12.5% ట్యాక్స్ రేటు వర్తిస్తుంది. సాధారణంగా హోల్డింగ్ పీరియడ్‌తో సంబంధం లేకుండా ఇన్వెస్టర్ శ్లాబ్ రేట్‌కి తగ్గట్లుగా షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ వర్తించే సంప్రదాయ సాధనాలతో పోలిస్తే ఇది పన్ను ఆదా ప్రయోజనాలను కల్పిస్తుంది. 2–5 ఏళ్ల మధ్యకాలిక పెట్టుబడి వ్యవధికి ఇన్వెస్ట్ చేసే ఇన్వెస్టర్లకు ఈ ఫండ్స్ అనువైనవి. ఒక మోస్తరు సంపద వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంటూనే, మూలధనాన్ని కాపాడుకునేందుకు తక్కువ రిస్కులున్న సాధనాల కోసం అన్వేషించే మదుపరులకు ఇవి ఉపయోగకరం. పెద్దగా రిస్క్ తీసుకోకుండా, ఫిక్సిడ్ ఇన్‌కం సాధనాల్లో పెట్టుబడుల్లో వైవిధ్యాన్ని కోరుకునే వారు పోర్ట్‌ఫోలియోను తీర్చిదిద్దుకునేందుకు ఇవి సహాయకరం .

ప్రస్తుతం వడ్డీ రేట్లు మారుతుండటం, అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఆర్థిక విధానాలు మారిపోతుండటం తదితర పరిస్థితులను ఎదుర్కొంటూ ముందుకెళ్లే క్రమంలో ఇన్వెస్టర్లకు ఈ పెట్టుబడి వ్యూహం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

స్థిరమైన ఆదాయం: మార్కెట్ షాక్‌లను తట్టుకునేందుకు డెట్ సాధనం ఉపయోగపడుతుంది. నమ్మకోతగిన ఆదాయ వనరుగా నిలుస్తుంది. అలాగే ఈక్విటీల్లో పెట్టుబడులపరంగా ఎదురయ్యే ఒడిదుడుకులను తగ్గిస్తుంది.

సరళతరం, లిక్విడిటీ: లాకిన్ పీరియడ్‌లు ఉండే సంప్రదాయ సొల్యూషన్స్‌తో పోలిస్తే ఈ ఫండ్స్ సాధారణంగా మరింత మెరుగైన లిక్విడిటీని ఆఫర్ చేస్తాయి. భారీ పెనాల్టీల భారం లేకుండా కావాల్సినప్పుడు తమ యూనిట్లను రిడీమ్ చేసుకునేలా ఇన్వెస్టర్లకు వెసులుబాటు కల్పిస్తాయి.

ప్రాక్టికల్ ప్రయోజనాలు: నిర్దిష్ట డెట్, ఆర్బిట్రేజ్ స్కీముల మధ్య కేటాయింపులను ఫండ్ మేనేజరే అటూ, ఇటూ మారుస్తుండటం వల్ల (ఫండ్ ఆఫ్ ఫండ్ స్వభావరీత్యా) ఇన్వెస్టరుపై ట్యాక్స్ లయబిలిటీ ఉండకపోవడమనేది ఈ తరహా ఫండ్ ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి. ఎఫ్ఓఎఫ్ స్వరూపరీత్యా అంతర్గతంగానే ఈ మార్పులు జరగడం వల్ల, యూనిట్లను రిడీమ్ చేసుకున్నప్పుడు మాత్రమే ఇన్వెస్టర్లకు ట్యాక్స్ భారం పడుతుంది. ఆ విధంగా ఇది తక్కువ వ్యయాలతో కూడుకున్న, పన్ను ఆదాపరమైన ప్రయోజనాలను కల్పించే విధంగా ఉంటుంది.

ఫిక్సిడ్ ఇన్‌కం పెట్టుబడుల్లో వైవిధ్యాన్ని కోరుకునే ఇన్వెస్టర్లు, మధ్యకాలిక లక్ష్యాలకు ప్లాన్ వేసుకుంటున్న వారు, పోర్ట్‌ఫోలియోకి మరింత రక్షణ కవచాన్ని ఏర్పర్చుకోదల్చుకున్న వారు ఈ ఫండ్స్‌ను తప్పక పరిశీలించవచ్చు.

యాక్సిస్ ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ఎఫ్‌వోఎఫ్

యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ తాజాగా ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్‌ని ప్రవేశపెట్టింది. నవంబర్ 11 వరకు ఇది అందుబాటులో ఉంటుంది. కనీసం రూ. 100 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇది ప్రధానంగా డెట్ ఆధారిత ఫండ్ స్కీముల్లో 50–65 శాతం వరకు, ఆర్బిట్రేజ్ ఫండ్స్‌లో 35–50 శాతం వరకు, మిగతాది మనీ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ఫండ్ స్థిరంగా మెరుగైన రాబడిని, పన్ను ఆదా ప్రయోజనాలను అందిస్తుందని సంస్థ ఎండీ బి. గోప్‌కుమార్ తెలిపారు. తక్కువ రిస్కుతో, పన్నులు పోగా మరింత మెరుగైన రాబడిని కావాలనుకునే ఇన్వెస్టర్లకు ఇది అనువుగా ఉంటుందని వివరించారు. దేవాంగ్ షా, ఆదిత్య పగారియా, హార్దిక్ సత్రా, కార్తీక్ కుమార్ ఈ ఫండ్‌ని నిర్వహిస్తారు.

సేవింగ్స్ బ్యాంక్ ఖాతా వ్యవహారాలు...

కె.సీహెచ్. ఎ.వి.ఎస్.ఎన్ మూర్తి
కె.వి.ఎన్ లావణ్య
ట్యాక్సేషన్ నిపుణులు

నాకు సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ఒకటే ఉంది. అందులో జీతమే పడుతుందని కొందరు.. పెన్షన్ తప్ప ఇంకేమీ వేయనని ఇంకొందరు.. మార్చి నెలాఖరుకల్లా చాలా తక్కువ.. అంటే మినిమం బ్యాలెన్స్ మాత్రమే ఉంటుందని మరికొందరు చెప్తుంటారు. అక్షరాలా ఇదే నిజమైతే ఏ ఇబ్బందీ ఉండదు. కానీ సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు వ్యవహారాల మీద ఎలాంటి నిఘా ఉండదు. కేవలం ఫిక్సిడ్ డిపాజిట్ల మీదే దృష్టి ఉంటుందని కొందరి పిడివాదన.

డిపార్టుమెంటు వారికి అవేమీ పట్టవు. కృత్రిమ మేధస్సు ద్వారా అన్ని బ్యాంకులు, అన్ని బ్రాంచీలు ప్రతి సంవత్సరం విధిగా, కంపల్సరీగా మీకు సంబంధించిన అన్ని సేవింగ్స్ ఖాతాల వ్యవహారాలను కొన్ని నిబంధనలకు లోబడి డిపార్టుమెంటుకు చేరవేస్తాయి. ఆ చేరవేత, ఆ తర్వాత ఏరివేత.. మెదడుకి మేత.. కృత్రిమ మేధస్సుతో వాత.. వెరసి మీకు నోటీసుల మోత! అసాధారణమైన నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ వారి దృష్టిలో పడతాయి. వివిధ సంస్థలు, ఏజెన్సీలు ప్రతి సంవత్సరం ''నిర్దేశిత ఆర్థిక వ్యవహారాల''ను ఒక రిటర్ను ద్వారా తెలియజేస్తాయి.

పది లక్షలు దాటిన నగదు డిపాజిట్లు

ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకసారి కాని, దఫదఫాలుగా కానీ వెరసి నగదు డిపాజిట్లు రూ. 10,00,000 దాటితే మీ ఖాతా వ్యవహారాలు.. సేవింగ్స్ ఖాతాలో పడినట్లు కాదు.. డిపార్టుమెంటు వారి చేతిలో పడ్డట్లే.

విత్‌డ్రాయల్స్

కొందరు తమ ఖాతాల నుంచి పెద్ద మొత్తాలు విత్‌డ్రా చేస్తారు. వ్యాపారం నిమిత్తం, పెళ్లి ఖర్చుల నిమిత్తం.. ఇలా చేయడం చట్టపరంగా తప్పు కాకపోవచ్చు. అసమంజసంగా అనిపిస్తే ఆరా తీస్తారు. 'సోర్స్' గురించి కూపీ లాగుతారు.

క్రెడిట్ కార్డులపై భారీ చెల్లింపులు

అకౌంటు ద్వారా పెద్ద పెద్ద మొత్తాలు క్రెడిట్ కార్డుల చెల్లింపులకు వెళ్తుంటాయి. వీటి మీద నిఘా, విచారణ ఉంటాయి.

రూ. 30,00,000 దాటిన క్రయ విక్రయాలు..

ఇలాంటి క్రయవిక్రయాలను సబ్‌రిజిస్ట్రార్ వాళ్లు ప్రతి సంవత్సరం రిపోర్ట్ చేస్తారు. వెంటనే బ్యాంకు అకౌంట్లను చెక్ చేస్తారు. సాధారణ పద్దులు/ రొటీన్ పద్దులు ఉండే అకౌంట్లలో పెద్ద పెద్ద పద్దులుంటే, వారి అయస్కాంతంలాగా వారి దృష్టికి అతుక్కుపోతాయి.

విదేశీయానం.. విదేశీ మారకం..

విదేశీయనం నిమిత్తం, విదేశీ చదువు కోసం, విదేశాల్లో కార్డుల చెల్లింపులు... ఇలా వ్యవహారం ఏదైనా కానీ రూ. 10,00,000 దాటితే పట్టుకుంటారు. దీనికి ఉపయోగించిన విదేశీ మారకం, చట్టబద్ధమైనదేనా లేక హవాలానా అనేది ఆరా తీస్తారు.

నిద్రాణ ఖాతాల్లో నిద్ర లేకుండా చేసే వ్యవహారాలు

కొన్ని సంవత్సరాలపాటు ఎటువంటి లావాదేవీలు ఉండని ఖాతాలను నిద్రాణ లేదా నిష్క్రియ ఖాతాలని అంటారు. వాటిలో అకస్మాత్తుగా పెద్ద వ్యవహారాలేమైనా జరిగాయంటే.. అధికారుల కళ్లల్లో పడతాయి. ఇలాంటి వ్యవహారాలు అధికారుల దృష్టిని ఆకట్టుకుంటే.. వారు వెంటనే పట్టుకుంటారు.

డిక్లేర్ చేయని వ్యవహారాలు

చనిపోయిన మావగారు, పెళ్లప్పుడు ఇచ్చిన స్థలాన్నో, ఇళ్లనో ఇప్పుడు అమ్మేసి, వచ్చిన ఆ పెద్ద మొత్తాన్ని అకౌంటులో వేసి, ఆయన ఆత్మ శాంతి కోసం మౌనం పాటిస్తే అది మౌనరాగం కాదు. గానాబజానా అయిపోతుంది. ఖజానాకి చిల్లులు పడతాయి.

పొంతన లేని డివిడెండ్లు.. వడ్డీ..

కొన్న షేర్లు భారీగా ఉంటాయి. ఇన్వెస్ట్‌మెంట్లు కొండంత ఉన్నా డివిడెండ్లు, వడ్డీల రూపంలో ఆదాయం ఆవగింజంత కనిపిస్తోందంటే ..తస్మాత్ జాగ్రత్త.

ఎన్నో అకౌంట్లు .. కానీ ఒక్కదాన్నే..

కొందరికి ఎన్నో అకౌంట్లు ఉంటాయి. తప్పు లేదు. కానీ వారు ఇన్‌కంట్యాక్స్ రిటర్నుల్లో 'ఏకో నారాయణ' అన్నట్లు ఒక దాన్ని మాత్రమే డిక్లేర్ చేస్తారు. డిపార్టుమెటు వారి దగ్గర మీ పది అకౌంట్ల వివరాలు పదిలంగా ఉంటాయని గుర్తుంచుకోవాలి.

వేరే వ్యక్తుల సహాయార్థం..

ఏదో, సహాయమని, బంధువులు, స్నేహితుల పెద్ద పెద్ద వ్యవహారాలను మీ అకౌంట్లలో నడిపించకండి. వివరణ మీరు ఇవ్వాల్సి వస్తుంది.. ఇవ్వగలరా? అప్పులను తిరిగి చెల్లించేటప్పుడే ఆశగా ఎక్కువ వడ్డీ చూపించి, పెద్ద మొత్తాన్ని మీ అకౌంట్లో వేసి, 'నా పేరు చెప్పకు గురూ' అని అంటారు.. కానీ, వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరేంటి అనే ఆటలాగా, వీళ్ల వ్యవహారాలేంటి.. వాళ్ల వ్యవహారాలేంటి అని ఆరా తీస్తూ, దొంగ లావాదేవీలు లేదా డిక్లేర్ చేయని లావాదేవీలను డిపార్టుమెంటు వారు కళ్లు మూసుకుని సైతం పట్టేస్తారనే విషయాన్ని అర్థం చేసుకుని మనం కళ్లు తెరుచుకుని ఉండాలి.

పన్నుకు సంబంధించిన సందేహాలు ఏవైనా ఉంటే పాఠకులు business@sakshi.comకు ఈ-మెయిల్ పంపించగలరు.

రాబడులకు చక్కని వైవిధ్యం!

పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీక్యాప్ ఫండ్



పెట్టుబడుల్లో తగినంత వైవిధ్యం ఉంటే నష్టాల రిస్కును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఫ్లెక్సీక్యాప్, మల్టీక్యాప్ ఫండ్స్ ఈ దిశగానే పని చేస్తుంటాయి. ఈ విభాగంలో పరాగ్ పారిఖ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ దీర్ఘకాలంలో స్థిరమైన రాబడులతో, తక్కువ నష్టాల రిస్కుతో మెరుగ్గా రాణిస్తోంది. మంచి రాబడుల అవకాశాలు ఎక్కడ ఉంటే అక్కడ ఇన్వెస్ట్ చేసే స్వేచ్ఛ ఈ ఫండ్‌కు ఉంది. దీర్ఘకాల లక్ష్యాలకే కాదు, మధ్య కాలానికి (5–6 ఏళ్లు) సైతం పెట్టుబడుల కోసం ఈ పథకాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు.

రాబడులు

ఈ పథకానికి దీర్ఘకాలంలో మంచి రాబడుల చరిత్రే ఉంది. ఈ పథకం 2013లో ఆరంభం కాగా, నాటి నుంచి నేటి వరకు ఏటా సగటున 20 శాతం రాబడులను ఇవ్వడం మెరుగైన పనితీరును తెలియజేస్తోంది. ఇక గడిచిన ఏడాది కాలంలో 11 శాతం రాబడిని అందించింది. ఇదే కాలంలో బీఎస్ఈఐ 500 టీఆర్ఐలో రాబడి 6 శాతంలోపే ఉండడాన్ని గమనించాలి. ఇక మూడేళ్ల కాలంలోనూ ఈ పథకం ఏటా 23 శాతం రాబడిని తెచ్చిపెట్టింది. ఈ కాలంలో బీఎస్ఈఐ 500 టీఆర్ఐ రాబడి ఏటా 17 శాతం మించి లేదు. ఐదేళ్లలో 24 శాతం, ఏడేళ్లలో 22 శాతం, పదేళ్లలో 18.71 శాతం చొప్పున వార్షిక ప్రతిఫలాన్ని అందించింది. బీఎస్ఈ 500 టీఆర్ఐ కంటే ఈ పథకంలోనే 4–5 శాతం మేర అధిక రాబడులు ఉండడాన్ని గుర్తించొచ్చు.

పెట్టుబడుల విధానం

స్థానిక కంపెనీలతో పాటు విదేశీ కంపెనీల్లోనూ ఇన్వెస్ట్ చేయడం ఈ పథకం పెట్టుబడుల విధానంలో భాగం. ముఖ్యంగా అమెరికాకు చెందిన దిగ్గజ టెక్నాలజీ కంపెనీల్లో ఈ పథకం చెప్పుకోతగ్గ స్థాయిలో ఇన్వెస్ట్ చేసింది. అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్, ఫేస్‌బుక్‌లో ఈ పథకానికి గణనీయమైన పెట్టుబడులు ఉన్నాయి. వ్యాల్యూ స్టాక్స్‌కు ఈ పథకం ప్రాధాన్యం ఇస్తుంటుంది. అంటే కంపెనీ వ్యాపారం, మూలాల పరంగా మంచి విలువ కలిగి, ఆకర్షణీయమైన ధరల్లో ఉన్నప్పుడు ఇన్వెస్ట్ చేయడం ద్వారా అధిక రాబడులు తెచ్చిపెట్టే విధంగా వ్యూహాన్ని పాటిస్తోంది. వాస్తవ విలువలకు మించి గరిష్ట స్థాయిల్లో ట్రేడవుతున్న స్టాక్స్‌కు దూరంగా ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిస్కును సాధ్యమైనంత తగ్గించే విధంగా పనిచేస్తుంది. స్టాక్స్‌ను తరచూ మార్చదు. ఒక కౌంటర్‌లో దీర్ఘకాలంపాటు కొనసాగడాన్ని పాటిస్తుంది. స్థూల ఆర్థిక అంశాలు కాకుండా.. ఎంతో విలువ దాగున్న స్టాక్స్‌ను గుర్తించి పెట్టుబడులు పెడుతుంటుంది. పరిస్థితులకు అనుగుణంగా డెట్ సెక్యూరిటీలు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లలో (రీట్)నూ ఇన్వెస్ట్ చేస్తుంటుంది.

టాప్ ఈక్విటీ హోల్డింగ్స్

కంపెనీ	పెట్టుబడులు శాతం
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	8.08
పవర్‌గ్రిడ్	5.99
బజాజ్ హోల్డింగ్స్	5.44
కోల్‌ఇండియా	5.28
ఐసీఐసీఐ బ్యాంక్	4.75
ఐటీసీ	4.55
కోటక్ బ్యాంక్	4.03
మారుతి సుజుకీ	3.61
ఎంఅండ్ఎం	3.53
ఆల్ఫాబెట్ ఐఎన్‌సీ	3.41

పోర్ట్‌ఫోలియో

ఈ పథకం నిర్వహణలో 1,19,723 కోట్ల పెట్టుబడులు ఉన్నాయంటే.. ఇన్వెస్టర్లకు ఫండ్‌పై ఉన్న బలమైన విశ్వాసానికి నిదర్శనమని చెప్పుకోవచ్చు. ఇందులో 75 శాతాన్ని ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేయగా, డెట్ సాధనాల్లో 22.45 శాతం, రీట్‌లలో 0.66 శాతం చొప్పున పెట్టుబడులు పెట్టింది. 2.08 శాతం నగదు నిల్వలు కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో 89 స్టాక్స్ ఉన్నాయి. అత్యధికంగా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ స్టాక్స్‌లో 27 శాతం పెట్టుబడులు పెట్టింది. టెక్నాలజీ కంపెనీలకు 16 శాతం, కన్జ్యూమర్ డిస్క్రీషినరీ కంపెనీలకు 10.3 శాతం కేటాయింపులు చేసింది.

తొలి రౌండ్‌లోనే దివ్య నిష్క్రమణ

కార్తీక్ వెంకటరామన్ ముందంజ
‘టైబ్రేక్’ పోరుకు లలిత్ బాబు, రాజా రిత్విక్

పనాజీ: ‘వైల్డ్ కార్డు’తో బరిలోకి దిగిన భారత గ్రాండ్‌మాస్టర్, మహిళల ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్... స్వదేశంలో జరుగుతున్న పురుషుల ప్రపంచకప్ టోర్నీలో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. ఈ టోర్నీలో పోటీపడుతున్న 206 మంది క్రీడాకారుల్లో ఏకైక మహిళా క్రీడాకారిణి అయిన దివ్య ఆడిన రెండు గేముల్లోనూ ఓడిపోయింది. గ్రీస్ గ్రాండ్‌మాస్టర్ అర్దిటిస్ స్టామటిస్ 2-0తో దివ్య దేశ్‌ముఖ్‌ను ఓడించి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టాడు. శనివారం జరిగిన తొలి రౌండ్ తొలి గేమ్‌లో 41 ఎత్తుల్లో ఓడిపోయిన దివ్య... టోర్నీలో నిలవాలంటే ఆదివారం జరిగిన రెండో గేమ్‌లో కచ్చితంగా గెలవాల్సింది. అయితే రెండో గేమ్‌లో దివ్య 71 ఎత్తుల్లో పరాజయం పాలైంది. మరోవైపు భారత పురుష గ్రాండ్‌మాస్టర్లు కార్తీక్ వెంకటరామన్ (ఆంధ్రప్రదేశ్), ప్రణవ్ (తమిళనాడు), రౌనక్ సాధ్వాని (మహారాష్ట్ర), ప్రాణేశ్ (తమిళనాడు), ఇనియన్ (తమిళనాడు), సూర్యశేఖర గంగూలీ (బెంగాల్) తొలి రౌండ్‌లో విజయం సాధించి రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లారు. ప్రణవ్ 2-0తో బుల్‌రెన్స్ (అల్జీరియా)పై, రౌనక్ 1.5-0.5తో డానియల్ బారిష్ (దక్షిణాఫ్రికా)పై, ప్రాణేశ్ 2-0తో సత్బేక్ (కజకిస్తాన్)పై, ఇనియన్ 1.5-0.5తో బెర్దాయెస్ (క్యూబా)పై, కార్తీక్ వెంకటరామన్ 1.5-0.5తో రొబెర్టో గార్సియా (కొలంబియా)పై, సూర్యశేఖర గంగూలీ 2-0తో అహ్మాదాజాదా అహ్మద్ (అజర్‌బైజాన్)పై గెలుపొందారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబు, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్, ఎస్ఎల్ నారాయణన్, దీప్తాయన్ ఘోష్ భవితవ్యం నేడు తేలనుంది. ఈ నలుగురు ఈరోజు జరిగే టైబ్రేక్ గేముల్లో తలపడతారు. మాక్స్ వెర్మెర్‌డామ్ (నెదర్లాండ్స్)–లలిత్ బాబు; నొగెర్‌బెక్ కాజీబెక్ (కజకిస్తాన్)–రాజా రిత్విక్ మధ్య జరిగిన నిర్ణీత రెండు గేమ్‌లు ‘డ్రా’గా ముగియడంతో 1-1తో సమంగా ఉన్నారు. భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్లు లియోన్ మెండోంకా, నీలేశ్ సాహా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. లియోన్ 0.5-1.5తో వాంగ్ షిజు (చైనా) చేతిలో, నీలేశ్ 0.5-1.5తో మియెర్ జార్జి (ఉక్రెయిన్) చేతిలో ఓడిపోయారు.

లలిత్


కార్తీక్

రాజా రిత్విక్

భారత్ ‘ఎ’దే పైచేయి

రిషభ్ పంత్

మానవ్, అన్షుల్

తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ‘ఎ’పై మూడు వికెట్ల తేడాతో విజయం
రాణించిన కెప్టెన్ రిషభ్ పంత్ ● గట్టెక్కించిన అన్షుల్, మానవ్

బెంగళూరు: కెప్టెన్ రిషభ్ పంత్ (113 బంతుల్లో 90; 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) దూకుడైన బ్యాటింగ్... లోయర్ ఆర్డర్‌లో అన్షుల్ కంబోజ్ (46 బంతుల్లో 37 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), మానవ్ సుతార్ (56 బంతుల్లో 20 నాటౌట్; 3 ఫోర్లు) బాధ్యతాయుత ఆట... వెరసి దక్షిణాఫ్రికా ‘ఎ’ జట్టుతో ఆదివారం ముగిసిన తొలి అనధికారిక టెస్టులో భారత ‘ఎ’ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. 277 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు ఓవర్‌నైట్ స్కోరు 119/4తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత ‘ఎ’ జట్టు విజయానికి అవసరమైన 158 పరుగులను మూడు వికెట్లు కోల్పోయి సాధించింది. పంత్ 10 పరుగుల తేడాతో సెంచరీని కోల్పోయాడు. ఓవర్‌నైట్ బ్యాటర్ ఆయుశ్ బదోని (47 బంతుల్లో 34; 4 ఫోర్లు)తో కలిసి పంత్ ఐదో వికెట్‌కు 53 పరుగులు జోడించాడు. పంత్ అవుటయ్యాక తనుశ్ కొటియాన్ (30 బంతుల్లో 23; 2 ఫోర్లు), ఆయుశ్ కూడా పెవిలియన్‌కు చేరుకున్నారు. దాంతో భారత ‘ఎ’ జట్టు 215 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో అన్షుల్, మానవ్ ఆందోళన చెందకుండా.. సంయమనంతో దక్షిణాఫ్రికా బౌలర్లను ఎదుర్కొన్నారు. అవకాశం దొరికినపుడల్లా బౌండరీలు సాధించారు. నెమ్మదిగా జట్టును లక్ష్యంవైపు నడిపించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన తనుశ్ కొటియాన్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు లభించింది. తనుశ్‌కు రూ. 50 వేలు ప్రైజ్‌మనీ దక్కింది. ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత ‘ఎ’ జట్టు 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టెస్టు బెంగళూరులోనే ఈనెల 6 నుంచి 9 వరకు జరుగుతుంది.

సంక్షిప్త స్కోర్లు

దక్షిణాఫ్రికా ‘ఎ’ తొలి ఇన్నింగ్స్: 309; భారత్ ‘ఎ’ తొలి ఇన్నింగ్స్: 234; దక్షిణాఫ్రికా ‘ఎ’ రెండో ఇన్నింగ్స్: 199; భారత్ ‘ఎ’ రెండో ఇన్నింగ్స్: 277/7 (73.1 ఓవర్లలో) (పంత్ 90, రజత్ పాటీదార్ 28, ఆయుశ్ బదోని 34, తనుశ్ 23, మానవ్ 20 నాటౌట్, అన్షుల్ 37 నాటౌట్; టియాన్ వాన్ వురెన్ 3/56).

షేక్ రషీద్ సెంచరీ
ఆంధ్ర 475/7 డిక్లేర్డ్

కటక్: ఒడిశాతో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ ఎలైట్ గ్రూప్ ‘ఎ’ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు నమోదు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 222/3తో రెండో రోజు ఆట కొనసాగించిన ఆంధ్ర జట్టు 123.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 475 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. షేక్ రషీద్ (224 బంతుల్లో 140 నాటౌట్; 18 ఫోర్లు) ఈ సీజన్‌లో రెండో సెంచరీతో అదరగొట్టాడు. కేవీ శశికాంత్ (67 బంతుల్లో 46; 6 ఫోర్లు, 1 సిక్స్), సౌరభ్ కుమార్ (38 బంతుల్లో 69; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) చివర్లో దూకుడుగా ఆడారు. ఒడిశా బౌలర్లలో సంబిత్, గోవింద పొద్దార్ రెండు వికెట్ల చొప్పున తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఒడిశా ఆట ముగిసే సమయానికి 29 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 80 పరుగులు సాధించింది. కావూరి సాయితేజ, సౌరభ్ కుమార్ రెండు వికెట్ల చొప్పున పడగొట్టారు. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఒడిశా 395 పరుగుల దూరంలో ఉంది.

కరుణ్, స్మరణ్ ద్విశతకాల మోత

● కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 586/5 డిక్లేర్డ్
తొలి ఇన్నింగ్స్‌లో కేరళ 21/3 ● రంజీ ట్రోఫీ రౌండప్

స్మరణ్

కరుణ్ నాయర్

తిరువనంతపురం: కేరళ గడ్డపై కర్ణాటక బ్యాటర్ల జోరు రెండో రోజూ కొనసాగింది. కరుణ్ నాయర్ (389 బంతుల్లో 233; 25 ఫోర్లు, 2 సిక్స్‌లు), రవిచంద్రన్ స్మరణ్ (390 బంతుల్లో 220; 16 ఫోర్లు, 3 సిక్స్‌లు) డబుల్ సెంచరీలతో కదం తొక్కడంతో రంజీ ట్రోఫీ గ్రూప్ ‘బి’ మ్యాచ్‌లో కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో భారీస్కోరు చేసింది. ఆదివారం 319/3 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన కర్ణాటక 167 ఓవర్లలో 586/5 స్కోరు వద్ద తొలిఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో తొలిరోజే శతకం బాదిన కరుణ్ నాయర్ దాన్ని డబుల్ సెంచరీగా మలచుకున్నాడు. తొలిరోజు ఆటలో సెంచరీకి చేరువైన స్మరణ్ ద్విశతకంతో అజేయంగా నిలిచాడు. వీళ్లిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు ఏకంగా 343 పరుగులు జోడించడం విశేషం. కేరళ బౌలర్లు తమ సొంతగడ్డపై ఈ జోడీని విడగొట్టేందుకు 96 ఓవర్ల పాటు చెమటోడ్చారు. 479 పరుగుల వద్ద కరుణ్ నిష్క్రమించినప్పటికీ స్మరణ్ తన ఆటతీరు కొనసాగించడంతో అవలీలగా 600 స్కోరు దిశగా పయనించింది. అయితే 14 పరుగుల ముందే అనూహ్యంగా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన కర్ణాటక ఆశించినట్లే కేరళ తొలి ఇన్నింగ్స్‌ను దెబ్బతీసింది. రెండో రోజు ఆటనిలిచే సమయానికి కేవలం 10 ఓవర్ల ఆటే ఆడిన కేరళ 3 వికెట్ల నష్టానికి 21 పరుగులే చేసింది. ప్రధాన బ్యాటర్లు కృష్ణ (4), నిదీశ్ (0), వైశాఖ్ (0) వికెట్లను కోల్పోయింది. విద్వత్ కావేరప్ప 2, విజయ్ కుమార్ వైశాక్ ఒక వికెట్ తీశాడు.

శిఖర్ డబుల్ సెంచరీ

రాంచీ: నాగాలాండ్‌తో జరుగుతున్న గ్రూప్ ‘ఎ’ మ్యాచ్‌లో జార్ఖండ్ ఓపెనర్ శిఖర్ మోహన్ (303 బంతుల్లో 207; 21 ఫోర్లు, 3 సిక్స్‌లు) డబుల్ సెంచరీ సాధించగా, కెప్టెన్ విరాట్ సింగ్ (163 బంతుల్లో 105; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతక్కొట్టాడు. తమ సొంతగడ్డపై ఇద్దరి పరుగుల విహారంతో జార్ఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 510 పరుగుల భారీస్కోరు వద్ద డిక్లేర్ చేసింది. 91/2 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట కొనసాగించిన జార్ఖండ్ ఓకే రోజు 419 పరుగులు సాధించడ విశేషం.అనంతరం తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన నాగాలాండ్ ఆట నిలిచే సమయానికి 17 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 37 పరుగులు చేసింది.

సుదీప్ సెంచరీ

అగర్తలా: త్రిపురతో జరుగుతున్న గ్రూప్ ‘సి’ పోరులో బెంగాల్ ఓపెనర్ సుదీప్ కుమార్ (250 బంతుల్లో 108; 15 ఫోర్లు) సెంచరీ సాధించాడు. 171/1 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట కొనసాగించిన బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 115 ఓవర్లలో 9 వికెట్లకు 336 పరుగులు చేసింది.

23 ఏళ్ల తర్వాత...

డబ్ల్యూటీఏ టైటిల్ నెగ్గిన ఇండోనేసియా ప్లేయర్‌గా జనిస్ జెన్ గుర్తింపు

చెన్నై: అంచనాలకు మించి రాణించిన ఇండోనేసియా క్రీడాకారిణి జనిస్ జెన్ తన కెరీర్‌లో తొలి మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ)–250 టూర్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఎంజెలిక్ విద్జాజా (2002లో పట్టాయా ఓపెన్) తర్వాత డబ్ల్యూటీఏ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ఇండోనేసియా క్రీడాకారిణిగా జనిస్ గుర్తింపు పొందింది. ఆదివారం ముగిసిన చెన్నై ఓపెన్ డబ్ల్యూటీఏ–250 టోర్నీలో ప్రపంచ 82వ ర్యాంకర్ జనిస్ జెన్ విజేతగా అవతరించింది. రెండు గంటలపాటు జరిగిన ఫైనల్లో నాలుగో సీడ్ జనిస్ జెన్ 6–3, 6–4తో ఏడో సీడ్ కింబర్లీ బిరెల్ (ఆస్ట్రేలియా)పై నెగ్గింది. విజేతగా నిలిచిన జనిస్ జెన్‌కు 36,300 డాలర్ల (రూ. 32 లక్షల 26 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 250 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విన్నర్, రన్నరప్‌లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, క్రీడల మంత్రి ఉదయనిధి స్టాలిన్, భారత టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మిలింద్ 94 బ్యాటింగ్

● హైదరాబాద్ 274/8
● హిమాచల్ ప్రదేశ్‌తో రంజీ మ్యాచ్

నాదౌన్: లోయర్ ఆర్డర్‌లో సీవీ మిలింద్ (116 బంతుల్లో 94 బ్యాటింగ్; 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేస్తుండటంతో... హిమాచల్ ప్రదేశ్ జట్టుతో జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ ఎలైట్ గ్రూప్ ‘డి’ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంపై గురి పెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 71 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 274 పరుగులు సాధించింది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (33; 6 ఫోర్లు), రాహుల్ రాధేశ్ (26; 4 ఫోర్లు), రోహిత్ రాయుడు (28; 2 ఫోర్లు, 1 సిక్స్), తనయ్ త్యాగరాజన్ (28; 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ప్రస్తుతం సీవీ మిలింద్, శరణు నిశాంత్ (16 బ్యాటింగ్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్ స్కోరుకు హైదరాబాద్ మరో 44 పరుగుల దూరంలో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 293/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన హిమాచల్ ప్రదేశ్ జట్టు 97.3 ఓవర్లలో 318 పరుగులకు ఆలౌటైంది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (4/80), రోహిత్ రాయుడు (3/51) ఆకట్టుకున్నారు. మిలింద్, పున్నయ్య, నిశాంత్ ఒక్కో వికెట్ తీసి తనయ్, రోహిత్‌లకు సహకరించారు.

అంతర్జాతీయ టి20లకు విలియమ్సన్ గుడ్‌బై

ఫ్రాంచైజీ లీగ్‌లలో కొనసాగనున్న కివీస్ క్రికెటర్

ఆక్లాండ్: న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, సీనియర్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో త్వరలో ఐదు మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఈ ద్వైపాక్షిక టి20 టోర్నీకి ముందే పొట్టి ఫార్మాట్‌కు బైబై చెప్పేశాడు. దీంతో కివీ సెలెక్టర్లు అతను లేని 14 మంది సభ్యుల జట్టును ఎంపిక చేశారు. అయితే ఇది కేవలం అంతర్జాతీయ మ్యాచ్‌లకే పరిమితం. విశ్వవ్యాప్తంగా జరిగే టి20 లీగ్‌లలో యథావిధిగా అతను కొనసాగుతాడు. 35 ఏళ్ల ఈ టాపార్డర్ బ్యాటర్ ఇప్పటివరకు న్యూజిలాండ్ తరఫున 93 అంతర్జాతీయ టి20లు ఆడాడు. 33.44 సగటుతో 2575 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 95. సెంచరీ లేదు కానీ 18 అర్ధశతకాలున్నాయి. ‘అంతర్జాతీయ టి20లకు తప్పుకునేందుకు ఇదే సరైన సమయం. నాకే కాదు న్యూజిలాండ్ జట్టుకు సైతం ఇదే మంచి తరుణం. తదుపరి టి20 ప్రపంచకప్‌కల్లా మరో సమర్థమైన ఆటగాడిని తయారు చేసేందుకు నా నిర్ణయం దోహదం చేస్తుంది’ అని తన రిటైర్మెంట్ సందేశంలో విలియమ్సన్ పేర్కొన్నాడు.

బాబర్ మెరుపులు

● పాకిస్తాన్‌దే టి20 సిరీస్
● మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఓటమి

లాహోర్: కెరీర్‌లో 37వ అర్ధ సెంచరీతో బాబర్ ఆజమ్ మెరిపించడంతో... దక్షిణాఫ్రికాతో జరిగిన చివరిదైన మూడో టి20 మ్యాచ్‌లో పాకిస్తాన్ ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకుంది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 140 పరుగుల విజయ లక్ష్యాన్ని పాకిస్తాన్ ఆరు వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలో ఛేదించింది. వన్‌డౌన్ బ్యాటర్ బాబర్ ఆజమ్ (47 బంతుల్లో 68; 9 ఫోర్లు), కెప్టెన్ సల్మాన్ ఆఘా (26 బంతుల్లో 33; 2 ఫోర్లు) మూడో వికెట్‌కు 76 పరుగులు జతచేసి పాక్ విజయానికి బాటలు వేశారు. ఈ క్రమంలో బాబర్ ఆజమ్ 13 ఇన్నింగ్స్‌ల తర్వాత టి20ల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. బాబర్, సల్మాన్ ఐదు పరుగుల వ్యవధిలో వెనుదిరగడం... ఆ తర్వాత హసన్ నవాజ్, మొహమ్మద్ నవాజ్ కూడా అవుటయ్యారు. అయితే ఉస్మాన్ ఖాన్ (6 నాటౌట్), ఫహీమ్ అష్రఫ్ (4 నాటౌట్) ఆరు బంతులు మిగిలి ఉండగానే పాక్‌ను విజయతీరాలకు చేర్చారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 139 పరుగులు సాధించింది. రీజా హెండ్రిక్స్ (34; 2 ఫోర్లు), కార్బిన్ బాష్ (30 నాటౌట్; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. షాహీన్ షా అఫ్రిది (3/26) మూడు వికెట్లతో హడలెత్తించగా... ఫహీమ్, ఉస్మాన్ తారిఖ్ రెండు వికెట్ల చొప్పున పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ మంగళవారం జరిగే తొలి వన్డేతో మొదలవుతుంది.

బాబర్ ఆజమ్

సాక్షి ప్లస్
సోమవారం । 3-11-2025

రొమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో ఇటీవల హాలోవీన్ కార్యక్రమం పంప్కిన్‌ఫెస్ట్ సందర్భంగా పోగేసిన గుమ్మడికాయల వద్ద చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారి

సెర్బియాలోని నొవి సాడ్ రైల్వే స్టేషన్ వద్ద 16 మంది మరణించిన ఘటనకు ఏడాదైన సందర్భంగా శనివారం వేలాదిగా మృతులకు నివాళులర్పించారు

ఢిల్లీలోని యమునా నది వాసుదేవ్ ఘాట్‌లో ఆదివారం యమునోత్సవ్‌లో భాగంగా పూజలు చేసేందుకు తరలివచ్చిన జనం

పేరు వీఐపీ.. 'ఇండియా'లో వీవీఐపీ

- బిహార్ ఎన్నికల్లో అత్యంత కీలక వ్యక్తిగా 'మల్లా కుమారుడు' ముఖేశ్ సహానీ
- 15 సీట్లలోనే పోటీలో నిలిచినప్పటికీ ఇండియా కూటమి నుంచి అతనే ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి
- మిథిలాంచల్, సీమాంచల్ సహా అనేక ప్రాంతాల్లో ఆయన వర్గమే కీలకం
- నితీశ్‌ను దించే వరకు వదలనంటూ ప్రచార రంగంలోకి

సోమన్నగారి రాజశేఖర్ రెడ్డి
(బిహార్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

బిహార్ రాష్ట్ర ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై విపక్షాల 'ఇండియా' కూటమిలో చర్చల తర్వాత ఒక చిన్న పార్టీకి చెందిన నేతకు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టాలన్న నిర్ణయం యావత్ దేశాన్ని అతని వైపు చూసేలా చేసింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎంఎల్) సహా ఇతర కమ్యూనిస్టు

పార్టీలు 'ఇండియా' కూటమిలో ఉన్నప్పటికీ 44 ఏళ్ల యువనేతను ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. మునుపటి ఎన్నికల్లో కేవలం నాలుగు స్థానాల్లో గెలిచి ప్రస్తుతం 15 సీట్లలో మాత్రమే పోటీపడుతున్న పార్టీ నేత ఇప్పుడు 'ఇండియా' కూటమి ప్రచార కార్యాక్రమాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. ఆయనే వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ. మల్లా (మత్స్యకార) వర్గానికి చెందిన సహానీ ప్రస్తుతం మిథిలాంచల్, సీమాంచల్ సహా అనేక ప్రాంతాల్లో ఎన్డీఏ కూటమిని ఓడించడమే లక్ష్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు.

'మల్లా'లే అత్యంత కీలకం..

బిహార్‌లో మల్లా వర్గం వాళ్లు ప్రధానంగా పడవ నడిపడం, చేపలు పట్టడం వృత్తిలో కొనసాగుతారు. వీరినే నిషాద్, కేవత్ అని కూడా పిలుస్తారు. మిథిలాంచల్, సీమాంచల్, ముజఫర్‌పూర్, దర్భంగా, సుపాల్, వైశాలి, సీతామర్హి, షెయోహార్, కిషన్‌గంజ్, సహర్సా, ఖగారియా, తూర్పు చంపారన్, పశ్చిమ చంపారన్ జిల్లాల్లో ఈ వర్గం మత్స్యకారులు గణనీయ సంఖ్యలో ఉన్నారు. జనాభాలో వీరు ఐదారు శాతం దాకా ఉంటారు. అత్యత వెనుకబడిన కులాల (ఈబీసీ) సమూహంలో వీరు అతి ముఖ్యమైన ఓటు బ్యాంక్‌గా ఎదిగారు. ముజఫర్‌పూర్ వంటి కొన్ని జిల్లాల్లో దశాబ్దాలుగా ఈ వర్గం నేతలే ఎంపీలుగా గెలుస్తున్నారు. కీలక నేత జైనారాయణ్ ప్రసాద్ సైతం ఈ వర్గంవారు. ఆయన తర్వాత ఆ స్థాయిలో పేరు, పలుకుబడి సాధించింది ముఖేశ్ సహానీ

మాత్రమే. సహానీ తనను తాను 'మల్లా కుమారుడు'గా ప్రకటించుకొని ఈ వర్గంలో తిరుగులేని నేతగా ఎదిగారు.

సేల్స్‌మ్యాన్ నుంచి నుంచి డిప్యూటీ సీఎం అభ్యర్థి దాకా..

1981లో దర్భంగాలో ఒక మత్స్యకారుల కుటుంబంలో ముఖేష్ సహానీ జన్మించారు. 'సన్ ఆఫ్ మల్లా' అనే పేరుతో కొత్త క్రేజ్ సంపాదించుకున్నారు. 19 ఏళ్ల వయసులో బిహార్‌ను విడిచిపెట్టి, ముంబైలో సేల్స్‌మ్యాన్‌గా పనిచేశాడు. అనంతరం బాలీవుడ్‌లోకి సెట్ డిజైనర్‌గా అడుగుపెట్టాడు. షారుఖ్ ఖాన్ నటించిన దేవదాస్, సల్మాన్ ఖాన్ 'బజరంగీ భాయిజాన్' వంటి హిట్ చిత్రాలకు పనిచేశాడు . ముంబైలో ముఖేష్ సినీ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని నడిపాడు. 2013లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న, దివంగత కర్పూరీ ఠాకూర్ వంటి ప్రముఖుల నుండి ప్రేరణ పొందారు. బిహార్ జనాభాలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ ఉన్న అత్యంత వెనుకబడిన తరగతుల (ఈబీసీ) కోసం పోరాడటానికి సహానీ తిరిగి స్వరాష్ట్రానికి తిరిగి వచ్చారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. రాజకీయ కారణాలతో బీజేపీని వదిలి 2015లో నిషాద్ వికాస్ సంఘ్‌ను స్థాపించారు. ఇదే తర్వాత 2018లో వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీగా రూపాంతరం చెందింది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖేశ్ సమానీ నాటి ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు మద్దతు ఇచ్చాడు. కానీ తర్వాత అతనితో విడిపోయాడు. మల్లా సమాజానికి రిజర్వేషన్లు, సౌకర్యాలు ఇస్తానని హామీ ఇచ్చి తర్వాత మోసం చేశారని ఆరోపణలు గుప్పిస్తూ నితీశ్ నుంచి తెగతెంపులు చేసుకున్నారు. కొంత కాలానికి మళ్లీ ఎన్డీఏలో చేరిన ఆయన ఆ ఎన్నికల్లో 11 సీట్లలో పోటీ చేసి 4 సీట్లలో గెలిచారు. స్వయంగా సహానీ ఓటమిని చవిచూసినప్పటికీ నితీష్ కుమార్ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా పనిచేశారు. ఒక ఏడాది తర్వాత ఆయన ఎమ్మెల్యేల్లో ఒకరు మరణించగా, మరో ముగ్గురు బీజేపీలో చేరారు. తర్వాత ఈయన 2024లో ఇండియా కూటమిలో చేరారు. కూటమిలో తనకు 40 స్థానాలు ఇవ్వాలని కోరినప్పటికీ అది సాధ్యపడకపోవడంతో 15 సీట్లు కేటాయించింది. అయితే ఆయన వర్గానికి ఉన్న ప్రాధాన్యత దష్ట్యా ఆయన్ను ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది.

50-60 నియోజకవర్గాలపై ప్రభావం

ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన అనంతరం సహానీ తన దూకుడు పెంచారు. తనను రాజకీయంగా అణచివేసిన నితీశ్ కుమార్, బీజేపీలే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగుతోంది. కేవలం 15 సీట్లలో పోటీ చేస్తున్న ఒక పార్టీ నేతకు ఉప ముఖ్యమంత్రి పదవిని 'ఆఫర్'చేయడం వెనుక 'ఇండియా' కూటమి పక్కా వ్యూహం కనిపిస్తోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఆర్జేడీకి సంప్రదాయబద్ధంగా ఉన్న ముస్లిం–యాదవ్ ఓటు బ్యాంక్ (సుమారు 31 శాతం)కు అదనంగా, నితీశ్ కుమార్‌కు వెన్నెముకగా ఉన్న ఈబీసీ (అత్యంత వెనుకబడిన తరగతులు) ఓటు బ్యాంకును చీల్చడమే ఈ కూటమి ప్రధాన లక్ష్యం. రాష్ట్ర జనాభాలో 36% ఉన్న ఈబీసీలలో, 5–6% ఉన్న నిషాద్ వర్గానికి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడం ద్వారా, ఈబీసీలందరికీ 'ఇండియా' కూటమి బలమైన సందేశం పంపింది. సహానీ పోటీ చేస్తున్న 15 స్థానాల కంటే, ఆయన తన సామాజిక వర్గం బలంగా ఉన్న మిథిలాంచల్, సీమాంచల్, చంపారన్ ప్రాంతాల్లోని సుమారు 50–60 నియోజకవర్గాలపై చూపే ప్రభావమే కీలకం. ఆయన తన నిషాద్ ఓట్లను 'ఇండియా' కూటమి అభ్యర్థులకు బదిలీ చేయగలిగితే, అది ఎన్డీఏ, ముఖ్యంగా జేడీ(యూ) కోటను బద్దలు కొట్టగలదు. అందుకే 'వీఐపీ'నేతగా ఉన్న సహానీ, ఇప్పుడు బిహార్ ఎన్నికల రాజకీయాల్లో 'వీవీఐపీ'గా మారి, మొత్తం ఫలితాన్నే శాసించే కీలక నేతగా ఆవిర్భవించారు.

లాలూ కొడుక్కి ఓటేస్తే.. హంతకులు, కిడ్నాపర్లే మంత్రులు

బిహార్ ఎన్నికల ర్యాలీలో హోంమంత్రి అమిత్‌షా

ముజఫర్‌పూర్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లాలూప్రసాద్ యాదవ్ కొడుకు (తేజస్వీ యాదవ్) కోసం ఓట్లు వేస్తే కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో హంతకులు, కిడ్నాపర్లు, దోపిడీరులే మంత్రులు అవుతారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విమర్శించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం ముఫరాబాద్, వైశాలిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఎన్డీయేను గెలిపిస్తే వరదల నియంత్రణ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. లాలూ కుటుంబంపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. 'ఒకవేళ లాలూ కుమారుడు (తేజస్వీ యాదవ్) బిహార్ ముఖ్యమంత్రి అయితే.. మూడు కొత్త మంత్రిత్వ శాఖలు పుట్టుకొస్తాయి. అవే హత్యలు, కిడ్నాపులు, దోపిడీల శాఖలు. ఎన్డీయేకు ఓటు వేస్తే ఆర్జేడీ జంగిల్ రాజ్ నుంచి బిహార్‌ను కాపాడుతాం. కొత్త ముఖాలతో మళ్లీ జంగిల్‌రాజ్‌ను తీసుకురావటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మహాఘట్‌బంధన్‌లో సీట్ల కోసం కొట్టుకుంటుండగా, ఎన్డీయేలోని ఐదు భాగస్వామ్య పార్టీలు బిహార్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎన్డీయేలోని బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ (ఆర్‌వీ), హెచ్ఏఎం, కుశ్వాహ పార్టీలు.. పంచపాండవులు'అని షా అభివర్ణించారు. 'లాలూ కంపెనీ, రాహుల్ కంపెనీ రూ.12 లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాయి'అని ఆరోపించారు. ప్రాచీనకాలంలో లిచ్ఛవీ సామ్రాజ్యంలో విలసిల్లినట్లుగా వైశాలికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వైశాలిలో 1,243 ఎకరాల్లో మెగా పారిశ్రామిక వాడను నిర్మిస్తామని, దీని ద్వారా వేలమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు.

నాడు ఉగ్రవాదులకు బిర్యానీలు పెట్టారు

సోనియా, మన్మోహన్, లాలూ జమానాలో మనదేశంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపించారని, మోదీ జమానాలో ఉగ్రవాదులను అంతం చేసి, వారి నివాసాలను కూల్చేస్తున్నామని అమిత్ షా తెలిపారు. దేశాన్ని ప్రధాని మోదీ సురక్షితంగా, సుసంపన్నంగా మార్చి అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించారని తెలిపారు. ముజఫర్‌పూర్‌లో రూ.20,000 కోట్లతో మెగా ఫుడ్‌పార్కును నెలకొల్పుతున్నామని చెప్పారు.

బీజింగ్‌లో రామాయణ నృత్య రూపకం

బీజింగ్: ప్రముఖ చైనా పండితుడు, దివంగత ప్రొఫెసర్ జి.జియాన్‌లిన్ అనువదించిన రామాయణం ఆధారంగా రూపొందించిన 'ఆది కావ్యం–మొదటి కవిత'అనే నృత్య రూపకాన్ని చైనా కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. భారత నాట్యంలో నిపుణురాలైన చైనా కళాకారిణి జిన్ షాన్షాన్ దర్శకత్వంలో, 50 మందికి పైగా ప్రతిభావంతులైన స్థానిక కళాకారులతో కూడిన బృందం ఈ నాటకాన్ని శనివారం ఇక్కడి భారత రాయబార కార్యాలయంలో ప్రదర్శించింది. ఇది 'అద్భుతమైన సాంస్కృతిక సమ్మేళనం'.. అని భారత రాయబార కార్యాలయం ట్విట్టర్‌లో అభివర్ణించింది. ఈ ప్రదర్శనను పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు వీక్షించారు. ఈ నృత్య రూపకాన్ని బీజింగ్‌లో ప్రదర్శించడం ఇది రెండోసారి. ఈ ఏడాది జనవరిలో మొదటిసారి ప్రదర్శించారు. గత నెలలో, రాయబార కార్యాలయం 'సంగమం–భారతీయ తాత్విక సంప్రదాయాల సమ్మేళనం' అనే అంశంపై ఒక సదస్సును నిర్వహించింది. ఇందులో ప్రముఖ చైనా పండితులు భగవద్గీత, భారతీయ నాగరికతా విలువలపై ప్రసంగించారు.

మట్టిలో కలిసిన మహా ప్రాణి

- రూ.21 కోట్ల విలువైన దున్నపోతు హఠాన్మరణం
- పుష్కర్ పశువుల మేళాలో విషాదం

రాజస్థాన్‌లోని చారిత్రక పుష్కర్ జంతువుల మేళాలో అందరి దృష్టిని ఆకర్షించిన రూ.21 కోట్ల విలువైన దున్నపోతు హఠాన్మరణం కలకలం రేపింది. లక్షలాది మంది సందర్శకులను ఆకర్షించిన ఈ మేళాకు, ఆ దున్నపోతే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ భారీ విలువైన దున్నపోతును ప్రత్యేక ఏర్పాట్ల మధ్య రాజస్థాన్‌లోని పుష్కర్‌కు తీసుకువచ్చారు. దాని ఆరోగ్యం శుక్రవారం క్షీణించడంతో, వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యుల బృందాన్ని హుటాహుటిన సంఘటనా స్థలానికి పంపారు. కానీ, దాని అధిక శరీర బరువు, వేగంగా క్షీణిస్తున్న ఆరోగ్యం కారణంగా వైద్యులు ఎంత ప్రయత్నించినా ఆ మూగజీవిని కాపాడలేకపోయారు.

వైరల్ వీడియోపై ప్రజాగ్రహం

దున్నపోతు చనిపోయిన దృశ్యాలున్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చనిపోయిన దున్నపోతు చుట్టూ సందర్శకులు, సంరక్షకులున్న ఈ వీడియో వేలాది మంది నెటిజన్లను కదిలించింది. నటి స్నేహ ఉల్లాల్ స్పందిస్తూ.. 'మరిన్ని హార్మోన్లు, యాంటీబయాటిక్స్, గ్రోత్ హార్మోన్లను ప్రేరేపించండి. ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తూ.. దాన్ని సహజం అని పిలవండి. మీరంతా రోగగ్రస్థ మనుషులు'.. అని మండిపడ్డారు. 'ఇది వ్యాపారం పేరుతో సాగించిన జంతు హింస'.. అని మరో నెటిజన్ వ్యాఖ్యానించారు. 'ఇది హఠాన్మరణం కాదు. బీమా కోసం దాన్ని చంపాలని ప్లాన్ చేశారు.'.. అని ఇంకో నెటిజన్ ఆరోపించారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఒంటెలు, పశువుల సంత

పుష్కర్ మేళాగా కూడా పిలిచే ఈ జాతర రాజస్థాన్‌లోని పుష్కర్‌లో ఏటా నిర్వహిస్తారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఒంటెలు, పశువుల సంతలలో ఒకటి. సాధారణంగా అక్టోబర్ లేదా నవంబర్‌లో జరిగే ఈ వారం రోజుల మేళాకు.. భారతదేశం నలుమూలల నుంచి, విదేశాల నుండి

వేలాది మంది సందర్శకులు తరలి వస్తారు. ఇది ఒంటెలు, గుర్రాలు, పశువుల వ్యాపారానికి ఒక ప్రధాన కేంద్రం. ఒంటె పందాలు, జానపద ప్రదర్శనలు, వివిధ రకాల హస్తకళలు, వస్త్రాలు, స్థానిక రుచికరమైన వంటకాలతో రాజస్థాన్ విశిష్ట సాంస్కృతిక వారసత్వాన్ని ఈ మేళా ప్రదర్శిస్తుంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

భారత్‌పై ట్రంప్ టారిఫ్ ఉగ్రవాదం

అమెరికా అధ్యక్షుడి విధానాలపై బాబా రాందేవ్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: భారత్ సహా వివిధ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల పేరుతో చేస్తున్న ఆర్థిక దాడిని యోగా గురువు బాబా రాందేవ్ తప్పుబట్టారు. ట్రంప్ టారిఫ్ ఉగ్రవాదానికి పాల్పడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆర్థిక యుద్ధం కారణంగా మూడో ప్రపంచ యుద్ధం వంటి పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని పేర్కొన్నారు. ఎలాంటి ఆర్థిక యుద్ధానికైనా 'స్వదేశీ'యే సరైన పరిష్కారమని రాందేవ్ తెలిపారు. మహర్షి దయానంద సరస్వతి, స్వామి వివేకానంద వంట మహనీయులు ఇదే విషయం చెప్పారన్నారు. ఆత్మ నిర్భరత, స్వయం సమృద్ధి, స్వావలంబన స్వదేశీకి కీలకమన్నారు. అమెరికా అవలంభిస్తున్న విస్తరణ, సామ్రాజ్యవాద ధోరణుల నేపథ్యంలో దేశీయంగా తయారైన ఉత్పత్తులు, వస్తువులను కొనడం ద్వారా అందరం అభివృద్ధి చెందుతామన్నారు.

లండన్ రైలులో కత్తిపోట్ల కలకలం

- కత్తులతో దాడి చేసిన దుండగులు
- 10 మందికి గాయాలు.. ఇద్దరికి విషమం
- ఇద్దరు బ్రిటిషర్ల అరెస్ట్
- ఉగ్ర ఘటన కాదంటున్న పోలీసులు

లండన్: లండన్ వెళ్లే హైస్పీడ్ రైల్లో ఇద్దరు దుండగులు కత్తులతో చెలరేగడం తీవ్ర సంచలనం రేపింది. ఈ ఘటనలో పది మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటన ఉగ్రదాడి కాదని లండన్ పోలీసులు నిర్ధారణకు వచ్చారు. డన్‌కాస్టర్ నుంచి లండన్‌లోని కింగ్స్ క్రాస్ స్టేషన్ మధ్య నడిచే రైలులో శనివారం రాత్రి 7.40 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. రైలు బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే ఇద్దరు దుండగులు ప్రయాణికులపై దాడికి దిగారు. మొదట్లో ఇది హాలోవీన్‌లో భాగంగా చేస్తున్న తమాషాగా భావించామని కొందరు ప్రయాణికులు తెలిపారు. బోగీల్లో ఎక్కడ చూసినా బాధితుల రక్తం చారికలే కన్పించడంతో వణికిపోయిన జనం టాయిలెట్లలోకి వెళ్లి దాక్కున్నారు. కొందరు ప్రయాణికులు రైలును తూర్పు ఇంగ్లండ్‌లోని కేంబ్రిడ్జ్‌షైర్‌లో ఉన్న హంటింగ్డన్ స్టేషన్‌లో గొలుసు లాగి ఆపారు. అప్పటికే కత్తిపోట్ల సమాచారం అందుకున్న పోలీసు బృందం అక్కడే రైలులోకి ప్రవేశించింది. అనుమానితులైన 32, 35 ఏళ్ల నల్లజాతీయులైన బ్రిటిష్ పౌరులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని ప్రశ్నిస్తున్నామని, ఘటనకు కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. 999 ఎమర్జెన్సీ కాల్ అందిన 8 నిమిషాల్లోనే స్పందించిన పోలీసులను యూకే హోం మంత్రి షబానా మహ్మూద్ అభినందించారు. ఘటనపై కింగ్ చార్లెస్–3 దంపతులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాని కీర్ స్టార్మర్ ఈ ఘటనపై విచారం వెలిబుచ్చారు. క్షతగాత్రులైన పది మందిలో నలుగురు ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారని అధికారులు తెలిపారు. ఇద్దరి పరిస్థితి మాత్రం విషమంగా ఉందన్నారు. కత్తిపోట్ల ఘటన ప్రభావంతో లండన్‌లోని రైళ్ల రాకపోకలు సోమవారం కల్లా సాధారణ స్థితికి చేరుకుంటాయని చెప్పారు.

10న అల్ షరాతో ట్రంప్ చర్చలు

మొట్టమొదటిసారిగా వైట్‌హౌస్‌కు సిరియా అధ్యక్షుడు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ త్వరలో సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్ షరాతో వైట్‌హౌస్‌లో సమావేశమవనున్నారు. సిరియా అధ్యక్షుడొకరు అమెరికా అధ్యక్ష భవనానికి రావడం ఇదే మొదటిసారి.. అల్ షరా ఒకప్పుడు అల్ ఖైదాతో దగ్గరి సంబంధాలు నడిపారు. సిరియాలో అమెరికాకు వ్యతిరేకంగా పోరాడారు. దీంతో, అప్పట్లో అమెరికా ప్రభుత్వం ఆయనపై కోటి డాలర్ల రివార్డు ప్రకటించింది. అమెరికా బలగాలు కొంతకాలం అల్ షరాను నిర్బంధించాయి కూడా. 50 ఏళ్లకు పైగా సాగిన అస్సాద్ కుటుంబపాలన అంతం కావడం అల్ షరా బాధ్యతలు చేపట్టడం అనూహ్యంగా జరిగిపోయాయి.

ఏం చేసేదీ ట్రంప్‌కే తెలియదు: ద్వివేది

న్యూఢిల్లీ: భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు అనిశ్చితంగా, అస్పష్టంగా, అనూహ్యంగానూ ఉంటాయని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సైతం రేపు ఏం చేసేదీ తెలియనంతగా పరిస్థితులు మారుతుంటాయని ఆయన వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవాలోని టీఆర్ఎస్ కాలేజీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి జనరల్ ద్వివేది మాట్లాడారు. సరిహద్దుల్లో ఎదురయ్యే సవాళ్లతోపాటు సాయుధ బలగాలు నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉగ్రవాదం, ప్రకృతి వైపరీత్యాలు, శాటిలైట్ వార్‌ఫేర్‌లను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. జెన్ జెడ్ యువతరం గురించి ఆయన మాట్లాడారు. నేటి యువత క్రమశిక్షణతో డిజిటల్ మార్గదర్శనంతో దేశ పురోగతిలో అనేక తరాలను మించిపోయే సామర్థ్యముందని ప్రశంసించారు. ఈ తరమే దేశాన్ని ముందుండి నడిపిస్తుందని ఆయన పేర్కొన్నారు.

బిహార్ బాతాఖాని

ప్రభుత్వం ఏర్పాటు చేసేది మేమే: తేజస్వీ

పట్నా: బిహార్‌లో ఎన్నికలయ్యాక ఏర్పడబోయేది తమ ప్రభుత్వమేనని ఇండియా కూటమి సీఎం అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన ప్రకటించాక, మా ప్రభుత్వం నవంబర్ 18వ తేదీన ప్రమాణం చేయనుంది. ఇది తథ్యం'అని తేజస్వీ మీడియాతో వ్యాఖ్యానించారు. సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీయూకు చెందిన అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్ హత్య కేసులో అరెస్టవడంపై పైవిధంగా స్పందించారు. మహాగఠ్ బంధన్ అధికారంలోకి వస్తే హత్యలకు ఫుల్‌స్టాప్ పడుతుందన్నారు. కులం, మతంతో సంబంధం లేకుండా నేరస్తులందర్నీ జైళ్లకు పంపి, కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు 40 మంది

న్యూఢిల్లీ: బిహార్‌లో ఈ నెల 14న రెండో విడత జరిగే పోలింగ్‌కు కాంగ్రెస్ ఆదివారం 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ప్రకటించింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీతోపాటు కన్హయ్య కుమార్, ఎంపీ పప్పూ యాదవ్ తదితరులు ఇందులో ఉన్నారు. బిహార్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కృష్ణ అల్లవారు, పార్టీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేశ్ బఘెల్, సచిన్ పైలట్, సూర్జేవాలా, అశోక్ గహ్లోత్ కూడా ఉన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి.

ఎన్నికల్లో హింసను సహించే ప్రసక్తే లేదు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ హెచ్చరిక

కాన్పూర్: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. ఎన్నికల్లో హింసాత్మక చర్యలను సహించే ప్రసక్తే లేదని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయొచ్చని సూచించారు. ఎన్నికలు పూర్తి శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలన్నదే తమ ఉద్దేశమని వివరించారు. జ్ఞానేశ్ కుమార్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. బిహార్ ఎన్నికలకు అన్నివిధాలుగా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ముందు అందరూ సమానమేనని తేల్చిచెప్పారు. ఎలాంటి పక్షపాతం గానీ, వివక్ష గానీ ఉండవని అన్నారు. ప్రజాస్వామ్యం పండుగలో ఉత్సాహంగా పాలుపంచుకోవాలని బిహార్ ఓటర్లకు పిలుపునిచ్చారు.

నా ప్రాణాలకు ప్రమాదముంది..!

భద్రత పెంచాలని కేంద్రాన్ని కోరిన తేజ్ ప్రతాప్

పట్నా: బిహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెరుగుతున్న నేరాలు, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో జనశక్తి జనతాదళ్ (జేజేడీ) చీఫ్ తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రాణాలకు ముప్పు ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న ఏర్పాట్లు సరిపోవంటూ ఆయన వ్యక్తిగత భద్రతను పెంచాలని ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ శత్రువులు తనను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందన్నారు. కేంద్రం, రాష్ట్ర యంత్రాంగం తన వ్యక్తిగత భద్రతా ఏర్పాట్లను మరింత పెంచాలని, అప్పుడే నిర్భయంగా ప్రచారం చేయగలనన్నారు. అంతకుముందు ఆయన ఎన్నికల అధికారులను కలిశారు. సుపాల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తన సొంత పార్టీ అభ్యర్థిపైనే ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ అభ్యర్థి మహాగఠ్‌బంధన్ అభ్యర్థి మద్దతు కోరారని ఆరోపించారు.

బిహార్‌లో విదేశీ దౌత్యవేత్తల పర్యటన

బీజేపీ ఎన్నికల ప్రచారం, భారత ప్రజాస్వామ్య ప్రక్రియ పరిశీలన

న్యూఢిల్లీ: బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియను పరిశీలించేందుకు జపాన్, యూకే సహా వివిధ దేశాల దౌత్యవేత్తల బృందం ఆదివారం బిహార్‌లో రెండు రోజుల పర్యటనను ప్రారంభించింది. ఈ బృందంలో ఇండోనేషియా, డెన్మార్క్, ఆస్ట్రేలియా, భూటాన్, దక్షిణాఫ్రికా తదితర దేశాల దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా బీజేపీ విదేశాంగ విభాగం ఇన్‌చార్జి విజయ్ చౌతైవాలే మాట్లాడుతూ.. 'పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రారంభించిన 'నో బీజేపీ' (బీజేపీని తెలుసుకోండి) కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరుగుతోందని తెలిపారు. బీజేపీ పనితీరు, ప్రజల్లో పార్టీ విస్తరణ, సంస్థాగత బలం, క్షేత్రస్థాయిలో భారతదేశ ఎన్నికల విధానంపై విదేశీ దౌత్యవేత్తలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ బృందం సీనియర్ బీజేపీ నాయకులతో ముచ్చటిస్తుందని వెల్లడించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పరిశీలించి, కీలక నియోజకవర్గాలను సందర్శిస్తుందని తెలిపారు.

వీధి కుక్కల బెడదపై నేడు సుప్రీం విచారణ

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు హాజరు

న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది. తెలంగాణ, పశ్చిమబెంగాల్ మినహా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు అత్యున్నత న్యాయస్థానం ఎదుట హాజరుకానున్నారు. వీధి కుక్కల బెడదపై తీసుకున్న చర్యలపై అఫిడవిట్ సమర్పించాలని ఆగస్ట్ 22వ తేదీన సుప్రీం ఆదేశాలిచ్చింది. అఫిడవిట్‌లు వేయని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు స్వయంగా తమ ఎదుట హాజరు కావాలని అక్టోబర్ 27వ తేదీన విచారణ సందర్భంగా సుప్రీం ఆదేశించడం తెల్సిందే. వీరిని వర్చువల్‌గా విచారించేందుకు నిరాకరించిన న్యాయస్థానం..స్వయంగా రావాల్సిందేనని స్పష్టం చేసింది.

కస్టడీపై పిల్లల ఇష్టమే కీలకం: హైకోర్టు

నైనిటాల్: భార్యాభర్తలు విడాకులు తీసుకుంటే.. వారి పిల్లలు ఎవరివద్ద ఉండాలనేది నిర్ణయించటంలో ఆ చిన్నారుల మానసిక స్థితికే అత్యున్నత ప్రాధాన్యం ఉంటుందని ఉత్తరాఖండ్ హైకోర్టు స్పష్టంచేసింది. గజేంద్రసింగ్ అనే వ్యక్తి కొడుకు, కోడలు విడాకులు తీసుకోగా వారి మైనర్ బాలుడు తల్లి సంరక్షణలో ఉన్నాడు. ఆ బాలుడిని తన సంరక్షణకు అప్పగించేలా ఆదేశాలివ్వాలని గజేంద్రసింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ రవీంద్ర మైథని, జస్టిస్ అలోక్ మహరాతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. 2023లో డెహ్రాడూన్‌లోని కుటుంబ న్యాయస్థానం గజేంద్రసింగ్ పిటిషన్‌ను తిరస్కరించటంతో ఆయన హైకోర్టులో అప్పీల్ చేశారు. ఐదేళ్ల చిన్నారు మాటకు విలువ ఇచ్చి కింది కోర్టు తన పిటిషన్‌ను తిరస్కరించటం సరికాదని పేర్కొన్నాడు. బాలుడికి అతడి తల్లి తమపై చాడీలు చెప్పి మనసు విరిగేలా చేసిందని, దీంతో అతడు పేరెంటల్ అలైనేషన్ సిండ్రోమ్(పాస్)తో బాధపడుతున్నాడని తెలిపాడు. కుటుంబంలో ఒకరిపట్ల పిల్లలు అమిత ప్రేమచూపి, మరొకరిని అసహ్యించుకనే మానసిక స్థితినే పాస్ అంటారు. సింగ్ వాదనను బాలుడి తల్లి వ్యతిరేకించారు. గతంలో రెండుసార్లు కౌన్సెలింగ్ ఇచ్చినా తన తల్లివద్దనే ఉంటానని, తాతను కలవటం కూడా ఇష్టంలేదని బాలుడు చెప్పాడని తెలిపారు. దీంతో కస్టడీ విషయంలో మైనర్ పిల్లల ఇష్టానికికే మొదటి ప్రాధాన్యం ఉంటుందని కోర్టు స్పష్టంచేసింది.

రాజస్తాన్‌లో ఘోర ప్రమాదం

ట్రక్కును ఢీకొట్టిన టెంపో ట్రావెలర్ • 18 మంది మృతి

జైపూర్: రాజస్తాన్‌లోని భారత్‌మాల రహదారిపై మటోడా గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం సంభవించింది. భక్తులతో వెళ్తున్న టెంపో ట్రావెలర్ వాహనం రోడ్డుపై నిలిచి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ఘటనలో కనీసం 18 మంది మరణించారు. మరికొందరు గాయపడ్డారు. బాధితులు జోధ్‌పూర్‌లోని సూర్‌సాగర్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు. బికానెర్ కోలాయత్ ఆలయం సమీపంలోని కపిల్ ముని ఆశ్రమంలో పూజలు చేసి, తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. రోడ్డు ప్రమాదంలో 18 మరణించడం పట్ల రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులు ఆదేశించారు.

గ్రామాధికారుల పదవులను ఎప్పుడు రద్దు చేశారు?

గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కావలసిన కనీస జనాభా 500. గ్రామసభలో గ్రామంలోని ఓటర్లందరూ సభ్యులుగా ఉంటారు. గ్రామ సచివాలయ వ్యవస్థను 2002 జనవరి 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు. రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పొందుపర్చిన 29 అంశాలకు సంబంధించిన విధులను గ్రామ పంచాయతీ నిర్వహిస్తోంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ పాలిటీ

స్థానిక ప్రభుత్వాలు

పంచాయతీరాజ్ సంస్కరణల అమలులో కేరళ మొదటి స్థానంలో ఉంది. కర్ణాటక, సిక్కిం తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 73వ రాజ్యాంగ సవరణ చట్టంతో పంచాయతీరాజ్ వ్యవస్థను మూడు అంచెలుగా మార్చారు. ఈ చట్టం అమలు తీరును పరిశీలించడానికి బీఎస్ రమా దేవి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. బిహార్ పంచాయతీరాజ్ వ్యవస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించింది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను అధ్యయనం చేయడానికి పలు కమిటీలు ఏర్పాటు చేశారు. అందులో ముఖ్యమైనవి..

పురుషోత్తం పాయి కమిటీ (1963), ఎంటీ రాజ్ కమిటీ (1968), జలగం వెంగళరావు కమిటీ (1968), నరసింహం కమిటీ (1971), బీపీఆర్ విఠల్ కమిటీ (1991), నాటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి డీకే సమరసింహారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ(1991). 'గ్రామ సర్పంచ్‌ను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకోవాలి, పంచాయతీ సమితిలకు పరోక్ష ఎన్నికలు జరగాలి, గ్రామ పంచాయతీలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి, రాష్ట్ర స్థాయిలో ఆర్థిక సంఘాన్ని' ఏర్పాటు చేయాలని నరసింహం కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

పంచాయతీరాజ్‌లో కిందిస్థాయి వ్యవస్థ గ్రామ పంచాయతీ. గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కావలసిన కనీస జనాభా 500 మంది. ఐటీడీఏ ప్రాంతాల్లో 250 మంది ఉంటే గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయొచ్చు. వార్షికాదాయం రూ. 60,000 ఉంటే నోటిఫైడ్ గ్రామ పంచాయతీ, అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న వాటిని నాన్–నోటిఫైడ్ గ్రామ పంచాయతీలుగా పేర్కొంటారు. 243వ రాజ్యాంగ అధికరణం.. పంచాయతీ రాజ్ వ్యవస్థను గ్రామం, గ్రామ పంచాయతీ, మాధ్యమిక స్థాయి, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అని నిర్వచిస్తుంది.

గ్రామసభ

గ్రామసభలో గ్రామంలోని ఓటర్లందరూ సభ్యులుగా ఉంటారు. ఈ సభ ఏడాదికి రెండు సార్లు సర్పంచ్ అధ్యక్షతన సమావేశమవుతుంది. భారతదేశంలో నిర్వహించే గ్రామసభ స్విట్జర్లాండ్‌లోని 'ల్యాండ్స్ గమండ్'ను పోలి ఉంటుంది. ఏడాదికి రెండు సార్లు గ్రామసభ నిర్వహించకుంటే సర్పంచ్ పదవి ఖాళీగా ఉందని ప్రకటించవచ్చు. గ్రామంలోని 50 శాతం మంది ఓటర్లు లేదా జనాభాలో పది శాతం ప్రజలు కోరితే గ్రామ సభను తప్పకుండా నిర్వహించాలి

గ్రామసభ విధులు

- గ్రామ పంచాయతీలో అభివృద్ధి పథకాలలబ్ధిదారుల గుర్తింపు.
- పంచాయతీ 'ఆడిట్' (తనిఖీ) నివేదికలను ఆమోదించడం.
- గ్రామీణాభివృద్ధికి నూతన ప్రణాళికల రూపకల్పన.
- పన్ను బకాయిదారుల జాబితా ప్రకటించడం.

గ్రామ కార్యదర్శి

గ్రామ సచివాలయ వ్యవస్థను 2002 జనవరి 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పాలనా అధిపతిగా కార్యదర్శి వ్యవహరిస్తారు. గ్రామ పంచాయతీ సమావేశాల అజెండాను సర్పంచ్‌తో సంప్రదించి రూపొందిస్తాడు. గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్‌ను రూపొందించి పంచాయతీ సభ్యుల పరిశీలనకు పంపుతాడు. గ్రామసభల సమావేశాల తీర్మానాల అమలుకు చర్యలు తీసుకుంటాడు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆస్తులపై అతడికి పూర్తి నియంత్రణ అధికారం ఉంటుంది.

కౌన్సిల్

గ్రామ పంచాయతీకి కౌన్సిల్ శాసనపరమైన విభాగం. ఇందులో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు సభ్యులుగా ఉంటారు. వార్డు సభ్యులు నెలకోసారి సమావేశం కావాలి. గరిష్ఠంగా 90 రోజుల్లో సమావేశం నిర్వహించాలి. సభ్యులు మూడు నెలల్లో ఒక్కసారైన హాజరు కాకుంటే సభ్యత్వం కోల్పోతారు. గ్రామ పంచాయతీలో కనిష్ఠ సభ్యుల సంఖ్య అయిదు. గరిష్ఠ సభ్యుల సంఖ్య 21. పంచాయతీ జనాభా ఆధారంగా వార్డు సభ్యుల సంఖ్యను నిర్ణయిస్తారు.

జనాభా	వార్డు సభ్యుల సంఖ్య
300	5
300–500	7
500–1500	9
1500– 3000	11
3000– 5000	13
5000 – 10,000	15
10,000–15000	17
15,000 పైనా	19 నుంచి 21

గ్రామ పంచాయతీ విధులు

11వ షెడ్యూల్‌లో పొందుపర్చిన 29 అంశాలకు సంబంధించిన విధులను గ్రామ పంచాయతీ నిర్వహిస్తోంది. గ్రామ పంచాయతీ విధులు రెండు రకాలు. అవి..

1. ఆవశ్యక విధులు
2. వివేచనాత్మక విధులు.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు? (ఎస్ఐ – 2012)
ఎ) మార్చి–28 బి) అక్టోబర్ –24
సి) ఆగస్టు–24 డి) ఏప్రిల్ – 24
2. భారతదేశంలోని మొత్తం స్థానాల్లో మూడో వంతు స్థానాలను మహిళలకు ఏ ఎన్నికల్లో కేటాయించారు? (ఎక్సైజ్ కానిస్టేబుల్ – 2013)
ఎ) గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు
బి) విధానసభ
సి) విధాన మండలి
డి) పైవన్నీ

సమాధానాలు

1) డి 2) ఎ

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో నగర స్థానిక సంస్థలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ?
ఎ) 64వ సవరణ బి) 72వ సవరణ
సి) 73వ సవరణ డి) 74వ సవరణ
2. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్ఠం చేసినందుకు 2012 ఏప్రిల్ 24న ఏ రాష్ట్రం ఉత్తమ రాష్ట్ర అవార్డు పొందింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) సిక్కిం
సి) బిహార్ డి) గుజరాత్
3. గ్రామ సర్పంచ్‌ను ఎలా ఎన్నుకుంటారు?
ఎ) ప్రజలు ప్రత్యక్షంగా..
బి) వార్డు సభ్యులు కలిసి
సి) కలెక్టర్ నియమిస్తాడు
డి) ఏదీకాదు
4. జిల్లా పరిషత్‌లో ఉండే స్థాయీ సంఘాల సంఖ్య?
ఎ) 4 బి) 5 సి) 6 డి) 7
5. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) రాజస్థాన్
సి) బిహార్ డి) ఆంధ్రప్రదేశ్
6. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి వీటిలో దేన్ని 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించలేదు?
ఎ) పంచాయతీరాజ్ సంస్థల్లో 33.33 శాతం సీట్లు మహిళా అభ్యర్థులకు కేటాయించాలి
బి) పంచాయతీరాజ్ సంస్థల్లో వనరుల కోసం రాష్ట్రాలు ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాయి
సి) పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలుంటే పదవులు కోల్పోతారు
డి) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థను రద్దు చేస్తే తిరిగి ఆరు నెలల్లోపు ఎన్నికలు జరపాలి
7. గ్రామీణ సమాజానికి అత్యధిక అధికారాలు ఎవరి కాలంలో ఉండేవి?
ఎ) చోళులు
బి) బ్రిటిష్
సి) పాండ్య డి) మొగలులు
8. భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించిన కమిటీ?
ఎ) అశోక్ మెహతా కమిటీ
బి) విఠల్ కమిటీ
సి) జీవీకే రావు కమిటీ
డి) బల్వంతరాయ్ మెహతా కమిటీ
9. రాష్ట్ర ఆర్థిక (ఫైనాన్స్) సంఘాన్ని నియమించేది ఎవరు?
ఎ) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
బి) ప్రధానమంత్రి
సి) రాష్ట్ర ప్రభుత్వం
డి) భారత ఆర్థిక (ఫైనాన్స్) సంఘం
10. భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీకి ఎన్ని కార్యాత్మక విధులుంటాయి?
ఎ) 27 బి) 28 సి) 29 డి) 30
11. గ్రామాధికారుల పదవులను ఎప్పుడు రద్దు చేశారు?
ఎ) 1983 డిసెంబర్
బి) 1984 మార్చి
సి) 1984 జనవరి
డి) 1985 మార్చి
12. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పేర్కొన్నారు?
ఎ) మూడో భాగం
బి) 21వ భాగం
సి) 9వ భాగం
డి) 8వ భాగం
13. మండల పంచాయతీ వ్యవస్థను సిఫారసు చేసిన కమిటీ?
ఎ) అశోక్ మెహతా కమిటీ
బి) బల్వంతరాయ్ మెహతా కమిటీ
సి) నరసింహన్ కమిటీ
డి) వెంగళరావు కమిటీ
14. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేసిన మొదటి రాష్ట్రం?
ఎ) బిహార్
బి) హర్యానా
సి) ఢిల్లీ
డి) ఆంధ్రప్రదేశ్
15. రాజ్యాంగంలోని 243 అధికరణను ప్రభుత్వం సవరించడానికి ప్రయత్నిస్తుంది. ఈ అధికరణం ఏ అంశానికి సంబంధించింది?
ఎ) ప్రాథమిక విద్య
బి) గ్రామీణ ఉద్యోగ హామీ చట్టం
సి) పంచాయతీరాజ్ విధానం
డి) పార్లమెంట్‌లో మహిళలకు రిజర్వేషన్

సమాధానాలు

1) డి; 2) బి; 3) ఎ; 4) డి; 5) బి; 6) సి; 7) ఎ; 8) డి; 9) సి; 10) సి; 11) సి; 12) సి; 13) ఎ. 14) ఎ; 15) సి.

ఆవశ్యక విధులు

- రహదారులు, భవనాలు, పబ్లిక్ టాయిలెట్లు, బావులు, చెరువుల నిర్మాణం, మరమ్మతులు.
- శ్మశానవాటికల నిర్వహణ
- జనన మరణాల నమోదు
- అంటువ్యాధుల నివారణ, చికిత్స.
- కంపోస్ట్ ఎరువుల తయారీ
- పశుక్షేత్రాల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, మురుగు కాల్వల నిర్మాణం, నిర్వహణ, బందెల దొడ్ల నిర్మాణం, వివాహాల రిజిస్ట్రేషన్, రాష్ట్ర శాసనసభ సూచించిన ఇతర విధులు.

వివేచనాత్మక విధులు

- సమాజాభివృద్ధి పనుల కోసం స్వచ్ఛంద, శ్రమదాన శిబిరాల నిర్వహణ.
- విశ్రాంతి గృహాల నిర్మాణం, నిర్వహణ.
- ప్రాథమిక పాఠశాలలు, వైద్యశాలలు, గ్రంథాలయాలు, మందిరాలు, పార్కులు, మార్కెట్ స్థలాల నిర్మాణం, నిర్వహణ.
- ప్రసూతి, శిశు సంక్షేమ కేంద్రాల నిర్మాణం, నిర్వహణ.
- భూ సంస్కరణల అమలు.
- ఆధునిక సేద్య పద్ధతులపై ప్రచారం.
- ధాన్యాగారాలు, గిడ్డంగుల నిర్మాణం.
- వికలాంగులు, అనాథలు, వ్యాధిగ్రస్థులకు చేయూత.
- వ్యాయామశాలల స్థాపన, ఆటస్థలాలు, సంతలు, జాతరలు, ఉత్సవాల నిర్వహణ, నిరుద్యోగ గణాంకాల నమోదు, విపత్తు సహాయక చర్యలు, రక్షణ ఏర్పాట్లు
- సహకార సంఘాలకు తోడ్పాటు.

గ్రామ పంచాయతీ ఆర్థిక వనరులు

- కేంద్ర ఆర్థిక సంఘం సిఫారసులపై కేంద్ర ప్రభుత్వం అందించే గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు.
- పన్నుల ద్వారా వచ్చే ఆదాయం (ఇంటిపన్ను, ఆస్తుల బదిలీ పన్ను, ప్రకటనలపై పన్ను, వృత్తిపన్ను, జంతువులపై పన్ను, దుకాణాలపై పన్నులు మొదలైనవి)
- మూలధనంపై వచ్చే ఆదాయం (విశ్రాంతి భవనాలు, ఖాళీ స్థలాలు, మార్కెట్లపై వచ్చే అద్దె మొదలైనవి)

Pay special attention to structure words



టెట్/డీఎస్సీ–ప్రత్యేకం

ఇంగ్లిష్

Sentence Completion

Sentence completion is one of the most important tests designed to assess the vocabulary skills of candidates. In a sentence, one or two blanks are left out to be filled with one of the alternatives given below it. Read the entire sentence saying "blank" for the blank(s). This gives you an overall sense of the meaning of the sentence and helps you figure out how the parts of the sentence relate to each other. As you read each sentence, look for the word or phrase that captures the essence of the meaning of the sentence and thus holds the key to its solution. This is important. If an answer occurs to you before you even look at the choices, you may have a synonym for the answer or the answer itself. Pay special attention to structure words-but, although, however, yet, even though, therefore, while, etc., because they are key to forming the logical structure of the sentence.

There are several types of sentence completions:

» Restatement
» Comparison
» Contrast
» Cause and effect

Let us learn each of these types with an example to understand it further.

Restatement: Here is an example of a restatement question:

Example: The city council formed a committee to simplify several dozen ____ city ordinances that were unnecessarily complicated and out-of-date.

1) feckless 2) empirical
3) byzantine 4) pedantic

The answer is choice (3), byzantine, an adjective that means "highly complicated and intricate." Here, you are looking for a restatement of the clue words complicated and out-of-date, and for something that needs simplifying.

Be sure your choice is both logical and grammatically correct. If you don't know some words, use elimination and educated guessing, which means you are able to eliminate one or more of the choices as definitely wrong. Don't eliminate a choice unless you are dictionary-sure of its definition. Two-blank sentence completions are harder than one-blank sentence completions only if you insist on trying to fill both blanks at the same time. Instead, tackle one blank at a time, beginning with the easier one.

Comparison: likewise, similarly, and, just as, for example, as shown, as illustrated by

Example: Sheela was cleared of all charges; similarly, Sam was ____.

1) blamed
2) liable
3) prone
4) vindicated

The answer is (4) 'vindicated', as it compares to being "cleared of all charges," so perhaps Sam was vindicated.

Contrast: though, although, however, despite, but, yet; on the other hand, but, however, despite, or on the contrary.

Example: Although the tiger is a solitary beast, the king of the forest, the lion is a ____ animal.

1) lonely 2) retiring
3) gregarious 4) private

The answer is something that contrasts with 'solitary,' such as gregarious.

Cause and effect: These words indicate that one thing causes another to occur.

Some of the most common cause and effect indicators are:

Because, For, Thus, Hence, Therefore, If, Then.

Here is an example of a cause-and - effect sentence completion question:

Example: Because the House has the votes to override a presidential veto, the President has no choice but to ____.

1) object 2) abdicate
3) abstain 4) compromise

Since the House has the votes to pass the bill or motion, the President would be wise to compromise and make the best of the situation. The answer is (4) compromise.

PRACTICE TEST

Directions: Choose the correct answer choice from the four options given below each sentence to complete the meaning of the sentence.

1. Alexander Graham Bell ____ the telephone.
1) found 2) explored
3) invented 4) discovered
2. The mayor was miser but his son was a ____.
1) wreak 2) generous man
3) spend thrift 4) liberal man
3. While sending a telegram the words used should be ____.
1) lengthy 2) formal
3) ornamental 4) brief
4. The hard outer part of a loaf of bread is called ____.
1) salad 2) dessert
3) cuisine 4) crust
5. The cyclone did great ____ to the crops.
1) miracle 2) violence
3) destroy 4) damage
6. The television was ____ by John Baird.
1) discovered 2) invented
3) found 4) explored
7. The old woman lost her memory in an accident. She is ____.
1) blind 2) cripple
3) amnesiac 4) spastic
8. After a brief and violent ____ that ousted the president, General Monsanto declared himself the dictator of the country.
1) nuance 2) coup
3) solicitation 4) lament
9. Although the warring parties had settled a number of disputes, past experience made them ____ to express optimism that the talks would be a success.
1) rash
2) reticent
3) scornful
4) overjoyed
10. Crestfallen by having done poorly in the final exam, Sheetal began to question her abilities. Her self-confidence was ____.
1) destroyed
2) placated
3) elevated
4) sustained
11. She made an even ____ attempt to apologise.
1) clumsier 2) wide
3) cleaning 4) broader
12. Could you be more ____ about what you need?
1) accommodate 2) accurate
3) adapt 4) adoptable
13. The task ____ the students occupied for hours.
1) held 2) kept
3) stayed 4) aside
14. Are you lost? Would you like me to ____ you the way?
1) make 2) offer
3) do 4) show
15. People tell so many different stories, It's hard to get a true ____.
1) description 2) view
3) picture 4) imagination
16. The boss was very dismissive and treated his suggestion ____ contempt.
1) for 2) with 3) as 4) to
17. He has made a ___deal of money.
1) very 2) huge
3) large 4) great
18. She's made herself ill with anxiety ____ her exams.
1) to 2) for 3) about 4) with
19. Do you mind if I ____ a question at this stage?
1) made 2) put 3) raise 4) set
20. Can you explain ____ you got there?
1) that 2) why 3) how 4) did
21. I think it shows ____ judgment to invest in training.
1) secure
2) right
3) sound
4) write
22. If I give you the camera, make sure you ____ it to good use.
1) put 2) do
3) get 4) enter
23. Their business plan makes sense - I think they're a ____ risk.
1) good 2) safe
3) well 4) better
24. The war had a damaging ____ on the economy.
1) effect 2) result
3) outcome 4) output
25. The Canary Islands get sunshine all year ____.
1) through 2) round
3) along 4) threw
26. You must do your best to ____ out of trouble.
1) keep 2) go 3) run 4) bring
27. My response varies ____ on the situation.
1) depending 2) relying
3) resting 4) taking
28. I was ____ amazed when he got the job!
1) deeply 2) absolutely
3) very 4) strength
29. We're trying to ____ money for the local hospital.
1) support 2) increase
3) raise 4) put
30. We all wish you ____ in your new career.
1) well 2) good
3) fine 4) very

Answers

1) 3	2) 3	3) 4	4) 4
5) 4	6) 2	7) 3	8) 2
9) 2	10) 1	11) 1	12) 2
13) 2	14) 1	15) 3	16) 2
17) 4	18) 3	19) 3	20) 3
21) 3	22) 1	23) 1	24) 1
25) 2	26) 1	27) 1	28) 2
29) 3	30) 2		

ప్రపంచ మొదటి జీరో కార్బన్ పట్టణం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పర్యావరణం

- **వన్యప్రాణి సంరక్షణ చట్టం (1972):** ఈ చట్టం ప్రకారం ఏ రాష్ట్రమైనా వన్యప్రాణి సంస్థ అనుమతి లేకుండా పార్కులు, వన్యప్రాణి కేంద్రాలకు సంబంధించి హద్దులను మార్చకూడదు. దీనికి 2022లో సవరణలు చేశారు.
- **భూమి, సహజ వనరుల హక్కు సంరక్షణ చట్టం (1972):** స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో పర్యావరణంపై జరిగిన యూఎన్‌ఓ సదస్సులో భూమి, సహజ వనరులను రక్షించేందుకు ప్రతి దేశం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.
- **కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (1974):** నీటి కాలుష్య నివారణ చట్టం ప్రకారం 1974లో కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. 1981లో చేసిన వాయు కాలుష్య నివారణ చట్టంలోని అధికారాలను కూడా ఈ సంస్థకే అప్పగించారు.
- **అడవుల సంరక్షణ చట్టం (1980):** ఈ చట్టం ప్రకారం ఏ రాష్ట్రమైనా కేంద్రం అనుమతి లేకుండా అటవీ భూములను ఇతర ప్రయోజనాలకు ఉపయోగించరాదు. అటవీ భూముల్లో ఏదైనా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపడితే ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతి పొందాలి.
- **అటవీ, పర్యావరణ శాఖ (1985):** కేంద్ర ప్రభుత్వం 1985లో పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. పర్యావరణం, అడవులకు సంబంధించి కార్యక్రమాల అమలుకు అటవీ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
- **ఎకోమార్క్ (1991):** దీన్ని భారత ప్రమాణాల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) జారీ చేస్తుంది. 1991లో దీన్ని ఏర్పాటు చేశారు. పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులకు ఎకోమార్క్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. పర్యావరణంపై ప్రభావం చూపే ఉత్పత్తులను అంగీకరించదు.
- **పర్యావరణ ట్రిబ్యునల్ చట్టం (1995):** పర్యావరణానికి నష్టం కలిగించే అంశాలపై, ప్రమాదకర పదార్థాల తయారీపై, వ్యక్తులు, ఆస్తులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ఈ చట్టం చేశారు.
- **జీవ వైవిధ్య చట్టం (2002):** 1992 జూన్ 5న యూఎన్‌ఓ ఆధ్వర్యంలో బ్రెజిల్‌లోని రియోడిజెనీరోలో జీవ వైవిధ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో 172 సభ్య దేశాలు పాల్గొన్నాయి. జీవ వైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయ స్థాయిలో సంతకాలు జరిగాయి. ఇక్కడ జరిగిన ఒప్పందం ప్రకారం 2002లో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఈ చట్టాన్ని తెచ్చింది.

పర్యావరణ ఉద్యమాలు

- **బిష్ణోయి ఉద్యమం:** ఇది దేశంలో తొలి పర్యావరణ ఉద్యమంగా పేరుగాంచింది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లా ఖేజర్లీ గ్రామానికి చెందిన అమృతాదేవి నాయకత్వంలో ఈ ఉద్యమం జరిగింది. 1730లో ఖేజ్రి వృక్షాలను రక్షించేందుకు 363 మంది ఉద్యమం చేసి ప్రాణాలు కోల్పోయారు.
- **సైలెంట్ వ్యాలీ ఉద్యమం:** కేరళలోని పాలక్కడ్ జిల్లాలోని ఉష్ణమండల అటవీ ప్రాంతాన్ని సైలెంట్ వ్యాలీ అంటారు. పెరియార్ నదికి ఉప నది అయిన కుధిపుజ నదిపై జలవిద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల అడవులు, జంతువులు, జీవరాసులు అంతరించిపోతున్నాయని ఆందోళన చేస్తూ 1973లో ఉద్యమం ప్రారంభమైంది. తర్వాత 1985లో ఈ ప్రాంతాన్ని సైలెంట్ వ్యాలీ నేషనల్ పార్క్‌గా మార్చారు.
- **జంగిల్ బచావో ఆందోళన్:** బిహార్ ప్రభుత్వం అటవీ ప్రాంతంలో ఉన్న సాల్ చెట్లను నరికి, వాటి స్థానంలో టేకు వృక్షాలు పెంచాలని ప్రయత్నించడంతో 1980లో ఈ ఉద్యమం ప్రారంభమైంది. సింగ్‌భం జిల్లా గిరిజన వాసులు సాల్ వృక్షాలను హత్తుకొని నిరసన వ్యక్తం చేశారు.
- **చిప్కో ఉద్యమం:** ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో అడవుల నరికివేతకు వ్యతిరేకంగా 1973లో ఈ ఉద్యమం ప్రారంభమైంది. చిప్కో అంటే 'హత్తుకొను' అని అర్థం. చిప్కో ఉద్యమకారులు చెట్ల నరికివేతను వ్యతిరేకిస్తూ వాటిని హత్తుకొని ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. సుందర్‌లాల్ బహుగుణ, గౌరీ దేవి, చండీప్రసాద్ భట్ మొదలైనవారు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు.
- **నవధాన్య ఉద్యమం:** జీవ రాశులు అంతరిస్తున్నాయనే ఉద్దేశంతో జీవవైవిధ్య సంరక్షణకు, సేంద్రీయ వ్యవసాయానికి రక్షణ కల్పించేందుకు 1984లో వందనా శివ ఆధ్వర్యంలో ఈ ఉద్యమం జరిగింది.
- **అప్పికో ఉద్యమం:** చిప్కో ఉద్యమం తరహాలోనే అడవుల సంరక్షణ కోసం 1983 సెప్టెంబర్‌లో కర్ణాటకలో ఉత్తర కన్నడ జిల్లాలోని సల్కాని ప్రాంతంలో ఉద్యమం ప్రారంభమైంది. పాండురంగ హెగ్డే నాయకత్వంలో ఉద్యమం జరిగింది. కన్నడంలో అప్పికో అంటే 'కౌగిలించుకొను' అని అర్థం.
- **నర్మదా బచావో ఆందోళన్:** మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో నర్మదా నది ప్రవహిస్తోంది. పర్యావరణానికి హాని కలిగిస్తూ ఈ నదిపై చేపట్టే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాల్లో ఈ ఉద్యమం ప్రారంభమైంది. ముఖ్యంగా గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ డ్యాంకు వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగింది. ఈ ఉద్యమాన్ని 1989లో మేధా పాట్కర్ ప్రారంభించారు. బాబా ఆమ్టే, అరుంధతి రాయ్‌లాంటి వారు కూడా ఈ ఉద్యమాన్ని కొనసాగించారు.
- **గంగా పరిరక్షణ ఉద్యమం**
  గంగా నది దేశంలో అతిపెద్దది. స్వచ్ఛమైన గంగా నది కోసం, కాలుష్య నివారణ కోసం శ్రీమతి రమారౌట ఆధ్వర్యంలో 1988న కాన్పూర్‌లో ఒక సెమినార్ జరిగింది. అదే ఉద్యమంగా మొదలైంది. అనేక స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, వైజ్ఞానిక సంస్థలు ఈ ఉద్యమానికి ప్రోత్సాహాన్ని అందించాయి.

మాదిరి ప్రశ్నలు

1. 2012లో జీవవైవిధ్య సదస్సు ఏ నగరంలో జరిగింది?
   1) వాషింగ్టన్ 2) హైదరాబాద్
   3) పారిస్ 4) న్యూయార్క్
2. క్యోటో ప్రోటోకాల్ జరిగిన సంవత్సరం?
   1) 2016 2) 2014
   3) 1988 4) 1997
3. దేశంలో తొలి పర్యావరణ ఉద్యమం?
   1) సైలెంట్ వ్యాలీ 2) చిప్కో ఉద్యమం
   3) నర్మదా బచావో 4) బిష్ణోయి ఉద్యమం
4. నర్మదా బచావో ఉద్యమాన్ని ఎవరు నిర్వహించారు?
   1) మేధా పాట్కర్ 2) బహుగుణ
   3) రామకృష్ణ హెగ్డే 4) అన్నా హజారే
5. నీటి కాలుష్య నివారణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?
   1) 1981 2) 1986
   3) 1974 4) 1999
6. చిప్కో ఉద్యమం ఏ రాష్ట్రంలో జరిగింది?
   1) గుజరాత్ 2) బిహార్
   3) ఉత్తరాఖండ్ 4) రాజస్థాన్
7. ప్రపంచ మొదటి జీరో కార్బన్ పట్టణం?
   1) బీజింగ్ 2) మస్డర్
   3) ఢిల్లీ 4) దోహా
8. సైలెంట్ వ్యాలీ రక్షణ ఉద్యమం ఏ సంవత్సరంలో మొదలైంది?
   1) 1973 2) 1986
   3) 1989 4) 1983

సమాధానాలు

1) 2 2) 4 3) 4 4) 1
5) 3 6) 3 7) 2 8) 1

అంతర్జాతీయ సదస్సులు

- **క్యోటో ప్రోటోకాల్:** వివిధ కారణాల వల్ల భూగోళం వేడెక్కుతోంది. ముఖ్యంగా కార్బన్‌డై యాక్సైడ్ కారణంగా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ జరిగి భూగోళం వేడెక్కుతోందనే ఉద్దేశంతో 1997, డిసెంబర్ 11న జపాన్‌లోని క్యోటో నగరంలో ప్రపంచ దేశాల మధ్య ఒప్పందం జరిగింది. ఇందుకు 192 దేశాలు అంగీకరించాయి. 2005, ఫిబ్రవరి 16 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం గ్రీన్‌హౌస్ వాయువుల ప్రభావాన్ని 5 శాతానికి తగ్గించాలి. 2012లో కెనడా ఈ ఒప్పందం నుంచి తప్పుకుంది.
- **కార్టెజినా ప్రోటోకాల్:** జీవరాశుల భద్రత కోసం 1999లో కొలంబియాలోని కార్టెజినాలో కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్‌లో చర్చ జరిగింది. 2003 సెప్టెంబర్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. 2015 నాటికి 170 దేశాలు ఇందుకు అంగీకరించాయి. ఈ ఒప్పందాన్ని 'బయోసేఫ్టీ ప్రోటోకాల్' అంటారు
- **మొక్కల సంరక్షణ సదస్సు:** ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 1999లో అమెరికాలో మిస్సోరిలోని సెయింట్ లూయిస్ నగరంలో జీవ వైవిధ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో అంతరించి పోతున్న మొక్కలను కాపాడాలని నిర్ణయించారు. 2020 నాటికి లక్ష్యాన్ని పూర్తిచేయాలని ప్రతినబూనారు.
- **రియోడిజెనీరో - ధరిత్రీ సదస్సు:** 1992, జూన్ 5న బ్రెజిల్‌లోని రియోడిజెనీరోలో జీవ వైవిధ్య సదస్సు జరిగింది. ఇందులో అంతర్జాతీయ స్థాయిలో సంతకాలు జరిగాయి. 1993, డిసెంబర్ 29న అమల్లోకి వచ్చింది. ఈ సదస్సులో జీవ వైవిధ్య సంరక్షణను మానవజాతి సమస్యగా గుర్తించారు.
- **నగోయా ప్రోటోకాల్:** జపాన్‌లోని నగోయాలో 2010 అక్టోబర్‌లో జీవ వైవిధ్య సదస్సు జరిగింది. ఇది 1992లో రియోడిజెనీరోలో జరిగిన సదస్సుకు అనుబంధంగా జరిగిన రెండో ఒప్పందం. 2014, అక్టోబర్ 12 నుంచి ఈ ఒప్పందం అమల్లోకి వచ్చింది.
- **మాంట్రియల్ ఒప్పందం:** సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా రక్షించే ఓజోన్ పొరకు జరుగుతున్న హానిని అరికట్టేందుకు 1987, సెప్టెంబర్ 16న కెనడాలోని మాంట్రియల్‌లో ప్రపంచ దేశాలు ఒప్పందం చేసుకున్నాయి. ఓజోన్ పొరకు నష్టాన్ని కల్గించే పదార్థాల ఉత్పత్తిని నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఇది 1989 జనవరిలో అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం అమలు ద్వారా అంటార్కిటికా ఖండం వద్ద ఓజోన్ పొరకు కలిగిన విఘాతాన్ని తగ్గిస్తున్నారు. 2050 నాటికి ఓజోన్ పొర యథాస్థితికి వస్తుందని భావిస్తున్నారు.
- **హైదరాబాద్ జీవవైవిధ్య సదస్సు:** ఐక్యరాజ్య సమితి జీవవైవిధ్య సదస్సు హైదరాబాద్‌లో 2012, అక్టోబర్ 1 నుంచి 9 వరకు జరిగింది. 194 సభ్యదేశాలకు చెందిన పర్యావరణ, అటవీశాఖ మంత్రులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు వంటి సంస్థలు కూడా పాల్గొన్నాయి. ఈ సదస్సులో జీవవైవిధ్యం, జీవరాసుల సంరక్షణపై చర్చ జరిగింది.
- **పారిస్ ఒప్పందం:** వాతావరణ మార్పులపై పారిస్‌లో 2015, నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 వరకు పర్యావరణ సదస్సు జరిగింది. 196 సభ్య దేశాలు హాజరయ్యాయి.
- **ఎకో సిటీ/ జీరో కార్బన్ సిటీ:** ఎకో సిటీ అనే భావనను 1975లో కాలిఫోర్నియాలో బెర్‌కలీ రిచర్డ్ ప్రతిపాదించారు. కాలుష్యం లేకుండా ఉండేందుకు ప్రతి నగరంలో వివిధ చర్యలు చేపట్టాలి. పునరుత్పాదక శక్తివనరుల వాడకం పెంచాలి. పేదరికం తగ్గి, ఆర్థిక వృద్ధి పెరిగితే కాలుష్య నివారణ జరుగుతుంది. భారతదేశంలో ఎకోసిటీ కాన్ఫరెన్స్ బెంగళూరులో జరిగింది. ప్రపంచంలో జీరో కార్బన్ పట్టణం – మస్డర్(అబుదాబి).

Spiral Model was developed by?

BANK EXAMS

COMPUTER AWARENESS

SDLC (Software Development Life Cycle)

SDLC, Software Development Life Cycle is a process used by software industry to design, develop and test high quality softwares. It is also called as Software development process.

- ISO/IEC 12207 is an international standard for software life-cycle processes. It aims to be the standard that defines all the tasks required for developing and maintaining software.

A typical Software Development life cycle consists of the following stages:

Stage1: Planning and Requirement Analysis
Stage 2: Defining Requirements
Stage 3: Designing the product architecture
Stage 4: Building or Developing the Product
Stage 5: Testing the Product
Stage 6: Deployment in the Market and Maintenance

SDLC Models

- Waterfall Model
- Iterative Model
- Spiral Model
- V-Model
- Big Bang Model

The other related methodologies are Agile Model, RAD Model, Rapid Application Development and Prototyping Models.

SDLC Waterfall Model



The sequential phases in Waterfall model are:

- **Requirement Gathering and analysis:** All possible requirements of the system to be developed are captured in this phase and documented in a requirement specification doc.
- **System Design:** The requirement specifications from first phase are studied in this phase and system design is prepared. System Design helps in specifying hardware and system requirements and also helps in defining overall system architecture.
- **Implementation:** With inputs from system design, the system is first developed in small programs called units, which are integrated in the next phase. Each unit is developed and tested for its functionality which is referred to as Unit Testing.
- **Integration and Testing:** All the units developed in the implementation phase are integrated into a system after testing of each unit. Post integration the entire system is tested for any faults and failures.
- **Deployment of system:** Once the functional and non functional testing is done, the product is deployed in the customer environment or released into the market.
- **Maintenance:** There are some issues which come up in the client environment. To fix those issues patches are released. Also to enhance the product some better versions are released. Maintenance is done to deliver these changes in the customer environment.

All these phases are cascaded to each other in which progress is seen as flowing steadily downwards (like a waterfall) through the phases. The next phase is started only after the defined set of goals are achieved for previous phase and it is signed off, so the name "Waterfall Model". In this model phases do not overlap.

SDLC Iterative Model



This model is most often used in the following scenarios:

- Requirements of the complete system are clearly defined and understood.
- Major requirements must be defined; however, some functionalities or requested enhancements may evolve with time.
- A new technology is being used and is being learnt by the development team while working on the project.
- Resources with needed skill set are not available and are planned to be used on contract basis for specific iterations.
- There are some high risk features and goals which may change in the future.

SDLC Spiral Model



- **Identification:** This phase starts with gathering the business requirements in the baseline spiral. In the subsequent spirals as the product matures, identification of system requirements, subsystem requirements and unit requirements are all done in this phase.

At the end of the spiral the product is deployed in the identified market.

- **Design:** Design phase starts with the conceptual design in the baseline spiral and involves architectural design, logical design of modules, physical product design and final design in the subsequent spirals.
- **Construct or Build:** Construct phase refers to production of the actual software product at every spiral. In the baseline spiral when the product is just thought of and the design is being developed a POC (Proof of Concept) is developed in this phase to get customer feedback.
- **Evaluation and Risk Analysis:** Risk Analysis includes identifying, estimating, and monitoring technical feasibility and management risks, such as schedule slippage and cost overrun.

Summary

- Waterfall and V model are traditional SDLC models and are of sequential type. Sequential means that the next phase can start only after the completion of first phase. Such models are suitable for projects with very clear product requirements and where the requirements will not change dynamically during the course of project completion.
- Iterative and Spiral models are more accommodative in terms of change and are suitable for projects where the requirements are not so well defined, or the market requirements change quite frequently.
- Big Bang model is a random approach to Software development and is suitable for small or academic projects.
- Agile is the most popular model used in the industry. Agile introduces the concept of fast delivery to customers using prototype approach.

MODEL QUESTIONS

1. Spiral Model was developed by?
   1) Bev Littlewood
   2) Berry Bohem
   3) Roger Pressman
   4) Victor Bisili
   5) None of Above
2. Which model is popular for students small projects ?
   1) Waterfall Model
   2) Spiral Model
   3) Quick and Fix model
   4) Prototyping Model
   5) None of Above
3. Which is not a software life cycle model?
   1) Spiral Model
   2) Waterfall Model
   3) Iterative Model
   4) Capability maturity Model
   5) V-Shape Model
4. Project risk factor is considered in ?
   1) Spiral Model
   2) Waterfall Model
   3) Prototyping Model
   4) Iterative enhancement Model
   5) None of Above
5. SDLC stands for?
   1) Software design life cycle
   2) Software development life cycle
   3) System design life cycle
   4) System development life cycle
   5) None of Above
6. SPIRAL model has?
   1) 3 Phases 2) 1 Phase
   3) 2 Phases 4) 4 Phases
   5) None of Above
7. SRS stands for?
   1) Software requirement specification
   2) Software requirement solution
   3) System requirement specification
   4) System requirement ossification
   5) None of Above
8. Waterfall model is not suitable for?
   1) Small Projects
   2) Complex Projects
   3) Accommodating change
   4) Diminutive Projects
   5) None of Above
9. RAD stands for?
   1) Rapid Application Development
   2) Relative Application Development
   3) Ready Application Development
   4) Repeated Application Development
   5) None of Above
10. RAD Model was purposed by?
    1) IBM 2) Motorola
    3) Microsoft
    4) Lucent Technologies
    5) None of Above
11. Software engineering aims at developing?
    1) Reliable Software
    2) Cost Effective Software
    3) Reliable and cost effective Software
    4) All of above
    5) None of Above
12. A good specification should be?
    1) Unambiguous
    2) Distinctly Specific
    3) Functional 4) All of Above
    5) None of Above
13. Which of the following is a tool in design phase?
    1) Abstraction
    2) Refinement
    3) Information Hiding
    4) All of Above
    5) None of Above
14. Information hiding is to hide from user, details ?
    1) That are relevant to him
    2) That are not relevant to him
    3) That may be maliciously handled by him
    4) That are confidential
    5) None of Above
15. Which of the following is required to communicate between two computers?
    1) Communications software
    2) Protocol
    3) Communications hardware
    4) Access to transmission medium
    5) All of the above
16. Devices is used to connect two similar LAN with same protocols
    1) Bridges 2) Router
    3) Gateway 4) Switch
    5) None of these
17. DSL is an example of a (n) ______ connection.
    1) Network 2) Wireless
    3) Slow 4) Broadband
    5) None of these
18. FTP is______
    1) used to send email
    2) used to browse the Web
    3) is part of Netscape
    4) Is a protocol for the transfer of files between computers
    5) None of these
19. Telnet is-
    1) Used to send email
    2) Uses telephone lines
    3) Is part of Netscape
    4) Is a protocol that allows for remote login
    5) None of these
20. = sum(Bl:B8) is an example of a-
    1) Function 2) formula
    3) Cell address 4) value
    5) None of these

KEY

1) 2 2) 1 3) 4 4) 1 5) 2
6) 4 7) 1 8) 3 9) 1 10) 1
11) 3 12) 4 13) 4 14) 3 15) 5
16) 1 17) 4 18) 4 19) 4 20) 2